సాహిత్య గత వారం సాహిత్యం పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

ఉక్రెయిన్‌పై మళ్లీ విరుచుకుపడిన రష్యా

కర్ణాటకలో మళ్లీ రిసార్ట్ రాజకీయాలు

5లో

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam


16-6-2026 మంగళవారం సంపుటి: 32 సంచిక: 136 పేజీలు: 16 వెల: 6.50

# ఎపిలో పెట్టుబడులకు రండి

## సింగపూర్‌లో భారత్ హైకమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులేతో సిఎం చంద్రబాబు భేటీ

### ఎపి విద్యాసంస్థలతో భాగస్వామ్యానికి సిఎం వినతి

### షిప్ బిల్డింగ్ పరిశ్రమకు ఎపి అనుకూలమని వెల్లడి



సోమవారం సింగపూర్‌లో ఇండియన్ హైకమిషనర్ డా. శిల్పక్ అంబులేతో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** సింగపూర్ టెక్ రంగ అవసరాలు తీర్చేందుకు ఆంధ్రప్రదేశ్ యువత సిద్ధంగా ఉందని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎపిలో పెట్టుబడులకు ముందుకు రండి, అన్ని విధాలుగా సహకరిస్తాం స్పష్టం చేసారు.. తొలిరోజు పర్యటనలో ముందుగా... సింగపూర్‌లోని భారత హై కమిషనర్ శిల్పక్ అంబులే ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. భారత్‌లో సింగపూర్‌కు ఉన్న ఆర్థిక, వాణిజ్య ఒప్పందాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఎపి అభివృద్ధి ప్రయాణంలో సింగపూర్ కీలక భాగస్వామి కావాలని సిఎం స్పష్టం చేశారు. సింగపూర్ కంపెనీలు ఎపిలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించాలని సిఎం కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయని సిఎం వివరించారు. ఎపిలో కొత్తగా అందుబాటులోకి పోర్టులు అందుబాటులోకి వస్తున్నందున షిప్ బిల్డింగ్, సివిల్ ఏవియేషన్, మెయింటెనెన్సు, రిపేర్స్ ఓవర్ హాలింగ్ కేంద్రాలకు నెలకొల్పేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఎపిలో హార్టికల్చర్ ఉత్పత్తుల ట్రేసింగ్, సర్టిఫికేషన్‌కు వెళ్తున్నామని సిఎం వివరించారు. రోబోటిక్స్, మెడికల్ డివైజెస్, హార్డ్ >>2

## సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ, జూన్15,ప్రభాతవార్తప్రతినిధి:** సింగపూర్ ప్రధాన మంత్రి లారెన్స్ వాంగ్‌తో సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు మర్యాద పూర్వకంగా భేటీఅయ్యారు.సింగపూర్ ప్రధాని అధికారిక నివాసంలో 30 నిముషాల సేపు సమావేశమైన ఇరువురు నేతలు పలు అంశాలు చర్చించారు. టెక్నాలజీ, సెమీకండక్టర్లు, క్వాంటం, ఎఐ, యూనివర్సిటీల్లో పరిశోధనలకు సంబంధించి సహకారం అందించాలని సిఎం చంద్రబాబు కోరారు. సెమీ కండక్టర్ల తయారీ ఎకోసిస్టమ్, కెపాసిటి బిల్డింగ్‌లో తోడ్పాటు ఇవ్వాలని సింగపూర్ ప్రధానిని ముఖ్యమంత్రి కోరారు. అమరావతి సహా రాష్ట్రంలోని వివిధ నగర, పట్టణ ప్రాంతాల్లో అర్బన్ గవర్నెన్స్‌లోనూ సహకారం అందివ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రకృతి సేద్యం ద్వారా పంటలు పండిస్తున్నట్టు సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌కు ముఖ్యమంత్రి తెలి >>2



సోమవారం బ్రాటిస్లావాలో భారత-స్లోవేకియా మధ్య ఒప్పందాలు జరిగిన దృశ్యం

# స్లోవేకియాతో వాణిజ్య భాగస్వామ్యం

### డిజిటల్ టెక్నాలజీ, రక్షణ, సైబర్ సెక్యూరిటీ తదితర రంగాలలో ద్వైపాక్షిక ఒప్పందాలు

### భారత్‌కు రావాలని స్లోవేకియా ప్రధాని రాబర్ట్ ఫికోకు ప్రధాని మోడీ ఆహ్వానం

**బ్రాటిస్లావా, జూన్ 15:** స్లోవేకియాలో తొలిసారిగా పర్యటించిన భారత ప్రధాని నరేంద్ర మోడీ, స్లోవేకియా ప్రధాని రాబర్ట్ ఫికో సోమవారం ద్వైపాక్షిక చర్చలు జరిపారు. డిజిటల్ టెక్నాలజీలు, రక్షణ, సైబర్ సెక్యూరిటీ, శాస్త్రీయ పరిశోధన, మొబిలిటీ, వర్ధమాన టెక్నాలజీల రంగాలలో అనేక ఒప్పందాలు కుదిరాయి. ఈ సందర్భంగా భారత్ స్లోవేకియా సంబంధాలను 'కాంప్రెహెన్సివ్ పార్ట్ >>2

# రాష్ట్రంలో మొదలైన 'సర్'



### జులై 14 దాకా ఇంటింటికి బిఎల్‌ఒలు

### తర్వాత ముసాయిదా ఓటర్ల జాబితా

### ఆగస్టు 20 దాకా అభ్యంతరాలు దాఖలు

### సెప్టెంబరు 22న ఓటర్ల తుది జాబితా

**విజయవాడ, జూన్ 15, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ(సర్) ప్రారంభమైంది. ఇవాళ్టినుంచి అత్యంత కీలకమైన ఇంటింటి సర్వే ప్రారంభం కావడం విశేషం. జులై 14 వరకూ నెల రోజులు పాటు బూత్‌స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లనున్నారు. ఆపై ఎన్యుమరేషన్ పత్రాలను బిఎల్‌ఒలు ఇవ్వనున్నారు. మొత్తం 4.16 కోట్ల ఎన్యుమరేషన్ ఫామ్‌లు ముద్రణ కాగా, సర్వేలో 46,397 మంది బిఎల్‌ఒలు పాల్గొననున్నారు. ఇంటింటి సర్వే పూర్తయిన తర్వాత జులై 21న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేస్తారు. ఆ రోజు నుంచి ఆగస్టు 20 వరకూ క్లెయిమ్‌లు, అభ్యంతరాలపై దరఖాస్తు చేసుకోవచ్చు. కొత్తగా ఓటరుగా చేరాలంటే ఫాం6లో, చిరునామా మార్పునకు ఫాం8లో, మృతులు, అనర్హులపేర్లు తొల >>2

# అడ్డగోలు విభజనతో ఎన్నో సమస్యలు

### తెలంగాణ ఏర్పాటును మేం అడ్డుకోలేదు..

### 2 కోట్లమంది ప్రజలు నిర్వాసితులయ్యారు

### జాతీయ సమైక్యతే జనసేన లక్ష్యం

### ఢిల్లీలో జనసేన పార్టీ సమావేశంలో డి.సిఎం పవన్

**విజయవాడ,జూన్ 15, ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన జాతీయ సమైక్యతను, దేశ సంఘటితను ఆశించి,ఆ దిశలో కార్యచరణతో పని చేస్తుందని అని జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. జాతీయవాదాన్ని, దేశభక్తిని నిజంగా అర్థం చేసుకోవాలంటే ఢిల్లీ కేంద్రంగానే మాట్లాడాలని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో జనసేన ప్రజాప్రతినిధులతో జరిగిన జాతీయ సమగ్రత కోసం సేన ప్రస్థానం ఉన్నత స్థాయి సమావేశంలో పవన్ కల్యాణ్ పాల్గొని జాతీయ సమైక్యతపై పార్టీ శ్రేణులకు కీలక దిశా నిర్దేశం చేశారు. మనం గీసుకున్న చిన్న సరిహద్దుల్లోనే ఉండిపోవడం కాకుండా, విశాల ప్రపంచాన్ని చూడటానికే ఢిల్లీని వేదికగా చేసుకున్నట్లు పవన్



సోమవారం న్యూఢిల్లీలో జరిగిన జనసేన సమావేశంలో డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

ప్రకటించారు. దేశ సమగ్రతను బలి చేసేందుకు కొన్ని దేశద్రోహ శక్తులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయని, అలాంటి శక్తులకు వ్యతిరేకంగా జనసేన నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. దేశ స్ఫూర్తిని కాపాడుకోవడం అనేది ఒక్క రోజుతో అయ్యే పని కాదని, ప్రతి తరం దీనిని బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

చాలాసార్లు మనకు మనం తక్కువగా అంచనా వేసుకుంటామని, కానీ సమాజంలో ప్రతి ఒక్క వ్యక్తి కూడా మార్పు తీసుకురాగలడని పవన్ భరోసా ఇచ్చారు. "ఇటీవల కాలంలో 'కాక్రోచ్' సిద్ధాంతాలు ఎలా పుట్టుకొస్తున్నాయో చూస్తున్నాం. ఆ పరిస్థితులను చూస్తుంటే నాకు చిన్నప్పుడు చదువుకున్న చలిచీమల పద్యం గుర్తుకొచ్చింది" అని పవన్ వ్యాఖ్యానించారు. 'చలిచీమలు కూడా పామును చంపవా' అన్నట్లు ఐక్యతతో ఉంటే ఎంతటి బలమైన శక్తులనైనా ఓడించవచ్చని వివరించారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు జనసేన పార్టీ ఏనాడూ అడ్డు చెప్పలేదన్నారు. కానీ, ఆనాడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని విభజించిన అనాలోచిత విధానం వల్ల ఇరు ప్రాంతాల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, అశాంతి నెలకొన్నాయన్నారు. ఆ అడ్డగోలు విభజన సమయంలో దాదాపు 2 కోట్ల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడి నిర్వాసితులయ్యారని గుర్తుచేశారు. విభజన జరిగి ఇన్నేళ్లయినా ఆస్తుల పంపిణీ లాంటి వారసత్వ సమస్యలు ఇవాళ్టికీ అలానే ఉండిపోయాయన్నారు. ఆనాడు రాష్ట్రాన్ని ముక్కలు చేసిన >>2

# శాంతి బాటలో అమెరికా-ఇరాన్



అమెరికా అధ్యక్షుడు ట్రంప్



ఇరాన్ ఉపవిదేశాంగ మంత్రి కాజెమ్ గరీబాబాది

### 19న ఒప్పందాలపై సంతకాలు!

### ట్రంప్ వెల్లడి, ఇరాన్ ధ్రువీకరణ

### ఆ డీల్ తమకు తెలీదన్న ఇజ్రాయెల్

**వాషింగ్టన్/ టెహ్రాన్, జూన్ 15:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు తెరపడింది. దౌత్యపరమైన చర్చలు సఫలీకృతమైందని, గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న ప్రతిష్టంభనకు ముగింపు పడిందని అమెరికా అధినేత స్పష్టం చేశారు. అమెరికా - ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరినట్లు ప్రపంచ దేశాలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శుభవార్త చెప్పారు. ఇరాన్‌తో శాంతి ఒప్పందం కుదిరిందని, హార్ముజ్ జలసంధి ఇకపై తెరిచే ఉంటుందని ట్రంప్ వెల్లడించారు. ఈ విషయాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అంతకుముందు ఈ ఒప్పందం చరిత్రాత్మక దౌత్య విజయంగా అభివర్ణిస్తూ, హార్మూజ్ జలసంధిని తిరిగి తెరవడానికి, అమెరికా నౌకాదళ దిగ్బంధనాన్ని ముగించడానికి ఈ ఒప్పందం వీలు కల్పిస్తుందని ట్రంప్ తెలిపారు. "ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్‌తో ఒప్పందం ఇప్పుడు పూర్తయింది. అందరికీ అభినందనలు! హార్మూజ్ జలసంధిని టోల్ లేకుండా తిరిగి తెరిచేందుకు నేను పూర్తి అధికారం ఇస్తున్నాను. అదే సమయంలో అమెరికా నౌకా దిగ్బంధనాన్ని తక్షణమే తొలగించాలని ఆదేశిస్తున్నాను. ప్రపంచ నౌకలారా, మీ ఇంజిన్లు ప్రారంభించండి" అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ నెల 19న రెండు దేశాలు దీనిపై సంతకాలు చేసే అవకాశాలున్నాయి. అయితే,ఇరుదేశాలమధ్య కచ్చితంగా ఏఅంశాలు,షరతులపై ఒప్పందం >>2



## నేటినుంచి 'స్టాప్ డయేరియా'

### చిన్నారులకు ఉచితంగా మందుల పంపిణీ: మంత్రి సత్యకుమార్

**విజయవాడ,జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** వర్షాకాల ప్రారంభాన్ని దృష్టిలో పెట్టుకుని మంగళవారం(ఈ నెల16) నుంచి జులై 31వ తేదీ వరకు "స్టాప్ డయేరియా" కార్యక్రమాలు జరగనున్నాయి. 'స్టాప్ డయే రియా' కార్యక్రమం కింద రాష్ట్రంలో ఐదేళ్లలోపు ఉన్న 37,53,850 మంది చిన్నారులకు ఉచితంగా రెండు ఒఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ ట్యాబ్‌లెట్ల పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం >>2

# తిరగబడిన ఆదివాసీలు

### గిరిజనులు, పోలీసుల మధ్య తోపులాట, పాడేరులో ఉద్రిక్తత

**పాడేరు,జూన్15,ప్రభాతవార్త:** హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతంలో ప్రభుత్వ చర్యలన్ని రాజ్యాంగ వ్యతిరేక చర్యగానే ఉన్నాయని,. ఆదివాసి ప్రజలను రెచ్చగొడితే తీవ్ర ప్రతిఘటన తప్పదని.అల్లూరి జిల్లా కలెక్టర్ జియోలాజికల్ సర్వేకు ఇచ్చిన అనుమతులు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలోప్రాజెక్ట్ పరిసర గ్రామాల గిరిజనులతో పాడేరులో బారీ నిరసర్యాలీ సోమవారం నిర్వహించారు.పాడేరుప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి ఆర్టీసీ మెయిన్ రోడ్డు మీదుగా జిల్లా కలెక్టరేట్ వరకు ఆదివాసిలు నిరసన ప్రదర్శన చేసారు.అసమాయ బారీ ఎత్తున ఎదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతున్నా లెక్కచేయకుండా వర్షంలో తడుస్తూ గిరిజనులు నిరసన ప్రదర్శన చేసారు. అయితే గిరిజనులు కలెక్టర్ కార్యాలయంభారీ గేటును తోసుకుని కార్యాలయం లోపటికి ప్రవేశించడానికి ప్రయత్నించగా అప్పటికే బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు అడ్డుకోగా గిరిజనులు..పోలీసుల మధ్య తోపులాట జరగటంతో ఉద్రిక్తతగా మారింది. అయితే గిరిజనులు కలెక్టరేట్ ముట్టడి చేసారు.ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కలెక్టరేట్‌గేటును మూసి వేయడంతో పెద్ద ఎత్తున గేటు ముందు ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాను ఉద్దేశించి ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పీ.అప్పలనరస మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టుతున్న హైడ్రో పవర్ ప్రాజెక్టుల్లో జరుగుతున్న అన్యాయాలు, రాజ్యాంగ వ్యతిరేక చర్యలను సమగ్ర సమాచారంతో ప్రజల ముందు బయట పెట్టామన్నారు.

గ్రామ సభల ఆమోదం లేకుండా బలవంతపు సర్వేలు వల్ల ఆదివాసులను రెచ్చ గొట్టడం సరైన పద్ధతికాదని ఆదివాసీలను రెచ్చ గొడితే తీవ్ర పరిణామాలు తప్పవని ప్రభుత్వాన్ని అప్పలనరస హెచ్చరించారు.పీసా చట్టం, పంచాయతీ రాజ్ చట్టం, రాజ్యాంగ 5వ షెడ్యూల్ ప్రకారం ఆదివాసీ ప్రాంతాల్లో గ్రామసభ అనుమతి తప్పనిసరి అయినప్పటికీ, గ్రామసభలను పక్కనపెట్టి సర్వేలు, భూ అన్వేషణలు, డ్రిల్లింగ్ పనులు చేపట్టడం జరుగుతోందనీ అయన తెలిపారు.. ఇది ముమ్మాటికీ రాజ్యాంగ వ్యతిరేక చర్యనీ ఆయన స్పష్టం చేశారు.ఆదివాసీలను రెచ్చగొట్టే, భయపెట్టే చర్యలు ప్రభుత్వం మానుకోవాలనీ అయన అన్నారు.

# తెరుచుకున్న వార్మూజ్



### అమెరికా, ఇరాన్ మధ్య ప్రాథమిక ఒప్పందంతో జలసంధిని దాటిన నౌక 'దిశ'

### 19న గుజరాత్‌లోని దహేజ్ పోర్టుకు చేరుతుందని అంచనా

**న్యూఢిల్లీ, జూన్ 15:** అమెరికా, ఇరాన్‌ల మధ్య ప్రాథమిక ఒప్పందం కుదిరినట్లు ప్రకటించిన నేపథ్యంలో, భారతదేశానికి చెందిన పెట్రోనెట్ ఎల్ఎన్‌జి సంస్థ అద్దెకు తీసుకున్న ఒక ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జి) ట్యాంకర్, హార్మూజ్ జలసంధి గుండా ప్రయాణించిన తొలి వాణిజ్య నౌకలలో ఒకటిగా నిలిచింది. ఖతార్‌లోని రాస్ లఫాన్ ఎగుమతి టెర్మినల్ వద్ద లోడ్ చేసుకున్న ఎల్ఎన్‌జిని తీసుకువెళ్తున్న మాల్టా జెండా గల 'దిశా' అనే ట్యాంకర్, సోమవారం ఈ వ్యూహాత్మక జలమార్గాన్ని దాటి గుజరాత్‌లోని దహేజ్ పోర్టుకు బయలుదేరింది. షిప్‌ట్రాకింగ్ డేటా ప్రకారం, ఈ నౌక జూన్ 19, శుక్రవారం నాడు చేరుకుంటుందని అంచనా. మధ్యప్రాచ్యంలో నెలకొన్న సంఘర్షణల కారణంగా నెలల తరబడి అంతరాయం ఏర్పడిన తర్వాత, సముద్ర రవాణా క్రమంగా సాధారణ స్థితికి రాగలదనడానికి ఈ ప్రయాణం ఒక తొలి సూచనగా నిలుస్తోంది. సముద్ర ట్రాకింగ్ ప్లాట్‌ఫారమ్‌ల నుండి అందిన డేటా ప్రకారం, అమెరికా-ఇరాన్ ఘర్షణల కారణంగా మార్చి 2 నుంచి ఈ నౌక రాస్ లఫాన్‌లోనే నిలిచిపోయింది. అయితే శాంతిఒప్పందం అనంతరం మళ్లీ ప్రయాణం ప్రారంభించినట్లు మెరైన్ >>2



సోమవారం ఢిల్లీలో అమరవీరుల స్తూపం వద్ద డి.సిఎం పవన్, మంత్రి నాదెండ్ల, నాగబాబు తదితరులు

# విభజనతో ఎన్నో సమస్యలు

>> నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ ధోరణి ఏమాత్రం మారలేదని మండిపడ్డారు. దీనికి ఉదాహరణగా ఇటీవల తెలంగాణలో జనసేన సభ సంపూర్ణంగా నిర్వహించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకున్న పరిస్థితిని ఆయన ప్రస్తావించారు. గతంలో దేశ స్వాతంత్య్రం తర్వాత సంస్థానాలు విలీనమైనప్పుడు కూడా కొన్ని శక్తులు ఇలాగే ఒప్పుకోని పరిస్థితిని సృష్టించాయని పవన్ వివరించారు. జనసేన పార్టీని స్థాపించి విజయవంతంగా 12 ఏళ్లు పూర్తయినట్లు పవన్ వెల్లడించారు. ఢిల్లీ మెడలు వంచుతాం, మా తడాఖా చూపిస్తాం అంటూ చాలామంది నేతలు పెద్ద పెద్ద మాటలు చెబుతారు. కానీ, వాస్తవానికి అలాంటి నాయకులు ఢిల్లీకి రాగానే భయంతో వెనక్కి తగ్గుతున్నారు. 2014 సార్వత్రిక ఎన్నికలకు కేవలం రెండు నెలల ముందే సాహసోపేతంగా పార్టీని ప్రారంభించామన్నారు. అప్పట్లో పార్టీ పెట్టినప్పుడు దేశ శ్రేయస్సు తప్ప మాకు వేరే ఎలాంటి స్వార్థ ఆలోచనా లేదన్నారు. అసలు భవిష్యత్తులో మాకు అధికారం వస్తుందో, రాదో కూడా తెలియని స్థితిలో అడుగులు వేశామన్నారు. ఈ 12 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో జనసేన పార్టీ ఎన్నో ప్రజా పోరాటాలు చేసిందని, మరెన్నో పరాజయాలను కూడా చూసిందని పవన్ తెలిపారు. మారుతున్న సామాజిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా పార్టీ నడుచుకున్నప్పటికీ, తాను నమ్ముకున్న 7 ప్రాథమిక సూత్రాలను ఏనాడూ వదిలిపెట్టలేదని స్పష్టం చేశారు. ఆ నిర్దిష్ట ఆదర్శాత్మక విధానంతోనే ఈరోజు 21 మంది ఎమ్మెల్యే స్థానాలను, 3 ఎంపీ స్థానాలను గెలుచుకుని ఘన విజయం సాధించామన్నారు. ఒకప్పుడు కేవలం లక్ష మంది సభ్యత్వంతో ప్రారంభమైన జనసేన, నేడు 20 లక్షలకు పైగా సభ్యత్వాలతో బలీయమైన పార్టీగా ఎదిగిందన్నారు. ఇటీవల అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు పార్టీ వైపునకు మెచ్చి స్వచ్ఛందంగా వస్తున్నారని పవన్ కల్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో వర్ధనీయాంశమైన కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. చిన్న చిన్న శక్తులను తక్కువ అంచనా వేయకూడదని, అవి బలమైన ప్రభావాన్ని చూపగలవని సుమతీ శతకాన్ని ఉటంకిస్తూ వ్యాఖ్యానించారు. దేశంలో అవినీతి, నిరుద్యోగం, విద్యావ్యవస్థలోని లోపాలను నిరసిస్తూ యువత సోషల్ మీడియా వేదికగా ప్రారంభించిన ఉద్యమమే కాక్రోచ్ జనతా పార్టీ. ఈ పేరుతో పలుచోట్ల నిరసనలు కూడా జరుగుతున్నాయి. దేశ సమగ్రతకు భంగం కలిగించే శక్తులు సిద్ధంగా ఉన్నాయని, అటువంటి విభజనవాద ఆలోచనల్లో చిక్కుకోకూడదనే ఉద్దేశంతోనే ఢిల్లీలో సమావేశమయ్యామని పవన్ తెలిపారు. కోట్ల మంది కలిస్తే మంచి లేదా చెడు ఏదైనా బలమైన ప్రభావాన్ని చూపించగలరని పేర్కొన్నారు. విభజనవాదాన్ని సృష్టిస్తున్న ప్రస్తుత పరిస్థితులలో మనం అందులో భాగస్వాములం కాకుండా, ఐక్యంగా ఎదురొడ్డి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

# వాణిజ్య భాగస్వామ్యం

>> నర్ షిప్' స్థాయికి తీసుకెళ్లాలని ఇరు దేశాలు నిర్ణయించినట్లు మోడీ ప్రకటించారు. ఈ భాగస్వామ్యం ఉమ్మడి విలువలు, ప్రాధాన్యతలు, భవిష్యత్ లక్ష్యాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. సంబంధాలను సమగ్ర భాగస్వామ్య స్థాయికి ఉన్నతీకరించారు. ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది. ద్వైపాక్షి క చర్చల అనంతరం బ్రాటిస్లావాలో విడుదల చేసిన సంయుక్త పత్రికా ప్రకటనలో ప్రధాని మోడీ, తనకు లభించిన ఆత్మీయ స్వాగతానికి ఫికోకు ధన్యవాదాలు తెలిపారు. ఆయనను భారతదేశానికి సన్నిహిత మిత్రుడిగా అభివర్ణించారు."ఆయన అనుభవజ్ఞుడైన నాయకుడు, భారతదేశానికి నిజమైన మిత్రుడు. భారత్-స్లోవేకియా సంబంధాలను కొత్త శిఖరాలకు చేర్చడంలో ఆయన స్నేహం, అచంచలమైన నిబద్ధత కీలక పాత్ర పోషించాయి. ఈ రోజు ఆయనను కలుసుకునే అవకాశం లభించడం, మన సంబంధాలలో ఈ చారిత్రాత్మక ఘట్టానికి సాక్షిగా నిలవడం నాకు చాలా ఆనందంగా ఉంది," అని ప్రధాని మోడీ అన్నారు.
ఈ పర్యటన ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, ద్వైపాక్షిక సంబంధాల ఉన్నతీకరణను ప్రధాని మోడీ ప్రకటించారు. "ఒక భారత ప్రధాని స్లోవేకియాలో పర్యటించడం ఇదే మొదటిసారి. ఈ చారిత్రాత్మక సందర్భంలో, మన సంబంధాలను సమగ్ర భాగస్వామ్య స్థాయికి పెంచాలని నిర్ణయించడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఇది మన ఉమ్మడి విశ్వాసానికి, ఉమ్మడి ప్రాధాన్యతలకు, ఉమ్మడి భవిష్యత్తుకు ప్రతీక" అని ఆయన అన్నారు.ఇండియా-యూరోపియన్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) ఖరారులో స్లోవేకియా అందించిన సహకారానికి ప్రధాని ఫికోకు మోడీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఒప్పందాన్ని వీలైనంత త్వరగా అమలు చేయడానికి కలిసి పనిచేస్తామని చెప్పారు. దీంతో ఇరు దేశాల పరిశ్రమలు, స్టార్టప్‌లు, వ్యాపార వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.



సోమవారం సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

# ఎపిలో పెట్టుబడులకు రండి

>> వేర్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో సింగపూర్ సహకారం కోరుతున్నామని అన్నారు. సింగపూర్ ఎపి విద్య సంస్థల మధ్య భాగస్వామ్యం ఏర్పాటుకు కృషి చేయాలని సిఎం కోరారు. ఈ సమావేశానికి మంత్రి పి.నారాయణ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఇడిబి సిఇఒ షన్మోహన్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. భారతదేశంలో సింగపూర్‌కు ఉన్న ఆర్థిక, వాణిజ్య సంబంధాలను శిల్పక్ అంబులే వివరించారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రయాణంలో సింగపూర్ కీలక భాగస్వామి కావాలని సిఎం చంద్రబాబు కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ రంగాల్లో రాష్ట్రంలో ఉన్న అనుకూలతలను సిఎం వివరించారు. షిప్ బిల్డింగ్‌కు, సివిల్ ఏవియేషన్‌లో ఎంఆర్ఒ కేంద్రాలు నెలకొల్పేందుకు అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వెల్లడించారు. ప్రకృతి సేద్యం విషయంలో కొత్త లక్ష్యాలను సాధిస్తున్నామని సిఎం చంద్రబాబు వివరించారు. ప్రపంచ స్థాయి నాణ్యమైన ఉత్పత్తులు ఎపిలోని రైతులు పండిస్తున్నారన్నారు. హార్టికల్చర్ పంట ఉత్పత్తులు ఎగుమతులు చేసే స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఆహార రంగంలో ట్రేసబులిటీ స్థాయికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఎపిలో రోబోటిక్స్, మెడికల్ డివైసెస్, హార్డ్‌వేర్, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాల్లో సహకారం కోరుతున్నామన్నారు. సింగపూర్ టెక్ రంగ అవసరాలు తీర్చేందుకు ఆంధ్రప్రదేశ్ యువత సిద్ధంగా ఉందని సిఎం తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాలు, పెట్టుబడుల విషయంలో పొలిటికల్ సిస్టం, బ్యూరోక్రసీలో జాప్యం లేకుండా ప్రధాని మోడీ చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. భారతదేశాన్ని నంబర్ 1 చేయాలనే లక్ష్యంతో ప్రధాని మోడీ నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. పాలసీలు, సాంకేతిక నిపుణులు, అవసరమైన ఎకో సిస్టంతో ప్రధాని దేశాన్ని పెట్టబడులకు సిద్దంగా ఉంచారన్నారు. తద్వారా పారిశ్రామిక ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ఇదే సరైన సమయమన్న చంద్రబాబు, పెట్టుబడిదారులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పెట్టుబడులకు ఆస్కారం ఉందని, ఆవిష్కరణల్ని ప్రోత్సహించేందుకు వెంచర్ కాపిటలిస్టులు ముందుకు రావాలని సిఎం చంద్రబాబు సమావేశంలో కోరారు. తయారీ రంగాన్ని ప్రోత్సహించేలా ఆంధ్రప్రదేశ్‌లో వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ విధానాన్ని అనుసరిస్తున్నామని సిఎం చంద్రబాబు అన్నారు. ఎపిలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సిఎం వివరించారు. భూ సమీకరణ విధానంద్వారా ప్రాజెక్టులకు భూములు ఇస్తున్నామని చెప్పారు. సింగపూర్ విశ్వవిద్యాలయాలు-ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల మధ్య భాగస్వామ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్ ఎకో సిస్టంలో సింగపూర్ చాలా ముందు ఉందని అంబులే తెలిపారు. భారత్‌లోని వివిధ రాష్ట్రాలతో సింగపూర్ కలిసి పనిచేసేందుకు ఆసక్తిగా ఉందని అన్నారు. ఏపీలో పెట్టుబడులకు అసవరమైన సహకారాన్ని అందిస్తామని అంబులే తెలిపారు.గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్ ఎకో సిస్టంలో సింగపూర్ చాలా ముందుందని భారత హై కమిషనర్ డాక్టర్ శిల్పక్ అంబులే అన్నారు.

## ప్రధాని లారెన్స్ వాంగ్‌తో సిఎం చంద్రబాబు భేటీ

>> పారు. ఎపిలోని ఉద్యాన, ఆక్వా ఉత్పత్తులను సింగపూర్ దిగుమతి చేసుకునే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ప్రకృతి సేద్యం ద్వారా సాగైన ఉత్పత్తులకు సర్టిఫికేషన్, ట్రేసబిలిటీ సాధించేలా ప్రయత్నాలు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.పోర్టులు ఎయిర్ పోర్టుల అభివృద్ధితో పాటు వివిధ అవకాశాలను అందిపుచ్చుకునేలా ఎపి సింగపూర్‌లు కలిసి పనిచేయాలని సిఎం కోరారు. అమరావతి రాజధాని నిర్మాణాల గురించి ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్న సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్.విద్యాసంస్థలు, మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో చేపడుతున్న నిర్మాణాల గురించి అడిగి తెలుసుకున్న సింగపూర్ ప్రధాని అమరావతి అత్యంత నివాసయోగ్యమైన నగరాల సరసన చేరనుందని ముఖ్యమంత్రి వివరించారు. ఎపిలో ప్రజారోగ్యానికి సంబంధించి మౌలిక సదుపాయాల కల్పనతో పాటు పాపులేషన్ మేనేజ్మెంట్ అంశాలను వివరించారు.160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసే దిశగా ఎపి ముందుకు వెళ్తోందని సింగపూర్ ప్రధానికి ముఖ్యమంత్రి వివరించారు. అందుబాటులో గృహ నిర్మాణం, శిశువులు, చిన్నారుల సంరక్షణ లాంటి చర్యలపై నేతల మధ్య చర్చ జరిగింది. సేవల రంగం తరహాలోనే తయారీ, సప్లై చైన్ రంగాలు కూడా భారత్‌లో విస్తృతం అవుతాయని ఇరువురు నేతలు ఆశాభావం వ్యక్తం చేసారు.



సోమవారం కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి శ్రీశైలం ఖండం పుస్తకంను అందజేస్తున్న ఇఒ శ్రీనివాసరావు

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**శ్రీశైలం ప్రాజెక్టు,జూన్15,ప్రభాతవార్త:** అష్టదశ శక్తిపీఠం,ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను సోమవారంనాడు కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి సతిసమేతంగా శ్రీభ్రమరాంబ, మల్లికార్జునస్వామివార్లను దర్శించుకున్నారు. ముందుగా అతిథి గృహం వద్ద నుండి ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్నారు.అక్కడ శ్రీశైలదేవస్థానం ఇఒ ఎం.శ్రీనివాసరావు,అర్చక స్వాములు సాదర స్వాగతం పలికారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఆలయ ప్రవేశం చేసి ప్రత్యేక పూజలు చెసుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకారమండపంలో వేదపండితులు వేధాశీర్వచనం వల్లించగా,అర్చకస్వాములు తీర్థ ప్రసాదాలను అందజేసారు.తదుపరి ఆలయ ఇఒ శేషవస్త్రములతో ఘనంగా సత్కరించి లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.తదుపరి మంత్రికి శ్రీశైలఖండం పుస్తకంను ఇఒ అందజేసారు.

# నేటినుంచి 'స్టాప్ డయేరియా'

>> నుంచి ప్రారం భిస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో వెల్లడించారు. ఇదే సమయంలో అవగాహన కార్యక్రమాలను కూడా ప్రారంభిస్తామని చెప్పారు. చిన్నారులు ఉండే ఇళ్లకు, అంగన్వాడీ కేంద్రాలకు ఎఎన్ఎంలు, ఆశాలు వెళ్లి ఒఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు ఇస్తారని మంత్రి తెలిపారు. డయేరియా లక్షణాలతో వచ్చిన వారికి కూడా ఒఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలు ఇచ్చేందుకు అన్నిరకాల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాట్లు చేశామన్నారు. రాష్ట్రంలోని 37,53,850 మంది చిన్నారులకు కలిపి 95,37,141 ఒఆర్ఎస్ ప్యాకెట్లు, 5,25,53,908 జింక్ మాత్రలు ఇవ్వనున్నారు. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఇచ్చిన మార్గదర్శకాలు అనుసరించి, రాష్ట్ర ప్రభుత్వం 'స్టాప్ డయేరియా' కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధంచేసింది.

**ప్రభుత్వ శాఖల సమన్వయం**

భారతదేశంలో అత్యధిక మరణాలకు కారణమవుతున్న వ్యాధుల్లో డయేరియా 5వ స్థానంలో ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా నివేదిక పేర్కొంది. తాజా జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే6 ప్రకారం ఐదేళ్లలోపు ఉన్న చిన్నారుల్లో డయేరియా కేసుల శాతం 7.2 (ఎన్ఎఫ్ హెచ్ఎస్5) నుంచి 4.8 కు తగ్గింది. గ్రామీణ స్థాయిలో అవగాహన, పారిశుద్ధ్య కార్యక్రమాలు, తాగునీటి సదుపాయాల విస్తరణ ఇందుకు దోహదపడింది. జులై 31వ తేదీ వరకు జరిగే కార్యక్రమాల్లో తల్లి పాల ప్రాధాన్యం, సబ్బుతో చేతులు కడుక్కోవడం, సురక్షిత తాగునీరు వినియోగం, పరిశుభ్ర ఆహారం అందించడం వంటి అంశాలపై వైద్య, ఆరోగ్య శాఖ అవగాహన కల్పించనుంది. మహిళా, శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, జలజీవన్ మిషన్, మున్సిపల్ శాఖ, విద్యాశాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. శిశుమరణాలను తగ్గించడంలో 'స్టాప్ డయేరియా' కార్యక్రమం బాగా దోహదం చేస్తుందని తెలిపారు.

## 5 రోజుల పనివిధానం యేడాది పొడిగింపు

**విజయవాడ,జూన్ 15, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ఉద్యోగులకు వారానికి 5 రోజుల పని విధానం ప్రభుత్వం మరో ఏడాదిపాటు పొడిగించింది. సచివాలయం, శాఖాధిపతులకు వారానికి 5 రోజుల పని విధానం ఇప్పటికే అమలులో ఉంది. అలాగే రాజధాని ప్రాంతంలోని కార్పొరేషన్లు, ప్రభుత్వ సంస్థల ఉద్యోగులకు ఇది వర్తిస్తుంది. ఈ ఉద్యోగులకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5.30 వరకు పని వేళలు ఉంటాయి. 2016 నుంచి ఖివారానికి ఐదు రోజుల పని విధానంఖిఅమల్లో ఉంది. దీన్ని మరో ఏడాది పొడిగిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

# అమెరికా-ఇరాన్

>> కుదిరింది అనే విషయంలో ఇంకా స్పష్టత లేదు. పలు అంతర్జాతీయ మీడియా సంస్థల అంచనా ప్రకారం ఆయా అంశాల అజెండా ఆధారంగా అమెరికా, ఇరాన్ ఒక ఒప్పందానికి వచ్చాయని సమాచారం. అవి. దాడులు సహా ఇతర యుద్ధ చర్యల్ని వెంటనే ఆపేయాలి.
వాణిజ్య రవాణాకు అనుగుణంగా హార్ముజ్ జలసంధిని వెంటనే పూర్తిస్థాయిలో తెరవాలి. ఇరాన్ పోర్టుల మీద అమెరికా విధించిన నిషేధాన్ని ఎత్తివేయాలి. చర్చల సందర్భంగా ఎలాంటి కొత్త ఆంక్షలు విధించరాదు. ఇరాన్ చమురుపై తాత్కాలిక మినహాయింపులు ఇవ్వాలి. స్తంభింపజేసిన, స్వాధీనం చేసుకున్న ఇరాన్ ఆస్తుల్ని విడుదల చేయాలి. 60 రోజులపాటు చర్చల కాలపరిమితి కొనసాగించాలి. అణ్వాయుధాల్ని ఇరాన్ కలిగి ఉండకూడదు. మిగిలిన యురేనియాన్ని శుద్ధి చేయకూడదు. ఇరాన్ అణుకేంద్రాల్ని నిషేధించాలి. ఇరాన్ వద్ద మిగిలిన యురేనియంపై చర్చలు జరగాలి. ప్రాంతీయంగా ఉద్రిక్తతలు తగ్గేందుకు చర్యలు తీసుకోవాలి. ఆర్థిక పరమైన, పునిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. తుది ఒప్పందంపై చర్చలకు అవకాశం ఇవ్వాలి. ఇందులో 300 బిలియన్ డాలర్ల పునరావాస ప్యాకేజీతోపాటు, దీర్ఘకాలిక పెట్టుబడులు, ఆర్థిక సహకారం వంటివి ఇరాన్ అడిగినట్లు కూడా తెలుస్తోంది.

**హార్ముజ్ ఇక సుంకం రహితం: ట్రంప్**

ఇరాన్‌తో తమ ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం హార్ముజ్ జలసంధిని "శాశ్వతంగా సుంకం రహితంగా" మారుస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం అన్నారు. ఈ ఒప్పందం ప్రపంచంలోని అత్యంత ముఖ్యమైన ఇంధన కారిడార్లలో ఒకదానిని సురక్షితం చేయడంతో పాటు, టెహ్రాన్ అణ్వాయుధాన్ని అభివృద్ధి చేయకుండా నిరోధిస్తుందని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, ఈ ఒప్పందం విస్తృత ప్రాంతీయ సంఘర్షణ ప్రమాదాన్ని తగ్గిస్తూ, అంతిమంగా ఈ వ్యూహాత్మక జలమార్గం తెరిచి ఉండేలా చూస్తుందని అన్నారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల చర్యలు దౌత్య ప్రక్రియకు సహాయపడ్డాయని ట్రంప్ వారిని ప్రశంసించారు. అదే సమయంలో, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహును "చాలా కష్టమైన వ్యక్తి"గా అభివర్ణిస్తూ విమర్శించారు.

**కాల్పుల విరమణకు, నావికా దిగ్బంధనాన్ని ఎత్తివేయడానికి అంగీకారం: ఇరాన్ ఉప విదేశాంగ మంత్రి**

ఇరాన్‌పై అమెరికా విధించిన నావికా దిగ్బంధనాన్ని సోమవారం రాత్రి నుంచి ఎత్తివేస్తున్నట్లు, లెబనాన్‌తో సహా అన్ని రంగాలలో యుద్ధానికి, సైనిక కార్యకలాపాలకు తక్షణ, శాశ్వత ముగింపు పలుకుతున్నట్లు ఇరాన్ న్యాయ, అంతర్జాతీయ వ్యవహారాల ఉప విదేశాంగ మంత్రి కాజెమ్ గరీబాబాది ప్రకటించారు. ఇరాన్ పాక్షి కఅధికారిక తస్నిమ్ వార్తాసంస్థప్రకారం, జూన్ 19న స్విట్జర్లాండ్‌లో శాంతి అవగాహన ఒప్పందం తుది ముసాయిదాపై ఇరాన్, అమెరికా సంతకాలు చేయనున్నాయని గరీబాబాది తెలిపారు. స్విట్జర్లాండ్‌లో సంతకాల కార్యక్రమం అనంతరం హార్ముజ్ జలసంధి తిరిగి తెరుచుకుంటుందని తస్నిమ్ పేర్కొంది.

**ఒప్పందాన్ని స్వాగతించిన ప్రధాని మోడీ**

పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలకు తెరదించుతూ అమెరికా, ఇరాన్ మధ్య కీలక ఒప్పందం కుదిరింది. ఈ ప్రాంతంలో వివాదానికి ముగింపు పలికేందుకు ఇరు దేశాల మధ్య అవగాహన కుదరడాన్ని భారత ప్రధాని నరేంద్ర మోడీ స్వాగతించారు. ఈ ఒప్పందం అమలుతో పశ్చిమాసియాలో తిరిగి శాంతి, స్థిరత్వం నెలకొంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

| వారం - వర్జ్యం |
|---|
| 16-06-2026, మంగళవారం |
| శ్రీ పరాభవ నామ సంవత్సరం, |
| నిజ జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం |
| గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, మృగశిర కార్తె |
| విదియ రా.12.55, ఆరుద్ర సా.4.15 |
| వర్జ్యం : రా.2.58-తె.4.24 |
| దు.ఉ.8.11-ఉ.9.03, |
| 2) రా.11.56-రా.12.48 |
| శుభసమయం: ఉ.7.00-8.00 |
| రాహుకాలం - మ.3.00-4.30 |

**వార్తాఫలం**

**మేషం :** సోదరుల నుండి శుభవార్తలు అందుకుంటారు. కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఇంటా బయటా ప్రోత్సాహం.

**వృషభం:** విలువైన వస్తువులు, వస్త్రాలు కొనుగోలు చేస్తారు. అరుదైన అవకాశం వెతుక్కుంటూ రాగలదు. వ్యాపారం అభివృద్ధి.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. సకుటుంబ సమే తంగా వివాహాది శుభకార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** సంతాన విద్యా విషయాల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. కొత్త మిత్రులు పరిచయమవుతారు.

**సింహం:** మీకు అండగా ఉన్న వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచాల్సి వస్తుంది. ఉద్యోగావకాశాలు లాభిస్తాయి.

**కన్య :** అధికార ధృవీకరణ పత్రాలు, ఎలక్ట్రానిక్స్ వస్తువుల విషయంలో జాగ్రత్తలు భద్రత అవసరము. వాహన సౌఖ్యం.

**తుల :** కుటుంబ వ్యవహారాలలో ఇతరుల జోక్యం అధికంగా కాకుండా జాగ్రత్తలు వహించండి. వివాహయత్నాలు సాగిస్తారు.

**వృశ్చికం:** స్వంత వాళ్ళుగా భావించిన వ్యక్తులు రహస్యాలు మీ దగ్గర దాచడం మీ కోపానికి, అసంతృప్తికి కారణం అవుతుంది.

**ధనుస్సు:** సాంస్కృతిక రంగాలలోని వారికి అవార్డులు లభిస్తాయి. పురోభివృద్ధి విశేషంగా కృషి చేస్తారు. బంధువుల కలయిక.

**మకరం:** ముఖ్యమైన విషయాలలో తొందర పడకుండా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం ఎంతో ఉత్తమము.

**కుంభం:** ఎదురుచూడని అవకాశాలు కలిసి వస్తాయి. వాటిని నేర్పుగా ఉపయోగించి లాభ పడండి. ఆస్తి వివాదాలు తీరి లబ్ధిని పొందుతారు.

**మీనం :** బంధువర్గంలో కేంద్రబిందువు అవుతారు. నేల విడి సాము చేయరు. వస్త్రాలు కొనుగోలు చేస్తారు. శుభవార్తలు వింటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తెరుచుకున్న హార్ముజ్

>> ట్రాఫిక్ డేటా వెల్లడించింది. 277 మీటర్ల పొడవు, 44 మీటర్ల వెడల్పు ఉన్న ఆ నౌక మూడు నెలలకు పైగా పర్షియన్ గల్ఫ్‌లో చిక్కుకుపోయింది. బ్లూమ్‌బెర్గ్ సేకరించిన షిప్‌ట్రాకింగ్ సమాచారం ప్రకారం, మార్చి 1న ఈ ట్యాంకర్ ఎల్ఎన్‌జి సరుకును లోడ్ చేసుకుని బయలుదేరేందుకు సిద్ధమైంది. కానీ యుద్ధ పరిస్థితుల కారణంగా ప్రయాణం నిలిచిపోయింది. ఇప్పుడు ఒప్పందం కుదరడంతో హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే తొలి ట్యాంకర్‌గా 'దిశా' గుర్తింపు పొందుతోంది. కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటన తర్వాత హోర్మూజ్ జలసంధిని దాటనున్న తొలి పెద్దట్యాంకర్‌గా 'దిశా' నిలిచింది. ఈ నౌక జలసంధిలో ప్రయాణిస్తున్నప్పుడు తన ఆటోమేటిక్ ఐడెంటిఫికేషన్ సిస్టమ్ (ఎఐఎస్)ను యాక్టివ్‌గా ఉంచినట్లు సమాచారం. ఈ మార్గం ద్వారా వాణిజ్య కార్యకలాపాలను సురక్షితంగా పునఃప్రారంభించవచ్చా లేదాఅని అంచనా వేస్తున్నందున, షిప్పింగ్‌కంపెనీలు, బీమాసంస్థలు, వస్తు వ్యాపారులు దీని ప్రయాణాన్ని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు.

## నటుడు ప్రకాశ్ రాజ్‌పై తిరుపతి కోర్టులో క్రిమినల్ ఫిర్యాదు

**తిరుపతి,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** రామాయణం, శ్రీరాముడిపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ బిజెపి నేత, టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డి సోమవారం తిరుపతి కోర్టులో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో మతవిద్వేషాలను రెచ్చగొట్టే సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేరళ లిటరేచర్ ఫెస్టివల్‌లో సినీనటుడు ప్రకాశ్‌రాజ్ చేసిన వ్యాఖ్యల ఆధారంగా ఈ ఫిర్యాదు చేయడం జరిగిందని భానుప్రకాశ్‌రెడ్డి తెలిపారు. ప్రకాశ్ రాజ్‌పై తిరుపతి కోర్టులో సోమవారం క్రిమినల్ ఫిర్యాదు దాఖలైంది. రామాయణం, హిందూ దేవతలపై ఆయన చేసిన వ్యాఖ్యలు భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆరోపిస్తూ టిటిడి ధర్మకర్తల మండలి సభ్యుడు జి. భానుప్రకాశ్ రెడ్డి ఈ ఫిర్యాదు చేశారు.

## మైనర్ బాలికపై అత్యాచారం

**తిరుపతి,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ పరిధిలో అభంశుభం తెలియని ఓ బాలికపై బాలుడు అత్యాచారం చేశాడు. ఆపై ఏమీ తెలియనట్లు మొహం చాటేశాడు. తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్లో పరిధిలో ఈ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. బాధితురాలి ఫిర్యాదుతో ఈ ఘటన గుప్పుమనడంతో సంచలనంగా మారింది. రెండు సంవత్సరాల క్రితం ఓ యువకుడు ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. అతనికి భార్యఉండగానే ఇంటి సమీపంలోని మరో బాలికను(15) మాయమాటలతొ నమ్మించి తనవద్దకు చేరదీశాడు. అతని మాటలు నమ్మిన బాలికపై అత్యాచారం చేశాడు. కొద్దిరోజుల తరువాత బాలికకు కడుపు నొప్పితో బాధపడుతుండటంతో తల్లిదండ్రులు గమనించి ఆసుపత్రికి తరలించారు. వైద్యం అందించిన వైద్యులు బాలిక గర్భవతి అని తేల్చారు. చెప్పిన వివరా మేరకు బాలిక తల్లిదండ్రులు ఎంఆర్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో ఫోక్సో కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన చంద్రగిరి డిఎస్పి. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## నేషనల్ వార్ మెమోరియల్‌ను సందర్శించిన పవన్

**విజయవాడ,జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** భారత సైనికుల త్యాగం, ధైర్యం, దేశభక్తికి చిరస్మరణీయ ప్రతీకగా నిలిచే ఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్ ను ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సందర్శించారు. అమరస్థూపం వద్ద వీర జవాన్లకు పుష్పగుచ్ఛం సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ వందనం సమర్పించారు. కల్నల్ ఆర్.కె. ఆనంద్ , కెప్టెన్ రోహిత్ గార్గ నేతృత్వంలో ఈ వందన సమర్పణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ దేశ భద్రత కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల జీవితాలను సైనికాధికారులను వివరిస్తుంటే శ్రద్ధగా ఆలకించారు. సైనికుల ప్రాణత్యాగాల తాలూకు ఔన్నత్యాన్ని తెలుసుకునే అవకాశం దక్కడం, వారికి నివాళులు అర్పించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్టు తెలిపారు.అనంతరం వార్ మెమోరియల్ లో త్యాగచక్ర పేరిట అమర జవాన్ల పేర్లతో చెక్కిన వివరాలను సందర్శించారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన వీర జవాన్ జి .ఎన్.ఆర్. సతీష్ తదితరుల పేర్లతో చెక్కిన గోడలకు నివాళులు అర్పించారు. సౌర్య చక్ర రాజ్ కుమార్, హావల్దార్ అరుణ్ కుమార్ ల పేర్ల వద్ద పుష్పాలు ఉంచి అంజలి ఘటించారు. అనంతరం వార్ మెమోరియల్ సందర్శనకు గుర్తుగా డిజిటల్ బుక్ లో సంతకం చేశారు.

# మొదలైన 'సర్'

>> గింపునకు ఫాం7లో దరఖాస్తు చేసుకోవాలి. సెప్టెంబరు 18 వరకూ వాటిని పరిశీలించి, అర్హతలు ఉంటే తుది జాబితాలో పేరు చేర్చుతారు. అనర్హులుగా తేలితే తొలగిస్తారు. సెప్టెంబరు 22న ఓటర్ల తుది జాబితా ప్రచురిస్తారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వేలో పాల్గొననున్న బిఎల్ఒలు ప్రతి ఓటరుకూ రెండు ఎన్యుమరేషన్ ఫాంలు ఇస్తారు. వాటిలో ఓటరు పేరు, ఫొటో గుర్తింపుకార్డు నంబరు, చిరునామా వివరాలతో పాటు ఓటరు పాత ఫొటో ముద్రించి ఉంటాయి. మిగతా వివరాలను ఓటరు నింపాలి. అందుకు బిఎల్ఒలు సహకరిస్తారు. పూర్తిచేసిన ఫాంలను బిఎల్ఒలు వచ్చి తీసుకుంటారు. మొత్తం నెలరోజుల పాటు జరిగే ప్రక్రియలో ఎన్యుమరేషన్ ఫాంలు ఇవ్వడానికి, నింపినవాటిని తిరిగి తీసుకోవడానికి మూడుసార్లు బిఎల్ఒలు ప్రతి ఇంటికీ వెళ్తారు. ఇందుకు సంబంధించిన శిక్షణను ఇప్పటికే ఇసి బిఎల్ఒలకు ఇచ్చింది. 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రాతిపదికగా తీసుకుని ప్రస్తుత జాబితాను పరిశీలించి మ్యాపింగ్ చేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 4,16,18,359 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,68,86,239 మందికి 2002లో జరిగిన సర్ ఓటర్ల జాబితాతో ఇప్పటికే మ్యాపింగ్ పూర్తిచేశారు. మరో 1,47,32,120 మంది మ్యాపింగ్ కావాల్సి ఉంది. ఓటర్ల జాబితాలో పేరున్నవారు ఎన్యుమరేషన్ ఫాంతో పాటు, 2002 నాటి జాబితాలో వారి లేదా కుటుంబీకుల వివరాలు పొందుపరిచి ఇస్తే చాలు. ఇతర పత్రాలేవీ అక్కర్లేదు. రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు ఒక్కొక్కరు గరిష్ఠంగా 50 ధ్రువీకరించిన ఫాంలను బిఎల్ఒలకు సమర్పించొచ్చు. 2002 నాటి జాబితాలో మీ పేరుంటే ఆ వివరాలు ఎన్యుమరేషన్ ఫాంలో నింపాలి. అప్పటి జాబితాలో మీ పేరు లేకపోతే మీ తల్లిదండ్రులు లేదా భార్య లేకుంటే భర్త లేదా ఇతరత్రా కుటుంబీకులు, సంబంధీకుల పేర్లు ఎవరివి ఉంటే వారి వివరాలు నమోదు చేయాలి. వీటితో పాటు పుట్టిన తేదీ, ఆధార్, మొబైల్ నంబరు, తండ్రి లేదా సంరక్షకుడి పేరు, తల్లి పేరు, భార్య లేదా భర్త పేరు, వారి ఎపిక్ నంబరు వివరాలు నింపి, కొత్త కలర్ ఫొటోలు అతికించి బిఎల్ఒకివ్వాలి. రెండు ఫాంలలో ఒకదానిపై బిఎల్ఒ సంతకం చేసి దాన్నే రసీదుగా ఓటరుకు ఇస్తారు. దీన్ని భద్రపరుచుకోవాలి. వీటిని బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఒలు) రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్ల నుంచి కూడా పొందవచ్చు. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్ల విషయంలో, గణన (ఎన్యుమరేషన్) ఫారమ్‌ను ఇంటి యజమానికి లేదా కుటుంబంలోని ఇతర సభ్యులకు అందజేస్తారు.పూర్తి చేసిన ఎన్యుమరేషన్ ఫాంలను ఓటర్లు జులై 14లోగా తిరిగి బిఎల్ఒలకు సమర్పించాలి. ఈ ఫాంలు వెనక్కి ఇవ్వనివారి పేర్లు జులై 21న విడుదలయ్యే ముసాయిదా జాబితాలో ఉండవు. ఎన్యుమరేషన్ ఫారాలు వెనక్కి ఇవ్వని ఓటర్లపై బిఎల్ఒలు క్షేత్రస్థాయిలో విచారణ చేస్తారు. తెలుసుకున్న కారణాలను పోలింగ్ కేంద్రంలోని నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తారు. సరైన విచారణ చేపట్టకుండా, నోటీసు ఇచ్చి మాట్లాడే అవకాశం కల్పించకుండా జాబితా నుంచి ఎవరి ఓట్లూ తొలగించరు. ఇఆర్ఒఇ నిర్ణయంపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే, 15 రోజుల్లోపు జిల్లా మేజిస్ట్రేట్ వద్ద లేదా 30 రోజుల్లోపు సిఇఒ వద్ద అప్పీల్ దాఖలు చేయవచ్చు. పోలింగ్ కేంద్రాల వారీగా విభజించిన 2002 నాటి ఓటర్ల జాబితాలు ప్రస్తుతజాబితాలు సిఇఒ ఆంధ్రవెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. వారు ఓటరు వివరాలను పూరించి, ఓటరు తరపున సంతకం చేసి, ఆ ఫారమ్‌ను బిఎల్ఒకు సమర్పించాలి.

16-6Pg3exHMNWJQEGTOCK.qxdO/P:16-6Pg3exHMNWJQEGTOCK.qxd 1/1/02 8:07 AM Page 1



# డిజిటల్ గవర్నెన్స్‌లోనూ గూగుల్ భాగస్వామ్యం




## వివిధ రంగాల్లో గూగుల్‌తో కలిసి పని చేసేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్

## ఎపిలో లాజిస్టిక్ పార్కులు, సప్లై చైన్ సిటీ నిర్మాణానికి విస్తృత అవకాశాలు: సిఎం చంద్రబాబు

## గూగుల్ ఆసియాపసిఫిక్ రీజియన్ అధ్యక్షుడు కరణ్ బజ్వాతో సమావేశమైన సిఎం

**విజయవాడ, జూన్ 15, ప్రభాతవార్తప్రతినిధి:** వివిధ రంగాల్లో సంయుక్తంగా పనిచేసేందుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ నిర్ణయించాయి. సింగపూర్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోమవారం గూగుల్ ఆసియాపసిఫిక్ రీజియన్ అధ్యక్షుడు కరణ్ బజ్వాతో సమావే శమయ్యారు. ఈ మేరకు జరిగిన చర్చల్లో ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ గవర్నెన్స్ రంగాల్లో గూగుల్ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేం దుకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలనే అభిప్రాయానికి ఇరువురు వచ్చారు. అలాగే డిజి టల్ గవర్నెన్స్‌లో గూగుల్ భాగస్వామి కావాలని కరణ్ బజ్వాను ముఖ్యమంత్రి కోరారు. రెండు రోజుల సింగపూర్ పర్యటనకు వెళ్లిన ముఖ్య మంత్రి వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు నిర్వహిం చారు. ఇందులో భాగంగా గూగుల్ ఆసియా పసిఫిక్ రీజియన్ అధ్యక్షుడితో జరిగిన సమావేశంలో వివిధ కీలక అంశాలు ప్రస్తా వనకు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అతిపెద్ద ఏఐ, డేటా సెంటర్, డిజిటల్ మౌలిక సదుపాయాల కేంద్రంగా తీర్చిదిద్దే అంశాలపై చర్చించారు. మరోవైపు ప్రభుత్వ సేవల్లో ఏఐ విని యోగంపై గూగుల్ క్లౌడ్ సహకారాన్ని ముఖ్య మంత్రి కోరారు. ఆధునిక క్లౌడ్ సాంకేతికతలను వినియోగించుకుని రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థను మరింత శక్తివంతం చేయాలనేది తమ సీఎం వివరించారు. అలాగే ఏఐ, మెషిన్ లెర్నిం గ్, క్లౌడ్ టెక్నాలజీలలో యువతకు భారీ స్థాయిలో నైపుణ్యాభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టాలని సీఎం ప్రతిపాదించారు. గూగుల్ క్లౌడ్‌తో కలిసి ఏఐ స్కిల్లింగ్, క్లౌడ్ సర్టిఫికేషన్ కార్యక్రమాలను విస్త రించాలని భావిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలి పారు. విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశా లల్లో ఏఐ, క్లౌడ్ కం ప్యూటింగ్ కేంద్రాల ఏర్పాటు చేసేలా చర్యలు తీసు కుంటున్నామని, దీనికి గూగుల్ నుంచి సహకారం కావాలన్నారు. ఇదే కాకుండా వైద్యసేవలు అందించే విషయంలో సాంకేతికను పూర్తి స్థాయిలో వినియోగించు కుంటూ సంజీవని ప్రాజెక్టు అమలు చేస్తున్నట్ట ముఖ్యమంత్రి చెప్పారు. ఈ ప్రాజెక్టులో గూగుల్ సంస్థ భాగస్వామి కావాలని కోరారు. ఇక డేటా సెంటర్లకు, వివిధ పరిశ్రమలకు అవసరమైన విద్యుత్‌కోసం తాము గ్రీన్ ఎనర్జీ రంగాన్ని ప్రోత్స హిస్తున్నట్టు సీఎం వివరించారు. ఈ మేరకు గ్రీన్ ఎనర్జీ రంగంలో ప్రభుత్వ విజయాలను గూగుల్ ప్రతినిధి కరణ్ బజ్వాకు చంద్రబాబు చెప్పారు.

**లాజిస్టిక్స్ రంగంలో అపార అవకాశాలు:** సింగపూర్ వేదికగా సీఎం చంద్రబాబు జరిపిన వరుస సమావేశాల్లో భాగంగా వైసీహెచ్ లాజిస్టిక్స్ గ్రూప్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ సునీల్ నంబియార్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సప్లై చైన్, లాజిస్టిక్స్ పార్కుల ఏర్పాటుపై వైసీహెచ్ గ్రూప్‌తో సీఎం చర్చించారు. ఆటోమేటెడ్, అత్యాధునిక సాంకేతికతతో కూడిన భారీ సప్లై చైన్ సిటీని ఏపీలో నిర్మించే అంశంపై ఈ సమావేశంలో ప్రస్తావనకు వచ్చింది. ఏపీలో 1,053 కి.మీ సుదీర్ఘ సముద్ర తీరం ఉందని, లాజిస్టిక్స్ పరంగా పెట్టుబడులు పెట్టేందుకు అనేక అనుకూలతలు ఉన్నాయని సీఎం వివరించారు. హైవేలు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే కనెక్టివిటీ ఉందని, లాజిస్టిక్స్ వ్యయం తగ్గించేందుకు ప్రణాళికతో పని చేస్తున్నామంటూ ఏపీలోని లాజిస్టిక్స్ వసతులు, ఉన్న వనరులను వైసీహెచ్ గ్రూప్ ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు రాష్ట్రంలో ఉద్యానరంగంలో రూ.1లక్ష కోట్లు పెట్టు బడులు వస్తున్నాయని ఈ సందర్భంగా సీఎం వెల్లడించారు. ఆక్వాకల్చర్‌లో ఏపీ నెంబర్ 1స్థానం లో ఉందని, ఆహార ఉత్పత్తులకు మరింత విలువ జోడించడం ద్వారా ఎగుమతులు పెరిగాయని వివరించారు. రాష్ట్రం అమలు చేస్తున్న పాలసీలు, అనుకూలతలు చూసి పెట్టుబడులు పెట్టాలని వైసీహెచ్ గ్రూప్‌ను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. ఈ సమావేశాల్లో మంత్రి నారాయణ, వివిధ శాఖల ఉన్నతాధి కారులు పాల్గొన్నారు.

# యుఎన్ హాబిటాట్‌తో సంపూర్ణ భాగస్వామ్యం




## ఎపిలో ‘ రైజప్’ కార్యక్రమం అమలు చేయాలి

## సింగపూర్‌లో యుఎన్ హాబిటాట్ ప్రతినిధులతో సిఎం చంద్రబాబు భేటీ

**విజయవాడ,జూన్15, ప్రభాతవార్తప్రతినిధి:** సింగపూర్‌లో యూఎన్ హాబిటాట్ యూఎన్ హాబిటాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనాక్లాడియా రోస్‌బాక్‌తోను ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలో యూఎన్ హాబిటాట్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఏర్పాటు చేయాలని సీఎం ఈ సందర్భంగా వారిని కోరారు. భూమి కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం వెల్లడించారు. యూఎన్ హాబిటాట్‌తో సంపూర్ణ భాగస్వామ్యం కోరుకుంటున్నామన్నారు. వర్సిటీల మధ్య భాగస్వామ్యం, ప్రణాళిక దశలో ఎస్డీజీను చేర్చడం, ప్రొఫెషనల్స్ నెట్‌వర్క్ సహకారంపైనా చర్చించారు. 2028 నాటికి లక్ష్యాలు చేరేలా కార్యాచరణకు ఎంవోయూ ద్వారా టైమ్‌లైన్ ఉండాలన్నారు. ఏపీ పట్టణాల సుస్థిర అభివృద్ధికి యూఎన్ హాబిటాట్ సహకారం కోరారు. రైజప్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయాలని ప్రతిపాదించారు. వాతావరణ మార్పుల నుంచి తీరప్రాంత నగరాలను రక్షించేందుకు రైజప్ కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. పట్టణాల్లో మురికివాడల అభివృద్ధికి పార్టిసిపేటరీ స్లమ్ అప్‌గ్రేడింగ్ ప్రోగ్రాం అమలుపైనా చర్చించారు. సానుకూలంగా స్పందించిన యూఎన్ హాబిటాట్ ప్రతినిధులు.



## యువ ఆర్చర్ ధీరజ్‌కు సిఎం చంద్రబాబు ప్రశంసలు

**విజయవాడ, జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయ వాడకు చెందిన యువ ఆర్చర్ ధీరజ్ బొమ్మదేవరపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసల వర్షం కురిపించారు. టర్కీలోని అంటాల్యాలో జరిగిన ఆర్చరీ వరల్డ్ కప్ స్టేజ్3 పోటీల్లో ధీరజ్ రెండు స్వర్ణ పతకాలు సాధించి చరిత్ర సృష్టించడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ టోర్నీలో ధీరజ్ అసాధారణ ప్రదర్శన కనబరిచారు. మిక్స్‌డ్ టీమ్ విభాగంలో కుంకుమ్ అనిల్ మోహోద్‌తో కలిసి దక్షిణ కొరియా అగ్రశ్రేణి జోడీని ఓడించి స్వర్ణం కైవసం చేసుకున్నారు. అనం తరం అదే రోజు జరిగిన పురుషుల వ్యక్తిగత రికర్వ్ ఫైనల్‌లో ఒలింపిక్ పతక విజేత లీ వూసియోక్‌పై 73 తేడాతో ఘనవిజయం సాధించి, తన కెరీర్‌లో తొలి వ్యక్తిగత వరల్డ్ కప్ స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకున్నారు. ఈ ఘనతపై ముఖ్యమంత్రి చంద్రబాబు సామాజిక మాధ్యమాల వేదికగా స్పందించారు. ‘బలమైన ప్రత్యర్థులపై అద్భుత ప్రదర్శన కనబర్చి ధీరజ్ సాధించిన ఈ విజయం రాష్ట్రానికే కాకుండా యావత్ దేశా నికి గర్వ కారణమన్నారు.


**సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్సెస్ మరియు ట్రైనింగ్ (CCRT)**

సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం

ప్లాట్ నం.15 A, సెక్టార్-7, ద్వారక, న్యూఢిల్లీ - 110075

సాంస్కృతిక మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం

**2026-27 సంవత్సర బ్యాచ్ కొరకు సాంస్కృతిక రంగంలోని అసాధారణ ప్రతిభావంతులైన వ్యక్తులకు సీనియర్/జూనియర్ ఫెలోషిప్‌ల ప్రదానం**

భారత ప్రభుత్వ, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ CCRT ద్వారా సంస్కృతికి సంబంధించిన కొత్త ఏరియాలు మరియు ప్రదర్శన, సాహితీ, దృశ్య/ప్లాస్టిక్ కళల రంగంలో పరిశోధనా సంబంధిత ప్రాజెక్టులు చేపట్టడానికి జూనియర్ మరియు సీనియర్ ఫెలోషిప్ ప్రదానం కొరకు, ఆఫ్‌లైన్ దరఖాస్తులు కోరబడుతున్నవి.

2026-27 సంవత్సరానికి **15వ జూన్, 2026** తేదీ నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. ఈ సంవత్సరానికి 200 జూనియర్ మరియు 200 సీనియర్ ఫెలోషిప్‌లు ఉన్నాయి. పథకాల వివరాలు, దరఖాస్తుదారులకు సూచనలు, అర్హతా నిబంధనలు/ప్రమాణం మరియు దరఖాస్తు నమూనా CCRT మరియు భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖ యొక్క క్రింది వెబ్‌సైట్స్‌పై ఉన్నాయి.

www.indiaculture.nic.in & www.ccrtindia.gov.in

ఆఫ్‌లైన్ దరఖాస్తులు మాత్రమే అంగీకరించబడతాయి

పైన పేర్కొనబడిన CCRT, న్యూఢిల్లీ చిరునామాకు పూర్తిగా నింపిన దరఖాస్తు ఫారంను పోస్ట్ ద్వారా లేదా స్వయంగా వగైరాగా దాఖలు చేయటానికి చివరి తేదీ 31వ జూలై, 2026.

**CBC 09127/11/0005/2627**


## ఎపిలో ఏ రంగంలోనైనా పెట్టబడులు పెట్టవచ్చు

## సిఐఐ సిఎం చంద్రబాబు భేటీ

## పాల్గొనపరు పారిశ్రామిక వేత్తలు

**విజయవాడ,జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** సింగపూర్‌లో సోమవారం సీఐఐ ఏపీ బిజినెస్ డెలిగేషన్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు., భేటీలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలకు చెందిన పారి శ్రామిక వేత్తలు ప్రపంచంలో అనేక చోట్ల కార్యకలాపాలు నిర్వహి స్తున్నారన్నారు. అన్ని రంగాల్లో తెలుగు పారిశ్రామిక వేత్తలు ఉన్నారు. మారు తున్న కాలానికి అనుగుణంగా అవకాశాలను అందిపుచ్చుకోవాలి.


Vi!

## మాతో చెప్పండి

మేము మీకు సాధ్యమైనంత మెరుగైన సేవలను అందించాలని ప్రయత్నిస్తుంటాము. కారణం ఏదైనా సరే, మేము అందించే సేవలతో మీరు సంతృప్తిగా లేకుంటే లేదా ఏదైనా సందేహాలు ఉంటే, దయచేసి మమ్మల్ని సంప్రదించండి. సాధ్యమైనంత త్వరగా మేము పరిష్కరిస్తాము.

**Vi కేర్**

మీరు సంవత్సరంలోని అన్ని రోజులు, అన్ని సమయాలలోనూ అనగా 24 గంటలూ మమ్మల్ని Vi కేర్ పై సంప్రదించవచ్చు. ఏదైనా ఫిర్యాదులు లేదా సర్వీసు అభ్యర్థనలు ఉంటే, దయచేసి మా కస్టమర్ కేర్ నంబర్ 198 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి. మా ఉత్పత్తులు మరియు సర్వీసుల వివరాల కోసం, దయచేసి డయిల్ చెయ్యండి *199# మరియు మీ అకౌంట్ వివరాల కోసం, సాధారణ సమాచారం నంబర్ 199 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి మీ Vi మొబైల్ ఫోన్‌తో. వ్యక్తిగత సహకారం కోసం మీరు మా కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్‌తో కూడా మాట్లాడవచ్చు. ఖాతాకు సంబంధించిన సమాచారం, ప్లాన్స్, బిల్లు చెల్లింపులు, మరింత సమాచారం కోసం గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆప్ స్టోర్ నుంచి Vi ఆప్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి. Vi ఖాతా, అత్యుత్తమ ఆఫర్స్, ఇంకా మరిన్ని అప్‌డేట్స్ కోసం 9654297000 పైన వాట్సాప్ ద్వారా మమ్మల్ని సంప్రదించవచ్చు.

**VAS డియాక్టివేటింగ్ ప్రక్రియ**

మీరు సబ్‌స్క్రైబ్ చేసుకున్న వ్యాల్యూ యాడెడ్ సర్వీసులను IVR లేదా SMS ద్వారా సులభంగా డియాక్టివేట్ చేయవచ్చును.

- మీరు మా టోల్-ఫ్రీ నంబర్ 155223కి ఫోన్ చేయవచ్చు. భాషను ఎంచుకున్న తర్వాత, డియాక్టివేట్ ఎంపికతో సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితాను తెలియజేయడం జరుగుతుంది.
- ప్రత్యామ్నాయంగా, మీరు 155223కి STOP అని SMS చెయ్యవచ్చును. బదులుగా సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితా SMS ద్వారా పంపించబడుతుంది. మీరు డియాక్టివేట్ చేసుకోవలసిన సర్వీసుని ఎంచుకొని SMS చేయవలెను. మీ SMS అందిన సమయం నుండి 4 గంటలలోపు సర్వీసును డియాక్టివేట్ చేయబడుతుంది.

**సిమ్ వాడుకలో లేని యెడల వినియోగదారునికి సమాచారం**

- వాడుకలో ఉంచని ప్రీపెయిడ్ వినియోగదారులు అంటే, వరుసగా 90 రోజుల వ్యవధి వరకు ఇన్‌కమింగ్/ఔట్‌గోయింగ్ వాయిస్ లేదా వీడియో కాల్ ఔట్‌గోయింగ్ SMS, డేటా వినియోగం లేకుండా మరియు ₹20 లేదా అంతకుమించి బ్యాలెన్స్ ఉంటే, Vi ₹20 డెబిట్ చేసి మరియు ఆటోమేటిక్ నంబర్ రిటెన్షన్ స్కీమ్ (ఏఎన్ఆర్ఎస్) కింద వినియోగం లేని వ్యవధిని 1 నెల వరకు పొడిగిస్తుంది.
- బ్యాలెన్స్ ₹20 కంటే తగ్గేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది, దాని తర్వాత నంబర్ శాశ్వతంగా డిస్కనెక్ట్ చేయబడుతుంది.
- ₹20 చెల్లించి వినియోగదారులు డిస్కనెక్షన్ అయిన 15 రోజులలోపున నంబర్‌ని తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు.
- పోస్ట్‌పెయిడ్ వినియోగదారులు నామమాత్రపు ఛార్జీలు ₹150/3 నెలలకు మాత్రమే చెల్లించి వారి నంబర్‌ని సురక్షితం చేసుకోవచ్చు.

**అప్పీలేట్ అధికారికి ఫిర్యాదు**

Vi కేర్ అందించిన పరిష్కారంతో మీకు సంతృప్తి కలగకుంటే, మా అప్పీలేట్ అధికారి శిరీష్ తుంగారే, కస్టమర్ సర్వీస్ హెడ్‌కి మీరు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు నంబర్‌ని తెలియజేస్తూ మా కస్టమర్ సర్వీస్ ఏజెంట్స్ ద్వారా 198 (టోల్-ఫ్రీ)/ 9948002240 పై కాల్ చేసి లేదా; appellate.ap@vodafoneidea.comకి ఈమెయిల్ చేసి లేదా శిరీష్ తుంగారే, వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ ఆదిత్యా బిర్లా గ్రూప్ మరియు వొడాఫోన్ భాగస్వామ్యం, (CIN - L32100GJ1996PLC030976), Vi, 2వ అంతస్తు, వరుణ్ టవర్స్ II, బేగంపేట్, హైదరాబాద్- 500016 కి పోస్ట్ చేయడం ద్వారా, మీ ఫిర్యాదు పరిష్కరించబడిన తర్వాత 30 రోజులలోపు అప్పీలేట్ ఫిర్యాదు నమోదు చేయవచ్చు. మీరు ఫిర్యాదు చేసిన ప్రతిసారి డాకెట్ నంబర్ మరియు ఫిర్యాదు పరిష్కరించడానికి పట్టే సమయం, SMS ద్వారా పొందుతారు. మరింత సమాచారం, ఇంకా నియమ మరియు నిబంధనల కోసం www.myvi.inకి లాగ్ ఆన్ అవ్వండి.

**రిజిస్టర్డ్ కార్యాలయం**

వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ సుమన్ టవర్, ప్లాట్ నం. 18, సెక్టర్ 11, గాంధీనగర్- 382011, గుజరాత్ ఫో: +91 796671 4000

Vi వెబ్‌సైట్: www.myvi.in

9848012345


# నేడు వరల్డ్ సిటీస్ సదస్సులో పాల్గొననున్న సిఎం చంద్రబాబు

## బిజినెస్ రోడ్ షోకు హాజరుకానున్న ముఖ్యమంత్రి

## రాష్ట్రానికి పెట్టుబడులు, అమరావతి అభివృద్ధిపై వివిధ సంస్థల ప్రతినిధులతో సిఎం వరుస భేటీలు

**విజయవాడ,జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** సింగపూర్‌లో రెండో రోజు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వివిధ కీలక సమావేశాల్లో పాల్గొననున్నారు. రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ, అమరావతి రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రణాళికలు, సెమీకండక్టర్ రంగ విస్తరణే లక్ష్యంగా మంగళవారం పలు అంతర్జాతీయ ప్రతినిధుల బృందాలు, ప్రపంచ స్థాయిపారిశ్రామికవేత్తలతో సీఎం చంద్రబాబు చర్చలు జరపనున్నారు. వరల్డ్ సిటీస్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి కీలకోపన్యాసం చేయనున్నారు. ముందుగా కాకతీయ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీబీఎన్ 361 ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఆసియాపసిఫిక్ సెమికాన్ ఎకోసిస్టమ్‌పై నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరవుతారు. తర్వాత సుర్బానా జురాంగ్ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారు. పట్టణాభివృద్ధి ప్రణాళికలపై సుర్బానా జురాంగ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, నిపుణులతో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా చర్చిస్తారు. మధ్యాహ్నం సింగపూర్ ఉప ప్రధాని, వాణిజ్యపరిశ్రమల శాఖ మంత్రి గాన్ కిమ్ యాంగ్, విదేశాంగ శాఖ సహాయ మంత్రి గాన్ సియో హువాంగ్, ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశం కానున్నారు. అలాగే వరల్డ్ సిటీస్ సమ్మిట్‌లో లీడర్‌షిప్ ప్లీనరీ2 విభాగంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. వరల్డ్ సిటీస్ సమ్మిట్ ఎగ్జిబిషన్ స్టాళ్లు, సింగపూర్ పెవిలియన్, గూగుల్ స్టాళ్లను పరిశీలిస్తారు. సాయంత్రం సిట్రియం ప్రతినిధులతో సమావేశమై పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఎనర్జీ, మెరైన్ రంగాలపై చర్చిస్తారు. అనంతరం ఐహెచ్‌సీ, సీఐఐ పీఎస్ 2026 బిజినెస్ రోడ్‌షోలో పాల్గొని ఏపీ వ్యాపార ప్రతినిధుల బృందంతో కలిసి పెట్టుబడిదారులతో ముఖాముఖి చర్చిస్తారు. దీంతో రెండు రోజుల సింగపూర్ పర్యటన ముగుస్తుంది. ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాల్లో మంత్రి నారాయణ, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. మంగళవారం రాత్రికి సింగపూర్ నుంచి తిరుగు ప్రయాణమై స్వదేశానికి చేరుకుంటారు.

# ఎలైట్ బిజినెస్ మీట్ పై కలెక్టర్ సమీక్ష

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త:** జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి కొత్త ఊపునిచ్చే లక్ష్యంతో ఈనెల 22న ఒంగోలులో నిర్వహించనున్న ఎలైట్ బిజినెస్ మీట్ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఒంగోలులోని ఎస్‌జీవీఎస్ కన్వెన్షన్ హాల్‌లో జరగనున్న ఈ సమావేశాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఉన్న సహజ వనరులు, మానవ వనరులు, పారిశ్రామిక అవకాశాలు, రవాణా సదుపాయాలు, పోర్టులకు అనుసంధానం, పారిశ్రామిక పార్కుల వివరాలను పెట్టుబడిదారులకు సమగ్రంగా వివరించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం ఉందని, పెట్టుబడిదారులను ఆకర్షించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.

## FORMAT C-7

**(For Political Party to Publish in website, Newspaper, TV)**

**Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also to why other individuals without criminal antecedents could not be selected as candidates.**

(As per the Commission's directions issued in Pursuance of the order Dt.13.02.2020 of the Hon'ble Supreme Court in Contempt Petition (C) No.2192 of 2018 in WP(C) No.536 of 2011)

Name of the Political Party : **JANASENA PARTY**
Name of Election : **To the Council of States (Rajya Sabha) by the Members of the Legislative Assembly**
Name of State / UT : **Andhra Pradesh**
Name of the Candidate : **Lingamaneni Ramesh**

| Sl.No | | | |
|---|---|---|---|
| 1. | Criminal Antecedents | | |
| A. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.292/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| B. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.294/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| C. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.296/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| D. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.311/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | Crl.P.No.15836/2024 is Reserved for Orders before the Hon'ble High Court of Telangana at Hyderabad for Quashing of the Proceedings and there is Stay of all Further Proceedings vide Order Dt.03.01.2025 and extended vide Order Dt.06.05.2026 |
| E. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.313/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| F. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.314/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| G. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.315/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| H. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.345/2021 |
| | c. | Name of the Court | VI Metropolitan Magistrate Court, Hyderabad |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | Crl.P.No.284/2025 is Reserved for Orders before the Hon'ble High Court of Telangana at Hyderabad for Quashing of the Proceedings and there is Stay of all Further Proceedings vide Order Dt.24.01.2025 and extended vide Order Dt.06.05.2026. |
| I. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.819/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| J. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.1160/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| K. | a. | Nature of Offence | One of the Directors of Company that had allegedly issued the Cheque which was dishonoured |
| | b. | Case No. | S.T.C.NI.No.1192/2022 |
| | c. | Name of the Court | XIIth Additional Chief Metropolitan Magistrate Court, Kukatpally |
| | d. | Whether Charges have been framed or not | NO |
| | e. | Date of Conviction, if any | NO |
| | f. | Details of Punishment undergone, if any | NO |
| | g. | Any other information required to be given | NO |
| 2. | The reasons for the Selection of the Candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate and not mere winnability at the Polls (Not more than 100 Words) | | Sri.Lingamaneni Ramesh has been selected in recognition of his distinguished achievements as an entrepreneur, institution builder and philanthropist, and for his proven contribution to economic development, infrastructure growth and social welfare. He has consistently supported initiatives in education, healthcare and community development, demonstrating a sustained commitment to public service. Associated with Jana Sena Party since its formative years, he has shown unwavering dedication, integrity and loyalty to its ideals. His extensive experience in industry, governance-related matters and public affairs is expected to contribute valuable practical insights and informed perspectives to the deliberations of the Rajya Sabha. |
| 3. | Reasons as to why other individuals without Criminal antecedents could not be selected as Candidates (Not More than 100 Words) | | Upon a comparative assessment of merit, experience, contribution to public life and suitability for parliamentary responsibilities, Sri.Lingamaneni Ramesh was found to be the most appropriate candidate. The pending cases against him primarily arise from complaints under Section 138 of the Negotiable Instruments Act in connection with his position as Director of a company and do not involve allegations of moral turpitude, violence, corruption or offences against society. Moreover, one of the similar cases has already been quashed by the Hon'ble High Court of Telangana at Hyderabad, while in two other matters, proceedings are presently stayed and orders have been reserved. His distinguished professional achievements, philanthropic contributions and long-standing commitment to the Party's ideals outweighed such considerations. |

**RAM TALLURI, GENERAL SECRETARY, JANASENA PARTY.**

16-6Pg7exHMNWJQE.qxd:16-6Pg7exHMNWJQE.qxd 1/1/02 7:17 AM Page 1



# గత ప్రభుత్వ పాలనలో విశ్వసనీయత కోల్పోయిన ఎక్సైజ్ శాఖ : మంత్రి కొల్లు రవీంద్ర



**సచివాలయం,జూన్ 15,ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషించే ఎక్సైజ్ రంగాన్ని గత ప్రభుత్వ హయాంలో అవినీతి,అక్రమాలు,విధాన పరమైన వైఫల్యాలు,పారదర్శకత లేమి తీవ్రంగా దెబ్బతీశాయని రాష్ట్ర ఎక్సైజ్,గనులు భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.ప్రజల అభిరుచులు, మార్కెట్ అవసరాలు,ప్రభుత్వ ఆదాయ ప్రయోజనాలను పూర్తిగా విస్మరించి అమలు చేసిన విధానాల వల్ల రాష్ట్ర ఎక్సైజ్ వ్యవస్థ విశ్వసనీయత కోల్పోయిందని ఆయన అన్నారు.సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే ఎక్సైజ్ రంగ పునర్వ్యవస్థీకరణ అత్యంత ప్రాధాన్యత అంశంగా గుర్తించి,సమగ్ర సంస్కరణలకు శ్రీకారం చుట్టిందన్నారు. గతంలో ఏర్పడిన అవ్యవస్థను సరిదిద్దడంతోపాటు, పారదర్శకత, సాంకేతికత, వినియోగదారుల స్నేహ్య,నాణ్యత నియంత్రణ,ఆదాయ వృద్ధి అనే ఐదు అంశాలపై ఆధారపడి కొత్త ఎక్సైజ్ విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ (ఎక్సైజ్) శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా,ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ కమీషనర్ చామకూరి శ్రీధర్,ప్రొహిబిషన్ ఎక్సైజ్ (ఎన్‌ఫోర్స్ మెంట్) డైరెక్టర్ రాహుల్‌దేవ్ శర్మ పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి నేడు విజయవాడ రాక

**విజయవాడ,జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి జూన్ 16న విజయవాడ నగరంలో విస్తృత పర్యటన చేపట్టనున్నట్లు బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ తెలిపారు.పర్యటనలో భాగంగా ఉదయం 6 గంటలకు వన్‌టౌన్‌లోని వాజ్‌పేయి పార్కును సందర్శించి స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొనడంతో పాటు మొక్కలు నాటి, స్థానిక ప్రజలతో "చాయ్ పే చర్చ" నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 10 గంటలకు ఇంద్రకీలాద్రిపై శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.ఉదయం 11 గంటలకు కేంద్ర ప్రభుత్వ నిధులతో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన రాయనపాడు నూతన రైల్వే స్టేషన్‌ను సందర్శించి అక్కడి అభివృద్ధి పనులను పరిశీలిస్తారు.మధ్యాహ్నం 12 గంటలకు విజయవాడ నగర ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సుమారు రూ.2,700 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న విజయవాడ పశ్చిమ బైపాస్ రహదారి పనులను పరిశీలించి అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు.మధ్యాహ్నం 12:30 గంటలకు లోటస్ ల్యాండ్‌మార్క్‌లో ప్రముఖ యువ సంగీత విద్వాంసురాలు గుడిపాటి లలిత ని వారి నివాసంలో కలిసి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలనలోని సాధించిన విజయాలను వివరిస్తూ ప్రత్యేక పుస్తకాలను అందజేస్తారు. మధ్యాహ్నం 1:15 గంటలకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ సుజనా చౌదరి గారి నివాసంలో మర్యాదపూర్వక భేటీ అవుతారు. సాయంత్రం 5 గంటలకు బెంజ్ సర్కిల్ సమీపంలోని మునిసిపల్ ఎంప్లాయిస్ కాలనీలో గల ఏ ప్లస్ కన్వెన్షన్ లో రోటరీ క్లబ్ సభ్యులు, మేధావులతో నిర్వహించే ప్రత్యేక సమావేశంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రసంగిస్తారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు,కార్యక్రమా విజయవంతం చేయాలన్నారు.

# పదవుల కోసం కాదు పేట్రియాటిజంతో ఢిల్లీ వచ్చాం

## ఢిల్లీ మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ భక్తి సమగ్రత రాబోయే తరాలకు చాలా వసరం. దానిని జనసేన పార్టీ బాధ్యతగా ముందుకు తీసుకెళ్లేలా పనిచేస్తుంది. ఇందలో భాగంగానే దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ సమైక్యత కోసం సేన ప్రస్థానం అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార , పౌర సరఫరాల శాఖ మంత్రి నాదంఎడ్ల మనోహర్ తెలిపారు. జాతీయ సమైక్యతను చాటి చెబుతూ దేశ్యాప్తంగా ఈ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ సమావేశం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వికసిత్ భారత్ సాధ నేషన్ ఫస్ట్, కూటమి రెండేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం. జనసేన పార్టీ 12 ఏళ్ల ప్రస్థానం, రాజకీయాల్లో జెన్ జీ పాత్ర అనే ఐదు అంశాలపై చర్చించామని వెల్లడించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం, దేశం కోసం ప్రాణాలు, జీవితాలను త్యాగం చేసిన మహనీయు ఆశయాలను ముందకు తీసుకెళ్లడం.



సమాజంలో కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో విభేదాలు సృష్టించకుండా, అందరికీ సమానంలో అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించడం అనే అంశాలపై పవన్ కల్యాణ్ ప్రారంభోపన్యాసంలో దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ,ఎంపీలు వల్లభనేని బాలశౌరి , తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ ,ఏపీ టీడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ పాల్గొన్నారు.

# తాడిపత్రిలో పొలిటికల్ హీట్

## రంగంలోకి దిగిన మంత్రి టీజీ భరత్

## ప్రభుత్వ పెద్దల స్పష్టమైన హామీతో ఎస్పి గ్రీవెన్స్ కార్యక్రమం తాత్కాలిక వాయిదా



**తాడిపత్రిఅర్బన్, జూన్ 15 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా తాడిపత్రిలో మరోమారు పొలిటికల్ హీట్ చెలరేగింది. రెండు రోజుల క్రితం టిడిపి విజయోత్సవ బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడానికి సిద్ధం కాగా వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు పేరుతో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమానికి పిలుపు ఇవ్వడంతో తాడిపత్రిలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమానికి సిద్ధమయ్యారు. ఇరు పార్టీల నేతలు ఒకేసారి కార్యక్రమాలు చేపట్టడంతో పోలీసులు అనుమతి నిరాకరించి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని అరెస్టు చేసి అనంతపురంకు తరలించారు. టిడిపికి చెందిన మాజీ ఎమ్మెల్యే జె.సి ప్రభాకర్‌రెడ్డి పోలీసులు వైఎస్ఆర్‌సిపి నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని తాడిపత్రిలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదురుగా దాదాపు 6 గంటల పాటు మంచం వేసుకొని నిరసన వ్యక్తం చేసి స్నానం చేయడం జరిగింది. పెద్దారెడ్డి తమ కార్యకర్తలపై తమపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయనపై కేసు నమోదు చేయాలని పట్టు పట్టడంతో పోలీసులు కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ కాపీని జె.సి ప్రభాకర్‌రెడ్డికి అందజేయడంతో నిరసన విరమించి సోమవారం పెద్దారెడ్డి బాధితులతో కలిసి అనంతపురం కేంద్రంలో జిల్లా ఎస్పి కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమంలో వినతిపత్రం అందజేస్తామని పిలుపునిచ్చారు. దాదాపు 100 వాహనాలతో టిడిపి నాయకులు కార్యకర్తలు వెళ్లడానికి సిద్ధం కాగా ప్రభుత్వ పెద్దలు రంగంలోకి దిగారు. అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి టీజీ భరత్, టిడిపి జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు జె.సి ప్రభాకర్‌రెడ్డి నివాసానికి వెళ్లి జె.సి ప్రభాకర్‌రెడ్డితో చర్చలు జరిపారు. వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వంలో టిడిపి నాయకులు, కార్యకర్తలపై జరిగిన దాడులు అక్రమ కేసుల గురించి చర్చించారు. అధికారంలో ఉన్న కేతిరెడ్డి పెద్దారెడ్డికి పోలీసులు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వారి దృష్టికి జె.సి ప్రభాకర్‌రెడ్డి తీసుకొచ్చారు. ఎన్నికల ఘర్షణలో చాలామంది టీడీపీ నాయకులు, కార్యకర్తలకు ఘర్షణకు సంబంధం లేకున్నా రౌడీ షీట్లు తెరిచారని వాటిని మూసివేయాల్సిందిగా కోరారు. జిల్లాలో వైఎస్ఆర్‌సిపి నాయకులు టిడిపి వారిపై చేస్తున్న దాడులు దౌర్జన్యాలపై చర్చించారు. జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్న అంశాలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేగా చర్యలు తీసుకుంటామని మంత్రి టీజీ భరత్ స్పష్టమైన హామీ ఇవ్వడంతో జె.సి ప్రభాకర్‌రెడ్డి అనంతపురం పర్యటన రద్దు చేసుకున్నారు. అధికారంలో ఉన్న ప్రభుత్వంపై జె.సి ప్రభాకర్‌రెడ్డి ధిక్కారస్వరం పెంచడంతో ఆయనను శాంతింప చేయడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతుందోనని మేధావులు భావిస్తున్నారు. తాడిపత్రి ప్రజల కోసం తాను పార్టీ, ప్రభుత్వ విధానాలు లెక్కచేయని తాడిపత్రి ప్రజల కోసం తాను ఎంత దూరం అయిన వెళతానని జె.సి ప్రభాకర్‌రెడ్డి ప్రకటించడం కొసమెరుపు.

# తండ్రి మందలింపుతో యువకుడు మృతి

**రాజవొమ్మంగి,జూన్ 15, ప్రభాతవార్త:** పనులకు వెళ్లి సంపాదించిన డబ్బులతో మద్యం సేవించి దుర్వినియోగం చేయడంపై కొడుకును తండ్రి మందలించడంతో బాటు సెల్ ఫోన్ తండ్రి ఇవ్వలేదని మనస్తాపం చెంది పురుగులు మందు త్రాగిన గిరిజన యువకుడు కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతూ మరణించిన సంఘటన.పోలీసులు తెలిసిన వివరాలు ఇలా ఉన్నాయి. పోలవరం జిల్లా వంచంగి గ్రామానికి చెందిన కోసూరి రాంబాబు, కూటమ్మ దంపతులకు ఇద్దరు మగ సంతానం కలరు. మొదటి అబ్బాయి కోసూరి శివకుమార్ రెడ్డి ( 19) సం. వ్యవసాయ పనులు చేస్తూ వచ్చిన డబ్బులతో మద్యం సేవిస్తున్నాడు. ఈనెల 12 తేదీ రాత్రి మద్యం సేవించి వచ్చి భోజనం చేయకుండా తండ్రిని సెల్ ఫోన్ అడగడంతో ఇవ్వనని అన్నాడు. భోజనం చేయకుండా మనస్తాపం చెంది అదే రోజు రాత్రి 11.30 ని. సమయంలో పురుగుమందు త్రాగడంతో కుటుంబీకులు ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు.

అక్కడ నుండి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ శివకుమార్ రెడ్డి మరణించాడు. తండ్రి రాంబాబు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్. ఐ చినబాబు తెలిపారు. సోమవారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కుటుంబీకులు సమక్షంలో శవపంచనామా నిర్వహించడం పోస్ట్ మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు.

# దుర్గమ్మ ఆలయంలో భద్రతకు పటిష్టమైన యాక్షన్‌ప్లాన్

**ఇంద్రకీలాద్రి, జూన్ 16, ప్రభాతవార్త :** దుర్గమ్మవారి ఆలయంలో పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, సామాన్య భక్తులకు సౌకర్యవంతమైన దర్శనాన్ని కల్పించడంతో పాటు, ఆలయ భద్రతను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఒక పటిష్టమైన యాక్షన్ ప్లాన్‌ను అమలు చేస్తున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. రానున్న రోజుల్లో విశేష ఉత్సవాలు ఉన్నందున, దేవస్థాన భద్రత మరియు భక్తుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సోమవారం ఉదయం దేవస్థాన కార్యాలయంలో నగర పోలీస్ అధికారులు, వైదిక సిబ్బంది, ఆలయ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఈవో మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో ఎలాంటి భద్రతా లోపాలకు తావులేకుండా డివోటీ ఫ్రెండ్లీ తరహా లోనే ఇంద్రకీలాద్రిపై మూడంచెల భద్రతా తనిఖీ విధానాన్ని ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇంద్రకీలాద్రి అభివృద్ధి విషయంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, దేవాదాయ శాఖ,నగరపోలీస్, రెవిన్యూ, మున్సిపల్ కార్పొరేషన్, ధర్మకర్తల మండలి లతో సంయుక్తముగా ముందుకు సాగుతామని ఈవో వివరించారు.

**నూతన వైదిక కమిటీ:**

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం 5 సభ్యులతో నూతన వైదిక కమిటీ ఏర్పాటు చేస్తూ ఇఓ నియమించారు. స్థానాచార్య వి శివప్రసాద్ శర్మ, వేద పండితులు ఎం షణ్ముఖ శాస్త్రి, ప్రధాన అర్చకులు ఎల్ దుర్గా ప్రసాద్, ఉప ప్రధాన అర్చకులు కెవెన్‌విడిఎం ప్రసాద్, బి శంకర శాండిల్య లను ఈ కమిటీలో నియమించారు.

# డిఎస్సీ నియామకాలపై వైసిపిది విష ప్రచారం: విష్ణు వర్ధన్‌రెడ్డి

**అనంతపురం సిటీ, జూన్ 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన డిఎస్సీ పై వైసిపి విష ప్రచారం చేస్తోందని బిజెపి సీనియర్‌నేత, కేంద్ర యువజన మంత్రిత్వ శాఖ జాతీయ వైస్ చైర్మన్ విష్ణు వర్ధన్‌రెడ్డి విమర్శించారు. నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కనంపల్లి చిరంజీవిరెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు అంకాల రెడ్డి, మీడియా అధికార ప్రతినిధి వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డితో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే 16,347 ఉపాధ్యాయ పోస్టుల నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. అయితే నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దానిని అడ్డుకునేందుకు అనేక కేసులను వేయించారన్నారు. అయినప్పటికీ వీటిని అధిగమించి డిఎస్సీ నియామకాలు చేపడితే పోస్ట్ కోటా పేరిట అక్రమాలు జరిగాయంటూ అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం వైసిపికి ఇష్టం లేదని ఆయన మండి పడ్డారు. ఇప్పటికైనా వైసిపి తన వైఖరిని మార్చుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సూర్యప్రకాష్, నాగేంద్ర, చంటి, చక్రధర్ యాదవ్, దామోదర్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టులో సాయి కృష్ణ తల్లి పిటిషన్

**విజయవాడ,జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పోలీసులపై హైకోర్టులో ఏబిఎస్ కార్పస్ పిటిషన్ దాఖలైంది.ఒక కేసులో నేరం అభియోగిస్తూ గాదె సాయి కృష్ణ అనే యువకున్ని విజయవాడ కృష్ణలంక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే నెలరోజులైనా అతని ఆచూకీ.సమాచారం లేకపోవడంతో సాయి కృష్ణ తల్లి. బెజవాడ బార్ అసోసియేషన్‌ని ఆశ్రయించింది.తన బిడ్డ ఉంటే చూపించండి.. చనిపోతే బాడీని అప్పజెప్పండి.. అంటూ కన్నీటి పర్యంతం అయింది.తన కొడుకు చనిపోయాడని సీఐ నాగరాజు చెప్పినట్లు ఆమె ఆరోపించింది.తాము అరెస్ట్ చేయలేదంటూ బార్ అసోసియేషన్ సీఐ నాగరాజు చెప్పారు.దీంతో మార్కాపురం వెళ్లి విచారించిన బార్ అసోసియేషన్ సభ్యులు, అక్కడి వారి సమాచారంతో సాయికృష్ణని కృష్ణలంక పోలీసులు అరెస్ట్ చేసినట్లు నిర్ధారించుకున్న బార్ అసోసియేషన్ సభ్యులు దాంతో న్యాయివాదు కోర్టులో కేసు దాఖలు చేసారు.హైకోర్టులో సైతం ఏబిఎస్ కార్పస్ పిటిషన్ దాఖలైంది.

# గరుడ వారధిపై నుండి దూకి వ్యక్తి ఆత్మహత్య

**తిరుపతి,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరంలో సోమవారం సాయంత్రం దారుణం జరిగింది. తిరుచానూరు సమీపంనుండి కపిలతీర్థం కూడలి వరకు గరుడ వారధి ఉంది. యాత్రికుల వాహనాల రాకపోకలకు అనుగుణంగా ఉన్న ఈ వారధిపై తరచూ యువతీయువకులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. సోమవారం సాయంత్రం గరుడ ఫ్లైఓవర్ నుండి దూకి ఓ యువకుడు (35)ఆత్మహత్య చేసుకున్నాడు.తిరుపతి అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని లీలామహల్ కూడలి సమీపంలో ఈ సంఘటన జరిగింది. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా గుర్తించారు. యువకుడు జేబులో ఉన్న సెల్‌ఫోన్ పగలిపోవడంతో ఫోన్ ఆధారంగా యువకుడిని గుర్తించే పనిలో పోలీసులు చర్యలు తీసుకున్నారు. మృతదేహాన్ని రుయా మార్చురీకి తరలించిన అలిపిరి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# కనిగిరి ఆర్డీవో కార్యాలయంలో ఏసీబీ దాడులు

## రూ.25వేలు లంచం తీసుకుంటూ డిప్యూటీ తహసీల్దార్ అరెస్టు

**కనిగిరి, జూన్ 15, ప్రభాతవార్త:** కనిగిరి ఆర్డీవో కార్యాలయంలో సోమవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు నిర్వహించిన ఆకస్మిక దాడులు సంచలనం రేపాయి. ఓ రైతు నుంచి రూ.25వేలు లంచం తీసుకుంటున్న సమయంలో డిప్యూటీ తహసీల్దార్ పృద్విరాజ్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. తెలిసిన వివరాల ప్రకారం.. రైతుకు సంబంధించిన ఓ అధికారిక పని నిమిత్తం డిప్యూటీ తహసీల్దార్ పృద్విరాజ్ రూ.25వేలు లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో బాధిత రైతు ఒంగోలు ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ఆధారంగా అధికారులు పక్కా ప్రణాళికతో వల పన్ని లంచం స్వీకరిస్తున్న సమయంలోనే పృద్విరాజ్‌ను పట్టుకున్నారు. అనంతరం ఏసీబీ అధికారులు కనిగిరి ఆర్డీవో కార్యాలయంలో సంబంధిత రికార్డులు, పత్రాలను పరిశీలిస్తూ సోదాలు నిర్వహించారు. రాత్రి వరకు తనిఖీలు కొనసాగినట్లు సమాచారం. ఈ ఘటనతో ఆర్డీవో కార్యాలయంలో ఒక్క సారిగా కలకలం రేగింది. ప్రభుత్వ కార్యాలయంలో ఏసీబీ దాడులు జరగడం స్థానికంగా చర్చనీయాంశమైంది. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

# 60 యేళ్ల వయసులో ఎపి లాసెట్‌లో

## 9వ ర్యాంకు సాధించిన బొప్పన నాగమల్లేశ్వరరావు

విజయవాడ జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి: చదువుకు వయసు అడ్డుకాదని మరోసారి నిరూపిస్తూ 60 ఏళ్ల వయసులోనే ఏపీ లాసెట్ - 2026 లో రాష్ట్ర స్థాయిలో 9వ ర్యాంకు సాధించి బొప్పన నాగమల్లేశ్వరరావు అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం పెద్దలపాలపర్రు నరగామానికి చెందిన నాగమల్లేశ్వరరావు ఇటీవల ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్‌గా పదవీ విరమణ చేశారు. ప్రస్తుతం నరసాపురంలో ఉంటున్నారు. పదవీ విరమణ అనంతరం తనకు ఉన్న న్యాయ విద్యపై ఆసక్తితో మూడు సంవత్సరాల ఎల్ఎల్‌బీ కోర్సులో ప్రవేశం ఏపీ లాసెట్ పరీక్షకు హాజరయ్యారు. ఏపీఎస్‌సీహెచ్‌ఈ తరపున తిరపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నిర్వహించిన ఈ పరీక్షలో 100 మార్కులు సాధించి రాష్ట్రంలో 9వ ర్యాంకు పొందారు.

# ఉద్యోగుల సమస్యలే మా అజెండా: విద్యాసాగర్

**విజయవాడ జూన్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలే ప్రధాన ఎజెండాగా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ పని చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షరుడు విద్యాసారగ్ స్పష్టం చేశారు. ఆదివారం విజయవడలోని ఏపీ ఎన్జీవో భవన్‌లో నిర్వహించిన పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ ఉద్యోగుల రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దశలవారీగా పురస్కరిస్తుంది. పీఆర్సీ ఐ ఆర్ సరెండర్ లీవ్లఉ తదిత అంశాలపై త్వరలోనే సానుకూల ప్రకటన రావొచ్చు. పదోన్నతుల ప్రక్రియ తుది దశకు వచ్చింది. గత ప్రభుత్వం బకాయిపడిన రూ.21 వేల కోట్లను ఇప్పుడ చెల్లించినా వేతన సవరణ కమిటీ విషయంలో కాలయాపన తగదన్నారు.





# ప్రపంచ ఆధిపత్యానికై అమెరికా అరాచకం

## క్యూబాకు అండగా నిలబడదాం: అరుణ్ కుమార్

**తిరుపతి,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ఆధిపత్యంకై, సహజ వనరులపై పెత్తనం కోసం అమెరికా చేయని అరాచకం దారుణం లేవని అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్ అరుణ్ కుమార్ ఆరోపించారు. అమెరికా యుద్ధోన్మాదం, క్యూబాపై నిర్బంధాన్ని నిరసిస్తూ తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రం, అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం ఆధ్వర్యంలో క్యూబా సంఘీభావ సదస్సు సోమవారం జరిగింది. ఈ సదస్సుకు జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకర రెడ్డప్ప అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్ అరుణ్ కుమార్ ప్రసంగిస్తూ అమెరికా మద్దతుతో ఇజ్రాయిల్ పాలస్తీనా పై సాగిస్తున్న నరమేధం కారణంగా 95ఆస్పత్రులు విద్యాసంస్థలు భవనాలు కూల్చి వేయబడ్డారని ఆఖరుకు పాలస్తీనా దేశంలో మత్తుమందు లేక రోగులకు ఆపరేషన్లు కూడా చేయలేని దుస్థితిలో అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. అత్యంత అధునాతనమైన శాటిలైట్ వ్యవస్థ ఉన్న అమెరికా ఇరాన్లో మొదటి బాంబులు ఓ స్కూలుపై వేసి 168 మంది పసిపిల్లల సాగుకు కారణమైందని వివరించారు. ఆఖరుకు భారత దేశానికి చెందిన ముగ్గురు నావికులను అమానుషంగా అమెరికా చంపివేసినా భారత ప్రధాని కిక్కురు మనకుండా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత శాంతి, సంఘీభావ సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎన్. సతీష్, జిల్లా కన్వీనర్ కేఎన్ఎన్ ప్రసాదరావు, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి, జిల్లా ఉపాధ్యక్షులు వి నాగరాజు, ఐద్వా జిల్లా కార్యదర్శి సాయిలక్ష్మి ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పవిత్ర, వేమన విజ్ఞాన కేంద్రం బాధ్యులు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి స్మగ్లర్లు ఇద్దరు అరెస్టు



**సత్యవేడు, జూన్ 15 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా సత్యవేడు పోలీసులు గంజాయి మాధక ద్రవ్యాలపై ప్రత్యేక దృష్టిసారించారు. జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల డీఎస్పీ సూచనతో సీఐ మురళీనాయుడు ఆధ్వర్యంలో పోలీసులు గంజాయి స్మగ్లర్లపై ఉక్కు పాదం మోపుతున్నారు. ఎస్ఐ సాయినాథచౌదరి వివరణ మేరకు పోలీసు బృందాలుగా జూన్ 14వతేదీ సిరుణంబుదూరు బస్టాప్ వెనుక రిజర్వు ఫారెస్టు ప్రాంతంలో అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడంతో వారి వద్ద రెండు కేజీల గంజాయి బయటపడింది. ఈ నేపథ్యంలో సత్యవేడు మండలం బాలకృష్ణాపురం హరిజనవాడకు చెందిన సూర్య(23), హరి(25) నిందితులను అరెస్టు చేయడంతో పాటు నిందితుడు సూర్య ఇంట్లో రెండు కత్తులను స్వాధీనం చేసుకుని సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయినాథ్‌చౌదరి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పుత్తూరు డీఎస్పీ రవికుమార్ సూచనల మేరకు స్థానిక సీఐ మురళీనాయుడు పర్యవేక్షణలో గంజాయి స్మగ్లర్ నిఘా పెట్టామన్నారు. ఈ క్రమంలో తమిళనాడు నుంచి అక్రమంగా గంజాయి తెప్పించుకుని చిన్న ప్యాకెట్లు చేసి వీరు విక్రయిస్తున్నట్లు చెప్పారు. బాలకృష్ణాపురం హరిజనవాడకు చెందిన సూర్య,హరి కుటుంబం బతుకు తెరువు కోసం చెన్నై వెళ్లారన్నారు. అయితే అక్కడ నిందితుడు సూర్య హత్యలు, దొంగతనాలు, రాబరీ సంబంధించి తమిళనాడులో 28 కేసులు నమోదు కావడంతో జైలు కూడా వెళ్లి వచ్చారన్నారు.ఈ సమావేశంలో అదనపు ఎస్ఐ లావణ్య, పోలీసులు మారకొండయ్య, చెల్లయ్య, ఈశ్వరయ్య, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.






# కేంద్ర ప్రభుత్వ నిధులతో జిల్లా సర్వతోముఖాభివృద్ధి

## దిశా సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

**నెల్లూరు-కలెక్టరేట్, జూన్ 15, ప్రభాతవార్త :** జిల్లా అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ పథకాలు, కేంద్ర నిధులతో అమలవుతున్న కార్యక్రమాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, ఇందుకోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, జిల్లా పరిషత్ చైర్మన్ ఆనం అరుణమ్మ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, నగర మేయర్ సుజాత, జెడ్పి సీఈవో శ్రీధర్ రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో విబి జీ రాం జీ ఉపాధి హామీ పథకం, జలధార, జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, ఐసిడిఎస్, గృహ నిర్మాణం, టిడ్కో ఇళ్లు, స్కిల్ డెవలప్మెంట్ శాఖల వారీగా చర్చించారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని బుజబుజ నెల్లూరు, కనుపర్తిపాడు జంక్షన్ల వద్ద నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్లను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జాతీయ రహదారుల అధికారులను కోరారు. అక్టోబర్ నాటికి పనులు పూర్తిచేస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ గతంలో గృహ నిర్మాణ పథకాల అమలులో జరిగిన లోపాల కారణంగా అనేక మంది పేదలు ఇళ్ల ప్రయోజనం పొందలేకపోయారని తెలిపారు. అలాంటి అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి తిరిగి గృహాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను కోరారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ చింతారెడ్డిపాలెం క్రాస్ రోడ్డు వద్ద ప్రతిపాదిత అండర్‌పాస్ నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలని కోరారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ జిల్లాలో వి బి జి రామ్ జి ఉపాధి హామీ పథకం పనులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాల మేరకు విస్తృతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శ్రీధర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ జేడీ సత్యవాణి, ఎన్‌హెచ్ ప్రాజెక్టు డైరెక్టర్ రమేష్, ఇరిగేషన్ ఎస్ ఈ దేశ్ నాయక్, ఐసిడిఎస్ పీడీ హేనా సుజన్, డీఈఓ ఆర్ బాలాజీ రావు, స్కిల్ డెవలప్మెంట్ అధికారి అబ్దుల్ ఖయ్యూం, రైల్వే శాఖ సీనియర్ అధికారి కృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ విజయభాస్కర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

# సైదాపురం మండలం టీడీపీలో వర్గ విభేదాలు

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట కార్యకర్తల నిరసన



**సైదాపురం (నెల్లూరు), జూన్ 15, ప్రభాతవార్త :** సైదాపురం మండలంలోని తెలుగుదేశం పార్టీలో అంతర్గత విభేధాలు బహిర్గతం అయ్యాయి. పార్టీలో ఆరంభం నుంచి కష్టపడి పని చేసిన నాయకులకు, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వకుండా ఇటీవల పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యత కల్పిస్తున్నారని మండల పరిధిలోని మర్లపూడి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు వరదబండి వెంకటేశ్వర్లు రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లురెడ్డి మాట్లాడుతూ 2019నుంచి 2024 వరకు మర్లపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కోసం తాము కష్టపడి పనిచేశామని, దీంతో అప్పటి వైసీపీ ప్రభుత్వంలో మమ్మల్ని అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టి కేసులు పెట్టడం కూడా జరిగిందని ఆయన తెలిపారు. ధైర్యంగా ముందుకు వెళ్లి కార్యకర్తలకు అండగా ఉంటూ 2024లో పార్టీని గెలిపించుకున్నామని ఆయన అన్నారు. అయితే సైదాపురం మండలంలో ఉన్న అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు అనే వ్యక్తి మండల పెత్తనం నాదేనంటూ ప్రతి గ్రామంలో పార్టీ కోసం కష్టపడిన వారికి కాకుండా కొన్ని చోట్ల వైసీపీ నుంచి టీడీపీలోకి కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తూ ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీని రెండు వర్గాలుగా చీల్చి పార్టీని నమ్ముకున్న నాయకులను, కార్యకర్తలను అనేక ఇబ్బందులు పెడుతున్నారని వెంకటేశ్వర్లురెడ్డి తెలిపారు. అలాగే గ్రామకంఠంలోని బోరు నుంచి కొంత మంది వారి వ్యక్తిగత అవసరాల కోసం మోటార్లతో నీరు వాడుకుంటున్నారని గ్రామస్తులు తహసీల్దార్ సుభద్రకు వినతిపత్రం అందించారు. ఇప్పటికైనా ముఖ్య నాయకులు మండలంలో తెలుగుదేశం పార్టీని కాపాడాలంటూ కార్యకర్తలు, నాయకులు కోరుతున్నారు.

16-6Pg5.qxd:16-6Pg5.qxd 1/1/02 6:49 AM Page 1



# ఎల్‌నినో ప్రభావం మరింత అధికమే




## కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్
## దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరు సంతృప్తికరం
### నిరంతర సంస్కరణలు అవసరమని స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, జూన్ 15:** భారత ఆర్థిక వ్యవస్థ పనితీరు సంతృప్తికరంగానే ఉందని, అయితే ఈ వృద్ధిని తేలిగ్గా తీసుకోవద్దని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. దీర్ఘకాలికంగా వృద్ధిని కొనసాగించాలంటే నిరంతర ఆవిష్కరణలు, సంస్కరణలు, వ్యవస్థల బలోపేతం చాలా అవసరమని ఆమె స్పష్టం చేశారు. సోమవారం 'మైండ్‌మైన్ సమ్మిట్ 2026'లో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ "మన దేశం ఆర్థికంగా బాగానే రాణిస్తోందని నాకు తెలుసు. కానీ, మన పనితీరును మనం నిరంతరం జాగ్రత్తగా విశ్లేషించుకోవాలి. ఇంకా ఎక్కడ మెరుగుపరుచుకోవాలో గుర్తించాలి" అని అన్నారు. కేవలం ఆర్థిక వృద్ధి మాత్రమే సరిపోదని, స్థిరమైన, సమ్మిళిత అభివృద్ధి కోసం బలమైన సంస్థలు, సమర్థవంతమైన విధానాలు, పటిష్ఠమైన మద్దతు వ్యవస్థలు ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు.

భారత్ వంటి పెద్ద, సంక్లిష్ట ఆర్థిక వ్యవస్థలో వృద్ధిని నిలబెట్టుకోవాలంటే సామర్థ్యాలను బలోపేతం చేయడం, సామర్థ్యాన్ని మెరుగుపరచడం, అభివృద్ధి ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా చూడటం కోసం నిరంతరం కృషి చేయాలని ఆమె సూచించారు. "పురోగతి దానంతట అదే వస్తుందని భావించకూడదు. వృద్ధి వేగాన్ని కొనసాగించడానికి నిరంతర కృషి, ఆవిష్కరణలు, సంస్కరణలు తప్పనిసరి" అని ఆమె పేర్కొన్నారు.

అనేక రంగాలు బలంగా రాణిస్తున్నప్పటికీ, ముఖ్యంగా సంక్లిష్టమైన, మధ్యంతర ఉత్పత్తులు, సేవలకు సంబంధించిన కొన్ని రంగాలకు విధానపరమైన మద్దతు ఇంకా అవసరమని ఆమె అంగీకరించారు. దీర్ఘకాలంగా ఉన్న సవాళ్లను నిర్మాణాత్మక సంస్కరణలు, మెరుగైన అమలు లేదా కొత్త విధానాల ద్వారా ఎలా పరిష్కరించవచ్చో విధానకర్తలు నిరంతరం పరిశీలించాలని నిర్మలా సీతారామన్ అభిప్రాయపడ్డారు.

**ఎల్ నినోపై హెచ్చరిక:**
ఈ యేడాది ఎల్ నినో ప్రభావంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కీలక హెచ్చరిక చేశారు. దీని కారణంగా రుతుపవనాలు బలహీనంగా ఉండే అవకాశం ఉందని, ప్రభుత్వం అందుకు సిద్ధమవుతోందని తెలిపారు. "కొన్ని ప్రాంతాలు పొడిగా ఉండొచ్చు, మరికొన్ని చోట్ల అధిక వర్షాలు కురవొచ్చు. ఇది యేడాది పొడవునా ఆందోళన కలిగించే అంశం. అయితే, ఈసారి ఎల్ నినో కారణంగా బలహీనమైన రుతుపవనాలకు మేం సిద్ధమవుతున్నాం" అని నిర్మల వివరించారు. కోవిడ్19 మహమ్మారి అనంతర ప్రభావాలు ఇంకా ప్రణాళికలను ప్రభావితం చేస్తున్నప్పటికీ, పెద్ద అంతరాయాలు ఏవీ ఊహించడం లేదని ఆమె తెలిపారు. భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విధానాలను మార్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.



# ఉక్రెయిన్‌పై మళ్లీ విరుచుకుపడిన రష్యా
### దాడిలో 9 మంది మృతి, పురాతన చర్చి దగ్ధం

**కీవ్, జూన్ 15:** ఉక్రెయిన్‌పై రష్యా మళ్లీ విరుచుకుపడింది. తాజా దాడిలో 9 మంది మృతి చెందారు. ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో ఉన్న 11 శతాబ్దం నాటి డార్మిషియన్ క్యాథడ్రల్‌పై కూడా దాడి జరిగింది. ఆ దాడి వల్ల చర్చిలో మంటలు చెలరేగాయి. కీవ్‌లో మొత్తం నలుగురు మృతి చెందారు. ఖార్కీవ్‌లో మంటల్ని ఆర్పబోయిన అయిదుగురు రెస్క్యూ కార్మికులుకూడా మృతి చెందినట్లు తెలిసింది. దేశ ప్రజలు, వారసత్వంపై రష్యా క్రూరమైన దాడి చేసిందని ఉక్రెయిన్ ప్రధాని యులియా సిరిడెంకో ఆరోపించారు. కీవ్‌లోని పురాతన చర్చిపై జరిగిన దాడిని ఆయన ఖండించారు. మరోవైపు రష్యాపై జరిగిన ఉక్రెయిన్ డ్రోన్ దాడి వల్ల మాస్కో సమీపంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఒకరు గాయపడ్డారు. రష్యా జరిపిన డ్రోన్, మిస్సైళ్ల దాడి వల్ల భవనాలు, కార్లకు నిప్పు అంటుకున్నది. సుమారు 14 వేల మందికి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సోమవారం మొత్తం ఎయిర్ రెయిడ్ వార్నింగ్ జోన్‌లోనే ఉక్రెయిన్ ఉన్నది. ఉక్రెయిన్‌కు చెందిన మూడు ప్రధాన నగరాల్లో ఉన్న మిలిటరీ పరిశ్రమ కేంద్రాలపై రష్యా లాంగ్ రేంజ్ దాడులకు పాల్పడింది. ఆ నగరాల్లో ఉన్న ఎయిర్‌ఫీల్డ్‌లను కూడా టార్గెట్ చేసినట్లు రక్షణ శాఖ తెలిపింది. ఆకాశం, నేల, సముద్రం నుంచి డ్రోన్లు, మిస్సైళ్లను ప్రయోగించినట్లు రష్యాచెప్పింది. అన్ని లక్ష్యాలను అనుకున్నట్లే పేల్చి వేశామని రష్యా పేర్కొన్నది. మొత్తం 16 పారిశ్రామిక లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు రష్యా సైన్యంతెలిపింది. డ్రోన్ వార్‌హెడ్స్‌ను ఉత్పత్తి చేస్తున్న ప్రాజెక్టునుకూడా పేల్చేశారు. అక్కడ ఫ్లమింగో క్రూయిజ్ క్షిపణులు తయారు అవుతున్నాయి. కీవ్‌లో ఉన్న ఓ పోస్టల్ టర్మినల్‌పై కూడా దాడి చేశారు. మిలిటరీ లాజిస్టిక్స్, డ్రోన్ల సరఫరా, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సిస్టమ్స్‌ను తరలిస్తున్న ప్రాంతాలను లక్ష్యంగా చేసుకున్నారు. కీవ్‌లోని సినిమా స్టూడియోను కూడా పేల్చేశారు. అక్కడ కమికేజ్ డ్రోన్లను తయారు చేస్తున్నట్లు గుర్తించారు. రష్యాకు చెందిన 70 క్షిపణులు, 600కుపైగా డ్రోన్లను డిటెక్ట్ చేసినట్లు ఉక్రెయిన్ మిలిటరీ పేర్కొన్నది. చర్చిపై తాము దాడి చేయలేదని రష్యా చెప్పింది. బహుశా పేట్రియాట్ మిస్సైల్ పేలి ఉంటుందని చెప్పింది.

# కర్ణాటకలో మళ్లీ రిసార్ట్ రాజకీయాలు

**బెంగళూరు, జూన్ 15:** కర్ణాటకలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మళ్లీ రిసార్ట్ రాజకీయాలకు తెరలేపాయి. క్రాస్ ఓటింగ్ నుంచి ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ తమ ఎమ్మెల్యేలను రిసార్ట్‌కు తరలిస్తోంది. జూన్ 18న కర్ణాటకలోని యేడు శాసన మండలి (ఎమ్మెల్సీ) స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. కాంగ్రెస్ తరఫున ఐదుగురు అభ్యర్థులు బికె హరిప్రసాద్, తిప్పనప్ప కామక్నూర్, పివి మోహన్, శివన్న బిఎస్, వినయ్‌కార్తీక్ ప్రకాష్‌ను బరిలోకి దించింది. జెడిఎస్ తరఫున గోవిందరాజు పోటీ చేస్తుండగా, బిజెపి నుంచి లింగరాజ్ పాటిల్, రఘు ఆర్‌ను ఎమ్మెల్యే అభ్యర్థులుగా బరిలోకి దింపింది. దీంతో ఏడు స్థానాలకుగాను ఎనిమిది మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. కాగా, కర్ణాటక అసెంబ్లీలో ప్రస్తుతం 222 మంది సభ్యులు ఉన్నారు. రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఎమ్మెల్సీగా విజయం సాధించడానికి ప్రతి అభ్యర్థికి 28 ఓట్లు అవసరం. ప్రస్తుత సభ్యుల సంఖ్యా బలం ప్రకారం, కాంగ్రెస్ పార్టీ నాలుగు, బిజెపి రెండు స్థానాలు కైవసం చేసుకునే అవకాశమున్నది. అయితే ఏడవ స్థానం కోసం కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ కార్తిక్ ప్రకాష్, జెడి(ఎస్) అభ్యర్థి గోవిందరాజు మధ్య హోరాహోరీ పోరు నెలకొన్నది. దీంతో క్రాస్ ఓటింగ్ కీలక అంశంగా మారనున్నది. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యేలను రిసార్ట్‌కుతరలించింది. జూన్18న పోలింగ్ జరిగే వరకు బెంగళూరుకు 28 కిలోమీటర్ల దూరంలో ఉన్న వండర్లా అమ్యూజ్‌మెంట్ పార్క్ ప్రాంగణంలోని టెర్రియా రిసార్ట్‌లో ఎమ్మెల్యేలను ఉంచనున్నారు. జూన్ 18న వారిని నేరుగా అసెంబ్లీకి తరలించి ఓటు వేయించనున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి.

# మోడీ పర్యటనపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఆసక్తికర పోస్ట్



**పారిస్, జూన్ 15:** భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఫ్రాన్స్ పర్యటనకు సంబంధించి ఆ దేశ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఆసక్తికర పోస్టు చేశారు. భారత్-ఫ్రాన్స్ సంబంధాలకు బాలీవుడ్ టచ్ ఇస్తూ, ప్రధాని మోడీ ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా ఆయన షేర్ చేసిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ చిత్రం 'ధురంధర్'లోని ప్రముఖ 'ఆరీ ఆరీ' పాటను బ్యాక్‌గ్రౌండ్‌లో ప్లే చేస్తూ మోడీ పర్యటనలోని ముఖ్య ఘట్టాలను ఆ వీడియోలో పొందుపరిచారు.

సుమారు 30 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోను 'ఎక్స్', ఇన్‌స్టాగ్రామ్‌లో మెక్రాన్ పోస్టు చేశారు. మోడీ, మెక్రాన్ పరస్పరం కరచాలనం చేసుకోవడం, ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడం నుంచి వీడియో ప్రారంభమవుతుంది. అనంతరం ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో మోడీ పాల్గొన్న కార్యక్రమాలు, ఇరు దేశాల మధ్య సాంకేతికత, ఆవిష్కరణలు, వ్యూహాత్మక భాగస్వామ్యానికి సంబంధించిన దృశ్యాలు కనిపిస్తాయి. భారతీయ పాప్ కల్చర్‌ను మెక్రాన్ తన సోషల్ మీడియా పోస్టుల్లో ఉపయోగించడం ఇదే తొలిసారి కాదు. గతంలో కూడా భారత్ పర్యటన ముగిసిన తర్వాత 'ధురంధర్'కు సంబంధించిన సంగీతంతో కూడిన వీడియోను ఆయన షేర్ చేశారు. దీంతో భారతీయ నెటిజన్ల నుంచి మంచి స్పందన లభించింది.

# పాక్‌లో కూలిన శిక్షణ విమానం ఇద్దరు పైలట్లు మృతి

**ఇస్లామాబాద్, జూన్ 15 :** పాకిస్థాన్ వైమానిక దళానికి చెందిన శిక్షణ విమానం కూలింది. ఖైబర్ ఫక్తున్‌క్వా ప్రావిన్స్‌లోని మర్దాన్‌లో జరిగిన ఈ ఘటనలో ఇద్దరు పైలట్లు మృతి చెందారు. రోటీన్ ట్రైనింగ్ మిషన్‌లో భాగంగా జరిగిన ఫ్లయింగ్ సెషన్ విషాదానికి దారితీసింది. మృతులను పాక్ వైమానిక దళానికి చెందిన ఫ్లయిట్ లెఫ్టినెంట్ మొమహ్మద్ ఖాసిమ్ అబ్దుల్లా, పాక్ నేవీకి చెందిన లెఫ్టినెంట్ తాహా అబ్బాస్‌గా గుర్తించారు. ఈ ప్రమాదం పట్ల దర్యాప్తునకు ఆదేశించినట్లు వైమానిక దళం పేర్కొన్నది. పైలట్‌ల మృతి పట్ల ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ అసిమ్‌మునీర్‌తోపాటు వివిధ దళాలకు చెందిన చీఫ్‌లు సంతాపం ప్రకటించారు. పైలట్ల మృతి పట్ల దేశాధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారి, ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా నివాళి అర్పించారు.

# కెనడాలో కొత్త ఇమ్మిగ్రేషన్ రూల్స్




**లండన్, జూన్ 15:** కెనడాలో చదువుకుని అక్కడే శాశ్వత నివాసం పొందాలని భావించే వేలాది మంది అంతర్జాతీయ విద్యార్థులకు మానిటోబా ప్రావిన్స్ ఊహించని షాకిచ్చింది. చదువు పూర్తయ్యాక నేరుగా పర్మినెంట్ రెసిడెన్సీ పొందేందుకు ఉపయోగపడుతున్న కీలక ఇమ్మిగ్రేషన్ మార్గాన్ని రద్దు చేసింది. ఈ నిర్ణయం భారతీయ విద్యార్థులపై ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవల కెనడా ప్రభుత్వం విదేశీ విద్యార్థులు, తాత్కాలిక వలసదారుల విషయంలో నిబంధనలు కఠినతరం చేస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది.

మానిటోబా ప్రావిన్షియల్ నామినీ ప్రోగ్రామ్ కింద అమల్లో ఉన్న 'కెరీర్ ఎంప్లాయ్‌మెంట్ పాత్‌వే' ను వెంటనే అమల్లోకి వచ్చేలా రద్దు చేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటివరకు మానిటోబాలో కనీసం యేడాదిపాటు చదివి, అర్హత కలిగిన ఉద్యోగం సంపాదిస్తే పీఆర్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేది. ముఖ్యంగా డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులు ఈ మార్గాన్ని ఎక్కువగా వినియోగించుకునేవారు. ఇప్పుడు ఆ అవకాశం లేకపోవడంతో విద్యార్థులు ఇతర ఇమ్మిగ్రేషన్ మార్గాలను ఆశ్రయించాల్సి ఉంటుంది. ఇకపై చదువు మాత్రమే సరిపోదని, స్థానిక ఉద్యోగ అనుభవానికి ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని మానిటోబా స్పష్టంచేసింది.

ప్రస్తుతం అమల్లో ఉన్న 'స్కిల్డ్ వర్కర్ ఇన్ మానిటోబా' ప్రోగ్రామ్ కింద కనీసం ఆరు నెలలు ఒకే యజమాని వద్ద పూర్తి స్థాయి ఉద్యోగం చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వనుంది. అంటే విద్యార్హతలకంటే ఉద్యోగ అనుభవం, స్థానిక కార్మిక మార్కెట్‌తో అనుసంధానం కీలకంగా మారనున్నాయి. భారతీయ విద్యార్థులపై ఈ నిర్ణయం ప్రత్యేకంగా ప్రభావం చూపే అవకాశం ఉంది. మానిటోబాలో చదువుతున్న విదేశీ విద్యార్థుల్లో భారతీయుల సంఖ్య గణనీయంగా ఉంది. తక్కువ జీవన వ్యయం, మంచి విద్యాసంస్థలు, సులభమైన పీఆర్ అవకాశాల కారణంగా చాలా మంది ఈ ప్రావిన్స్‌ను ఎంచుకుంటున్నారు. అయితే తాజా నిర్ణయంతో కెనడాలో స్థిరపడాలనుకునే విద్యార్థులు ఇకపై చదువుతోపాటు ఉద్యోగ అనుభవం సంపాదించడంపైనా దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.



# విడాకుల కేసు విచారణకు సిఎం విజయ్ హాజరు

**చెన్నై, జూన్ 15:** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఆయన భార్య సంగీత స్వర్ణలింగం విడాకులు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం చెంగల్పట్టు మహిళా కోర్టులో విచారణ జరిగింది. కేసు విచారణ నిమిత్తం సిఎం విజయ్ స్వయంగా కోర్టుకు హాజరయ్యారు. భార్య సంగీత కూడా న్యాయస్థానానికి హాజరైనట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఉదయం 10:30 గంటలకు ఇరుపక్షాల వాదనలువిన్న న్యాయస్థానం తదుపరి విచారణను ఆగస్టు 7వ తేదీకి వాయిదా వేసింది. వాస్తవానికి ఈ కేసు విచారణ ఏప్రిల్ 20నే జరగాల్సి ఉండగా.. వారిద్దరూ హాజరుకాకపోవడంతో జూన్ 15న తప్పనిసరిగా హాజరు కావాలని కోర్టు ఆదేశాలు జారీచేసింది. విజయ్‌కి మరోనటితో వివాహేతర సంబంధం ఉందని ఆరోపిస్తూ సంగీత ఈ ఏడాది ఫిబ్రవరిలో ఈ విడాకుల పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

## బీహార్ మంత్రికి సుప్రీం నోటీసులు

**పాట్నా, జూన్ 15:** బీహార్ యువమంత్రిగా గుర్తింపు పొందిన దీపక్ ప్రకాష్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎమ్) పార్టీ అధినేత ఉపేంద్ర కుష్వాహా తనయుడు దీపక్ ప్రకాష్ బీహార్ ఎన్‌డియే ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగా కొనసాగుతున్నారు. ఆయనకు శాసన సభ, మండలిలో ఎలాంటి సభ్యత్వం లేకుండానే ఆరు నెలలకుపైగా మంత్రి పదవిలో కొనసాగుతున్నారు. ఈనేపథ్యంలో ఆయన పదవిలో కొనసాగడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. దీపక్ ప్రకాష్ అసెంబ్లీ లేదా శాసన మండలిలో ఎలాంటి సభ్యత్వం లేదు. అటు ఎమ్మెల్యే, ఇటు ఎమ్మెల్సీ.. రెండూ కాదు. రాజ్యాంగం ప్రకారం చట్టసభల్లో ఏ సభ్యత్వం లేకుండా రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టడం కుదరదు.

# భార్యను గొలుసులతో బంధించిన భర్త




### తప్పించుకుని 6 కిలోమీటర్లు పరుగు
### పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు, భర్త అరెస్టు
### బాధితురాలు ఆస్పత్రికి తరలింపు

**భోపాల్, జూన్ 15:** సభ్య సమాజం తలదించుకునే ఘటన మధ్యప్రదేశ్‌లో చోటుచేసుకుంది. భార్యాభర్తల మధ్య తరుచూ గొడవలు జరగడం పరిపాటి. అయితే, రాజ్‌గఢ్ జిల్లాలోని ఓదుండగుడు ఏపని చేయకుండా నిత్యం మద్యం సేవించి భార్యను హింసిస్తున్నాడు. ఈ నేపథ్యంలోనే జూన్ 10న తన్వర్ మద్యంసేవించి ఇంటికొచ్చి భార్య మంగిబాయిపై చిందులేశాడు. కర్ర తీసుకుని చితకబాదాడు. అంతటితో ఆగకుండా భార్య మెడకు గొలుసులు వేసి ఇంట్లో బంధించాడు. ఆపై ఓ ఇనుపచువ్వను తీసుకుని పొయ్యిలో కాల్చి ఆమెకు వాతలు పెట్టాడు. ఆ హింసను భరిస్తూనే ఉంది. ఇంతలో భర్త బయటకు వెళ్లాడు. ఇదే అదనుగా మంగిబాయి భావించి సమీపంలో పడి ఉన్న రాయితో స్తంభానికి కట్టేసిన గొలుసును అతి కష్టం మీద పగులకొట్టింది. మెడలో ఉన్న సంకెళ్లతో ఇంటి నుంచి బయటపడింది. రాత్రి వేళ సుమారు ఆరు కిలోమీటర్ల దూరం నడిచి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నది. మెడలో గొలుసులతో బంధించిన ఆమెను చూసి పోలీసులు షాక్ అయ్యారు. ఆ మహిళ ఏడుస్తూ జరిగిన విషయం చెప్పింది. దీంతో పోలీసులు ఆమె గొలుసులను తొలగించి చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆ గ్రామానికి పోలీసులను పంపి మంగిబాయి భర్తను అరెస్ట్ చేశారు.

# ఇజ్రాయెల్‌తో ఒప్పందంపై నిరసన


### స్టాన్‌ఫోర్డ్ వర్సిటీ విద్యార్థుల వాకౌట్



**వాషింగ్టన్, జూన్ 15:** స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఆల్ఫబెట్ సిఇఒ సుందర్ పిచాయ్ తాజాగా విద్యార్థుల నిరసనను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ నెల 14న స్నాతకోత్సవానికి హాజరైన సుందర్ పిచాయ్ ప్రసంగిస్తుండగా స్టూడెంట్స్ అక్కడి నుంచి లేచి వెళ్లిపోయారు. ఇజ్రాయెల్‌తో గూగుల్ కుదుర్చుకున్న ఒప్పందానికి నిరసనగా విద్యార్థులు వాకౌట్ చేసినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇజ్రాయెల్ ప్రభుత్వం, మిలిటరీతో గూగుల్, అమెజాన్ సంస్థ ప్రాజెక్టు నింబస్ పేరిట ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం, ఇజ్రాయెల్ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, మిలిటరీ డిజిటల్ వసతులను గూగుల్, అమెజాన్‌లు నిర్వహించే స్థానిక క్లౌడ్ నెట్‌వర్క్‌కు బదలీ చేయనున్నారు. అయితే, గాజాలో మిలిటరీ ఆపరేషన్స్‌కోసం ఇజ్రాయెల్ ఎఐ టూల్స్‌ను వాడుతోందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో స్టాన్‌ఫోర్డ్ వర్సిటీలో సుమారు 100 మంది విద్యార్థులు సిఇఒ సుందర్ పిచాయ్ ప్రసంగం సందర్భంగా వాకౌట్ చేశారు. పాలస్తీనాకు స్వేచ్ఛ కల్పించాలని నినాదాలు చేస్తూ వెళ్లిపోయారు. సుందర్ పిచాయ్ తన ప్రసంగంలో ఎఐ ప్రస్తావన తేకపోయినా విద్యార్థుల నిరసనలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎఐతో ఉపాధి అవకాశాలు తగ్గుతాయని అమెరికన్ వర్సిటీల్లో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫలితంగా అనేక యూనివర్సిటీల్లో టెక్ సంస్థల అధిపతులు, సిఇఒలు విద్యార్థుల నిరసనను ఎదుర్కోవాల్సి వచ్చింది. అయితే, విద్యార్థులు ఆశావహ దృక్పథంతో ఉండాలని సుందర్ పిచాయ్ స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ కార్య క్రమంలో సూచించారు. 'రోజూ వార్తలను చూస్తే పరిస్థితులు అనుకూలంగా లేవని, మునుపెన్నడూ లేని సవాళ్లు ఎదురవుతున్నాయని మనకు అనిపించవచ్చు. నాకు ఇలా అనిపించినప్పుడల్లా ప్రతి తరం ఏదో ఒక కొత్త సమస్యను ఎదుర్కొందన్న విషయాన్ని గుర్తు చేసుకుంటాను. మన చుట్టూ ప్రపంచం ఎలా ఉందనే అంశం మన చేతుల్లో ఉండకపోవచ్చు. కానీ పరిస్థితులను మనం ఎలా చూస్తున్నామనే దాన్ని బట్టి ప్రయోజనాలు కలుగుతాయి' అని సుందర్ పిచాయ్ విద్యార్థులకు సూచించారు.

# సంక్షిప్త వార్తలు

## 21న కోల్‌కతాలో ప్రధాని మోడీ యోగా



**న్యూఢిల్లీ, జూన్ 15:** అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకల సందర్భంగా ఈ నెల 21న కోల్‌కతాలోని చారిత్రాత్మక రెడ్ రోడ్‌లో జరుగనున్న వేడుకలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ హాజరు కానున్నారు. కోల్‌కతాలో నిర్వహించే వేడుకలకు ప్రధాని మోడీ నాయకత్వం వహిస్తారని కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ యేడాది యోగా దినోత్సవం కోసం 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్' అనే థీమ్‌ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా విదేశాల్లోని 210 భారతీయ మిషన్ల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా సుమారు 2500 ప్రాంతాలలో యోగా వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.

## కాక్రోచ్ పార్టీ ఫౌండర్‌పై దాడి

**జైపూర్, జూన్ 15:** రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో సోమవారం కాక్రోచ్ జనతా పార్టీ ఫౌండర్ అభిజీత్ దీప్కేపై కొందరు యువకులు దాడికి పాల్పడ్డారు. నీట్, సిబిఎస్ఇ పేపర్ లీకేజీలు, పరీక్షల అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రదాన్ వెంటనే రాజీనామా చేయాలని అమరవీరుల స్మారకం వద్ద ఆయన శాంతియుతంగా నిరసన తెలుపుతుండగా ఈ ఘటన జరిగింది. అభిజీత్‌ను ఒకరు చెంపదెబ్బ కొట్టడంతో ఆగ్రహించిన స్థానికులు ఆ దుండగులను పట్టుకుని అక్కడికక్కడే చితకబాదారు. ఈ ఘటనతో తీవ్ర ఉద్రిక్తత నెలకొనగా, దీనిపై వీడియోలు వైరల్‌గా మారాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## వీర జవాన్‌కు రూ.48 లక్షలు ఆర్థిక సాయం



**చెన్నై, జూన్ 15:** ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో అసాధారణ శౌర్యం ప్రదర్శించిన లాన్స్ నాయక్ ఎ.మీనాక్షి సుందరం కీర్తి చక్ర పురస్కారం అందుకున్నారు. వీర జవాన్ విశిష్ట సేవలకు గుర్తింపుగా తమిళనాడు ప్రభుత్వం ఆయనను ఘనంగా సత్కరించింది. ఇందులో భాగంగా సిఎం విజయ్ ఆయనకు రూ.48 లక్షల నగదు అందజేశారు. స్వయంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా మీనాక్షి సుందరం ఈ చెక్కును అందుకున్నారు. దేశం కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన

## నీట్ పోర్టల్‌ను హ్యాక్ చేసిన కిలాడీ అరెస్ట్

**పాట్నా, జూన్ 15:** బీహార్‌కు చెందిన 19యేళ్ల యువకుడు అడ్డదారిలో డబ్బు సంపాదించాలని నీట్ పోర్టల్‌లోకి చొరబడ్డాడు. పరీక్ష రాసిన అభ్యర్థుల పాస్‌వర్డ్‌లు, పిన్‌లను చాకచక్యంగా దొంగిలించి, వారి బ్యాంకు ఖాతా వివరాలను మార్చేశాడు. ఇలా సుమారు 150 మంది అభ్యర్థులకు రావాల్సిన రీఫండ్ సొమ్మును తన సొంత ఖాతాలోకి మళ్లించుకున్నాడు. అభ్యర్థుల ఫిర్యాదులతో రంగంలోకి దిగిన అహ్మదాబాద్ పోలీసులు నిందితుడి అక్రమాలను బయటపెట్టారు. ఐపి అడ్రస్ ఆధారంగా నిందితుడు ఎక్కడ ఉన్నాడో పసిగట్టి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## ఇందిరా గాంధీ ఉంటే బిజెపిని నిషేధించేవారు: అశోక్ గెహ్లాట్

**జైపూర్, జూన్ 15:** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఈరోజు బతికి ఉంటే బిజెపి వంటి పార్టీని నిషేధించేవారని కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లాట్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు చాలా ప్రమాదకరంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. తన 50యేళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి వాతావరణాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. మతపరమైన విద్వేషాలను అధికారంలో ఉన్నవారే ఉద్దేశపూర్వకంగా ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల్లో ఒక్క ముస్లిం అభ్యర్థికీ టికెట్ ఇచ్చినా దేశానికి వేరే సందేశం వెళ్లేదన్నారు. అశోక్ గెహ్లాట్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం లేపాయి.

16-6Pg6exHMNWJQE.qxd:16-6Pg6exHMNWJQE.qxd 1/1/02 6:16 AM Page 1



# వెంకన్న ఆస్తుల పరిరక్షణకు అడుగులు

## దేశవ్యాప్తంగా ఉన్న విలువైన భూములకు పూర్తి రక్షణ



**తిరుమల,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వెంకటేశ్వర స్వామికి ప్రియ భక్తులు పలు రకాలుగా విరాళాల రూపంలో, సర్వస్వం దేవునికే అంటూ భక్తులు విరాళంగా ఇచ్చిన ఆస్తులతో బాటు టిటిడి పరిధిలో ఉన్న ఆస్తుల రక్షణకు తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు వేగవంతం చేస్తోంది. ఇందులో భాగంగా దేవునికి చెందిన ఆస్తులు దేశవ్యాప్తంగా ఎక్కడెక్కడ ఏ మేరకు ఉన్నాయి, అవి ఎంతవరకు ఖాళీగా ఉన్నాయి, ఎవరెవరైనా ఆక్రమించుకుని ఉన్నారా అనే కోణంలో ఆరా తీస్తున్నారు. అన్యాక్రాంతమైన స్థలాల్లో భవనాలు నిర్మించుకున్న వాటిని, రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాటిపై ప్రత్యేక నివేదిక తయారు చేస్తున్నారు. దేశంలోనేగాక తిరుమలకొండ క్రింద తిరుపతి నగరం పరిసరాల్లోనూ వేంకటేశ్వరస్వామికి చెందిన ఆస్తులు ఉన్నాయి. ఈ ఆస్తుల్లో కరకంబాడి మార్గంలోని ఉపాధ్యాయనగర్, గ్రాండ్ వరల్డ్ పరిసరాల్లో, రేణిగుంట మార్గంలో కొరమేనుగుంట, ఆటో నగర్ పరిసరాల్లో 322 ఎకరాల వరకు స్థలాలు, టిటిడి పేరు చెబితేనే గుర్తుకు వచ్చే తిరుపతిలోని కేశవాయనగుంట, బైరాగిపట్టెడ, రైల్వేకాలనీ, అలిపిరి మార్గం , ఎంఆర్‌పల్లి, ఉల్లిపట్టెడ వంటి చోట్ల ఇలా ఉన్న స్థలాలు టిటిడివన్నట్లు సర్వే నంబర్లతో సహా టిటిడి ఎస్టేట్ విభాగం జిల్లాలోని సబ్ రిజిస్ట్రేషన్‌శాఖ కార్యాలయాల అధికారులకు గతంలోనే నివేదికలు ఇచ్చారు. ఈ స్థలాలు అధికశాతం టిటిడివి కావడంతో వాటిని నిషేధిత జాబితాలో పొందుపర్చాలని రిజిస్ట్రేషన్ శాఖకు మూడేళ్ల క్రిందటే జాబితా అందించారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో చాలావరకు పలువురు ఇళ్ళు, అపార్టుమెంట్లు నిర్మించుకుని కాపురాలు ఉంటున్నారు. ఈ స్థలాలపై గత కొంతకాలంగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. నిబంధనల మేరకు దేవాదాయశాఖకు చెందిన భూములను నిషేధిత జాబితాలో పొందుపర్చాలి. ఈ నిబంధన అనుసరించి ఆయా సర్వేనంబర్లను జాబితాలో పొందుపరిచారు. త్వరలోనే సబ్‌డివిజన్ల వారీగా సర్వేనంబర్లతో టిటిడి తుది జాబితా అందజేస్తే స్థలాలు కొనుగోలుచేసిన వారి పరిస్థితి ఆగమ్యగోచరంగా మారనుందనే చర్చ వినిపిస్తోంది. దేశవ్యాప్తంగా లక్షకోట్ల రూపాయలు విలువ చేసే 963 ఆస్తులు ఉన్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం గుర్తించి, ఈ ఆస్తులకు సంబంధించి పూర్తిగా పరిరక్షించే విషయంలో జియోఫెన్సింగ్ కూడా చేస్తున్నారు. 1974వ సంవత్సరం నుంచి 2014 సంవత్సరం మధ్య కాలంలో పలు రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో టిటిడి దేశవ్యాప్తంగా 113 ఆస్తులను వదులుకున్నట్లు ఇప్పటికే గుర్తించారు.ఇంకా ప్రతి ఏడాది కూడా భక్తులు వారివారి ఆస్తులను దేవునిపేరున రాసి ఇస్తున్నారు. గతంలో హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు భక్తులు కూడా వారి యావదాస్తిని టిటిడికి రాసిచ్చిన సందర్భం ఉంది.

# తిరుమల సమాచారం

## శ్రీవారి ఆశీస్సులందరిపై ఉండాలి: కేంద్రమంత్రి మురుగన్



**తిరుమల,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, దేశంలో ప్రధాని మోదీ మరింత సంక్షేమపాలన అందించేలా శక్తిని ఇవ్వాలని శ్రీవారిని వేడుకున్నట్లు కేంద్ర సమాచారశాఖ సహాయమంత్రి ఎల్.మురుగన్ తెలిపారు. సోమవారం ఉదయం తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. ఆలయంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రితో బాటు బిజెపి నాయకులు భానుప్రకాశ్‌రెడ్డి, గుండాల గోపీనాథ్‌రెడ్డి, తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు నయనార్ నాగేంద్రన్, తమిళనాడు ఇన్‌ఛార్జ్ అరవింద్ మేనన్, చెన్నై దక్షిణ బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగరాజ్ ఉన్నారు. ఈ సందర్భంగా తిరుమలలో కేంద్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సహాయ మంత్రి ఎల్. మురుగన్‌కు బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆలయం వెలుపల మంత్రిని గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, శ్రీవారి చిత్రపటం అందజేశారు. శ్రీవారి ఆశీస్సులతో మంత్రి ఎల్. మురుగన్ ప్రజాసేవలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## 26 నుంచి దేవదేవునికి జ్యేష్ఠాభిషేకం



**తిరుమల,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని శ్రీవారి ఆలయంలో ఈనెల నుండి 28వ తేదీ వరకు సాలకట్ల జ్యేష్ఠాభిషేకం జరుగుతుంది. ప్రతి సంవత్సరం జ్యేష్ఠమాసంలో జ్యేష్ఠా నక్షత్రానికి ముగిసేట్టుగా మూడు రోజుల పాటు తిరుమల శ్రీవారికి జ్యేష్ఠాభిషేకం నిర్వహిస్తారు. సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపంలో నిర్వహించే ఈ క్రతువును అభిధేయక అభిషేకం అని కూడా అంటారు. తరతరాలుగా అభిషేకాలతో అత్యంత ప్రాచీనములైన స్వామివారి ఉత్సవమూర్తులు అరిగి పోకుండా పరిరక్షించేందుకు ఈ ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. మొదటిరోజు మలయప్పస్వామికి ఉన్న బంగారు కవచాన్ని తీసివేసి, హోమాలు, అభిషేకాలు పంచామృత స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఆ తర్వాత స్వామికి వజ్రకవచం అలంకరిస్తారు. రెండవరోజు ముత్యాల కవచం సమర్పిస్తారు. మూడవ రోజు తిరుమంజనాదులు పూర్తిచేసి, బంగారు కవచాన్ని పునః సమర్పిస్తారు. ఈ బంగారు కవచాన్ని మళ్లీ వచ్చే ఏడాది జ్యేష్ఠాభిషేకం సమయంలోనే తీస్తారు. అంతవరకు సంవత్సరం పొడవునా శ్రీవారు బంగారు కవచంతోనే వివిధ ఉత్సవాల్లో పాల్గొంటారు.

**ఆర్జిత సేవలు రద్దు:** జ్యేష్ఠాభిషేకాన్ని పురస్కరించుకుని జూన్ 28వ తేదిన కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవలను టిటిడి రద్దు చేసింది.

## బర్డ్ ట్రస్ట్‌కు రూ.10లక్షల విరాళం



**తిరుమల,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలో సేవలందిస్తున్న బర్డ్ ట్రస్ట్ ఆసుపత్రిలో గతంలో స్వాంతన పొందిన దివ్యాంగుడు 10 లక్షల రూపాయలను విరాళంగా అందించారు. బర్డ్ ట్రస్ట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిరుపేదలు, దివ్యాంగులకు ఆపన్నహస్తం అందిస్తూ సమాజంలో వారికి మహోన్నత స్థానం కల్పిస్తోంది. బర్డ్ ట్రస్ట్ ఆసుపత్రి డైరెక్టర్‌గా డాక్టర్ గుడారు జగదీష్ పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత పూర్వవైభవానికి కృషి చేస్తున్నారు. డాక్టర్ గా డైరెక్టర్ గా ఆయన చేస్తున్న సేవలను గుర్తిస్తూ పలువురు దాతలు బర్డ్ ట్రస్ట్ కు విరాళాలు అందించేందుకు ముందుకు వస్తున్నారు. సెరిబ్రల్ పాలసీతో బాధపడుతున్న సందీప్ కు 1995 బర్డ్ ఆసుపత్రిలో డాక్టర్ గుడారు జగదీష్ వద్ద శస్త్ర చికిత్స పాటు వైద్యం పొందడం జరిగింది. అటు తర్వాత ఉన్నత విద్యను అభ్యసించి సాఫ్ట్ వేర్ సంస్థలో కొలువు సాధించారు. తాజాగా బెంగళూరులో ఎన్విద సంస్థలో పని చేస్తున్న పులి సందీప్ కుమార్తె పేరిట తన కుటుంబ సభ్యులతో కలసి 10 లక్షల వెయ్యిన్ని పదహారు రూపాయల విరాళాన్ని బర్డ్ ట్రస్టు కు అందించాలని నిర్ణయించుకున్నారు. ఈమేరకు సోమవారం డైరెక్టర్ సూచనల మేరకు బర్డ్ ఆసుపత్రి మెడికల్ సూపరిన్టెండెంట్ డాక్టర్ వెంకారెడ్డికి అందజేశారు. నిరుపేదలకు, అర్థులకు వైద్యంఅందించేందుకు వినియోగించాలని దాత కోరారు. భవిష్యత్తులో డాక్టర్ గుడారు జగదీష్ స్ఫూర్తితో బర్డ్ ట్రస్ట్ కు భవిష్యత్తులో కూడా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు.

## భక్తజనసంద్రంగానే తిరుమల: సర్వదర్శనానికి 30గంటలుపైగానే




**తిరుమల,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు ముగిసి విద్యాసంస్థలు తెరచుకున్నా, వారాంతం వరుససెలవులు పూర్తయినా ఏడుకొండలు భక్తజనసంద్రంగానే తలపిస్తోంది. సోమవారం ఉదయానికే తిరుమలలో అన్ని కంపార్టుమెంట్లు నిండిపోయి ఆలయం వెలుపల మూడుకిలోమీటర్లు భక్తుల క్యూలైన్లు శిలాతోరణం వరకు చేరాయి. స్వామివారి దర్శనం కోసం భక్తులు భారీగా చేరుకుంటున్నారు. టోకెన్లేని భక్తులకు వెంకన్న దర్శనానికి 30గంటలపైగానే భక్తులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. ఈ రద్దీ ఇలాగే జూన్ నెలాఖరువరకు కొనసాగుతుందని టిటిడి వర్గాల అంచనా. సోమవారం సాయంత్రానికి 47వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. ఇంకా మరో 25వేలమంది భక్తులు అర్ధ రాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి. ఆదివారం రాత్రివరకు 95,904 మంది భక్తులకు మహాలఘులో దర్శనం చేయించారు. 4.66లక్షల లడ్డూలు విక్రయాలు జరిగాయి. కానుకల రూపంలో 3.93కోట్లు రూపాయలు ఆదాయం హుండీకి చేరింది. సాధారణంగా శని, ఆదివారాలు భక్తులు భారీగా తిరుమలకు వస్తారు. అయితే వేసవిసెలువులు ముగిసినా భక్తుల రద్దీ మాత్రం కొనసాగుతూనే ఉంది.

## ప్రసాదాల తయారీ నాణ్యత పరీక్షల్లో శాస్త్రీయ విధానాలు
## సిఎస్ఐఆర్ సిఎఫ్‌టిఆర్ఐ మైసూర్‌తో టిటిడి ఒప్పందం



**తిరుమల,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమల ప్రసాదాల తయారీ, నిల్వ, నాణ్యత పరీక్షల్లో శాస్త్రీయ విధానాల అమలుకు టిటిడి సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఎఫ్‌టిఆర్ఐ), మైసూర్ మధ్య సోమవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. శ్రీవారి ప్రసాదాల భద్రత, పోషక విలువలు, నాణ్యత మరింత మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ ఒప్పందం దోహదపడుతుంది. శ్రీవారి ప్రసాదాలు టిటిడి ఆధ్వర్యంలో తయారై, పంపిణీ అయ్యే ఆహార పదార్థాలు అత్యున్నత భద్రతా ప్రమాణాలు, పోషక విలువలు, నాణ్యతతో భక్తులకు అందేలా చేయడంతో పాటు వాటి సంప్రదాయ స్వరూపాన్ని పరిరక్షించేందుకు ఇది ఎంతగానో ఉపయుక్తం కానుంది. ఈ ఒప్పందం ద్వారా టిటిడి ఆహార నిర్వహణ వ్యవస్థల్లో శాస్త్రీయ పద్ధతులను ప్రవేశపెట్టనున్నారు. సుగంధ లక్షణాల విశ్లేషణ వంటి అంశాలపై సిఎఫ్‌టిఆర్ఐ శాస్త్రవేత్తలు శిక్షణ అందిస్తారు.



## శివునికి అభిషేకం చేసిన మంత్రి లోకేష్ దంపతులు

**విజయవాడ,జూన్ 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర,దేశ అభ్యున్నతి కోసం ఏపీ విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి నారా బ్రాహ్మణి సోమవారం హైదరాబాద్‌లోని తమ నివాసంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు."ఎక్స్' వేదిక లోకేష్ ఈ విషయాన్ని ప్రజలకు తెలిపారు. విశిష్ట సోమవారాన్ని పురస్కరించుకుని మహాశివుడికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రుత్వికుల వేదమంత్రోచ్చారణల నడుమ లోకేశ్, బ్రాహ్మణి దంపతులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఈ పూజల్లో పాల్గొన్నారు. మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం అనంతరం ప్రత్యేక హారతులు, ఆశీర్వచన కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్రాచీన కళలకు ప్రాణం పోయాలి

## బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి



**తిరుపతి,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో రాయలసీమ రంగస్థలి తిరుపతి ఆధ్వర్యంలో శ్రీకృష్ణదే వరాయ కళాదర్బార్ 36వ వార్షిక శాస్త్రీయ జానపద జాతీయస్థాయి నృత్య పోటీల పోస్టర్ ఆవిష్కరణను సోమవారం బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లా డుతూ రాయలసీమ రంగస్థలి గత 50 సంవత్సరాలుగా అనేక ఒడి దుడుకులను ఎదుర్కొంటూ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వ హిస్తూ ప్రజల మన్ననలను పొందడం అభినందనీయమనీ ఇలాంటి కార్యక్రమాలకు మహతి ఆడిటోరియం వేదికవ్వడం నగర ప్రజలకు గొప్ప వరం లాంటిదన్నారు. తిరుమల శ్రీవారికి శ్రీకృష్ణదేవరాయలకి ఉన్న ఆధ్యాత్మిక అనుబంధాన్ని నృత్య ప్రదర్శన ద్వారా నేటితరం యువతకు తెలియజేయడమే లక్ష్యంగా రాయలసీమ రంగస్థలి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. భారతదేశం ప్రాచీన కళ లకు, సాంప్రదాయాలకు "పుట్టినిల్లు" లాంటిది వాటిని సంరక్షించుకొని భవిష్యత్ తరాల వారికి హిందూ సనాతన ధర్మం యొక్క గొప్పదనాన్ని, సాంప్రదాయ ఆచారాలను అందించేలా రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కే ఎన్ రాజా గార్లతో పాటు ఇతర కమిటీ సభ్యులు కృషి చేయడం శుభ పరిణామం అన్నారు. మహతి ఆడిటోరియంలో ఈనెల 26 నుంచి 28 వరకు మూడు రోజులపాటు జరిగే శ్రీకృష్ణదేవరాయ కళాదర్బార్ నృత్య పోటీలకు ఆంధ్ర తెలంగాణ బీహార్ కర్ణాటక ల నుంచి అనేకమంది కళాకారులు తరలివస్తున్నారని, నగర ప్రజలంతా విచ్చేసి ఈ నృత్య ప్రదర్శనను విజయవంతం చేయాలని నవీన్ కోరారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి, వ్యవస్థాపక కార్యదర్శి కేఎన్ రాజ, సభ్యులు జీవీకే ప్రసాద్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఎస్ మస్తాన్, లోకప్రభాకర్ నాయుడు, కిషోర్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.



## తగ్గని జనం.. రాహుకేతుదోష నివారణ పూజలు

**శ్రీకాళహస్తి, జూన్ 15 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్త జనం తగ్గటం లేదు.రాహుకేతుదోష నివారణ పూజలు తగ్గటం లేదు.అయితే వచ్చిన భక్తులకు అన్‌లైన్ కష్టాలు ఓ వైపు ఉంటే మరో వైపుపట్టించుకోని అధికారులతో తిప్పలుపడుతున్నారు. సోమవారం సాధారణంగా ఉదయంమాత్రమే పూజలు జరిగేవి. సోమవారం కూడా సాయంత్రం వరకు భక్తులు తగ్గలేదు. సోమవారం ఆలయాధికారులు అందించిన సమాచారం మేరకు 25వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం. అలాగే రాహుకేతు దోష నివారణ పూజలు ఏడువేలుజరిగాయి. ఇక సాయంత్రం జరిగే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలకు కూడా 16 జరిగాయి.

## ముగ్గురాయి మిల్లుల యజమానులతో చర్చించిన ఏపి ఎండిసి ఈడి

**ఓబులవారిపల్లి(తిరుపతి జిల్లా), 15 జూన్ ప్రభాతవార్త:** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీ ఎం డి సి సంస్థ నుంచి కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఓఎన్జిసి కంపెనీకి సరఫరా చేసిన ముగ్గురాయి యజమానులతో ఏపీఎండిసి ఈడి. కేదార్నాథ్ రెడ్డి సోమవారం మంగంపేట ఏపీఎండిసి కార్యాలయంలో సమావేశమయ్యారు. ముగ్గురాయి సరఫరా విధివిధానాలపై చర్చించారు. ఇటీవల పత్రికల లో ఓఎన్జిసికి ఎగుమతి చేసిన ముగ్గురాయి నాసిరకం తదితర ఆరోపణలపై ఏపీఎండిసి అధికారులు స్పందించి ఇల్లులు యజమానుల వద్ద ఉన్న డేటా ముగ్గురాయి రికార్డులు ఎన్ని టన్నులు సరఫరా చేశారు, ఏ గ్రేట్. బి గ్రేడ్. మరియు సీఎండి నేడులకు సంబంధించిన ముగ్గురాయి పూర్తి వివరాలను మంగళవారం పేపర్ వర్క్ ద్వారా అధికారులకు సమర్పించాలని సూచించారు. అంతేకాకుండా గనులలో పర్యటించి ఏ గ్రేడ్ బి గ్రేడ్ చేయండి కనీసం ఉత్పత్తులు మరియు స్టాక్ మా ఇంట్లో ఎంత ముగ్గురాయి ఖనిజం ఉందని పరిశీలించారని అధికారులు తెలిపారు. ఈ విషయమై పలువురు మంగంపేట కార్మిక నాయకులు, బిజెపి నాయకులు కూటమి నాయకులు, ఆర్థిక విశ్లేషకులు నిష్పక్షపాతంగా విచారణచేయాలని, నాసిరకం ముగ్గురాయి వాడకంపై చర్యల తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అర్హులందరికీ రూఫ్ టాప్ సోలార్

## డయల్ యువర్ ఎస్పీడీసీఎల్ సిఎండిలో శివశంకర్ లోతేటి వెల్లడి



**తిరుపతి,జూన్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్పీడీసీఎల్ పరిధిలోని నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని అర్హులైన ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల గృహాలపై రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను అమర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆ సంస్థ సిఎండి శివ శంకర్ లోతేటి తెలిపారు. ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం సంస్థ సిఎండి శివశంకర్ లోతేటి డయల్ యువర్ ఎస్పీడీసీఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా సంస్థ పరిధిలోని 9 జిల్లాల నుంచి 63 మంది వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను సీఎండీకి వివరించారు. ఈ సందర్భంగా పలువురు వినియోగదారులు రూఫ్ టాప్ సోలార్ అంశంపై మాట్లాడారు. ఈ అంశంపై సిఎండి సమాధానమిస్తూ సంస్థ పరిధిలో 2.07 లక్షల ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల గృహాలపై సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల గృహాలపై దశలవారీగా సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు పనులను పూర్తి చేస్తామని తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అలాగే వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరుపై ఆయన మాట్లాడుతూ సీనియారిటీ ప్రాతిపదికన వ్యవసాయ విద్యుత్ సర్వీసులను మంజూరు చేస్తున్నామని తెలిపారు. రైతుల దరఖాస్తు సీనియారిటీ లిస్టును ఆయా సెక్షన్ కార్యాలయాల వద్ద ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్‌శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 ,1800 425 155333కు కాల్ చేయడం,వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం, ఎస్పీడీసీఎల్ చాట్ బోట్ ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ హెచ్‌ఆర్ డి) కే. గురవయ్య, డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్‌ఏసి) కె. రామమోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు కె. ఆదిశేషయ్య, జె. రమణా దేవి, ఆర్. పద్మ, ఎం. మురళి కుమార్, ఎన్. శోభా వాలెంటీనా, ఎం. ఉమాపతి, సిహెచ్ రామచంద్ర రావు, కే. సంపత్ కుమార్, ఎస్. రమణ, జనరల్ మేనేజర్లు చక్రపాణి, జగదీష్, భాస్కర్ రెడ్డి, లత, పిఆర్ఒ తోట మధుసూదన తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్సీలు డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, చిరంజీవి,రాంభూపాల్‌రెడ్డి

### పాఠశాల విద్య కమిషనర్‌ను కలసిన ఎమ్మెల్సీలు
## ఉపాధ్యాయుల సమస్యలపై చర్చ

**కుప్పం, జూన్ 15 ప్రభాతవార్త:** రాష్ట్ర పాఠశాల విద్య కమీషనర్ డాక్టర్ తమీమ్ అన్సారియాను ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి, వేపాడ చిరంజీవి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు వివిధ సమస్యలపై కమీషనర్‌తో చర్చించారు. ఎంటిఎస్ ఉపాధ్యాయుల బదిలీలు, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహణపై చర్చించారు. అలాగే బదిలీ చేసినా రిలీవ్ కాని ఉపాధ్యాయులు, ఎంఇఓ పోస్టుల పేరు మార్పు, ఉపాధ్యాయుల పదోన్నతులు, ఒహెచ్‌లు పాఠశాలకు ఇవ్వాలని కమీషనర్‌ను కోరారు. దీనిపై కమీషనర్ స్పందిస్తూ ఎంటిఎస్ ఉపాధ్యాయులను త్వరలో బదిలీ చేస్తామన్నారు. అలాగే ప్రత్యేక టెట్ అంశంను పరిశీలిస్తున్నట్లు చెప్పారు. బదిలీ అయి రిలీవ్ కాని ఉపాధ్యాయులను సర్దుబాటుకు ముందే రిలీవ్ చేసే అంశం పరిశీలిస్తామన్నారు. ఎంఇఒల పేర్లు మార్పు అంశం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఉపాధ్యాయుల బదిలీల విషయం జిల్లాల పునర్విభజన తర్వాత ఉంటాయన్నారు. ఒహెచ్‌ల విషయంలో పాత విధానాన్ని అమలు చేస్తామని కమీషనర్ ఎమ్మెల్సీలకు వివరించారు.

# యువత మత్తుకు బానిస కాకూడదు

### జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వంగలపూడి అనిత
### నైపుణ్య శిక్షణ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు : మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**విజయనగరం, జూన్ 15 ప్రభాతవార్త :** క్షణికావేశానికి లోనై యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, మత్తుకు బానిసైతే జీవితమే బలౌతుందని గ్రహించాలని జిల్లా ఇన్‌చార్జ్ మరియు రాష్ట్ర హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. తల్లి దండ్రుల త్యాగాలను గుర్తు చేసుకొని, క్రమశిక్షణతో చదువుకుంటే బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. సోమవారం పోలీస్ పెరేడ్ మైదానంలో రెండేళ్ళ నమ్మకం –సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రం అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనిత మాట్లాడుతూ చిన్న చిన్న తప్పులకే అనేక మంది జైలులో మగ్గుతున్నారని, వారిని కలిసినప్పుడు మనసు చలించిపోయిందని, ప్రస్తుతం గంజాయి కేసులో దొరికిన వారికీ నాన్ బెయిల్‌బుల్ కేసులు పెడుతున్నారని, యువత జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు ఒకప్పుడు వెనకబడినవిగా ఉండేవని, నేడు వెనక ఉండి నడిపించే జిల్లాలుగా మారాయన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్, ఎన్.ఆర్.ఐ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధి అన్ని రంగాల్లో జరిగిందని తెలిపారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొత్త ఒరవడి చేపట్టారని తెలిపారు. రాష్ట్రానికి 20 లక్షల కోట్ల పెట్టుబడులు రావడానికి మంత్రి లోకేష్ కృషి చేసారని పేర్కొన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రెండేళ్లలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి విశేష ప్రగతిని సాధించిందన్నారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాలు హానికరమని, వినియోగించను, విక్రయించను, ప్రోత్సహించను, డ్రగ్స్ లేని, సురక్షితమైన సమాజానికి పాటు పడతానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ తణుకు ఎం.ఎల్.ఏ ఆరిమిల్లి రాధాకృష్ణ, శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు, కోండ్రు మురళీ, కోళ్ళ లలిత కుమారి, పూసపాటి అదితి గజపతి రాజు, ఆర్.వి.ఎస్.కే రంగారావు, డిసిసిబి అధ్యక్షులు కిమిడి నాగార్జున, మార్క్ఫెడ్ అధ్యక్షులు బంగారు రాజు, బి.జె.పి జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు, ఇతర కార్పొరేషన్ చైర్మన్లు, జే.సి సేదు మాధవన్, అదనపు ఎస్.పి సౌమ్యలత, డి.ఆర్.ఓ సత్తిబాబు, ఆర్.డి.ఓ సుధా సాగర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్రగ్స్ నియంత్రణపై ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపజేసాయి. అనంతరం రెండేళ్లలో సాధించిన ప్రగతితో వివిధ శాఖలు ప్రదర్శించిన 20 స్టాల్స్‌ను మంత్రులు సందర్శించారు.



# సంక్షేమ పథకాల సృష్టికర్త చంద్రబాబు: మంత్రి గొట్టిపాటి

**బల్లికురవ(అద్దంకి), జూన్ 15, ప్రభాతవార్త:** భారతదేశంలో మరి ఏ రాష్ట్రంలోని లేనివిధంగా సంక్షేమ పథకాల సృష్టికర్తగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , అమరావతి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. మండలంలోని కొప్పెరపాలెం, మల్లాయపాలెం గ్రామాలలో సోమవారం సాయంత్రం 154 మంది విద్యార్థులకు, సైకిళ్లను పంపిణీ చేశారు. మల్లాయపాలెం కాలనీలో పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. విద్య బోధనలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ముందుకెళ్లాలి. పాఠశాల విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి నారా లోకేశ్, విశేష కృషి చేస్తున్నారన్నారు. మెరుగైన విద్య వ్యవస్థ కోసం మెగా డీఎస్సీతో 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీ చేశాం. అద్దంకి పరిధిలో 11,500లకు పైగా విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేశామన్నారు.

ఒక్క అద్దంకి నియోజ కవర్గంలోనే రహదారుల కోసం 100 కోట్లను ఖర్చు చేయటం జరిగిందన్నారు. గడిచిన రెండేళ్లలోనే ఇంతటి ప్రగతిని సాధించిన మహాకూటమి ప్రభుత్వం, చంద్రబాబు నాయుడు వి జినరీతో రానున్న మూడేళ్లలో అమరావతిని భారతదేశ పటంలో అగ్రస్థా నంలో నిలుపుతుందని గొట్టిపాటి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చుతోంది, అని కూటమి ప్రభుత్వ విజయాన్ని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు దుష్ప్ర చారం చేస్తున్నారన్నారు. నాయకులు, కార్యకర్తలు వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించి, కూటమి మంచిని ప్రజలకు వివరిం చాలన్నారు.

ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మల్లి నిడి గోవిం దరావు, తాసిల్దార్ రవి నాయక్, ఎంపీడీవో కుసుమకుమారి, సీఐ శేషగిరిరావు, ఎస్సై నాగరాజు, ఈ.ఈ మస్తానావు ఏ.ఈ మాధవ్, డిసి ఉపాధ్యక్షులు కోయి పేరయ్య, మండల పార్టీ అధ్యక్షులు ధూళిపాళ్ల హనుమంతరావు, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, ఎర్ర ఈశ్వరరావు, జూపల్లి రాఘవరావు, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.







# ప్రజల గోడు విన్న వీఎంఆర్‌డీఏ కమిషనర్

- అర్జీల పరిష్కారానికి తక్షణ చర్యల ఆదేశం
- ప్రజా దర్బార్‌లో 7 వినతుల స్వీకరణ..
- ప్లానింగ్ విభాగానికి చెందినవే అధికం

**విశాఖపట్నం, జూన్ 15, ప్రభాతవార్త :**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డీఏ) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వీఎంఆర్‌డీఏ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అందిన వినతులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కమిషనర్, ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించే దిశగా (తరువాయి 8వ పేజీలో)



# రూ.2.27 కోట్లతో అభివృద్ధి పనులు

**సింహాచలం, జూన్ 15 ప్రభాతవార్త :**

జీవీఎంసీ 98 వార్డులో రూ.2.77 కోట్లతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు అడవివరం కాపుదిబ్బ వద్ద భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింహాద్రి అప్పన్న దర్శనం కోసం దేశం నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు, పర్యాటకులు వస్తారని.. రూ. 1.25 కోట్లతో తొలిపావంచ వద్ద అభివృద్ధి, సుందరీకరణ పనులకు శ్రీకారం చుట్టామని తెలియజేశారు. అలాగే వార్డు కార్యాలయం, రోడ్లు, డ్రెయిన్ల కోసం మరో రూ.1.50 కోట్లు వెచ్చిస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండేళ్లలో మధురవాడ జోన్ లో మౌలిక వసతులు కల్పన కోసం రూ. 200 కోట్ల విలువైన అభివృద్ధి పనులు ప్రారంభించామని వివరించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, పీవీ నరసింహం, పంచదార్ల శ్రీనివాస్, గుసిడి శంకర్రావు, బూర్ల కనకారావు, అవినాష్, రాజు, సూరిబాబు, ముగ్గు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలను రెచ్చగొడితే

# తీవ్రమైన ప్రతిఘటన తప్పదు




- హైడ్రో పవర్ ప్రాజెక్టుల్లో ప్రభుత్వం ఆదివాసీల హక్కుల ధిక్కరణ
- జిల్లా కలెక్టర్ జియోలాజికల్ సర్వేకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలి
- ఆదివాసి గిరిజన సంఘం హెచ్చరిక

**పాడేరు, జూన్15, ప్రభాతవార్త:**

హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతంలో ప్రభుత్వ చర్యలన్ని రాజ్యాంగ వ్యతిరేక చర్యగానే ఉన్నాయని,. ఆదివాసి ప్రజలను రెచ్చగొడితే తీవ్ర ప్రతిఘటన తప్పదని.అల్లూరి జిల్లా కలెక్టర్ జియోలాజికల్ సర్వేకు ఇచ్చిన అనుమతులు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ పరిసర గ్రామాల గిరిజనులతో పాడేరులో భారీ నిరసన ర్యాలీ సోమవారం నిర్వహించారు.

పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి ఆర్టీసీ మెయిన్ రోడ్డు మీదుగా జిల్లా కలెక్టరేట్ వరకు ఆదివాసిలు నిరసన ప్రదర్శన చేసారు.అసమాయ బారీ ఎత్తున ఎదురు గాలులతో కూడిన భారీ వర్షం పడుతున్నా లెక్కచేయకుండా వర్షంలో తడుస్తూ గిరిజనులు నిరసన ప్రదర్శన చేసారు. అయితే గిరిజనులు కలెక్టర్ కార్యాలయం భారీ గేటును తోసుకుని కార్యాలయం లోపటికి ప్రవేశించడానికి ప్రయత్నించగా అప్పటికే బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు అడ్డుకోగా గిరిజనులు..పోలీసుల మధ్య తోపులాట జరగటంతో ఉద్రిక్తత గా మారింది. అయితే (తరువాయి 8వ పేజీలో)

## సైక్లింగ్ డేకు

# శ్రీకారం

- సైకిల్‌పై కార్యాలయానికి వచ్చిన 'గ్రేటర్' కమిషనర్ కేతన్ గార్గ్
- ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ఉద్యోగులు, ప్రజలకు పిలుపు



**విశాఖపట్నం, జూన్ 15, ప్రభాతవార్త :**

కాలుష్య నియంత్రణ, ఇంధన పొదుపు, ఆరోగ్య పరిరక్షణ లక్ష్యాలతో మహా విశాఖ నగర పాలక సంస్థ (జీవీఎంసీ) పరిధిలో ప్రతి సోమవారాన్ని "సైక్లింగ్ డే"గా ఆచరించాలని జీవీఎంసీ నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతూ జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం ఉదయం తన అధికారిక నివాసం నుంచి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం వరకు సైకిల్‌పై ప్రయాణించి విధులకు హాజరయ్యారు. కమిషనర్‌తో పాటు పలువురు జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు కూడా సైకిళ్లపై కార్యాలయాలకు చేరుకుని కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కేతన్ గార్గ్ మాట్లాడుతూ ప్రతి సోమవారం సైకిళ్లపై కార్యాలయాలకు రావడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు (తరువాయి 8వ పేజీలో)

## మహిళలను గౌరవించని వారు

# రాజకీయాలకు అనర్హులు

- హోం మంత్రిపై వ్యాఖ్యలు దారుణం..వెంటనే క్షమాపణ చెప్పాలి
- శవ రాజకీయాలు తగవు
- ఏపీటీడీపి అధ్యక్షులు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



**గాజువాక, జూన్ 15,ప్రభాతవార్త :**

మహిళల పట్ల కనీస గౌరవం లేని వ్యక్తులు రాజకీయాల్లో ఉండటానికి వీల్లేదని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. పాతగాజువాకలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితపై మాజీ మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ఒక సాధారణ కార్యకర్త స్థాయి నుంచి ఎమ్మెల్యేగా, ఆపై హోం మంత్రిగా ఒక దళిత మహిళ ఎదగడం హర్షణీయమన్నారు. ఆమె ఎదుగుదలను చూసి ఓర్వలేకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. దీనిపై తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షం (తరువాయి 8వ పేజీలో)

## సమగ్ర విచారణతో సకాలంలో

# నాణ్యమైన పరిష్కారం చూపాలి





- పీజీఆర్ఎస్ వినతులపై అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్.
- మొత్తం 325 వినతులు స్వీకరణ.

**విశాఖపట్నం, జూన్ 15 (ప్రభాత వార్త)**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రజల నుంచి అందే వినతులకు సమగ్ర విచారణ చేసి సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. అలాగే కొన్ని సంక్లిష్టమైన ఫిర్యాదులపై విచారణ నిర్వహించే అధికారులు స్వయంగా పరిశీలించి నివేదికలను నేరుగా పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని, వాటిని సంబంధిత శాఖ అధికారులకు బదిలీ చేసి బాధ్యత నుంచి తప్పుకోవద్దని స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫిర్యాదులపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, సమస్యల మూలాలను గుర్తించి సకాలంలో నాణ్యమైన పరిష్కారం అందించాలని సూచించారు. ప్రజలకు న్యాయం జరిగేలా ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిష్కరించాలని చెప్పారు.

ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలపై మొత్తం 325 వినతులు సమర్పించారు. వాటిలో రెవెన్యూ శాఖవి 104, జీవీఎంసీకి చెందినవి 68, పోలీసు శాఖకు సంబంధించినవి 34 ఉండగా, ఇతర శాఖలకు చెందినవి 119 ఉన్నాయి. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఇన్‌చార్జి డీఆర్వో గోవిందు, ఆర్డీవోలు దిలీప్ చక్రవర్తి, సంగీత్ మాథుర్, ఏడీసీ సత్యవేణి తదితరులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అన్ని శాఖల అధికారులు పాల్గొని తమ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను నమోదు చేసుకున్నారు.

# డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీకి 51 వినతులు



**విశాఖపట్నం, జూన్ 15, ప్రభాతవార్త :**

విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండీ' కార్యక్రమానికి వినియోగదారుల నుంచి 51 వినతులు అందాయి. విశాఖపట్నంలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వినియోగదారులు వివిధ సమస్యలను ప్రస్తావించారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరాకు సంబంధించి వోల్టేజ్ లో హెచ్చుతగ్గులు, నూతన విద్యుత్ కనెక్షన్లు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరు, లైన్ షిఫ్టింగ్, డీటీఆర్ మార్పిడి, రూఫ్‌టాప్ సోలార్‌కు సంబంధించిన సమస్యలపై ఫిర్యాదులను నేరుగా సీఎండీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ వినతులను సంస్థ సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్ పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలకు ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1912కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు 9493681912కు చాట్ చేయడం ద్వారా కూడా తమ విద్యుత్ సమస్యలను తెలియజేసి పరిష్కరించుకోవచ్చని సంస్థ సూచించింది. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు టి.వి.సూర్యప్రకాష్, ఎస్.హరిబాబు, సీజీఎం (ఓడసీఎస్) పి.సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యతే లక్ష్యం

**ఢిల్లీలో పవన్ కళ్యాణ్‌తో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**



**విశాఖపట్నం, జూన్ 15, ప్రభాతవార్త:**

జనసేన పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలో నిర్వహించిన "సేన ప్రస్థానం – జాతీయ సమైక్యత కోసం" కార్యక్రమం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో జరిగిన సమావేశంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ తో పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాతీయ సమైక్యత, దేశాభివృద్ధిలో యువత పాత్ర, పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లే అంశాలపై చర్చించినట్లు సమాచారం. దేశ సమగ్రత, సామాజిక ఐక్యతకు ప్రాధాన్యతనిస్తూ జనసేన చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల పార్టీ శ్రేణులు ఆసక్తి వ్యక్తం చేశాయి. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధి, జాతీయ సమైక్యత లక్ష్యాల సాధనకు కృషి కొనసాగిస్తామని పేర్కొన్నట్లు తెలిసింది. జాతీయ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తరించే దిశగా నిర్వహించిన ఈ కార్యక్రమం జనసేన శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## బే సిటీ అభివృద్ధి ప్రాజెక్టుల అమలు కార్యాచరణ

# వేగవంతం చేయాలి

**ముఖ్యమంత్రి మార్గదర్శకాలపై సమీక్షలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్**



**విశాఖపట్నం, జూన్ 15, (ప్రభాత వార్త)**

బే సిటీ అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాల్సిన ప్రాజెక్టుల అమలు కార్యాచరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. విఈఆర్‌లో భాగంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కేంద్రంగా చేసుకుని ప్రతిపాదిత బే సిటీ అభివృద్ధి, బే సిటీ అథారిటీ ఏర్పాటు, మౌలిక సదుపాయాల కల్పన, పర్యాటకాభివృద్ధి, పట్టణ విస్తరణ ప్రణాళికలు, త్వరితగతిన అమలు చేయగల ప్రాజెక్టుల గ్రౌండింగ్ అంశాలపై సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమగ్ర సమీక్ష నిర్వహించారు. దీనిలో నీతి ఆయోగ్ కన్సల్టెంట్, సీనియర్ ఐఏఎస్ అధికారి కిశోర్ భాగస్వామ్యమై పలు అంశాలపై సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్ సుమారు 49 చ.కి.మీ. విస్తీర్ణంలో ప్రతిపాదిత బే సిటీ అభివృద్ధి కోసం అవసరమైన చర్యలను వేగవంతం చేయాలన్నారు. ఆధునిక మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక, వాణిజ్య, నివాస, పర్యాటక అవకాశాలతో కూడిన సమగ్ర పట్టణ వ్యవస్థగా బే సిటీని అభివృద్ధి చేసే దిశగా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలన్నారు. బే సిటీ ప్రాంత అభివృద్ధికి అవసరమైన సంస్థాగత వ్యవస్థను ఏర్పాటు చేయడంలో భాగంగా బే సిటీ అథారిటీ ఏర్పాటుకు దశలవారీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న ప్రతిపాదిత ప్రాంతానికి సంబంధించిన ఖచ్చితమైన సరిహద్దులను నిర్ధారించే ప్రక్రియను వేగవంతం చేయాలని, అనంతరం ప్రజాభిప్రాయ (తరువాయి 8వ పేజీలో)

## రహస్య వీడియోలు తీసిన వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఆరిలోవ పోలీసులు

ఆరిలోవ, జూన్ 15, ప్రభాతవార్త

రహస్యంగా ఓ మహిళ వీడియోలు తీసిన వ్యక్తిని ఆరిలోవ పోలీసులు అదుపులో తీసుకొని కేసు నమోదు చేశారు. ఆరిలోవ శాంతిభద్రతల ఎస్సై వై కృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం.. జీవీఎంసీ 12వ వార్డు పెదగదిలి సాలిపేటలో నివాసముంటున్న మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. నీలి హేమంత్ అనే వ్యక్తి ఫిర్యాదురాలు ఇంటి పక్కనే ఉంటున్నారని, రహస్యంగా ఆమె స్నానం చేసినప్పుడు బట్టలు మార్చుకునేటప్పుడు వీడియోలు తీసి సెల్ ఫోన్లో భద్రపరిచాడు. అయితే ఈ వీడియోలు ఈ ఏడాది జనవరి నెలలో తీసి ఫోన్లో భద్రపరచడంతో హేమంత్ భార్య అకస్మాత్తుగా ఫోన్ చూసేసరికి మహిళా రహస్య వీడియోలు బయటపడ్డాయి. దీంతో ఈ విషయం ఆమెకు తెలియపరచడంతో వెంటనే ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు ఆ నిందితుడిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ కేసును సీఐ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ వై కృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతి విషయాన్ని రాజకీయం చేయొద్దు : ఎమ్మెల్యే పల్లా

గాజువాక,జూన్ 15,ప్రభాతవార్త :



ప్రతిపక్షాలు అన్ని విషయాలకూ రాజకీయం రంగు పులమడం తగదని ఏపీటీడీపి అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హితవు పలికారు. సోమవారం గాజువాకలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన ప్రమాద ఘటనపై ప్రతిపక్షాలు స్పందిస్తూ, బాధితులకు కోట్ల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేయడం సరికాదన్నారు.

**లాభాల బాటలో స్టీల్‌ప్లాంట్..**

ఉక్కు పరిశ్రమ పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పల్లా స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్ వ్యవహారానికి సంబంధించి ఇప్పటివరకు ఐదుసార్లు కేంద్రమంత్రిని ఇక్కడికి తీసుకువచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. భవిష్యత్తులో ఉక్కు కర్మాగారాన్ని పూర్తిస్థాయిలో లాభాల బాటలోకి తీసుకువెళతామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

## ప్రజల గోడు విన్న వీఎంఆర్‌డీఏ కమిషనర్

(7వ పేజీ తరువాయి) చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. న్యాయపరమైన అంశాలు ఉన్న ఫిర్యాదులను ప్రత్యేకంగా పరిశీలించి చట్టబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యంగా ప్లానింగ్ విభాగానికి సంబంధించిన వినతులు అధిక సంఖ్యలో రావడంతో, బాధితులకు గడువులోగా సరైన సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌కు మొత్తం 7 అర్జీలు అందగా, వాటిలో ప్లానింగ్ విభాగానికి సంబంధించినవి 4, ఎస్టేట్ విభాగానికి చెందినవి 2, ఇతర సేవలకు సంబంధించినది ఒకటి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ముఖ్య గణాంక అధికారి హరి ప్రసాద్‌తో పాటు వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా స్పందించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

## మహిళలను గౌరవించని వారు రాజకీయాలకు అనర్హులు

(7వ పేజీ తరువాయి) అంటే ప్రజా సమస్యలపై ప్రశ్నించాలే తప్ప శవ రాజకీయాలు చేయడం సరికాదని హితవు పలికారు.

**ఉక్కు పురోగతికి కట్టుబడి ఉన్నాం..**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే విశాఖ స్టీల్‌ప్లాంట్ పురోగతి కోసం రూ 15 వేల కోట్లు కేటాయించామని పల్లా గుర్తుచేశారు. ఇటీవల ప్లాంట్‌లో జరిగిన ప్రమాదంలో తొమ్మిది మంది మృతి చెందితే కేంద్ర మంత్రులు కుమారస్వామి, రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రులు లోకేశ్, పవన్‌కల్యాణ్ సహా ప్రజాప్రతినిధులంతా తక్షణమే స్పందించి బాధితులకు భరోసా కల్పించారని చెప్పారు. ప్రభుత్వం ఇంతగా అండగా నిలుస్తుంటే.. కొన్ని రాజకీయ పార్టీల ముసుగులో ఉన్న యూనియన్ నాయకులు విమర్శలు చేయడం శోచనీయమన్నారు. ఉద్యోగ విరమణ చేసిన కార్మిక సంఘ నాయకులకు ఇప్పుడు స్టీల్‌ప్లాంట్‌తో ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు.

## బే సిటీ అభివృద్ధి ప్రాజెక్టుల అమలు కార్యాచరణ వేగవంతం చేయాలి

(7వ పేజీ తరువాయి)

సేకరణ నిర్వహించి స్థానిక ప్రజలు, భూస్వాములు, ఇతర భాగస్వాముల సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. స్వయం సమృద్ధి కలిగిన పట్టణాల అభివృద్ధికి హబ్-అండ్-స్పోక్ విధానాన్ని అనుసరిస్తూ భూ రవాణా వ్యవస్థలతో సమగ్ర అనుసంధానం కల్పించే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. నగరాభివృద్ధిలో వినూత్న ఆలోచనలకు ప్రాధాన్యం ఇస్తూ ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌ల అభివృద్ధి, స్మార్ట్ మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా గ్రీన్ కారిడార్లు, నడక మార్గాలు, సైకిల్ ట్రాక్‌లు, ప్రజా వినోద ప్రదేశాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఇందిరా గాంధీ జూలాజికల్ పార్క్, కంబాలకొండ వన్యప్రాణి సంరక్షణ కేంద్రం వంటి పర్యావరణ, వారసత్వ ప్రాంతాల్లో పర్యాటక మౌలిక సదుపాయాల అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వినియోగంలో లేని ప్రభుత్వ భూములు, ఇతర భూభాగాలను గుర్తించి వాటి అభివృద్ధి అవకాశాలపై సమగ్ర అధ్యయనం చేపట్టాలని, భవిష్యత్ పట్టణ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. నగరంలోని పోర్టు ట్రాఫిక్‌ను మూలపేటలో అభివృద్ధి చెందుతున్న నూతన పోర్టు సదుపాయాలకు మళ్లించే అవకాశాలపై సంబంధిత శాఖలు అధ్యయనం చేపట్టాలన్నారు. ముఖ్యమంత్రి నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అన్ని శాఖలు సమిష్టిగా పనిచేసి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని సూచించారు.

సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎంఆర్డీఏ కమిషనర్ తేజ్ భరత్, జిల్లా అటవీ అధికారి రవీందర్ ధామా, జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, నిప్పన్ కోయి ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ ప్రతినిధి గంగాధర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆదివాసీలను రెచ్చగొడితే తీవ్రమైన ప్రతిఘటన తప్పదు

(7వ పేజీ తరువాయి)

గిరిజనులు కలెక్టరేట్ ముట్టడి చేసారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా కలెక్టరేట్ గేటును మూసివేయడంతో పెద్ద ఎత్తున గేటు ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పీ.అప్పలనరస మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టుతున్న హైడ్రో పవర్ ప్రాజెక్టుల్లో జరుగుతున్న అన్యాయాలు, రాజ్యాంగ వ్యతిరేక చర్యలను సమగ్ర సమాచారంతో ప్రజల ముందు బయట పెట్టామన్నారు. గ్రామ సభల ఆమోదం లేకుండా బలవంతపు సర్వేలు వల్ల ఆదివాసులను రెచ్చగొట్టడం సరైన పద్ధతి కాదని ఆదివాసీలను రెచ్చగొడితే తీవ్ర పరిణామాలు తప్పవని ప్రభుత్వాన్ని అప్పలనరస హెచ్చరించారు. పీసా చట్టం, పంచాయతీ రాజ్ చట్టం, రాజ్యాంగ 5వ షెడ్యూల్ ప్రకారం ఆదివాసీ ప్రాంతాల్లో గ్రామసభ అనుమతి తప్పని సరి అయినప్పటికీ, గ్రామసభలను పక్కన పెట్టి సర్వేలు, భూ అన్వేషణలు, డ్రిల్లింగ్ పనులు చేపట్టడం జరుగుతోందనీ అయన తెలిపారు.. ఇది



ముమ్మాటికీ రాజ్యాంగ వ్యతిరేక చర్యనీ ఆయన స్పష్టం చేశారు. ఆదివాసీలను రెచ్చగొట్టే, భయపెట్టే చర్యలు ప్రభుత్వం మానుకోవాలనీ అయన అన్నారు.

గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ ఆదివాసీలకు బెదిరింపులు, ఒత్తిడి, తప్పుడు సమాచారం అందించడం జరుగుతోందనీ వారి సాంప్రదాయిక భూములు, అడవులు, జీవన వనరులను కాపాడుకోవాలని ప్రయత్నించే వారిని లక్ష్యంగా చేసుకోవడం తగదని సురేంద్ర అన్నారు.

జిల్లా కలెక్టర్ కార్పొరేట్ ఏకపక్ష ప్రచారం మానుకోవాలని ఆయన హెచ్చరించారు.

గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి బాల్ దేవ్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి హైడ్రో పవర్ ప్రాజెక్టును ఏకపక్షంగా ప్రచారం చేయడం, ప్రజల అభ్యంతరాలను, పర్యావరణ నష్టాలను విస్మరించడం జరుగుతోందన్నారు.. ఇది నిష్పక్ష పాతిత్వానికి విరుద్ధం, ప్రజా సేవకుడి బాధ్యతను ఉల్లంఘించడం అవుతుందని బాల్ దేవ్ అన్నారు.

అనంతగిరి జెడ్పిటిసి డిసరి గంగరాజు మాట్లాడుతూ అధ్యయనాలు పర్యావరణ, సామాజిక ప్రభావ దాచిపెట్టడం అన్యాయం అన్నారు. ప్రాజెక్ట్ కు సంబంధించిన సమగ్ర నివేదికలను ప్రజల ముందు ఉంచకుండా, ప్రజాస్వామ్య వ్యతిరేకంగా ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయనీ అయన ఆరోపించారు.. కలెక్టరేట్ వచ్చిన ఆదివాసిల పట్ల జిల్లా కలెక్టర్ వైఖరి గౌరవంగా లేదని పైగా ఆదివాసి గ్రామంలో హైడ్రో పవర్ ప్రాజెక్టు పై సమస్య లేదని చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ,జిల్లా కలెక్టర్ ఇచ్చిన సర్కులర్లను ఈ నెల 16వ తేదీ 17న గ్రామాల్లో దగ్ధం చేయాలని హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక సాధన కమిటీ పిలుపునిచ్చింది. అనంతరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక కమిటీ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో హైడ్రోపార్ ప్రాజెక్ట్ వ్యతిరేక సాధన కమిటీ మజ్జి సురేష్,కృష్ణంరాజు బూర్జ ఎంపీటీసీ హరి,సర్పంచ్ వెంగడం మాజీ సర్పంచ్ సివేరి కొండలరావు గిరిజన సంఘం నాయకులు రామారావు తాపుల కృష్ణారావు తదితర గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

# తీర ప్రాంత పర్యావరణ వ్యవస్థలపై గీతంలో అధ్యయనాలు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లోని స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ విభాగం (ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ డివిజన్) ఆధ్వర్యంలో యుజిసి-డిఎఇ కన్సార్టియం ఫర్ సైంటిఫిక్ రీసెర్చ్ మద్దతుతో విశాఖలో వాయు కాలుష్యం, వాతావరణ శాస్త్రం మరియు తీర ప్రాంత పర్యావరణ వ్యవస్థల పరిరక్షణపై అధునాతన పరిశోధన ప్రాజెక్టును నిర్వహిస్తున్నారు. ఈ పరిశోధనలో భాగంగా ఎత్తైన పట్టణ పరిసరాలలో వాతావరణ కాలుష్య కారకాల వర్టికల్ ప్రొఫైలింగ్ (వివిధ ఎత్తులలో కాలుష్య స్థాయిలను పరిశీలించడం) ఒకటి. సాధారణంగా భూమిపై మాత్రమే జరిగే సాంప్రదాయ గాలి నాణ్యత పర్యవేక్షణలా కాకుండా, ఈ వర్టికల్ ప్రొఫైలింగ్ పద్ధతి ద్వారా పిఎమ్2.5, పిఎమ10 నైట్రోజన్ ఆక్సైడ్లు మరియు ఇతర కాలుష్య కారకాలు వేర్వేరు ఎత్తులలో ఎలా మారుతుంటాయనే కోణాన్ని పరిశీలిస్తారు. వేగంగా విస్తరిస్తున్న నగరాలలో కాలుష్య కారకాల రవాణా, అవి వ్యాపించే విధానాలు, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలు మరియు వాతావరణ మార్పుల ప్రభావాలను అర్థం చేసుకోవడానికి ఈ విధానం శాస్త్రవేత్తలకు ఎంతగానో సహాయపడుతుందని, ముఖ్యంగా విశాఖప్నం లాంటి తీర ప్రాంత నగరాల్లో సముద్రపు గాలులు, పారిశ్రామిక ఉద్గారాలు, ట్రాఫిక్ సాంద్రత మరియు పట్టణ విస్తరణ వంటివన్నీ కలిసి కాలుష్యాన్ని మరింత క్లిష్టంగా మారుస్తాయని, అందువల్ల మెరుగైన పట్టణ ప్రణాలికలు, కాలుష్య నివారణ వ్యూహాలు మరియు ప్రజారోగ్య సంరక్షణకు అవసరమైన శాస్త్రీయ ఆధారాలను అందించడమే ఈ పరిశోధన యొక్క ముఖ?య ఉద్దేశ్యం అని ఈ ప్రాజెక్టును నిర్వహిస్తున్న గీతం పర్యావరణ శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.సురేష్ కుమార్ తెలిపారు. పట్టణ వాతావరణంలో గాలి కాలుష్య కారకాల త్రిమితీయ (3డి) వ్యాప్తిపై ఈ ప్రాంతంలో పరిశోధనలు చేస్తున్న అతికొద్ది బృందాలలో డాక్టర్ సురేష్ కుమార్ మరియు ఆయన పరిశోదక బృందం ఒకరు. బహుళ అంతస్తుల నివాస, వాణిజ్య సముదాయాలలో నివసించే ప్రజలపై గాలిలోని కాలుష్య కారకాల ప్రభావం ఎంతవరకు ఉందనే విషయాన్ని అర్థం చేసుకోవడానికి ఈ పరిశోధన ఎంతో దోహదపడుతుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఈ అంశంపై విశేషమైన శ్రద్ధ వ్యక్తమవుతోంది. వాతావరణ పరిశోధనలతో పాటు, ఉప్పు నీటి వాతావరణంలో పెరిగే ప్రత్యేక రకం మొక్కలైన "కోస్టల్ హాల్‌ఫైట్స్"(తీర ప్రాంత లవణోద్బిదాలు) పై కూడా సురేష్ కుమార్ చురుగ్గా పరిశోధనలు చేస్తున్నారు. యుజిసి-డిఎఇ కన్సార్టియం ఫర్ సైంటిఫిక్ రీసెర్చ్ మద్దతుతో సాగుతున్న ఈ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాల్లోని హాలోఫైట్ వృక్షసంపద యొక్క పర్యావరణ ప్రాముఖ్యత, కాలుష్య నివారణ సామర్థ్యం మరియు పర్యావరణ అనువర్తనాలను ఆయన పరిశీలిస్తున్నారు. ఈ మొక్కలు పర్యావరణ స్థిరత్వానికి, కార్బన్ సిక్వెస్ట్రేషన్ (కార్బన్‌ను గ్రహించి నిల్వ చేయడం) కు కాలుష్య నివారణకు మరియు దెబ్బతిన్న తీరప్రాంత పర్యావరణాన్ని పునరుద్దరించడానికి ఎలా



ఉపయోగపడతాయో అర్థం చేసుకోవడమే ఈ ప్రాజెక్ట్ లక్ష్యం. బోధన, పరిశోధన మరియు కన్సల్టెన్సీ రంగాలలో రెండు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న డాక్టర్ సురేష్‌కుమార్ గాలి నాణ్యత పర్యవేక్షణ, పర్యావరణ కాలుష్య అంచనా, మొక్కల ద్వారా కాలుష్య నివారణ, వ్యర్థ జలాల నిర్వహణ మరియు సుస్థిరత అధ్యయనాలలో విస్తృతంగా పనిచేశారు. ఆయన పరిశోధనా వ్యాసాలు పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి.

# ఆదర్శ గురుకులంగా జ్యోతి బా పూలే విద్యాలయం

సింహాచలం, జూన్ 15, ప్రభాతవార్త

**లోకేష్ దృష్టికి అసంపూర్తి భవనాల సమస్య: గంటా**

గురుకుల పాఠశాల అసంపూర్తిగా ఉన్న భవనాల విషయాన్ని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. మోడల్ గురుకుల పాఠశాలగా అభివృద్ధి చేయనున్నట్టు వెల్లడించారు. సింహాచలం మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 2014 – 19 మధ్య తాను విద్యా శాఖ మంత్రిగా పాఠశాలలో డార్మెటరీ, స్టాఫ్ క్వార్టర్స్ తదితర భవన నిర్మాణాలు ప్రారంభించి, 60 శాతానికి పైగా పనులు చేశామన్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ భవనాలను గాలికి వదిలేసిందని విమర్శించారు. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఉదాత్తమైన ఆశయంతో 18 ఎకరాల్లో గురుకుల పాఠశాల స్థాపించారన్నారు.

ఈసారి పాఠశాల, జూనియర్ కాలేజీలలో రాష్ట్ర సగటు కంటే మంచి ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. విద్యార్థులను గతంలో ఎలుకలు కొరికిన సంఘటన గుర్తు చేస్తూ ప్రస్తుతం ఆ సమస్య పరిష్కారమైందని, భోజనం నాణ్యత,



టాయ్ లెట్లలో పరిశుభ్రత మెరుగుపడిందని తెలిపారు. వేసవి సెలవులకు ఇళ్లకు వెళ్లిన మెజారిటీ విద్యార్థులు తిరిగి పాఠశాలకు చేరుకున్న తర్వాత మరోసారి వస్తానని చెప్పారు.

**భైరవవాకలో సౌకర్యాలు కల్పిస్తాం**

దైవ దర్శనానికి వచ్చే భక్తులను నిబంధనల పేరుతో ఆపే అధికారం ఎవరికీ లేదని గంటా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. భైరవవాక ఆలయ పరిసరాల్లో భక్తులకు మౌలిక సౌకర్యాల కల్పన అత్యావశ్యకమని తెలిపారు. మొబైల్ టాయ్ లెట్లు, మంచి నీరు, నీడ కోసం షెడ్లు, పూజ సామగ్రి లభించే షాపులను ఏర్పాటు చేయాల్సి ఉందని వివరించారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో మాట్లాడుతానని చెప్పారు.

**మాస్టర్ ప్లాన్ రోడ్లతో హైవే కనెక్టివిటీ**

మాస్టర్ ప్లాన్ రోడ్లను నేషనల్ హైవే కు అనుసంధానం చేసే విషయంలో నిపుణులతో చర్చిస్తున్నామని చెప్పారు. ఆనందపురం జంక్షన్ నుంచి హైవే పైకి వెళ్లడంలో గందరగోళం నెలకొన్న కారణంగా తాత్కాలిక, శాశ్వత చర్యలకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ఇదే పరిస్థితి అడవివరం – శొంట్యాం రోడ్డు సహా హైవే కనెక్టివిటీ రోడ్లలో నెలకొందని తెలిపారు.

భోగాపురం ఎయిర్ పోర్టు అవసరాల దృష్ట్యా ఈ సమస్యను అధిగమించాల్సిన అవసరం ఉందన్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పురుషోద్ది, టీడీపీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, మాజీ కార్పొరేటర్ పీవీ నరసింహం, పంచదార్ల శ్రీనివాస్, గుసిడి శంకర్రావు, ముగ్గు కిరణ్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## సైక్లింగ్ డేకు శ్రీకారం

(7వ పేజీ తరువాయి)

తోడ్పాటు అందించవచ్చని పేర్కొన్నారు. సైక్లింగ్ వల్ల శారీరక దృఢత్వం పెరగడం, మానసిక ఉల్లాసం కలగడం, ఊబకాయం తగ్గడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఆయన వివరించారు. అలాగే వాహనాల వినియోగం తగ్గడం ద్వారా వాయు కాలుష్యం నియంత్రణతో పాటు ఇంధన పొదుపు కూడా సాధ్యమవుతుందన్నారు. జీవీఎంసీ పరిధిలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు ప్రతి సోమవారం వీలైనంత మేర సైకిళ్లపైనే విధులకు హాజరుకావాలని సూచించిన కమిషనర్, విశాఖ నగర ప్రజలు కూడా ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా స్వీకరించాలని కోరారు. భావితరాలకు పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన ఆరోగ్యవంతమైన నగరాన్ని అందించడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్న ఆయన, "గ్రీన్ వైజాగ్ -- హెల్తీ వైజాగ్" లక్ష్య సాధనలో అధికారులు, ఉద్యోగులు, ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సైక్లింగ్‌ను కేవలం ఒక అలవాటుగా కాకుండా ప్రజా ఉద్యమంగా మార్చాలని ఆయన ఆకాంక్షించారు.

## పండ్ల దుకాణంలో మద్యం విక్రయం మహిళ అరెస్టు



గాజువాక,జూన్ 15,ప్రభాతవార్త :

పండ్ల దుకాణం చాటున మద్యం విక్రయిస్తున్న మహిళను మల్కాపురం పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జై ఆంధ్ర కాలనీ ఆటో స్టాండ్ సమీపంలోని కమిటీ హాల్ వద్ద సిరిపురం రాములమ్మ (55) పండ్లదుకాణం నడుపుతోంది. దీని ద్వారా వచ్చే ఆదాయం చాలకపోవడంతో.. వైన్‌షాపుల నుంచి మద్యం తెచ్చి ఇక్కడ బెల్ట్‌షాపు నిర్వహిస్తూ అధిక ధరలకు అమ్ముతోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఉదయం ఆమె దుకాణంపై దాడి చేసి రూ 880 విలువైన 11 క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితురాలిని అదుపులోకి తీసుకుని, సీఐ గొలగాని అప్పారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



పిఎం పాలెం, జూన్ 15, ప్రభాతవార్త :

స్థానిక ఆరో వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గరే గురునాథ్ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవుడు బాబుకు రూ.75,000, పెన్నింటి వెంకటకృష్ణకు రూ.66,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను భీమిలి నియోజకవర్గ మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరో వార్డు బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ, మన్యెల సోంబాబు, పొతిన శివ, గురువుల నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిన ఆర్థిక సహాయానికి రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకి, అలాగే గరే గురునాథ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

# తొలి విజయాన్ని అందుకున్న సింహాద్రి వైజాగ్ లయన్స్

- విశాఖలో నేటితో ముగిసిన ఏపీఎల్ మ్యాచులు
- విజయవాడ సన్ షైనర్స్ పై 67 పరుగుల తేడాతో సింహాద్రి వైజాగ్ లయన్స్ గెలుపు
- ఆల్ రౌండ్ పర్ఫామెన్స్ తో సీజన్లో తొలి విజయాన్ని అందుకున్న వైజాగ్
- ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా కె హనీష్ వీరారెడ్డి



విశాఖపట్నం, జూన్ 15 ప్రభాతవార్త

ఏ సి ఏ వి డి సి ఏ స్టేడియం విశాఖపట్నం వేదికగా ఏపీఎల్ 2026 సీజన్ 5 డే 6 లో భాగంగా జరిగిన చివరి మ్యాచ్లో సింహాద్రి వైజాగ్ లయన్స్ విజయవాడ సన్ షైనర్స్ చెట్లు తలపడ్డాయి మొదటిగా టాస్ గెలిచిన విజయవాడ జట్టు ఫీల్డింగ్ ఎంచుకున్నారు . మొదటిగా బ్యాటింగ్కు దిగిన సింహాద్రి వైజాగ్ లైన్ జట్టు ఈ సీజన్లో మొట్టమొదటిసారి అద్భుతమైన ప్రదర్శన చేసింది ఓపెనర్లు వన్ డౌన్ బ్యాట్స్మెన్ మిడిల్ ఆర్డర్ మొత్తం బ్యాటింగ్ యూనిట్ అంతా సమిష్టిగా రాణించింది ఓపెనర్లు హిమకర్ 19 బంతుల్లో 33 పరుగులు ఐదు కోర్లు ఒక సిక్స్ మరొక ఓపెనర్ వైజాగ్ కెప్టెన్ రికీ బుయ్ 21 బంతుల్లో 39 పరుగులు ఒక ఫోర్ 5 సిక్సర్లతో ఆరంభం నుంచే అదరగొట్టారు ఆ తర్వాత వచ్చిన హనీష్ వీరారెడ్డి ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు ఏకంగా 40 బంతుల్లో 79 పరుగులు ఎనిమిది ఫోర్లు నాలుగు సిక్సర్లతో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు దీంతో సింహాద్రి వైజాగ్




లయన్స్ జట్టు 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 234 పరుగుల భారీ స్కోరును స్కోర్ బోర్డ్ పై నమోదు చేసింది విజయవాడ బౌలర్ల లో భరత్ మూడు వికెట్లు తీయగా సిద్ధార్థ రెండు వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్కు దిగిన విజయవాడ జట్టు ఆదిలోనే ఓపెనర్ అభినవ్ వికెట్ను కోల్పోయింది దీంతో మరో ఓపెనర్ సీనియర్ ఆటగాడు అశ్విన్ హెబ్బార్ 25 బంతుల్లో 55 పరుగులు 6 ఫోర్లు 3 సిక్సర్లు తో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు అశ్విన్ తో పాటు హర్షవర్ధన్ 21 బంతుల్లో 30 పరుగులు మూడు ఫోర్లు ఒక సిక్సర్ తో కాస్త పర్వాలేదనిపించిన మిగిలిన బ్యాటర్లంతా వచ్చిన వారంతా వచ్చినట్టే పెవిలియన్ క్యు కట్టారు దీంతో ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు మాత్రమే చేయగలిగింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ వీరారెడ్డి ఎంపికయ్యారు

# జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50% రాయితీ తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశాలు

విశాఖపట్నం జూన్ 15 (ప్రభాత వార్త)

విశాఖ జిల్లాలో అర్హులైన జర్నలిస్టుల పిల్లలకు పాఠశాలలు, కళాశాలల ఫీజులో 50% శాతం రాయితీ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్,ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్,స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ లు సంయుక్తంగా జిల్లా కలెక్టర్ అభిసిక్త్ కిషోర్‌కు వినతి పత్రం సమర్పించాయి. సోమవారం జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు విశాఖ జిల్లా అధ్యక్షులు పి నారాయణ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయనను కలుసుకుని జర్నలిస్టులకు సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు. 2014 నుంచి జర్నలిస్టుల పిల్లలకు కొన్ని సందర్భాల్లో 100% మరికొన్నిసార్లు 50% స్కూల్ ఫీజు రాయితీ ఇస్తున్నట్లు కలెక్టర్ కు వివరించారు. గత ఏడాది అప్పటి కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను పరిశీలించిన అనంతరం వెంటనే ఈ ఏడాదికి సంబంధించి కూడా అవసరమైన ప్రొసీడింగ్స్ జారీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే జర్నలిస్టులకు సంబంధించిన ఇళ్ల స్థలాలు సమస్యను కూడా వివరించగా ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. ఆరోగ్య బీమాకు సంబంధించి తెల్లరేషన్ కార్డుదారులకు,వెటరన్ జర్నలిస్టులకు సిఎస్ఆర్ నిధులతో ప్రీమియం చెల్లిస్తామన్నారు. పెన్షన్ సదుపాయం. ప్రమాద బీమా పునరుద్ధరణ వంటి అంశాలను



వినతి పత్రం ద్వారా కలెక్టర్ కు తెలియజేశామని శ్రీనుబాబు చెప్పారు. జర్నలిస్టుల పిల్లల స్కూల్ ఫీజు రాయితీ ఉత్తర్వులు వెంటనే జిల్లా విద్యాశాఖ ద్వారా జారీకానున్నట్లు చెప్పారు. ఇతర సమస్యలు పరిష్కారానికి తమ యూనియన్ ద్వారా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కార్యదర్శి జి శ్రీనివాస్ రావు .ఆర్గనైజింగ్ సెక్రటరీ డి రవికుమార్,ఉపాధ్యక్షులు శివప్రసాద్ నగేష్, బ్రాడ్ కాస్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ఈశ్వరరావు, మదన్, స్మాల్ పేపర్స్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్మోహన్, శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు బొబ్బర్ ప్రసాద్, ఆనంద్, అరుణ్ భాస్కర్, రాజశేఖర్, చంద్రశేఖర్, సత్యనారాయణ, అప్పలనాయుడు, భాస్కర్, డిఎన్ఎస్ రెడ్డి, సతీష్, రమేష్, గౌతమ్, వినయ్,, రమణ, సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## అనితకు అమర్‌నాథ్ క్షమాపణ చెప్పాలి

### ఏపీటీడీపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు డిమాండ్



**గాజువాక,జూన్ 15,ప్రభాతవార్త :** రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితపై వైకాపా నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చేసిన వ్యాఖ్యలను గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. సోమవారం గాజువాక పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల అలంకరణపై అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజకీయాల్లో సరైన పద్ధతి కాదని అన్నారు. ఒక సాధారణ కార్యకర్త స్థాయి నుంచి స్వయంకృషితో హోం మంత్రి స్థాయికి ఎదిగిన అనిత అందరికీ స్ఫూర్తిదాయకం. అలాంటి నాయకురాలిని గౌరవించడం నేర్చుకోవాలని పల్లా పేర్కొన్నారు. అమర్‌నాథ్ తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, హోం మంత్రి అనితకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని పల్లా శ్రీనివాసరావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## మాన్యం డ్రైనేజీ సమస్యకు ఎమ్మెల్యే తక్షణ పరిష్కారం

**విశాఖపట్నం, జూన్ 15, ప్రభాతవార్త :** మాన్యంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో ఇంటి కనెక్షన్లు అనుసంధానించక పోవడంతో ఆ ప్రాంత కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ 50వ డివిజన్ అధ్యక్షుడు, ఎపి కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల వరప్రసాద్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ రోజు విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పెనుమత్స



విష్ణుకుమార్ రాజు కార్యాలయంలో జరిగిన పీజిఆరెస్ కార్యక్రమంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించగా తక్షణమే స్పందించిన విష్ణుకుమార్ రాజు సంబంధిత కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి, మాన్యం ప్రాంతవాసుల సమస్యకు అక్కడికక్కడే పరిష్కారం నిర్ధేశించారు. ఈ కార్యక్రమంలో సనపల గోవిందరాజు, బిజెపి నాయకుడు సనపల రామకృష్ణ, యస్. బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

## పొట్నూరు బాధితుడుకి సిఎం సహాయనిధి చెక్కును అందజేసిన గంటా



**పద్మనాభం, జూన్ 15, ప్రభాతవార్త :** మండలంలో పొట్నూరు గ్రామానికి చెందిన జనా జగదీష్ అనారోగ్యం పాలకావడంతో సిఎం సహాయ నిధినుండి మంజూరైన 64వేల రూపాయల చెక్కును సోమవారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తమ కార్యాలయంలో అందజేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు మజ్జి నందీశ్వరరావు, బాందేవుపురం పిఏసిఎస్ అధ్యక్షులు రాజాసాగి కృష్ణమూర్తిరాజు, రెడ్డిపల్లి పిఏసిఎస్ డైరెక్టర్ కె కృష్ణ, పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహితీ మహాసభలలో రంగస్థల నటుడు బాలుకి అరుదైన సత్కారం



**పద్మనాభం,జూన్ 15, ప్రభాతవార్త :** ఇటీవల రాజమండ్రి గోదావరి ఇంజనీరింగ్ కళాశాల నందు రాజమండ్రి చైతన్య సారస్వతీ పరిషత్, అంతర్జాతీయ సాహిత్య సంస్థ కాళావేదిక ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ప్రపంచ తెలుగు సాహితీ మహా సభలలో పద్మనాభం మండలం మద్దిగ్రామానికి చెందిన ప్రముఖ రంగస్థల పౌరాణిక కళాకారుడు సామవేదం బాలసుబ్రహ్మణ్యంకి అరుదైన సత్కారం దక్కిందని చెప్పారు. ఈ సందర్భంగా గ్లోబల్ యూనివర్సిటీ అదినేత కె వి వి సత్యనారాయణ, కళావేదిక అధినేత కుత్తిమండ ప్రతాప్, అధ్యక్షరాలు ఈశ్వరబాయి బాలసుబ్రహ్మణ్యంను ఘనంగా సన్మానించారు. ఈ సన్మానం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఆయన అన్నారు.

## నార్త్ జోన్ పీజీఆర్ఎస్ కు 9 ఫిర్యాదులు



**మాధవధార, జూన్ 15, ప్రభాతవార్త :** జీవీఎంసీ నార్త్ జోన్ ఆఫీసులో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కు 9 వినతులు వచ్చాయి. ఈ వినతులను జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము పరిశీలించి లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొని వినతులు స్వీకరించారు. వీటిలో యూసిడి -3, టౌన్ ప్లానింగ్ -2,రెవిన్యూ -1,ఇంజనీరింగ్ -2,వాటర్ సప్లై -1 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జోనల్ కార్యాలయ అధికారులు ఉన్నారు.

## నువ్వు పంటకు ప్రాణం పోసిన అకాల వర్షాలు



**పద్మనాభం, జూన్15,ప్రభాతవార్త :** ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలు మండలంలొ వివిధ గ్రామాలలో ఉన్న నువ్వు పంటకు ప్రాణం పోసాయి. దీంతో రైతులు వదనాలలో ఆనందం వెల్లువిరిస్తుంది. మండలంలో పాండ్రంగి, మద్ది, అనంతవరం, పొట్నూరు, కృష్ణాపురం, విలాసఖాన పాలెం, విజయరాపురం, పాండ్రంగి, గెద్దపేట, పద్మనాభం, ఇసుకులపాలెం, గ్రామాలలో గత నెలలో రైతులు నువ్వుపంటను వేసారు. మొక్కలు నాటిన తరువాత కొన్నిరోజుల పాటు వర్షం పడకపోవడంతో రైతులు నిరాశ చెందారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు వల్ల నువ్వు పంట తేరుకుంది. ప్రస్తుతం నువ్వుపంట పూతదశలో ఆశాజనకంగా ఉంది. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## అమర్నాథ్ వ్యాఖ్యలపై తెలుగు మహిళల ఆగ్రహం

**గాజువాక, జూన్ 15,ప్రభాతవార్త :** రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనితపై వైకాపా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యక్తిగత, అవ మానకర వ్యాఖ్యలపై గాజువాక నియోజక వర్గ తెలుగు మహిళా నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ ర్నాథ్‌పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం గాజువాక పట్టణ పోలీస్ స్టేషన్ సి ఐ నమ్మి గణేష్ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ నెల 13న చోదవరంలో జరిగిన వైకాపా నిరసన సభలో మాజీ మంత్రి అమర్నాథ్.. హోంమంత్రి అనితను ఉద్దేశించి సభ్య సమాజం తలదించుకునేలా మాట్లాడా రని మహిళా నేతలు ధ్వజమెత్తారు. దళిత వర్గానికి చెందిన మహిళా మంత్రి ముఖంపై, ఆమె వాహనం, అలంకరణపై అత్యంత నీచంగా వ్యాఖ్యానించడం ఆయన కుసంస్కారానికి నిదర్శనమన్నారు. మహిళలను మానసికంగా వేధించడమే వైకాపా నేతలకు అలవాటుగా మారిందని, ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా అమర్నాథ్‌పై సమగ్ర విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు సమర్పించిన వారిలో తెలుగు మహిళా విభాగం నేతలు సన్యాసమ్మ, పద్మ, సత్యవతి, నమ్మి పుష్ప, మధులత, శ్వేత తదితరులు ఉన్నారు.

**అమర్నాథ్‌పై పోలీసులకు ఫిర్యాదు**



## పెందుర్తి పెద్దన్న చెరువును ఆక్రమణదారుల నుంచి కాపాడండి

### ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని జేసీకి మాడుగుల ఎమ్మెల్యే వినతి



**విశాఖపట్నం, జూన్ 15, (ప్రభాత వార్త)** పెందుర్తి మండలం, పెందుర్తి రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 107/11లో ఉన్న పెద్దన్న చెరువుకు చెందిన 8 ఎకరాల ఎనిమిది సెంట్ల ప్రభుత్వ భూమి ని ఆక్రమణదారుల చెర నుంచి రక్షించి ప్రజా ప్రయోజనాల కోసం పరిరక్షించాలని కోరుతూ మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి కి సోమవారం వినతిపత్రం అందజేశారు. గతంలో ఈ భూమిపై జరిగిన అక్రమణ ప్రయత్నాలు, అధికారులు చేపట్టిన చర్యలను వివరించిన ఆయన, ప్రస్తుతం కూడా కొందరు వ్యక్తులు భూమిని ప్లాట్లుగా విభజించి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు కలెక్టరేట్ మీటింగు హాలులో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ లో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరికి ఆయన వినతిపత్రం అందజేశారు..

## ఆలయ అభివృద్ధి పనులపై ఈవో క్షేత్రస్థాయి పరిశీలన

**సింహాచలం జూన్ 15, ప్రభాతవార్త :** శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకటరావు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామరాజు తో కలిసి సోమవారం సింహగిరిపై పలు ప్రాంతాలను సందర్శించి, అభివృద్ధి కార్యక్రమాలు మరియు భక్తుల సౌకర్యాలకు సంబంధించిన అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు.

ఈ సందర్భంగా జూలై 1న నిర్వహించనున్న సంప్రదాయ వరద పాయసం కార్యక్రమానికి సంబంధించి వైకుంఠవాసుల మెట్ట పరిసర ప్రాంతాలను పరిశీలించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం కొండపైన గిరిజన గ్రామం ఎగువన ఉన్న వాటర్ ట్యాంకు ప్రాంతాన్ని,



అలాగే గిరిజనల కొరకు నిర్మించిన గృహాల్ని పరిశీలించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. దేవస్థాన పరిధిలో నిర్మించనున్న రామానుజ కూటమి భవన నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించి, నిర్మాణ పనుల ప్రణాళికపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ, కొండపైన మరియు కొండకింద ఎలక్ట్రిక్ వాహనాల కోసం చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు నిమిత్తం అనువైన స్థలాలను పరిశీలించారు.

అలాగే గజపతి సత్రం నుంచి వాటర్ ట్యాంక్ వరకు ఉన్న రహదారిపై ఏర్పాటు చేసిన సేఫ్టీ గార్డులను పరిశీలించి, భక్తుల భద్రతకు అవసరమైన అదనపు చర్యలపై అధికారులతో చర్చించారు.

వీరితో దేవస్థానం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఇన్‌చార్జి) రామరాజు, ఇంజినీరింగ్ విభాగ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దేవస్థానం అభివృద్ధి, భక్తుల సౌకర్యాలు మరియు భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఈవో జల్లేపల్లి వెంకటరావు అధికారులను ఆదేశించారు.

## దివ్యాంగ విద్యార్థులు సమగ్ర వికాసానికి ప్రభుత్వం కృషి

- ఆలిమ్కో సహాయక పరికరాల పంపిణీ
- సమగ్ర శిక్షణ-సమగ్ర విద్యే లక్ష్యం

**విశాఖపట్నం, జూన్ 15 (ప్రభాత వార్త)** దివ్యాంగ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ అన్నారు. సమగ్ర శిక్ష, విశాఖపట్నం జిల్లా ఆధ్వర్యంలో, భారత ప్రభుత్వ ఏడిఐ పి పథకం క్రింద దివ్యాంగ విద్యార్థులకు ఆలిమ్కో (ఏఎల్ఐఎంసిఓ) సహాయక పరికరాల పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఎం. అభిహిషిక్త్ కిషోర్ అధ్యక్షతన సోమవారం కలెక్టరెట్ లో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల విద్యాభివృద్ధి, స్వావలంబన కోసం సమగ్ర శిక్ష ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో జిల్లాలోని 11 భావిత కేంద్రాలకు చెందిన 114 మంది ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులకు మొత్తం 141 సహాయక పరికరాలు పంపిణీ చేసారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు, హియరింగ్ ఎయిడ్లు, వాకర్లు, క్రచ్‌లు ఇతర సహాయక పరికరాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారు, జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్,అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త, సమగ్ర శిక్ష అధికారులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన అన్ని శాఖల అధికారులకు, ప్రత్యేక ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు సమగ్ర శిక్ష తరపున కృతజ్ఞతలు తెలియజేసారు.

## దయాళ్‌నగర్ బూత్ నెంబర్ 275 లో చురుగ్గా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

**గాజువాక, జూన్15, ప్రభాతవార్త:** నియోజకవర్గం పెదగంట్యాడ మండలం 74వ వార్డ్ దయాళ్ నగర్ బూత్ నెంబర్ 275 లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2026 ఓటరు నమోదు కార్యక్రమం లో భాగంగా బిఎల్ఓ మౌనికను బిజేపి గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆ ప్రాంత సీనియర్ నాయకులు మండల ఇంచార్జ్ బిఎల్ఏ టూ పేర్ల సత్యారావుని ఆమెకు పరిచయం చేసారు. అనంతరం అందరూ కలసి ప్రజలకు ఎన్యూమరేషన్ ఫారంల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. సర్ 2026 లో ప్రతి ఒక్కరూ తమతమ పూర్తి వివరాలు నమోదు చేయాలని కోరారు. గాజువాక నియోజకవర్గంలో ప్రతి బూత్ లెవెల్ ఆఫీసర్ తో సమన్వయం చేసుకుని అర్హులైన ప్రజలకు ఓటు నమోదు చేయాలని బాజపా బూత్ లెవెల్ ఏజెంట్లకు సూచించారు. అదేవిధంగా చినిపోయిన వారివి, దొంగ ఓట్లను తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రసన్న కుమారి బీజేపీ మండల కార్యదర్శి బూత్ నెంబర్ 213 కి బిఎల్ఏ 2 , లాయర్ విజయ్ కృష్ణ,లోకేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## నిరుద్యోగ పశువైద్యుల శాంతియుత ధర్నా

**ఆరిలోవ, జూన్ 15, ప్రభాతవార్త** గత ఎనిమిది సంవత్సరాలుగా పర్మినెంట్ వెటర్నరీ డాక్టర్ నియామకాలు లేకపోవడంతో విశాఖ జిల్లా నిరుద్యోగ పశువైద్యుల శాంతియుత ధర్నా సోమవారం డైరీ ఫారం వద్ద ఉన్న జిల్లా పశుసంవర్ధక కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2018 నుండి డిపార్ట్మెంటల్ రిక్రూట్మెంట్ ద్వారా ఒక్క పర్మినెంట్ డాక్టర్ పోస్ట్ భర్తీ కాలేదని, ఇప్పటికి 590 మంది రిటర్న్ అయినా ఆ పోస్టులు నేటికీ భర్తీ చేయలేదని తెలిపారు. క్వాలిఫైడ్ డాక్టర్లు ఉండగా పారాస్టాఫ్ తో పనులు చేయిస్తున్నారని దీనివల్ల వెటర్నరీ యువత





నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ మహానగరంలో వీధి కుక్కల వీధుల్లో స్వైర విహారం చేస్తూ ప్రజలపై దాడికి పాల్పడుతు న్నాయని, వెటర్నరీ డాక్టర్ కొలత వల్ల అనిమల్ బర్త్ కంట్రోల్ కార్యక్రమం సరిగా జరగడం లేదని ప్రజారోగ్యం దృశ్య డాక్టర్ నియమకం ఎంతో అవసర మని తెలిపారు. అదేవిధంగా మాంసం విక్రయాలు తనిఖీ మానిటరింగ్ , జూనోటిక్ వ్యాధుల నియంత్రణకు వెటర్నరీ డాక్టర్లు కీలకమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని వెటర్నరీ డాక్టర్ నియామకాలు చేయాలని లేని పక్షాన మా పోరాటం ఆగదని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా నాయకులు డా. దివ్య, డా. రమ్య, డా. నారాయణరావు, డా. పావని, డా. తరుణ్ పాల్గొన్నారు.

## ఆదర్శ గురుకులంగా జ్యోతి బా పూలే విద్యాలయం

**సింహాచలం, జూన్ 15, ప్రభాతవార్త:** గురుకుల పాఠశాల అసంపూర్తిగా ఉన్న భవనాల విషయాన్ని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. మోడల్ గురుకుల పాఠశాలగా అభివృద్ధి చేయనున్నట్టు వెల్లడించారు. సింహాచలం మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 2014 - 19 మధ్య తాను విద్యా శాఖ మంత్రిగా పాఠశాలలో డార్మెటరీ, స్టాఫ్ క్వార్టర్స్ తదితర భవన నిర్మాణాలు ప్రారంభించి, 60 శాతానికి పైగా పనులు చేశామ న్నారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ భవనాలను గాలికి వదిలేసిందని విమర్శించారు. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఉదాత్తమైన ఆశయంతో 18 ఎకరాల్లో గురుకుల పాఠశాల స్థాపించా రన్నారు. ఈసారి పాఠశాల, జూనియర్ కాలేజీలలో రాష్ట్ర సగటు కంటే మంచి ఫలితాలు వచ్చాయని పేర్కొ న్నారు. విద్యార్థులను గతంలో ఎలుకలు కొరికిన సంఘ టన గుర్తు చేస్తూ ప్రస్తుతం ఆ సమస్య పరిష్కారమైందని, భోజనం నాణ్యత, టాయ్ లెట్లలో పరిశుభ్రత మెరుగుపడిందని తెలిపారు. వేసవి సెలవులకు ఇళ్లకు వెళ్లిన మెజారిటీ విద్యార్థులు తిరిగి పాఠశాలకు చేరుకున్న తర్వాత మరోసారి వస్తానని చెప్పారు.

### లోకేష్ దృష్టికి అసంపూర్తి భవనాల సమస్య: గంటా



### భైరవవాకలో సౌకర్యాలు కల్పిస్తాం

దైవ దర్శనానికి వచ్చే భక్తులను నిబంధనల పేరుతో ఆపే అధికారం ఎవరికీ లేదని గంటా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. భైరవవాక ఆలయ పరిసరాల్లో భక్తులకు మౌలిక సౌకర్యాల కల్పన అత్యావశ్యకమని తెలిపారు. మొబైల్ టాయ్ లెట్లు, మంచి నీరు, నీడ కోసం షెడ్లు, పూజ సామగ్రి లభించే షాపులను ఏర్పాటు చేయాల్సి ఉందని వివరించారు. ఈ విషయమై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో మాట్లాడుతానని చెప్పారు.

### మాస్టర్ ప్లాన్ రోడ్లతో హైవే కనెక్టివిటీ

మాస్టర్ ప్లాన్ రోడ్లను నేషనల్ హైవే కు అనుసంధానం చేసే విషయంలో నిపుణులతో చర్చిస్తున్నామని చెప్పారు. ఆనందపురం జంక్షన్ నుంచి హైవే పైకి వెళ్లడంలో గందరగోళం నెలకొన్న కారణంగా తాత్కాలిక, శాశ్వత చర్యలకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. ఇదే పరిస్థితి అడవివరం - శొంట్యాం రోడ్డు సహా హైవే కనెక్టివిటీ రోడ్లలో నెలకొందని తెలిపారు.

భోగాపురం ఎయిర్ పోర్టు అవసరాల దృష్ట్యా ఈ సమస్యను అధిగమించాల్సిన అవసరం ఉందన్నారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పురుషోద్ది, టీడీపీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, పీవీ నరసింహం, పంచదార్ల శ్రీనివాస్, గుసిడి శంకర్రావు, ముగ్గు కిరణ్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## పి జి ఆర్ ఎస్ కు 155 ఫిర్యాదులు

**విశాఖపట్నం, జూన్ 15 ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదిక( పి జి ఆర్ ఎస్) కార్యక్రమానికి 155 ఫిర్యాదులు వచ్చాయి. ప్రతీ సోమవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్)కు సోమవారం నిర్వహించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ డా.శంఖబ్రత భాగ్చి, ప్రత్యక్షముగా నగర పోలీసు సమావేశమందిరం లో పాల్గొని నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 155 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు కమిషనర్ కి అందజేసినారు. సిపి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.



## మర్రిపాలెం పరిధిలో నేడు పవర్ కట్


**మాధవధార, జూన్ 15, ప్రభాతవార్త :** ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్ లో మర్రిపాలెం, ఎన్ ఏ డి ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు, విద్యుత్ నిర్వహణ పనుల నిమిత్తం మంగళ వారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్-2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో జ్యోతి నగర్, గౌతమీ గార్డెన్స్, లక్ష్మి నగర్, పంజాబ్ హోటల్ జంక్షన్, సాయి నగర్, గణేష్ నగర్, కరాసా,ఎన్ ఏ డి,శాంతి నగర్ ప్రాంతంలో మంగళవారం విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో అన్నదానం



**ఆరిలోవ, జూన్ 15, ప్రభాతవార్త** తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డు పెదగదిలి గ్రామ ప్రజల కోరికలు తీర్చే ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం (శివాలయం) లో అన్నదానం కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జరిగింది. వివిధ ప్రాంతాల నుండి భక్తులు హాజరై స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ప్రతి సోమవారం ఆలయంలో పేదలకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ అధ్యక్షులు ఒమ్మి వెంకటఅప్పారావు, కార్యదర్శి బొట్ట రమణ తెలిపారు.

## నేవల్ పార్కులో వివాహిత ఆత్మహత్య



**గాజువాక,జూన్ 15,ప్రభాతవార్త :** సింధియా నేవల్ పార్కులో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. మల్కాపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నేవల్ పార్కులోని నందిని బిల్డింగ్ క్వార్టర్ నెం.03లో నివాసముంటున్న విశాల్ దాబీ భార్య ధర్తి దాబీ (34) ఆదివారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో బెడ్‌రూమ్‌లో లోపలి నుంచి గడియ పెట్టుకుని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే ఐఎన్ఎస్ కల్యాణి ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.

ఆసుపత్రి అధికారుల సమాచారంతో మల్కాపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతురాలి శరీరంపై ఎలాంటి గాయాలు లేవని, ప్రాథమికంగా ఇది ఆత్మహత్యేనని పోలీసులు భావిస్తున్నారు. ఘటనా స్థలం నుంచి రెండు మొబైల్ ఫోన్లు, ఉరివేసుకునేందుకు ఉపయోగించిన దుపట్టాను స్వాధీనం చేసుకున్నారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించిందని, కేసు దర్యాప్తులో ఉందని ఎస్‌హెచ్‌ఓ గొలగాని అప్పారావు తెలిపారు.

## భక్తుల కల్పవల్లి నాగ దుర్గమ్మ అమ్మవారి పుట్టినరోజు నేడే



అనకాపల్లి,జూన్ 15, ప్రభాతవార్త

స్థానిక ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డులో కొలువై ఉన్న శ్రీ నాగ దుర్గమ్మ అమ్మవారి పుట్టినరోజు వేడుకలు నేడు మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు బిశెట్టి నాగేశ్వరరావు తెలిపారు. తెల్లవారి నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడంతోపాటు సుమారుగా 3000 మందికి భారీ అన్నసంతర్పణ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అనకాపల్లి పరిసర ప్రాంతాల భక్తులకు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారిని పూజిస్తారు. ఈ వేడుకలకు వేలాది సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు.

### రెండేళ్ల కూటమి ప్రగతి బాటలో

## ప్రజా ప్రభుత్వం విజయోత్సవ వేడుకలు విజయవంతం చేయాలి

అనకాపల్లి, జూన్ 15, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న విజయభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు భక్తుల తాతయ్య బాబు, అనకాపల్లి జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బీమరశెట్టి రామ్ కి పిలుపునిచ్చారు. స్థానిక రింగ్ రోడ్డు జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో. హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, కసింకోట మండల టిడిపి అధ్యక్షుడు గొంతిన శ్రీనివాసరావు, అనకాపల్లి మండలం తెలుగుదేశం అధ్యక్షులు బాబి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు, డీసీఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమరశెట్టి రామ్కీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని సంకీర్ణ కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అనేక కీలక కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. రైతుల సంక్షేమం, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య, పేదల జీవన ప్రమాణాల మెరుగుదల వంటి అంశాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని తెలిపారు. వివిధ సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది రూపాయల ఆర్థిక సహాయాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తూ పారదర్శక పాలనకు ప్రభుత్వం నాంది పలికిందన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధి, పారిశ్రామిక పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక వసతుల కల్పన, విద్యా, వైద్య రంగాల బలోపేతంలో విశేష పురోగతి సాధించిందని పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షులు తాతయ్య బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న విజయభేరి అనకాపల్లి జిల్లాస్థాయి భారీ బహిరంగ సభను జూన్ 17 బుధవారం ఉదయం 10 గంటలకు అనకాపల్లి ఎన్టీఆర్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సభకు నర్సీపట్నం శాసనసభ్యులు, శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి జిల్లా ఇన్చార్జి మంత్రి గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, పాయకరావుపేట శాసనసభ్యులు రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత, మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, మాజీ మంత్రి, మాడుగుల నియోజకవర్గం శాసనసభ్యులు బండారు సత్యనారాయణ, పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, చోడవరం నియోజవర్గం శాసనసభ్యులు కేఎస్ఎన్ రాజు, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఉదయం 9 గంటలకు అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయం నుంచి పాదయాత్రగా ఎన్టీఆర్ గ్రౌండ్స్‌కు చేరుకునే కార్యక్రమం ఉంటుందని, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రామ్కీ పిలుపునిచ్చారు. అనంతరం ఎన్టీఆర్ గ్రౌండ్‌లో జరుగు బహిరంగసభ ఏర్పాట్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నీలబాబు, గౌరా కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరి హరి, ఎంపీటీసీలు, గ్రామ, పట్టణ కూటమి ఇంచార్జులు, నాయకులు పాల్గొన్నారు.

## పెండింగ్ అక్రిడిటేషన్ల జారీకి వినతి

### సానుకూలంగా స్పందించిన అనకాపల్లి కలెక్టర్ విజయ కృష్ణన్

### ధన్యవాదాలు తెలిపిన జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు



అనకాపల్లి, జూన్ 15, ప్రభాతవార్త

సమాచార శాఖ రికార్డులలో హాజరు కాస్త తక్కువయ్యి పెండింగ్‌లో స్మాల్ దినపత్రికల అక్రిడేషన్లను జారీ చేయాలని కోరుతూ అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్‌కు పిజిఆర్ఎస్ కార్యక్రమంలో సోమవారం జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు వినతి పత్రాన్ని అందజేశారు. ఆయా పత్రికలను క్రమం తప్పకుండా ముద్రిస్తున్నప్పటికీ పట్నానికి డిపిఆర్ ఓ ఆఫీస్ కొంచెం దూరంగా ఉండటంతో పత్రికలు అందజేతలో సాంకేతిక సమస్యను ఎదుర్కొంటున్నామని కలెక్టర్‌కు తెలిపారు. సంవత్సరానికి పూర్తి హాజరుకు కాస్త తక్కువ కావడం వల్ల అక్రిడేషన్లు పెండింగ్‌లో ఉన్నాయని, హాజరు నమోదు కానీ తేదీలకు అనుమతినిస్తే ఆయా పత్రికల కాపీలను అందజేస్తామని కలెక్టర్‌ను కోరారు. దానిపై స్పందించిన కలెక్టర్ ఈసారికి అనుమతినిస్తామని హాజరు నమోదు కానీ తేదీల పత్రికల కాపీలను డిపిఆర్ ఓలో అందజేయాలని ఆదేశాలు ఇచ్చారు. వాటిని పరిగణలోకి తీసుకోవాలని డిఆర్ఓకి సూచనలిచ్చారు. దీనిపై జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు.హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఏపీయూడబ్ల్యుజే అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు జోగి నాయుడు, ప్రధాన కార్యదర్శి, డిఎం ఎసి సభ్యుడు కోరాడ చంద్రరావు, డిఎంఏసి సభ్యుడు గిరిబాబు,విశాఖ జిల్లా ఏపీయూడబ్ల్యుజే అధ్యక్షుడు, డిఎంఏసి సభ్యుడు కె రాము, ఏపీజేఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు, డిఎంఏసి సభ్యుడు యర్రా నాగేశ్వరరావు, లోకల్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సత్యనారాయణ, విశాఖ డిఎం ఏసి బి. శ్రీనివాసరావు, సీనియర్ జర్నలిస్టులు టి.రమేష్, సంతోష్ కుమార్, కుమార్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో అర్జీలు పరిష్కారం శూన్యం

### పలుమార్లు అర్జీలు ఇచ్చిన పట్టించుకోలేదు -అర్జీదారుల ఆవేదన, అసహనం

అనకాపల్లి, జూన్ 15, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రభుత్వం నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా నలుమూల నుండి అనేకమంది అనేక సమస్యలు పరిష్కారం కోరుతూ విన్నవించుకుంటున్న అర్జీలు బుట్ట దాఖలు అవుతున్నాయని, సమస్యలు పరిష్కారం కాలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో మారుమూల గ్రామీణ ప్రాంతాల నుండి మండుటెండలో అనేక ఇబ్బందులు పడి పట్టణానికి చేరుకొని ఇక్కడ నుండి మరొక ఐదు కిలోమీటర్లు సుదూరంగా ఉన్న కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని తమ సమస్యలు పరిష్కరించండి అంటూ మొరపెట్టుకొని ప్రజలు అర్జీలు ఇచ్చినప్పటికీ అర్జీ దారులపై అధికారులకు కరుణే లేదు. సమస్య పరిష్కరిస్తారని గంపెడు ఆశతో వస్తే కార్యాలయం చుట్టూ తిప్పుతున్నారు తప్ప పట్టించుకోవడం లేదని కలెక్టరేట్ కు వచ్చిన పలువురు అర్జీదారులు తమ ఆవేదన అసహనం వ్యక్తం చేస్తున్నారు. పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి అర్జీలు తీసుకొని చేతుల దులుపుకుంటున్నారు తప్ప పని జరగడం లేదని, ఎన్నిసార్లు అర్జీలు అందజేసిన సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా ఉంటుందని అక్కడికి వచ్చిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్జీదారుడు తమ సమస్యలపై జిల్లా స్థాయి అధికారులకు మొరపెట్టుకుంటే సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్య పరిష్కారానికి దిగువ స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. అక్కడనుండి వారం రోజుల్లో మండల స్థాయి అధికారుల నుండి అర్జీదారుడికి ఫోన్ వస్తుంది. మండల స్థాయి అధికారులు అర్జీదారున్ని స్వయంగా కలిసి ఒక ఫోటో తీసుకొని అక్కడ నుండి మామ అనిపించి పై స్థాయి అధికారులకు అర్జీ దారిని కలిసామని, మాట్లాడామని నివేదిక పంపించి చేతులు దులుపుకుంటున్నారు. అర్జీదారుడు సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## లాడ్జిలో యువకుడి ఆత్మహత్య



నర్సీపట్నం,జూన్ 15,ప్రభాతవార్త

నర్సీపట్నంలోని సాయిరెసిడెన్సీ లాడ్జిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. పెదబొడ్డేపల్లికి చెందిన కడవల విజయదుర్గ సూర్యకాంతి కుమార్ (24) ఆదివారం రాత్రి లాడ్జిలో గది తీసుకుని బస చేశాడు. అనంతరం గదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు లాడ్జి సిబ్బంది గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న డీఎస్పీ పి. శ్రీనివాసరావు, టౌన్ సీఐ షేక్ గఫూర్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా సీఐ గఫూర్ మాట్లాడుతూ, మృతుడు ఆదివారం రాత్రి స్నేహితుడితో కలిసి లాడ్జికి వచ్చి గది తీసుకున్నాడని, మద్యం సేవించినట్లు ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. అర్ధరాత్రి సమయంలో మృతి చెందినట్లు సమాచారం రావడంతో సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం దీనిని ఆత్మహత్యగా భావిస్తున్నామని, పోస్టుమార్టం నివేదిక ఆధారంగా తదుపరి విచారణ కొనసాగిస్తామని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 17న ఉపమాకలో సామూహిక యోగ ప్రదర్శన



నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త

ఈ నెల 17న నక్కపల్లి మండలం ఉపమాకలో యోగాంధ్రలో భాగంగా సామూహిక యోగా ప్రదర్శన జరుగుతుందని ఆయుష్ వైద్యాధికారులు కె.రఘు, సుజాత, అనూష చెప్పారు. సోమవారం నక్కపల్లి సీఐ జె. మురళి, ఎస్ఐలు సన్నిబాబు, సాహిబా అంజుమాలను కలిశారు. నక్కపల్లి ఎంపీడీవో కె.చలపతిరావు, ఏవో దెందుకూరి సీతారామరాజు, ఆయుష్ వైద్యాధికారులతో యోగాంధ్రపై సమీక్ష జరిపారు. హోం మంత్రి, కలెక్టర్ అతిథులుగా హాజరవుతారని చెప్పారు. వారి వెంట ఫార్మసిస్ట్ రామకృష్ణ వున్నారు.

## అంతర్ జిల్లాల సీనియర్ పురుషుల హాకీ విజేత అనకాపల్లి జిల్లా జట్టు

ఎలమంచిలి, జూన్ 15, ప్రభాతవార్త




సత్యసాయి జిల్లా అనంతపురంలో జరుగుతున్న అంతర్ జిల్లాల సీనియర్ పురుషుల హాకీ పోటీల్లో అనకాపల్లి జట్టు విజేతగా నిలిచింది. లీగ్ కం నాకౌట్ పద్ధతిలో జరిగిన ఈ పోటీల్లో జిల్లా జట్టు అగ్రస్థానంలో నిలిచి ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా ట్రోఫీని అందుకున్నారు. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా ఎలమంచిలి క్రీడాకారుడు కొల్లి హర్ష ఎంపికయ్యారని జిల్లా కన్వీనర్ కోటారు నరేష్, జీవి రెడ్డి, దాసరి మహేష్ తెలిపారు. జిల్లా జట్టుకు మేనేజర్‌గా నేవీ రాంబాబు, కోచ్‌గా జి రాంబాబు, జిల్లా జట్టుకు పనిచేశారు.

## అనకాపల్లిలో జీవీఎంసీ మెయిన్ కమిషనర్ కేతన్ గార్గ్ ఆకస్మిక తనిఖీ

### ఐదు వార్డులోని సుడిగాలి పర్యటన




అనకాపల్లి, జూన్ 15, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రార్థిధ్యలోపం కనిపిస్తే సహించేది లేదని పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని జీవీఎంసీ ప్రధాన కమిషనర్ కేతన్ గార్గ్ హెచ్చరించారు. సోమవారం ఆయన అనకాపల్లిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అన్ని వార్డులోని సుడిగాలి పర్యటన చేసి స్థానిక ప్రజలను సమస్యలు అడిగి తెలుసు కున్నారు. కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్య, సిసి రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్య పనులపై నిర్లక్ష్యంగా ఉన్నట్లు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దాసరి గెడ్డ రోడ్డు 80వ వార్డు, రింగ్ రోడ్డు, గాంధీ నగరం, నర్సింగరావుపేట, స్టేషన్ రోడ్డు, గవరపాలెం తదితర ప్రాంతాల్లో సుడిగాలి పర్యటన చేశారు. అనకాపల్లి జీవీఎంసీ జోన్ పరిధిలో అన్ని ప్రాంతాలను విశాఖకు దీటుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఆయన వెంట జీవీఎంసీ జోనల్ కమిషనర్ లక్ష్మీ తులసి, ఇద్దరు సిబ్బంది పాల్గొన్నారు.

## మనస్థాపనతో యువతి ఆత్మహత్య...

ఎలమంచిలి, జూన్ 15, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని పాత ఎర్రవరం దుర్గమ్మ కాలనీకి చెందిన పక్కుర్తి దివ్యభారతి (21) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పట్టణ ఎస్సై సావిత్రి తెలిపారు. సావిత్రి తెలిపిన వివరాలు ప్రకారం పాత ఎర్రవరం కాలనీలో నివాసం ఉంటున్న పక్కుర్తి దివ్యభారతి (21) మూడు సంవత్సరాల క్రితం వివాహం కాగా, భర్తతో విడిపోయి మానసికంగా ఇబ్బంది పడుతూ మనస్థాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారని, ఉత్తరాల తండ్రి సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ సావిత్రి తెలిపారు.

## ప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం అందించిన బీజేపీ నేత ఎంవిఆర్

అనకాపల్లి, జూన్ 15, ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తన కార్యాలయ సిబ్బందికి బీజేపీ సీనియర్ నాయకులు, ఎంవిఆర్ ట్రస్ట్ అధినేత, ముత్యాల వెంకటేశ్వరరావు ఎంవిఆర్ ఆర్థిక సహాయం అందించి మానవ త్వాన్ని చాటుకున్నారు. తన ఆఫీస్ స్టాఫ్ సభ్యులైన మనోహర్ ఇటీవల జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన పట్టణంలోని ఉషా ప్రైమ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే ముత్యాల వెంకటేశ్వరరావు ఆసుపత్రికి చేరుకొని మనోహర్‌ని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడి, అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మనోహర్ కుటుంబానికి భరోసా ఇస్తూ, హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మనోహర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, భవిష్యత్తులో కూడా తమ ట్రస్ట్ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని ఎంవిఆర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.ఆర్ యువసేన సభ్యులు గైపూరి రాజు, యేపూరి వాసు, సత్తి మణికంత, గంటా సూరిబాబులతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వి.ఎస్.ఎస్.ఎస్ నెట్వర్క్ నూతన కార్యవర్గం ఎన్నిక



నర్సీపట్నం,జూన్ 15,ప్రభాతవార్త

నర్సీపట్నంలోని ఇందిరా ప్రియదర్శిని మహిళా మండలి ఆవరణలో సోమవారం విఎస్ఎస్ఎస్ నెట్వర్క్ జనరల్ బాడీ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఆర్వైడీఎస్ సంస్థ కార్యదర్శి ఎస్.నూకరాజు అధ్యక్షత వహించారు. నెట్వర్క్ ను మరింత బలోపేతం చేయడం, స్వచ్ఛంద సేవా సంస్థల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరించడం వంటి అంశాలపై సభ్యులతో చర్చలు జరిపారు.సమావేశంలో నెట్వర్క్ కార్యదర్శి జిటివిఎస్ఆర్ కె.రాజు మాట్లాడుతూ సంస్థ చేపట్టిన పలు సర్వేలు, వాటి ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను సభ్యులకు వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాల విస్తరణకు నెట్వర్క్ కీలకంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా పనిచేస్తే సమాజంలో మరింత ప్రభావవంతమైన మార్పులు తీసుకురాగలమని పేర్కొన్నారు. అనంతరం 2026-27 సంవత్సరానికి సంబంధించిన నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎస్.నూకరాజు (రాంబిల్లి), ఉపాధ్యక్షుడిగా రవికుమార్ (శ్రీకాకుళం), కార్యదర్శిగా జిటివిఎస్ఆర్ కె.రాజు (నర్సీపట్నం), ఉప కార్యదర్శిగా బాలరాజు (తూర్పుగోదావరి జిల్లా), కోశాధికారిగా గెడ్డం విజయలక్ష్మి (గింజర్తి) ఎన్నికయ్యారు.అలాగే కార్యవర్గ సభ్యులుగా వరలక్ష్మి (గబ్బాడ), ఎన్.లోవమణి (మల్లంపేట), చిన్నారావు (అమలాపురం), దుర్గారావు (రాంబిల్లి)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంస్థకు మార్గదర్శకత్వం అందించే అడ్వైజరీ కమిటీ సభ్యులుగా ఆర్. జగ్గారావు (నాతవరం), కొణతాల కృష్ణ (అనకాపల్లి), ప్రసాద్ (నర్సీపట్నం), ఎం.చిట్టిబాబు (అల్లూరి జిల్లా), నాగరాజు (పెందుర్తి)లను నియమించారు.సమావేశంలో పాల్గొన్న సభ్యులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, నెట్వర్క్ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జి. శ్రీనివాస్ వందన సమర్పణ చేయగా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## హాకీ జాతీయ క్రీడాకారిని గీతాశ్రీని అభినందించిన గ్రామస్తులు



నక్కపల్లి, ప్రభాతవార్త

మండలం లోని ఉపమాక గ్రామానికి చెందిన "నమ్మి గీతాశ్రీ "అండర్ 18 అంతర్జాతీయ హాకీ ఆసియా కప్‌లో భారతదేశం తరుపున పాల్గొని కాంస్య పతకం సాధించి కీర్తి ప్రతిష్టలు ఉపమాక గ్రామానికి తీసుకురావడం గర్వకారణం అని చెబుతూ గీతాశ్రీ ఉపమాక సచివాలయం వద్ద గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి తో పాటు పలువురు పెద్దలు మాట్లాడుతూ గీతశ్రీని అంతర్జాతీయ స్థాయిలో ఆడేలా ప్రోత్సహించిన హాకీ కోచ్చులు సూరిబాబు, రామచంద్రరావు, అప్పారావు, తాతాజీని గీతశ్రీ తల్లితండ్రులను ఈ సందర్భంగా అభినందించారు. నక్కపల్లిలో హాకీ అభివృద్ధికి తనవంతు సహాయంగా అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి 10,000 రూపాయలు, జనసేన నాయకులు తోట అప్పారావు 5000 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ డి.రాంబాబు, ఎన్.హరిప్రసాద్, కొప్పిశెట్టి శ్రీను, కోరుకొండ వరహాలరావు, యలమంచిలి రమణబాబు, జోగారావు, శ్రీను,చంద్రరావు,తోలేటి శ్రీను, గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు దవరసింగి సన్యాసిరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, గొర్స శ్రీను, అప్పలాచారి, పాము గణేష్,గుద్దటి సత్యనారాయణ, గొర్ల రవి, గొర్ల శ్రీను, మనబాల బుజ్జి, మామిడి బాబ్జి, మొల్లి నాని, ఉలిసి చంద్రరావు, ఉపమాక పంచాయతీ పెద్దలు, యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.






## మడుతూరు రోడ్డుపై నేడు వాహనాల రాకపోకలకు తాత్కాలిక అంతరాయం



అచ్యుతాపురం, జూన్ 15, ప్రభాతవార్త

అచ్యుతాపురం మండలంలోని మడుతూరు గ్రామంలో బీటీ రహదారి నిర్మాణ పనుల నేపథ్యంలో మంగళవారం (జూన్ 16) వాహనాల రాకపోకలకు తాత్కాలిక అంతరాయం ఏర్పడనుంది. మోటూరు త్రినాథ స్వామి నివాసం నుంచి సెజ్ గోడ వరకు రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు అచ్యుతాపురం పోలీసులు తెలిపారు. ఈ పనుల కారణంగా మడుతూరు మార్గంలో వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. సెజ్‌కు వెళ్లే కార్మికులు, ఇతర వాహనదారులు మడుతూరు రహదారిని ఉపయోగించకుండా అచ్యుతాపురం నాలుగు రోడ్ల జంక్షన్ మీదుగా సెజ్‌లోకి వెళ్లాలని సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని అచ్యుతాపురం పోలీసులు విజ్ఞప్తి చేశారు. రహదారి పనులు పూర్తయ్యే వరకు వాహనదారులు ట్రాఫిక్ మళ్లింపులను పాటించాలని కోరారు.

## ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యం

అచ్యుతాపురం, జూన్ 15, ప్రభాతవార్త



అచ్యుతాపురం మండలంలోని ఎర్రవరం గ్రామంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ చంద్రశేఖర్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రచార వాహనం ద్వారా గ్రామస్తులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై పోషణ పాల్గొని ట్రాఫిక్ నిబంధనల పాటింపు, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, మాదక ద్రవ్యాల నిర్మూలన, మహిళల భద్రత, అత్యవసర పరిస్థితుల్లో డయల్-112 సేవల వినియోగం, ఆన్‌లైన్ మోసాల నుంచి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇళ్లలో చోరీలు జరగకుండా పాటించాల్సిన భద్రతా చర్యలపై ప్రజలకు వివరించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని పోలీసులు తెలిపారు.

## ట్రిపుల్ ఐటికి ఎంపికైన చిన్నారులకు అభినందనల వెల్లువ



(నక్కపల్లి, ప్రభాతవార్త

విద్యాశాఖామంత్రి నారాలోకేష్ చేతులమీదుగా విడుదల చేసిన ట్రిపుల్ ఐటీకి ఎంపికయిన జాబితాలో మండలంలో స్థానిక బాలికోన్నత పాఠశాల విద్యార్ధినులు ఒకే పాఠశాలనుండి ముగ్గురు ఎంపిక కావడం చారిత్రాత్మక విజయమని స్థానిక మండల విద్యాశాఖాధికారి కే.నరేష్ అన్నారు.సోమవారం స్థానిక బాలికోన్నతపాఠశాలలో హెచ్.ఎమ్.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఎంపికైన చిన్నారులకు ,వారితల్లిదండ్రుల సమక్షంలో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు.ఈ సమావేశానికి తెలుగుదేశం పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కొప్పిశెట్టి వెంకటేష్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేసిందని, ప్రభుత్వ ఆశయం నెరవేర్చే విధంగా ఒక పాఠశాలనుండి ముగ్గురు ట్రిపుల్ ఐటికి ఎంపికకావడం చాలా గొప్పవిషయమని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అందిపుచ్చుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చిన చిన్నారులను సోమవారం సత్కరించడం తరువాత మరికొందరు విద్యార్ధులకు ఇది స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమిష్టికృషి. వలన ఈ విజయం సాధ్యమైందని అన్నారు. నక్కపల్లిలో బాలికోన్నతపాఠశాల తల్లిదండ్రులకు, విద్యార్ధులకు ఒక వరమని, ప్రైవేట్ పాఠశాలలకంటే ఈరోజు ప్రభుత్వపాఠశాలలలోనే అత్యద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నాయని తల్లిదండ్రులు గ్రహించాలని వెంకటేష్ అన్నారు. అనంతరం వారి చేతులమీదుగా ఎంపికైన చిన్నారులను తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, మండలవిద్యాశాఖాధికారులు కే.నరేష్, రుత్తల నాగన్నదొర, వివిధ పార్టీల నాయకులు కోసూరి శ్రీను, నల్లల నరేష్, సకురు స్వామి, దేవవరపు లోవ రాజు, ఉపాధ్యాయులు సత్యవతి, శేషగిరిరావు, గుణావతి, కాంతమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు



ఎస్.రాయవరం,జూన్ 15, ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఎస్.రాయవరం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మన కంటే అబద్ధ మాట్లాడుతూ ప్రకృతి వ్యవ సాయం ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన అధిక దిగుబడి సాధించవచ్చు అన్నారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం దృష్టి సాధించాలన్నారు. ప్రతి రైతు తనకున్న పొలంలో కొంతమేరైనా ఎరువులు పురుగుమందులు తగ్గించుకొని సాగు చేయాలన్నారు అనంతరం ప్రకృతి వ్యవసాయ జిల్లా అధికారి లచ్చన్న మాట్లాడుతూ ప్రతి రైతురసాయనిక ఎరువుల వాడకని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలన్నారు. ఎంపీడీవో మీనాకుమారి, మాజీ జడ్.పీ.టీ.సీ. కాకర దేవి, ఎంపీపీ కే.వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి బోలిశెట్టి గోవిందరావు, ఏవో సౌజన్య, జనసేన మండల అధ్యక్షుడు శివ,బిజెపి అధ్యక్షుడు జోగినాయుడు, ఏపిఎం శివప్రసాద్, కోపరేటివ్ అధ్యక్షులు తుంపాల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## పెదవలస సచివాలయంలో విత్తనాల పంపిణీ

గూడెం కొత్తవీధి జూన్ 15 (ప్రభాతవార్త)

జీకే వీధి మండలంలోని పెదవలస సచివాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ ఆధ్వర్యంలో రైతులకు 90 శాతం సబ్సిడీతో వరి విత్తనాలు, వేపనూనె పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరి ప్రసాద్ మాట్లాడుతూ, రైతులు అధిక దిగుబడులు సాధించాలంటే వేసవి దుక్కులను సక్రమంగా దున్ని, అనంతరం నారుమడిని శుభ్రపరచి ఎండిన పశువుల ఎరువును కలిపి విత్తనాలు నాటాలని సూచించారు. రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించి, ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా ప్రజల ఆరోగ్యం కూడా కాపాడబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెదవలస పంచాయతీ పార్టీ అధ్యక్షులు కంకిపాటి శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి కంకిపాటి రామారావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కంకిపాటి శంకర్‌రావు, కంకిపాటి శ్రీను, కంకిపాటి కిషోర్, గబుళంగి కిరణ్, గబుళంగి సన్యాసిదొర, పోతురాజు రాజేష్, కూటమి నాయకులు మరియు మాజీ సూపర్ సర్పంచ్ పోతురాజు మోహన్‌రావు, పంద్ర నూకరాజు, గబుళంగి చిన్నబ్బాయి, జర్త కేశభద్రం, పెదవలస వ్యవసాయ సహాయకుడు నాగశంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఈ ప్రాంత ప్రజల అభిష్టానికి అనుగుణంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తుంది

### వదంతులు, తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దు -ప్రాజెక్టు సంబంధిత సమస్యలపై గ్రామస్థుల నుంచి వినతిపత్రాలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ టి. నిశాంతి



పాడేరు,జూన్15, ప్రభాతవార్త:

2026, ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల గ్రామస్థులు, ప్రతినిధుల బృందం ప్రతిపాదిత ప్రాజెక్ట్ సంబంధిత కార్యకలాపాలపై తమ అభిప్రాయాలను, ఆందోళనలను సోమవారం పాడేరులో జిల్లా కలెక్టరేట్ సమావేశ మంది రంలో జిల్లా కలెక్టర్ నిషాంతి.టి కలిసి సమర్పించారు. జిల్లా కలెక్టర్ వినతిపత్రాలను స్వీకరించి, గ్రామస్తుల అభిప్రాయాలను ఓపికగా విని, వారి సమస్యలను పరిశీలన కోసం ప్రభుత్వానికి అధికారికంగా తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సున్నితమైన ప్రాంతాలలో ఎక్కడైనా సర్వే, దర్యాప్తు లేదా క్షేత్రస్థాయి కార్యకలాపాలు చేపట్టాలని ప్రతిపాదించినప్పుడు, సరైన సమన్వయం, ముందస్తు సమాచారం, సమాజ సంప్రదింపుల కోసం జిల్లా యంత్రాంగం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసిందని గ్రామస్తులకు తెలియజేశారు. స్థానిక సమాజాల ప్రయోజనాలను, షెడ్యూల్డ్ ప్రాంతాల ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, వర్తించే చట్టాలు, నియమాలు, విధానాలకు అనుగుణంగా మాత్రమే అన్ని కార్యకలాపాలు నిర్వహించబడతాయని పునరుద్ఘాటించారు. వదంతులు, తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిరంతర సంప్రదింపులు, పారదర్శకత, సమస్యల శాంతియుత పరిష్కారానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, పాడేరు ఐటిడిఏ పిఓ ఆదిత్య వర్మ, జిల్లా ఇంచార్జ్ డిఆర్ఓ ఎమ్ వివిస్ లోకేశ్వరరావు, ఆర్డిఓబుజంగారావు, ప్రాజెక్ట్ ప్రతినిధులు, ప్రాజెక్ట్ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

గూడెం కొత్తవీధి, జూన్ 15 (ప్రభాతవార్త)



గూడెంకొత్తవీధి మండలం రింతాడా పంచాయతీ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మొట్టడం శరబన్న దొర ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ, ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని కూడా అందిస్తున్నందున విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పీవీ ప్రసాద్, పీడీ పసుపులేటి గణేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో వికసిస్తున్న రాష్ట్రాభివృద్ధి

### అరకలోయలో ఘనంగా కూటమి రెండేళ్ల పాలన విజయోత్సవ సభ



అరకులోయ, జూన్ 15, ప్రభాతవార్త

రాష్ట్రంలో రెండేళ్ల కూటమి ప్రభుత్వం పాలన పై సోమవారం అరకలోయలో తెలుగుదేశం పార్టీ అరకులోయ నియోజకవర్గం ఇన్చార్జ్ దొన్నుదొర అధ్యక్షతన విద్యోత్సవ సభ జరిగింది. ఈ సభలో మాజీ శాసన మండల సభ్యులు, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి, అరుకు పరిశీలికలు బుద్ధ నాగ జగదీశ్వరరావు, టిడిపి అరకు పార్లమెంట్ ఇన్చార్జి తేజవతి, బిజెపి అధ్యక్షురాలు శాంతకుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత ఐదేళ్లలో గొడ్డల పార్టీ రాష్ట్రంలో విధ్వంసం సృష్టించిందని, నేడు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నరేంద్ర మోడీ నాయకత్వం లో రాష్ట్రం అభివృద్ధిలో వికసిస్తుందని, ముఖ్యంగా గిరిజనుల అభివృద్ధి కోసం 50 సంవత్సరాలకే పెన్షన్ అవకాశం కల్పించిందన్నారు. అదేవిధంగా దివ్యాంగు లకు 6 వేల రూపాయలు, మంచానికి పరిమిత అయిన వాళ్ళకి 15 వేల రూపాయలు ఇచ్చిన ఘనత చంద్ర బాబు నాయుడు కే దక్కుతుందని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు డీఎస్సీ ప్రకటించి 16,350 పోస్టులు ఇచ్చిన ఘనత చంద్రబాబుకి దక్కిందని, స్త్రీ శక్తి పేరుతో ఎంత దూరం ప్రయాణం చేసిన వారందరికీ కూడా ఉచితంగానే బస్సులు ఏర్పాటు చేసిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. దేశంలో ముఖ్యంగా రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ వలన గ్రామాలు కూడా బాగుపడు తున్నాయని ఇది నరేంద్ర మోడీ చంద్రబాబు పవన్ కళ్యాణ్ లకు వలనే జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ ఇంచార్జ్ చిరంజీవి మాట్లాడుతూ దీర్ఘకాలం అయినటువంటి ప్రాజెక్టులు పోలవరం అదేవిధంగా అమరావతికి పరుగులు తీస్తుందని కేవలం కూటమి ప్రభుత్వం వలనే ఇవన్నీ జరుగుతున్నాయని అన్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన అరకు తెలుగుదేశం పార్టీ అరకు నియోజవర్గం ఇన్చార్జ్ సభకు హాజరైన ప్రతి ఒక్కరు కూడా గ్రామాల్లో ఓటమి యొక్క ప్రగతిని సంక్షేమాన్ని అభివృద్ధిని ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని తద్వారా రానున్న ఎన్నికల్లో పంచాయతీ, జిల్లా పరిషత్, మండల పరిషత్‌లో విజయకేతనం చేయించాలని దానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఏఎంసీ చైర్మన్ బొరి బొరి లక్ష్మి, కూటమి నాయకులు టిడిపి అరకులోయ మండల అధ్యక్షులు లోకోయి మహదేవ్, వెంకట్, చందు పాడి, మోహన్ దాస్, శ్రీ వరహాలక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు బేతాళ నీరజ లక్ష్మీ కుమారి, మాజీ ఎంపిటిసి కుమార్ , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జీకేవీధిలో పేరుకుపోయిన చెత్త తొలగింపు : ఎం.పీ.డీ.వో తక్షణ చర్యలు

గూడెం కొత్తవీధి జూన్ 15, ప్రభాతవార్త



మండల కేంద్రంలో గత ఐదు రోజులుగా పారిశుధ్య పనులు జరగకపోవడంతో రోడ్లపై చెత్త భారీగా పేరుకుపోయింది. దీంతో స్థానికంగా తీవ్ర దుర్గంధం వెదజల్లడమే కాకుండా, కాలినడకన వెళ్లేవారికి, వాహన దారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ సమస్యను సీ.పీ.ఎం నాయకుడు బుజ్జిబాబు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎం.పీ.డీ.వో) రమణబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎం.పీ.డీ.ఓ తక్షణమే స్పందించి గ్రామంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని స్థానిక పంచాయతీ కార్యదర్శి పాల్‌ను ఆదేశించారు. ఈ నేపథ్యంలో, సోమవారం నాడు క్లాప్ మిత్రుల సహాయంతో రోడ్లపై ఉన్న చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించి, పరిసరాలను శుభ్రం చేయించారు.

## గుర్ర గరువు అంగన్‌వాడీ కేంద్రం వద్ద డ్రైనేజీ నిర్మాణం కోసం ఎంపీడీవోకు వినతి

పాడేరు,జూన్15,ప్రభాతవార్త:

పాడేరు మండలం, మోదపల్లి పంచాయతీ పరిధిలోని గుర్ర గరువు గ్రామంలో నెలకొన్న తీవ్రమైన పారిశుద్ధ్య సమస్యపై గ్రామస్తుల, పిసా గ్రామసభ ప్రతినిధులు సోమవారం స్పందించారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో చిన్నారులు, గర్భిణీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరిస్తూ స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో మండల తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. గుర్ర గరువు అంగన్‌వాడీ కేంద్రం ముందు నుండి ఇళ్ల మురికినీరు నిరంతరం ప్రవహిస్తోంది. దీనివల్ల ఆ ప్రాంతంలో దుర్వాసన వెదజల్లడమే కాకుండా, అంగన్‌వాడీకి వచ్చే పసిపిల్లలు ప్రమాదకరమైన బ్యాక్టీరియా, క్రిమి కీటకాల బారిన పడుతున్నారు. ఇది చిన్నారుల ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా పరిణమించింది. సురక్షితమైన వాతావరణంలో పెరగడం పిల్లల ప్రాథమిక హక్కు అని, కానీ అపరిశుభ్రత వల్ల వారి 'జీవించే హక్కు' దెబ్బతింటోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు పిసా గ్రామసభ సమావేశమై, సుమారు 100 మీటర్ల పొడవునా పక్కా డ్రైనేజీని నిర్మించాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. అయితే, గ్రామ పంచాయతీ వద్ద తగినంత నిధులు లేకపోవడంతో ఈ నిర్మాణం గత కొంతకాలంగా నిలిచిపోయింది. ఈ విషయాన్ని సానుభూతితో పరిశీలించి, మండల అభివృద్ధి నిధుల నుండి అవసరమైన ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయాలని గ్రామస్తులు కోరారు. తద్వారా తక్షణమే 100 మీటర్ల డ్రైనేజీ నిర్మాణాన్ని పూర్తి చేసి, అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లల ఆరోగ్యాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుర్ర గరువు గ్రామస్తులు, పిసా గ్రామసభ మర్రి గోపాల్ రావు కొర్ర సూరిబాబు కొర్ర మోహన్ బాబు ప్రతినిధులు పాల్గొన్నారు.



## అరకులోయలో అంబరాన్నంటిన కూటమి రెండేళ్ల సంబరాలు-భారీ స్థాయిలో విజయోత్సవ ర్యాలీ



అరకు రూరల్, జూన్ 15, ప్రభాతవార్త

ఏపీఎస్‌ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్, టిడిపి అరకు అసెంబ్లీ నియో జకవర్గ ఇన్చార్జ్ డా. సియ్యారి దొన్ను దొర కూటమి ప్రభుత్వం రెండేళ్ల సంబరాలు అరకు లోయలో అంబరాన్నంటాయి. ఏపీఎస్‌ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్. సియ్యారి దొన్ను దొర ఆధ్వర్యంలో సోమవారం ఈ సంబరాలు ఘనంగా నిర్వహించారు. అరకు నియోజకవర్గ ఆరు మండలాల కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున హాజరయ్యారు. పద్మాపురం గార్డెన్స్ జంక్షన్ నుంచి అరకులోయ పట్టణంలో టిటిడి కళ్యాణ మండపం వరకు నిర్వహించిన విజయోత్సవ ర్యాలీతో అరకులోయ దద్దరిల్లింది. అరకులోయ పట్టణం టిడిపి, బిజెపి, జనసేన జెండాలతో కలకలలాడింది. భారీ ఎత్తున హాజరైన జన సందోహంతో కూటమిలో కొత్త ఉత్సాహం వచ్చింది. ఆదివాసి సాంప్రదాయ నృత్యం దింసా డాన్సుల మధ్య కూటమి నాయకుల నినాదాలు నడుమ అత్యంత ఘనంగా సాగిన విజయోత్స వాలు వేడుకగా జరిగాయి. భారీ ర్యాలీ అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో జరిగిన విజయోత్సవ సభలో దొన్ను దొర మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్ల కాలంలో గిరిజన ప్రాంతంలో ప్రజలకు ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేస్తున్న విషయాన్ని ప్రజలకు తెలియజేయడంలో కూటమి శ్రేణులు వైఫల్యం చెందుతున్నాయన్నారు. గత ఐదేళ్ల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గిరిజన ప్రాంతంలో ఒక్క అభివృద్ధి కార్యక్రమమైన చేసిందా అని ఆయన నిలదీశారు. మనం మంచి చేస్తున్న సరే చేసింది చెప్పుకోవడానికి ఎందుకు వెనుకబడి పోతున్నాము తెలుసుకోవాలని సూచించారు. చేసిన పని చెబితే కదా ప్రజలకు అర్థమవుతుందని ఆయన అన్నారు. ప్రతి గ్రామానికి రోడ్డు వేస్తున్నామని, ప్రతి ఇంటికి తాగునీరు ఇస్తున్నామని , ఎన్నడూ లేని విధంగా పెన్షన్ 4 వేల రూపాయలు పెంచామని, అన్నదాతలకు ఏటా ఇరవై వేలు ఇస్తున్నామని, పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద 15 వేల రూపాయలు చొప్పున అందజేస్తున్నామని, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని , ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయలు ఇస్తున్నామని నిరుద్యోగ యువతకు పరిశ్రమలను తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, మెగా డిఎస్సి ద్వారా 16 వేల మంది నిరుద్యోగులను ఉపాధ్యాయులుగా మార్చింది కూటమి ప్రభుత్వం అన్నారు. గిరిజన ప్రాంతంలో ఒక రోడ్డుకు తట్టెడు మట్టి వైసిపి ప్రభుత్వం వేసిందా అని ఆయన నిలదీశారు. ఈరోజు రోడ్డు లేని గ్రామం కనిపించకూడదన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని. ఇంత జరుగుతున్నా సిగ్గులేకుండా వైసిపి వాళ్ళు కూటమి ప్రభుత్వంపై బురద జల్లాలని ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలని సూచించారు. ప్రభుత్వం మంచి చేస్తున్న సరే వైసిపి తప్పుడు ప్రచారం చేస్తుందని దీన్ని తిప్పుకొట్టాలి అన్నారు. కింద స్థాయి నుంచి ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపరచుకోవాలని స్థానిక ఎన్నికల్లో శతశాతం విజయం సాధించేలా ప్రతి ఒక్కరూ అడుగులు వేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల విజయోత్సవ కార్యక్రమానికి వచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, నియోజకవర్గ పరిశీలకులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు మోజోరు తేజవతి, భారతీయ జనతా పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి, జనసేన పార్టీ అరకు ఇంచార్జ్ చెట్టి చిరంజీవి, అరకులోయ మండల అధ్యక్షుడు మహదేవ్, ఏఎంసి చైర్మన్ బోరిబోరి లక్ష్మి, శ్రీ వరహాలక్ష్మి నరసింహస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు బేతాళ నీరజ లక్ష్మి కుమారి, టిడిపి మాజీ ఎంపీటీసీ కుమార్ మరియు ఆరు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆధ్వర్యంలో ఝాన్సీకి క్లాప్ మిత్ర ఉద్యోగం : కలెక్టర్ టి.నిశాంతి



పాడేరు,జూన్15,ప్రభాతవార్త

అల్లూరి జిల్లా కలెక్టర్ ఔదార్యం ఝాన్సీకి క్లాప్ మిత్రాగా ఉద్యోగం. ముంచంగిపుట్టు మండలంలోని సుజనకోట గ్రామానికి చెందిన సమరెడ్డి. జ్యోతి శుక్రవారం ఐటీడీఏలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌ను కలిసి, ఒంటరి మహిళనైన తనకు జీవనోపాధి కల్పించి ఆదుకోవాలని వేడుకున్నారు. ఆమె పరిస్థితికి చలించిన జిల్లా కలెక్టర్ నిషాంతి స్పందించి, తక్షణమే ఉపాధి కల్పించడానికి చర్యలు చేపట్టాలని డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్ ను ఆదేశించారు. ఈమేరకు సమరెడ్డి జ్యోతికి ముంచంగిపుట్టు మండలంలోని కించాయిపుట్టు పంచాయతీలో క్లాప్ మిత్రాగా నియమిస్తూ సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నియామక ఉత్తర్వులు అందచేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శ్రీపూజ, డివిజనల్ పంచాయతీ అధికారి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు 35 పశువులు మృతి



హుకుంపేట ,జూన్15,ప్రభాతవార్త

హుకుంపేట మండలం జర్ర కొండ గ్రామంలో పిడుగుపాటుకు 35 పశువులు మృత్యువాత పడింది. దీనికి సంబంధించిన వివరాలు ప్రకారం సోమవారం పిడుగులతో కూడిన భారీ వర్షాలకు జర్రకొండా గ్రామానికి చెందిన సిరగం అబ్బాయి దొర, పండు దొర, నూకన్న దొర, వెంకట్ రాజు, ఈశ్వర్ రాజు, కొండబాబు, బేటికేరి పండన్న లకు చెందిన 9 దుక్కి టేద్దులు,2 ఆవులు, 24 మేకలు మృత్యువాత పడింది. పొలం దుక్కుల సమయంలో తమ పశువులు మృత్యువాత పడడంతో ఏ విధంగా వ్యవసాయ పనులు చేసుకోవాలని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తక్షణమే ప్రభుత్వం గిరిజన రైతులను ఆదుకొని మృత్యువాత పడిన పశువులకు నష్టపరిహారం అందించాలని హుకుంపేట మండల పరిషత్ వైస్ ఎం పి, పి. సూడిపల్లి కొండలరావు, వార్డు మెంబర్ జర్రా ఈశ్వర్ రాజు, బీసీ ఉపాధ్యక్షులు సిరిగం పొట్టిదొర, కోరారు.

## విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

### స్వాభిమాన్ దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ ప్రతినెల మూడవ సోమవారం జిల్లాలో నిర్వహణ :జిల్లా కలెక్టర్ టి. నిశాంతి



పాడేరు,జూన్15,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్వాభిమాన్ దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్‌ను జిల్లా కలెక్టరేట్ సమావేశ మంది రంలో నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ టి.నిశాంతి తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రతినెల మూడవ సోమ వారం విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల స్వాభిమాన్ ప్రత్యేక గ్రీవెన్స్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని అర్జీదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌కు 15 దరఖాస్తులు వచ్చాయని, అధికారులు వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీ పూజ, పాడేరు ఐటిడిఏ పిఓ ఆదిత్య వర్మ, జిల్లా ఇంచార్జ్ డిఆర్ఓ ఎంవిఎస్ లోకేశ్వరరావు, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల నోడల్ అధికారి పిఎస్. కుమార్, విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ కె.కవిత, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మారుమూల గ్రామాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు

### గిరిజనులకు వైద్య సేవలు అందించిన రాజేంద్రపాలెం పిహెచ్‌సి వైద్యాధికారి, సిబ్బంది



కొయ్యూరు, జూన్ 15, ప్రభాతవార్త

మండలంలోని రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.సందేశ్ ఆధ్వర్యంలో మారుమూల గ్రామాలైన ఆర్ దొడ్డవరం. పీజీ పాడు. గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి 54 మంది గిరిజనులకు వైద్య పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. వైద్యాధికారి డా. సందేశ్ గ్రామం మొత్తం కలియతిరిగి గ్రామంలో నీరు నిలవ లేకుండా ఉంచుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఇంటింటికి తిరిగి అందరికీ హెల్త్ ఎడ్యుకేషన్ అందించారు ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ ప్రశాంత్ కుమార్, హెల్త్ అసిస్టెంట్ దేవుడు, ఎమ్ఎల్‌హెచ్ పి దుర్గ భవాని, తదితరులు పాల్గొన్నారు.

## పీఎం జన్మన్, గ్రామీణ గృహాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి : ఆదివాసీ గిరిజన సంఘం



గూడెం కొత్తవీధి జూన్ 15 (ప్రభాతవార్త)

పీఎం జన్మన్, గ్రామీణ గృహ నిర్మాణ పథకాల కింద నిర్మించిన ఇళ్లకు సంబంధిం చిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. జిల్లా కమిటీ పిలుపు మేరకు సోమవారం జీకేవీధి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎం.పీ.డీ.వో) కార్యాలయం ఎదుట లబ్ధిదారులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు మాట్లాడుతూ పీఎం జన్మన్ ఇళ్లకు అదనంగా రూ.లక్ష, గ్రామీణ గృహాలకు రూ.75 వేల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినా, క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఇప్పటికీ బిల్లులు అందకపోవడం దారుణమన్నారు. గిరిజన ప్రాంతాల్లోని పేద కుటుంబాలు అప్పులు చేసి మరి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బిల్లుల విడుదలలో జాప్యం చేయడంతో లబ్ధిదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, వెంటనే పెండింగ్ నిధులను విడుదల చేసి గిరిజనులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు కొర్రా బాలయ్య, సీపీఎం మండల కార్యదర్శి అంపురంగి బుజ్జిబాబు, గృహ నిర్మాణ లబ్ధిదారులు, సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల పిజిఆర్ఎస్‌కు విశేష స్పందన : ఎంపీడీవో జీడివి ప్రసాదరావు




కొయ్యూరు జూన్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌కు విశేష స్పందన కనబడినట్టు ఎంపీడీవో జీడివి ప్రసాద్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 16 అప్లికేషన్స్ వచ్చినట్టు అందులో విద్యుత్ శాఖకు సంబంధించి రెండు, ఎస్హెచ్ఓ ఒకటి, సర్వేకు సంబంధించి మూడు, రెవెన్యూ శాఖకు సంబంధించి 8, సర్వేకు సంబంధించి మూడు, అంత్యోదయ కార్డులకు సంబంధించి ఒకటి తదితర సమస్యలపై ఫిర్యాదులు వచ్చినట్లు ఎంపీడీవో జీడివి ప్రసాదరావు వివరించారు. ఈ సమస్యలను సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు నివేదించనున్నట్టు తెలిపారు. ఇదిలా ఉండగా ప్రతి సోమవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పి జి ఆర్ ఎస్ ను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఎంపీడీవో కోరారు.

## పామాయిల్ రైతులకు లిఫ్ట్ ఇరిగేషన్ పథక వర్తింపులో సర్వే స్కెచ్ నిబంధన తొలగించాలి

### మండల పిజిఆర్ఎస్‌లో ఆదివాసి జేఏసీ నేతల వినతి



కొయ్యూరు, జూన్ 15 ప్రభాతవార్త

పామాయిల్ రైతులకు ప్రోత్సాహకాలు ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సహిస్తుండడంలో భాగంగా ప్రవేశపెట్టిన నూరు శాతం సబ్సిడీ లిఫ్ట్ ఇరిగేషన్ పథక వర్తింపులో సర్వే స్కెచ్ నిబంధనను తొలగించాలని మండల ఆదివాసీ జేఏసీ నేతలు నర్సి పాపారావు, చుంద్రు కృష్ణ, పలువురు గిరిజన రైతులు సోమ వారం మండల పిజిఆర్ఎస్‌లో అధికారులకు వినతినందిం చారు. ఈ మేరకు ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావుకు లిఖితపూర్వకంగా కోరారు. సర్వే స్కెచ్ నిబంధన వలన పథక వర్తింపులో కాలయాపన జరుగుతుందని, ఈ నిబంధనను తొలగించి రైతుల పట్టాదారు పాసుపుస్తకాలు, పామాయిల్ సాగు తీరును గుర్తించి పథకాన్ని వర్తింపజేయాలన్నారు. అలాగే విద్యుత్ స్తంభాలు అందుబాటులో ఉన్న రైతులకు విద్యుత్తు కనెక్షన్లను, అందుబాటులో లేని రైతులకు సోలార్ విద్యుత్తును అందించాలని కోరారు. అలాగే కొయ్యూరు మల్లికార్జున స్వామి చెక్ డాం నుండి రైతులకు సాగునీరు అందించే ఎడమ కాలువ ఆక్రమణలకు గురైందని, దీనితో ఈ ఆయకట్టు ప్రాంత రైతులు సాగునీరుకు నోచుకోలేకపోతున్నారని అధికారులు స్పందించి, ఆక్రమణలు తొలగించడంతోపాటు పూడికతీత పనులు చేపట్టాలని నేతల కోరారు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదించనున్నట్టు ఎంపీడీవో జీడివి ప్రసాద్ రావు తెలిపారు.

## స్వచ్ఛ రథం సేవలను సద్వినియోగం చేసుకోండి

### డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ



ఎస్.రాయవరం, జూన్ 15, ప్రభాతవార్త

మండలంలోని దార్లపూడి గ్రామ పంచాయతీ లో సోమవారం స్వచ్ఛ రథం సేవలు అందించి నట్లు డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రా సాధనలో, భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలో తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించడం జరుగుతుందన్నారు. తడి చెత్తను సంపద తయారీ కేంద్రం వద్దకు తరలించి సేంద్రీయ ఎరువు తయారు చేయడం జరుగుతుందని, పొడీ చెత్తను ముఖ్యంగా పాత సామాన్లు స్వచ్ఛ రథం నిర్వాహకులకు అందించడం ద్వారా వాటి విలువ ఆధారంగా వారికి నిత్యావసర సరుకులు అందించడం జరుగుతుందని, స్వచ్ఛ రథం సేవలు పట్ల ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారని, ప్రతి పంచాయతీ కార్యదర్శి రెండు రోజుల ముందుగానే తమ పంచాయతీకి స్వచ్ఛ రథం వస్తుందనే సమాచారాన్ని ప్రజలకు తెలియజేయాల న్నారు. పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. దార్ల పూడి గ్రామ పంచాయతీలో సుమారు 256 కేజీల పాత సామాన్లు స్వచ్ఛ రథం నిర్వాహకులకు అందించడం ద్వారా ప్రజలు నిత్యావసర సరుకులు పొందారని ఆయన పేర్కొన్నారు. గ్రామ ప్రజలు, పంచాయతీ కార్యదర్శి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణాలను నిరోధించాలి




గొలుగొండ జూన్ 15 ప్రభాతవార్త

మనిషిని మనిషి గౌరవించి ఆదరించిన రోజే సమాజంలో సమైక్యత భావం పెరిగి భవిష్యత్తుకు తోడ్పాటు అందిస్తుందని ఐకెపి ఎపిఎం కరుణానిధి అన్నారు. మండల సమైక్య భవనంలో ప్రజల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన, శిక్షణ కార్యక్రమంలో ప్రధాన అంశంగా మనుషుల అక్రమ రవాణాను నిరోధించాలని కార్యక్రమం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్రమ రవాణా అనే అంశమే ప్రపంచంలోనే పెద్ద నేరంగా పరిగణించబడుతుందని దీని నియంత్రించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. ప్రధానంగా ఉద్యోగం, సినిమా అవకాశాల ఆశ చూపి మోసం చేసి విదేశాలకు అమ్ముతున్నారు అని అన్నారు. ప్రతి మహిళ తమ పరిధిలో ఉన్న వారికీ అవగాహనా కల్పించి రక్షించాలని అన్నారు. సమాజంలో జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టడంలో అందరు భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇందుకు ప్రతి గ్రామలలో కమ్యూనిటీ విజిలెంట్ గ్రూప్స్‌ను ఏర్పాటు చేయడం ద్వారా అందరు అప్రమతంగా ఉంటారని అన్నారు. అక్రమ రవాణాకు గురి అయినా పిల్లలను శ్రమ దోపిడీ, అవయవాల దోపిడీ మరియు లైంగిక దోపిడీకి గురవుతున్నారని తెలిపారు. ఇంటి సంఘటనలు ఏవైనా మీ ప్రాంతాల్లో జరిగితే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు. గ్రామం పరిధిలో అవగాహనా కల్పించి జాగ్రత్త వహించేలా చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో, ప్రజ్వల కోఆర్డినేట్ శ్రావ్య శృతి, వెలుగు సీసీలు, వివో ఏఎస్‌లు పాల్గొన్నారు.

## అడ్డరోడ్డులో దుకాణాల ముందు వాహనాలు పార్కు చేస్తే కఠిన చర్యలు తప్పవు : సీఐ రామకృష్ణ



ఎస్.రాయవరం,జూన్ 15, ప్రభాతవార్త

మండలంలో అడ్డ రోడ్డు దుకాణాల ముందు వాహనాలు పార్కు చేసి ట్రాఫిక్ ఇబ్బంది కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని సి.ఐ.ఎల్ రామకృష్ణ సోమవారం దుకాణదారు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలంటూ షాపు యజమానులకు సిఐ రామకృష్ణ పిలుపునిచ్చారు. మీ దుకాణాలు ముందు ఎటువంటి వాహనాలు పార్కు చేయకూడదని చేసిన ఎడల చేసిన వారికి షాపు వారికి జరిమానా విధించడం జరుగు తుందన్నారు. మీరు పార్కింగ్ వలన చాలా వాహనాలు నడువుటకు ఇబ్బందిగా ప్రజలు గురవుతున్నారని దీనికి సంబంధించి ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, హద్దులు మీరితే కేసు నమోదు చేస్తామని రోడ్డు మీద పార్కింగ్ చేయకుండా ఉండే విధంగాషాపు యజమానులు చూసుకోవాలని, ట్రాఫిక్కు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా వారికి సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. రమేష్ బాబు, దుకాణదారులు తదితరులు పాల్గొన్నారు.

## మొబైల్ ఐ.సి.టి.సి ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు

ఎస్.రాయవరం, జూన్ 15, ప్రభాతవార్త



మండలంలో మొబైల్ ఐ.సి.టి.సి ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు, దిశ డి. ఎల్. ఏ.టి.ఓ. డా.కే స్వప్న, సి.పి.ఎం. రామచంద్ర సి.ఎస్. ఓ.స్పందన ప్రశాంతి, లింక్ వర్కర్స్ స్కీమ్ ఆధ్వర్యంలో మండలంలో బంగారమ్మపాలెం, రేవు పోలవరం గ్రామాలలో సోమవారం మొబైల్ ఐ. సి. టి. సి. ద్వారా హెచ్.ఐ.వి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్టిక్ రిసోర్స్ పర్సన్ ఎస్. గోవిందరావు మొబైల్ ఎస్ సి టి సి స్టాప్, ఎల్.టి.శ్రీనివాస్‌రావు రెండు గ్రామాల్లో సుమారుగా 64 మంది కి హెచ్.ఐ.వి. పరీక్షలు నిర్వహించడం జరిగింది.గ్రామస్తులకు హెచ్.ఐ.వి.వ్యాధి నివారణ ముందస్తు జాగ్రత్తలు పరీక్ష ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు, ఎం.ఎల్.హెచ్.పి, ఏ.ఎన్.ఎం. అంగన్వాడి ఆశ కార్యకర్తలు,లింక్ వర్కర్స్ నసీమా తదితరులు పాల్గొన్నారు.

## సాగు చేసుకుంటున్నా భూములకి పట్టాలు ఇవ్వాలి : సిపిఎం



గొలుగొండ జూన్ 15, ప్రభాతవార్త

మైదాన ప్రాంత గిరిజనులు సాగు చేసుకుం టున్నా ఫారెస్ట్ భూములకి పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి ఈరెల్లి చిరంజీవి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో రావికమతం రోలుగుంట నాతవరం గొలుగొండ మండలాల్లో 50 సంవత్సరాలు నుండి సాగు చేసుకుంటున్నా ఫారెస్ట్ భూములకి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు మైదాన ప్రాంత గిరిజన గ్రామాలకి మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు నాన్ షెడ్యూల్ ఏరియా ని ఐదో షెడ్యూల్లో చేర్చాలని ఏరియాకి ఐటిడి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మల్లేష్ భిన్న స్వామి ఈశ్వరరావు పాల్గొన్నారు.

## మంచినీటి బోరు ప్రారంభం.. మహిళలు ఆనందం



(నక్కపల్లి రూరల్/ అడ్డురోడ్డు, ప్రభాతవార్త)

మండలంలోని వేంపాడు బీసీ కాలనీతో పాటు ఇతర కాలనీలో తీవ్రమైన మంచినీటి పరిస్థితిని తెలుసుకున్న రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రత్యేక నిధులతో ఎంపీటీసీ కుంచే మధు మండల పరిషత్ నుంచి మంజూరు చేయించిన నిధులతో ఏర్పాటు చేసిన మంచినీటిబోరును పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ చేతుల మీదుగా సోమవారం సాయంత్రం ప్రారంభించారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సుమారు 12 లక్షల రూపాయలు ఈ మంచినీటి పథకానికి కేటాయించారని, ఆ నిధులతో పాటు ఎంపిటిసి నిధులు కలుపుకొని ఈ మంచినీటి బోరును ఏర్పాటు చేయడం జరిగిందని వెంకటేష్ చెప్పారు. ఈ సందర్భంగా మంచినీటి బోరును ఏర్పాటు చేయడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజు ,పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, వెలగా శ్రీను, మహిళా నాయకురాలు మునిషా బేగం, కల్లేపల్లి వెంకటపతి రాజు, అయినంపూడి అప్పలరాజు , పల్లా రాంబాబు, నాగరాజు, బుజ్జి, గింజల శ్రీను, మండల తెలుగు యువత అధ్యక్షులు కమ్మెళ్ళ శివరామకృష్ణంరాజు తదితరులు ఉన్నారు.

## మత్స్యగుండంలో ఘనంగా టెంపుల్ టూరిజం యోగా కార్యక్రమం


### జ్యోతి వెలిగించి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నిషాంత

హుకుంపేట, జూన్ : 15 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, పర్యాటక ప్రాంతమైన మత్స్యగుండం లో టెంపుల్ టూరిజం యోగా కార్యక్రమం అత్యంత వైభవం గా జరిగింది. సోమవారం ఉదయం ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ నిషాంతి.టి ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి యోగా ఉత్సవాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మానసిక ఉల్లా సానికి, శారీరక దృఢత్వానికి యోగా ఎంతో దోహద పడుతుందని, టెంపుల్ టూరిజంలో భాగంగా ఇలాంటి కార్య క్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో జరిగే ఇటువంటి కార్యక్రమాలకు అధికారులు, ప్రజలు, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు , మండల, గ్రామ స్థాయిలో అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమని శ్రీపూజ మాట్లాడుతూ మత్స్యగుండ శివాలయం సన్నిధిలో యోగా కార్యక్రమం నిర్వహించడం గర్వంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ యోగాంధ్ర కార్యక్రమం విభిన్నమైన థీమ్స్‌తో జరుగుతోందని వివరించారు. ఇటీవలే 'ట్రైబల్ కమ్యూనిటీ' (గిరిజన ప్రాంతాల) థీమ్‌తో యోగాంధ్రను నిర్వహించుకున్నామని చెప్పారు. రానున్న 17 మరియు 20వ తేదీలలో 'టూరిజం' (పర్యాటక రంగం) థీమ్‌తో ఈ కార్యక్రమాలు జరగబోతున్నాయని వెల్లడించారు. నేటి కార్యక్రమాన్ని టెంపుల్ థీమ్' నిర్వహిస్తున్నామని, గుడి ప్రార్థనా స్థలాలు ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటాయని, అటువంటి ప్రశాంతతను యోగాకు నిలయంగా మార్చాలనే ఉద్దేశంతోనే ఈ ఆలయాల థీమ్‌ను ప్రారంభిం చినట్లు తెలిపారు. మానసిక ఆరోగ్యం మరియు కమ్యూనిటీ యోగా మెడిటేషన్ (ధ్యానం) అనేవి ఒక మంచి పరిష్కారం అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ తప్పనిసరిగా యోగా చేయాలని, శ్వాస మీద ధ్యాస ఉంచి శరీరాన్ని, శ్వాసను విలీనం చేస్తూ ఒత్తిడిని దూరం చేసుకోవాలని కోరారు. కేవలం విడిగా కాకుండా, ఇలాంటి కమ్యూనిటీ ప్రదేశాలలో అందరూ కలిసి సమూహంగా యోగా చేయడం వల్ల ఒంటరితనం మానసిక ఒత్తిడి చాలా వరకు తగ్గుతాయని వివరించారు. ఇంత మంది ఈ యోగా కార్యక్రమంలో భాగ స్వాములు కావడాన్ని అభినందనీయమన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ మాట్లాడుతూ యోగ యోగోత్సవ్ కార్యక్రమంలో ఇలాంటి టెంపుల్స్‌లో నిర్వహించడం వల్ల వారి యొక్క మైండ్ ప్రశాంతత చేకూరుతుందని ఈ టెంపుల్ వద్ద యోగ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి,నిర్వాహకులను, స్కూల్ పిల్లలకు గ్రామస్తులకు ఈ కార్యక్రమానికి హాజరైన ప్రజా ప్రతినిధులకు ఈ సెషన్ ద్వారా అందరూ ప్రయోజ నం పొందాలని ఆశిస్తున్నట్లు, రాబోయే రోజుల్లో మరో మూడు సెషన్లు ఉంటాయని, నేర్చుకున్న విషయాలను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో అలవర్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ శాసనసభ్యురాలుగిడ్డి ఈశ్వరి పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో గత ఏడాది నిర్వహించిన యోగాంధ్ర (యోగోత్సవం) కార్యక్రమం 108 సూర్యనమస్కారాలు, గిరిజన విద్యార్థులు సుమారు 25 వేల మంది పాల్గొని ఒకేసారి 108 సూర్యనమస్కారాలు చేయడం ఎంతో గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. యోగా, ప్రాణాయామం ప్రాముఖ్యత గురించి ఎంతగానో తెలుసుకోవాల్సిన ఉందని, యోగా అనేది ప్రతి పేదవాడు కూడా చేసుకోగలిగే ఒక సాధన అని, దీనికి ఎలాంటి ఖర్చు ఉండదని తెలిపారు. ప్రాణాయామం ద్వారా ఊపిరిని సక్రమమైన పద్ధతిలో నియంత్రించడం, ఉదయాన్నే సూర్యోదయం వేళ సూర్యకిరణాల మధ్య యోగా చేయడం వల్ల జీవనశైలి మెరుగవుతుందని, చెడు అలవాట్లు దూరమై మనసుకు ప్రశాంతత లభిస్తుందని వివరించారు.ఎలాంటి విభిన్నమైన థీమ్‌లు, గిరిజన ట్రెడిషన్, టెంపుల్ యోగ, టూరిజం లాంటి థిమ్ లతో ఈ యోగోత్సవాలను నిర్వహిస్తున్నారు. పాడేరు జూనియర్ కాలేజీలో రైతుల థీమ్‌తో నిర్వహించగా, ఈరోజు మత్స్యగుండంలో "టెంపుల్ థీమ్" తో నిర్వహించారు. ఇది ఒక చారిత్రాత్మక శైవ క్షేత్రం మత్స్య గుండం అని, ఇక్కడ స్వామి వారి ఎదుట యోగా చేయడం ఎంతో ప్రశాంతతను ఇస్తుందని చెప్పారు. ప్రకృతి ఒడిలో యోగా, నగరాలలో ఇలాంటి వాతావరణం దొరకదని, కేవలం అల్లూరి జిల్లాలోనే కొండలు, కోనలు, ప్రకృతి మధ్య యోగా చేసుకునే అదృష్టం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న గౌరవ కలెక్టర్ వారికి, జేసీ మేడం వారికి మరియు పీఓ వారికి, అలాగే దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, లోకేష్ బాబుల స్ఫూర్తిని కొనియాడుతూ, తనకు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కల్పించినందుకు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. యోగ అనంతరం శ్రీ మత్స లింగేశ్వర స్వామి వారిని జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి యోగా కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రజా ప్రతినిధులు శివుని ఆశీస్సులను పొందారు. ఈ వినూత్న యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు, జాయింట్ కలెక్టర్ ఐటిడి ప్రాజెక్టు అధికారి పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, భాగస్వాములయ్యారు. యోగ కార్యక్రమంలో డీసీసీ డైరెక్టర్ బొర్ర నాగరాజు, పీఏసీ చైర్మన్ దప్పోడి వెంకటరమణ, మఠం మాజీ సర్పంచ్ శాంతి కుమారి, యోగ నోడల్ అధికారి డ్రామా పిడి విద్యాసాగర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పీబికే పరిమిల, ఈఈ ఆర్డబ్ల్యూఎస్, డి ఎల్ పి ఓ పి ఎస్ కుమార్ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి వెంకట్రావు, ఉక్కుంపేట మండల తాసిల్దార్ షేక్ ముజీమ్, డిప్యూటీ తాసిల్దార్ మోహన్ రావు మండల అభివృద్ధి పరిపాలన అధికారి సన్యాసిరావు, ఆలయ అధ్యక్షుడు టి. అప్పారావు, గుడి అర్చకులు శ్రీనివాసరావు, పాడేరు మాజీ ఎంపీపీ బుర్ర విజయ రాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు వీరితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు, క్లాప్ మిత్రలు, పాల్గొని ఉత్సాహంగా యోగాసనాలు వేశారు.

## రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం



(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త)

స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఓటర్ జాబితా రివిజన్‌పై రాజకీయ పార్టీ నాయకుల తో తాసిల్దార్ చిన్నికృష్ణ సమావేశం అయ్యారు. సోమవారం జరిగిన ఈ సమావేశంలో ఓటర్ జాబితాలపై పలు సూచనలు చేశారు. రాజకీయ పార్టీలు చెందిన నాయకులు తాసిల్దార్ దృష్టికి పలు విషయాలు తీసుకెళ్లారు. వీసం రామకృష్ణ, గొర్ల గోవిందు, భార్గవ్, గంటా తిరుపతిరావు, ఎలమంచిలి చందు (వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ), టిడిపి నుంచి మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, జనసేన పార్టీ నుంచి మండల పార్టీ అధ్యక్షులు వెలగా సుధాకర్, డిప్యూటీ తాసిల్దార్ నారాయణరావు, ఎలక్షన్ డిటి విజయ, తదితరులు ఉన్నారు.

## బస్ షెల్టర్ ప్రారంభోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వైసిపి

### ఈనెల 17న ప్రారంభోత్సవానికి భారీ ఏర్పాట్లు





కొయ్యూరు జూన్ 15 ప్రభాతవార్త

మండల కేంద్రమైన రాజేంద్రపాలెం లో అరకు ఎంపీ గుమ్మా తనూజారాణి రూ. 5 లక్షల నిధులతో నిర్మించిన బస్సు షెల్టర్ ప్రారంభోత్సవాన్ని వైసీపీ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకు న్నట్టు కనబడుతుంది. ఈ మేరకు ఈనెల 17న బస్సు షెల్టర్ ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించడంతోపాటు పార్టీ శ్రేణులలో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు ఆ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రారంభోత్సవానికి అరకు ఎంపీ గుమ్మా తనూజరాణి, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ప్రత్యేకంగా విచ్చేయనుండడంతో ఈ కార్యక్రమానికి మండలంలోని వైసీపీ శ్రేణులంతా విధిగా హాజరుకావాలని ఇప్పటికే ఎంపీపీ బడుగు రమేష్ బాబు, మండల వైసీపీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు, మండల వైసీపీ ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ వేర్వేరు ప్రకటనల్లో కోరారు. రాష్ట్రంలో వైసిపి అధికారాన్ని కోల్పోవడంతో మండలంలో యాదృచ్ఛికంగానే నిస్తేజంలో ఉన్న పార్టీ కార్యకర్తలలో, నేతలలో, అభిమానుల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు ఈ బస్సు షెల్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునే దిశలో మండల వైసిపి నేతలు ఉన్నట్టు కనబడుతోంది. ఈ కార్యక్రమం విజయ వంతం పైనే రానున్న స్థానిక, పంచాయతీ ఎన్నికల ఫలితాలు సూచాయగా తెలుసుకునే అవకాశం ఉందని మండల వైసీపీ నేతలు భావిస్తున్నట్టు తెలుస్తోంది. మరి బస్సు షెల్టర్ ప్రారంభోత్సవంలా నిర్వహించే ఈ వైసిపి ప్రతిష్టాత్మక కార్యక్రమం ఎంతవరకు విజయవంతం అవుతుందో బుధవారం వరకు వేచి చూడాల్సిందే.

## నిర్వాసితుల సమస్య ల పరిష్కారంపై దృష్టి పెట్టండి : తహశీల్దార్‌కు వైకాపా వినతి





నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని చందనాడ బుచ్చిరాజుపేట పాటిమీద అమలాపురం తుమ్మల పేట తదితర గ్రామాల రైతులు ఏపీఐఐసీకి భూములు ఇచ్చారని, ఆ భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం కల్పించాల్సిన కనీస సౌకర్యాలు కూడా కల్పించే విషయంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించే విషయంలో దృష్టి పెట్టాలని కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ నాయకత్వంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీతోపాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తాసిల్దార్ చిన్ని కృష్ణకు వినతి పత్రం అందజేశారు. సర్వే నెంబర్ 90, 135లో రిజిస్ట్రేషన్ చేయడం లేదని ,సర్వే నెంబర్120 లో రైతులకు పరిహారం చెల్లించలేదని ఆర్ అండ్ ఆర్ కాలనీలో కొన్నిచోట్ల గృహాలు నిర్మించుకున్న వారికి విద్యుత్తు సౌకర్యం కల్పించలేదని ఈ విధం గా పలు సమస్యలను వారి దృష్టికి తీసు కెళ్లారు. జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తాసిల్దార్ని కలిసిన వారిలో గొర్ల గోవిందు, గంటా తిరుపతిరావు భార్గవ్ ఎలమంచిలి చందు, రావి చిన్ని, గొడుగులు బంగారు రాజు, తాతీలు తదితరులు ఉన్నారు.

## కుమ్మరి తోము గ్రామంలో పశువులకు వసతి గృహాలు ఏర్పాటు : కలెక్టర్ టి.నిశాంతి



పాడేరు,జూన్15,ప్రభాతవార్త:

అల్లూరి జిల్లా, వంటలు మామిడి పంచాయతీ కుమ్మరితోము గ్రామంలో 2 పాడి పశువుల వసతి గృహాలు మంజూరు కావడం చాలా సంతోషన్ని వ్యక్తం చేస్తూ గ్రామస్తులు జిల్లా కలెక్టర్ టి.నిశాంతి కి, జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ప్రాజెక్టర్ అధికారి ఆదిత్య వర్మవారికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పశు వసతి గృహ హాస్టల్ లబ్ధిదారులు పథకం మంజూరు చేయడంపై కృతజ్ఞతలు తెలిపిన మహిళా రైతులు మొదటి విడత పాడి పశువుల కొనుగోలుపై కుమ్మరితోము గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రెండు పాడి పశువుల హాస్టళ్ల లబ్ధిదారులు సోమవారం జిల్లా కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. తమ గ్రామానికి ఈ అద్భుతమైన పథకాన్ని మంజూరు చేసి, ఆర్థికంగా అండగా నిలిచినందుకు కలెక్టర్ వారికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పథకం కింద గ్రామానికి చెందిన 20 మంది మహిళా లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ప్రతి లబ్ధిదారురాలికి రెండు పాడి పశువుల చొప్పున మంజూరు చేయగా, ప్రస్తుతానికి మొదటి విడత కింద ఒక పాడి పశువు కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని పశు సంవర్ధక శాఖ ప్రత్యేక శ్రద్ధ, లబ్ధిదారులకు కేవలం పశువులను అందించడమే కాకుండా, పశు సంవర్ధక శాఖ ద్వారా వాటికి అవసరమైన వైద్య, ఆరోగ్య సేవల ను నిరంతరం అందిస్తున్నారు. లబ్ధిదారులైన మహిళా రైతులకు పరిశుభ్రమైన వాతావరణంలో పాల ఉత్పత్తిని ఎలా పెంచాలి, పశువుల సంరక్షణ ఎలా చూసుకోవాలనే అంశాలపై ప్రత్యేక శిక్షణ కూడా ఇస్తున్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.మంచు కరుణాకర్ రావు, సహాయ సంచాలకులు డాక్టర్ వేణుమాధవ్, శాఖా సిబ్బంది సురేష్, కృష్ణ, కుమ్మరితోము గ్రామానికి చెందిన పాడి మహిళా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టుల అభ్యర్థులకు 17న ఇంటర్వ్యూలు



### కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ దేవమణి వెల్లడి

కొయ్యూరు, జూన్ 15 ప్రభాతవార్త

మండలంలో ఖాళీగా ఉన్న 37 అంగన్వాడి ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 17న పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని సిడిపిఓ దేవమణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులకు కాల్ లెటర్స్ ఇప్పటికే పంపిణీ చేస్తున్నా మన్నారు. కాల్ లెటర్స్ తీసుకున్న అభ్యర్థులందరూ సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు అవసరమైన ధ్రువపత్రాలతో హాజరు కావాలని ఆమె కోరారు.

**DOCUMENT LOST**

That my client Kedarisetti Kishore (Aadhar No. 511658545355 s/o. K.Rama Chandra Murthy, resident of 10-37-21, TF-302, 3RD Floor, Vaishnavi Enclave, Ramnagar, Near old Raghu College, Visakhapatnam 530 002, A.P. has lost his children 1.Certificate of Registration -Overseas Citizen of India bearing no. A2095415- Kedarisetti Snigdha daughter and A4360520– Kedarisetti Eeshaan sai son respectively documents on 11-06-2026 while he was going to xerox shop at Ram Nagar. He did not find in spite of best efforts could not trace. If anybody found please contact Ganta Kumara Swamy, Advocate & Notary, Mookambika Nilayam, Door No. 49-46-4/28, Akkayyapalem Visakhapatnam. Mob 9849932831

# జ్ఞానభారతి స్కూల్‌లో స్వాగత ఏర్పాట్లు




ఇచ్ఛాపురం, జూన్ 15 ప్రభాతవార్త: జ్ఞానభారతి పాఠశాలలో వేసవి సెలవుల తర్వాత ప్రారంభించిన సందర్భంగా విద్యార్థులకు పాఠశాల కార్యదర్శి ముఖ్య కార్యనిర్వహణాధికారి జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఉపాధ్యాయులు విద్యార్థులను పూలు, అక్షితలతో ఆశీర్వదించి స్వాగతం పలికారు. యువరాజులు, యువ రాణులు అనే ఇతివృత్తంతో చిన్నారులకు ముచ్చటైన కిరీటాలు ధరింపజేసి వారిని ఆనందింపజేశారు. పాఠశాల ప్రవేశ ద్వారాలను బెలూన్లతో అందంగా అలంకరించారు. విద్యార్థులకు ఈ తరహా స్వాగతం పలకడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, ప్రధానోపాధ్యాయురాలు రషీదా సుల్తానా, మేనేజర్ ప్రమోద్ కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# 32 కిలోల గంజాయితో ఇద్దరు మహిళలు అరెస్ట్



ఇచ్ఛాపురం, జూన్ 15 ప్రభాతవార్త: ఒడిశా నుండి మహారాష్ట్రకి గంజాయి తరలిస్తున్న ఇద్దరు మహిళలను అరెస్ట్ చేసినట్లు సిఐ ఎం.చిన్నంనాయుడు చెప్పారు. ఆయన సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌కి చెందిన యాస్మిన్ యుషఫ్ పఠాని, మహారాష్ట్రకి చెందిన సరిఫభి దస్తగిరిలు 32.360 కీలోల గంజాయిని మహమ్మద్ షరీఫ్‌కి ఒడిశా నుంచి తెచ్చి అందిస్తే 10 వేలు రూపాయల కిరాయికి ఒప్పందం కుదుర్చుకుని తరలిస్తుండగా రైల్వే స్టేషన్ వద్ద టౌన్ ఎస్సై ఎం.ముకుందరావు సీజ్ చేసి అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు సిఐ చెప్పారు.

# ఎస్ఐఆర్‌కు ప్రజలు సహకరించాలి

## బిజెపి నాయకులు మాచర్ల మహేష్



వీరఘట్టం, జూన్ 15 ప్రభాతవార్త

ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నుండి ప్రారంభమైన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమాన్ని ప్రజలంతా విజయవంతం చేయాలని బిజెపి నాయకులు, మాజీ సర్పంచ్ మాచర్ల మహేష్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరు జాబితాలే పునాదిగా నిలుస్తాయని వాటిని మరింత ఖచ్చితంగా, పారదర్శకంగా రూపొందించేందుకు ఎన్నికల సంఘం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ) ఎన్నికల గణన సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరిస్తారని ఆయన తెలిపారు. ఒకవేళ ఓటరు అందుబాటులో లేకపోతే మూడు విడతల్లో తిరిగి సందర్శించి వివరాలను నమోదు చేస్తారని అన్నారు. జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్ అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. జూలై 14 లోపు రెన్యుమరేషన్ ఫారం సమర్పించలేనివారు కూడా ఫారం6 ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. అందిన దరఖాస్తులు, అభ్యంతరాలను సెప్టెంబర్ 18 వరకు పరిశీలించి పరిష్కరిస్తారని వివరించారు. ఓటరు జాబితాలో ఇప్పటికే పేర్లు ఉన్నవారు తమ వ్యక్తిగత వివరాలు, చిరునామా, వయస్సు తదితర అంశాలను పరిశీలించి అవసరమైతే సవరణలు చేయించుకోవాలని మహేష్ సూచించారు. కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత పెద్ద సంఖ్యలో ఓటరు నమోదుకు ముందుకు రావాలని మహేష్ పిలుపునిచ్చారు. బి ఎల్ ఓ లు ఇంటింటికి వచ్చినప్పుడు ప్రజలు అవసరమైన వివరాలు, పత్రాలు అందించి సహకరించాలని ఆయన కోరారు.

# సేంద్రీయ ఎరువులతోనే అధిక దిగుబడులు

వీరఘట్టం, జూన్ 15 ప్రభాతవార్త



సేంద్రీయ ఎరువులతోనే అధిక దిగుబడులు సాధ్యమని దీన్ని ప్రతి రైతు అవలంభించాలని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంలో కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో ఖేతి బచావో అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం మండలం లోని నడిమికెల్ల, కడకెల్ల, రేగులపాడు గ్రామలలో నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.స్రవంతి (సస్య పోషణ విభాగం శాస్త్రవేత్త) మాట్లాడుతూ తొలకరిలో వరి పంటకి ముందు పచ్చిరొట్ట ఎరువులు కట్టెజనుము, జీలుగ, వంటివి వేసుకుని 40 రోజులపుడు కలియ దున్నితే నేలలో సారం పెరుగుతుందని వివరించారు. జీవన ఎరువులు ప్రాముఖ్యత, ఏ విధంగా వాడాలో తెలిపారు. అదే విధంగా సేంద్రియ వ్యవసాయం ప్రాముఖ్యత రైతులకు అవగాహన కల్పించారు. డాక్టర్ ఎస్.శ్రీనివాస్ రాజు (ఉద్యాన శాఖ విభాగం) మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సస్యరక్షణ మరియు అధిక దిగుబడురు సాధించే మార్గాలను రైతులకు వివరించారు. డాక్టర్ అనంత విహారి విస్తరణ విభాగం శాస్త్రవేత్త మాట్లాడుతూ మట్టి పరీక్షలు గురించి అవగాహన కలిపించారు. మట్టి నమూనా తీసే పద్దతి గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్రవంతి, డాక్టర్ శ్రీనివాసరాజు, డాక్టర్ అనంత విహారి, యువ రంజని, రైతులు వ్యవసాయ సహాయక సిబ్బంది దేవి, అదీప్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎంఆర్‌సిలో ఎంటిఎస్ ఉపాధ్యాయులతో సమావేశం




కంచిలి, జూన్ 15 ప్రభాతవార్త

కంచిలి మండలం మండల విద్యా కార్యాలయం ఎంఆర్‌సి నందు ఎంఈఓ 1 సప్పటి శివరామ్ ప్రసాద్ అధ్యక్షతన ఎంటిఎస్ ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేస్తూ విద్యార్థుల నమోదు, సమయపాలన పాటించాలని తెలియా జేస్తూ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ2 కుంబి చిట్టిబాబు, ఎంటిఎస్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డెపు కామేష్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

సీతంపేట, జూన్ 15 ప్రభాతవార్త:



ప్రజల నుంచి స్వీకరించిన 73 వినతులను సత్వరమే పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సీతంపేట ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అర్జీదారుడు సంతృప్తి చెందాలి. అర్జీల పరిష్కారంలో క్షేత్రస్థాయిలో అధికారులు ప్రదర్శిస్తున్న అలసత్వంపై కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొన్ని సమస్యలు కాగితం మీద, టెక్నికల్‌గా పరిష్కారమైనట్లు చూపిస్తున్నారు. కానీ అర్జీదారునికి ఆ విషయం తెలియక, మళ్లీ ఫిర్యాదు చేస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. గ్రీవెన్స్ రెడ్రెస్సల్ అథారిటీ జి ఆర్ ఏ పరిధిలోని అధికారులు అర్జీదారులకు స్వయంగా ఫోన్ చేసి సమస్య పరిష్కారమైందో లేదో కనుక్కోవాలని, ఒకవేళ నిబంధనల ప్రకారం ఆ సమస్య పరిష్కారం కానట్లయితే, ఎందుకు సాధ్యం కాలేదో కూడా వారికి స్పష్టంగా వివరించాలని అన్నారు. ప్రతి అధికారి రోజుకు కనీసం 2 నుండి 3 గంటల సమయాన్ని కేవలం గ్రీవెన్స్ అర్జీల పరిశీలన, పర్యవేక్షణ కోసమే కేటాయించాలని తెలిపారు. ప్రతి వారం వచ్చిన మొత్తం అర్జీలు, పరిష్కరించినవి, అనుకూలంగా ఉన్నవి, తిరస్కరించినవి అనే పూర్తి డేటాను, అర్జీదారుల ఫీడ్‌బ్యాక్‌తో సహా శనివారం నాటికే జిల్లా గ్రూపులో అప్‌లోడ్ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అంశాల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కర్తలి గ్రామంలో ఎస్ఐఆర్ కార్యక్రమం



కంచిలి, జూన్ 15 ప్రభాతవార్త

కంచిలి మండలం కొల్లూరు పంచాయతీలో కర్తలి గ్రామంలో సార్ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. భారత ఎన్నికల కమిషన్ 24 సంవత్సరాల తరువాత మ్యాపింగ్ కార్యక్రమం చేపట్టి ఓటర్ వెరిఫికేషన్‌లో తప్పు ఒప్పులు సరి చేసి మరణించిన వారు ఓట్లు, డబుల్ ఓట్లు, దొంగ ఓట్లు తొలగించి అర్హత వున్న 18 సంవత్సరాలు నిండిన కొత్త ఓట్లు చేర్పించడం జరుగుతుందని ఇదే ఎన్నికల కమిషన్ ఉద్దేశమని రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపి కంచిలి మండలం అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి, బిఎల్ఓ వెంకటరావు, కొల్లూరు పంచాయతీ టీడీపీ ఉపాధ్యక్షులు ప్రదీప్ కుమార్, టీడీపీ బిఎల్ఏ రమేష్ రెడ్డి, వైసీపీ బిఎల్ఏ గణేష్ పాల్గొన్నారు.

# వయోపరిమితి లేని అద్భుత సాధన యోగా

## జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి

సీతంపేట, జూన్ 15 ప్రభాతవార్త



శరీరంలోని ప్రతి అవయవం మన మాట వినేలా, మన ఆధీనంలో ఉండేలా చేసుకోగలిగే శక్తి ఒక్క యోగాసనాలకు మాత్రమే ఉందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. ఆయష్ శాఖ, ఐటిడిఏ సంయుక్త ఆధ్వర్యంలో సీతంపేట ఎన్.టి.ఆర్ అడ్వంచర్ పార్కులో యోగాంధ్ర కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించి, యోగాసానాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే ధ్యేయంగా, ముఖ్యమంత్రి నేతృత్వంలో మన రాష్ట్రం ప్రపంచ రికార్డుల దిశగా అడుగులు వేస్తోందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 21న రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా యోగాంధ్రా 2026 కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఆయుష్ శాఖ వైద్యాధికారి డా. హేమాక్షి, యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి డా. టి.జగన్మోహనరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. జి.నాగభూషణ రావు, కార్మిక శాఖ సహాయ కమిషనర్ పి.సువర్ణ, జిల్లా విపత్తుల నిర్వహణ అధికారి పి.సింహాచలం, యోగా గురువు రామ్మోహన్, శ్రీరామచంద్రమూర్తి, రామారావు, ఋషి యోగా కేంద్రం సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల పక్షాన నేనెప్పుడూ ముందుంటా..

## సీఐటీయూ రాజకీయాలకు బలికావద్దు! శ్యాంపిస్టన్స్ కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెడతా

## కూటమి నాయకులతో ఎమ్మెల్యే ఎన్ఇఆర్ స్పష్టీకరణ

రణస్థలం, జూన్ 15 ప్రభాతవార్త



కార్మికుల సంక్షేమం, వారి హక్కుల రక్షణే ధ్యేయంగా తాను ఎల్లప్పుడూ నిలబడతానని, కొంతమంది నాయకుల రాజకీయ స్వార్థానికి కార్మిక సోదరులు బలికావద్దని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వంరావు స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని పైడి భీమవరం పంచాయతీ కూటమి నాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక శ్యాంపిస్టన్స్ కంపెనీ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి వారు తీసుకువచ్చారు. కార్మికులు ప్రస్తుతం చేపట్టిన ఆందోళనకు గల కారణాలను, యాజమాన్యం వైఖరి వల్ల కార్మిక కుటుంబాలు పడుతున్న ఆవేదనను కూటమి నాయకులు ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

### రాజకీయ మనుగడ కోసం కార్మికుల జీవితాలతో ఆటలా?

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ ఇ ఆర్ మాట్లాడుతూ, కార్మికుల సంక్షేమం కోసం పనిచేయడం తనకు కొత్తేమీ కాదని, గతంలోనూ కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు చేసిన అనుభవం తనకు ఉందన్నారు. "కొంతమంది సీఐటీయూ నాయకులు తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసం కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. కార్మికుల జీవితాలతో రాజకీయం చేయడం వల్లే నేడు వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. ఇలాంటి స్వార్థ రాజకీయాలు నన్ను తీవ్రంగా కలచివేస్తున్నాయన్నారు.


### పరిశ్రమల అభివృద్ధితోనే ఉపాధి అవకాశాలు

అభివృద్ధిని అడ్డుకోవడం కాకుండా, పరిశ్రమలు మరింతగా విస్తరించేలా అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కొత్త పరిశ్రమలు వస్తేనే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఉన్న పరిశ్రమలు సజావుగా సాగితేనే వేలాది కార్మిక కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కార్మికుల ఇబ్బందులను పట్టించుకోని మాజీ ఎమ్మెల్యే, ఈరోజు అకస్మాత్తుగా కార్మికులపై మొసలి కన్నీరు కారుస్తూ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.

### కార్మికుల సమస్యలను పరిష్కరిస్తా

కార్మిక సోదరులకు ఎలాంటి సమస్యలు ఉన్నా, ఏ క్షణంలోనైనా నేరుగా తనను సంప్రదించవచ్చని ఎమ్మెల్యే ఎన్ఇఆర్ భరోసా ఇచ్చారు. అవసరమైతే కార్మికుల సమక్షంలోనే పరిశ్రమ యాజమాన్యంతో ముఖాముఖి చర్చలు జరిపి, న్యాయమైన పద్ధతిలో సమస్యల పరిష్కారానికి పట్టుబడతానని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో పైడిభీమవరం కూటమి నాయకులు రౌతు శ్రీనివాసరావు, పిన్నింటి భానోజీ నాయుడు, సురేష్ రాజు, వడ్డాది శ్రీనివాసరావు, మునకాల రామిరెడ్డి పాల్గొన్నారు.

# 'రెండేళ్ల నమ్మకంఅభివృద్ధి, సంక్షేమం' జిల్లా విజయోత్సవ సభ



సంతకవిటి, జూన్ 15 ప్రభాతవార్త

విజయనగరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిం చిన 'రెండేళ్ల నమ్మకంఅభివృద్ధి, సంక్షేమం' జిల్లా విజయోత్సవ సభలో పాల్గొన్న మాజీ మంత్రి, రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ కొల్ల అప్పలనాయుడు. అనంతరం కొల్ల అప్పలనాయుడు పత్రిక ప్రకటన విడుదల చేస్తూ గత రెండేళ్లలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమం,పెట్టుబడులు, ఉపాధి కల్పనలో కొత్త దిశగా ముందుకు సాగుతోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు చేరేలా కృషి చేస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యిందన్నారు. యువతే రాష్ట్ర భవిష్యత్తు. అందుకే డ్రగ్స్, గంజాయి వంటి సామాజిక రుగ్మతలపై రాజీపడని పోరాటం కొనసాగిస్తున్నాం. ఉత్తరాంధ్రలో ఏర్పడుతున్న భారీ పరిశ్రమలు, గూగుల్ డేటా సెంటర్, భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటి ప్రాజెక్టులు వేలాది మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నాయన్నారు. అభివృద్ధి, సంక్షేమం, భద్రత అనే మూడు స్తంభాలపై ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టే దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది అన్నారు.

# అమ్మవారి కాలనీలోని ప్రధాన కాలువలో వ్యర్థాలను తొలగించిన కమిషనర్

రాజాం, జూన్ 15 ప్రభాతవార్త



రాజాం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న అమ్మవారు కాలనీ ప్రధాన డ్రైనేజీ కాలువలో వ్యర్థాలు తొలగించండి అనే శీర్షికన వార్త దినపత్రికలో ప్రచురింపగా, తక్షణమే మున్సిపల్ కమిషనర్ ఆకురాతి రామచంద్ర రావు స్పందించి కాలువలో పుడుకు పోయిన వ్యర్థాలను హటా హుటిన తొలగించారు. ఈ విధంగా పూడికలను తొలగినం దుకు గాను మున్సిపల్ కమిషనర్ తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీకాకుళం వార్త



# ఆముదాలవలస మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పేడాడ



ఆముదలవలస, జూన్ 15 (ప్రభాతవార్త)

ఆముదాలవలస వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసి) చైర్మన్‌గా ఆముదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావును నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రామ్మోహన్‌రావు పార్టీ ఆవిర్భావం నుండి ఆయన చేసిన నిరంతర సేవలను, నియోజకవర్గంలో జనసేన బలోపేతానికి పడిన కష్టాన్ని గుర్తిస్తూ అధిష్ఠానం ఈ కీలక పదవిని అప్పగించింది. రామ్మోహన్‌రావు నియామకం పట్ల నియోజకవర్గ రైతుల్లో, జనసేన శ్రేణుల్లో, జనసైనికుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. 2024 ఎన్నికల్లో కూటమి పార్టీ తరపున ప్రతి గ్రామాన్ని తిరిగి కూటమి విజయానికి కృషి చేసిన జనసేన నియోజకవర్గం పేడాడ రామ్మోహన్‌రావుకు జనసేన పార్టీ గుర్తించి ఆముదాలవలస మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎంపిక చేసింది. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గం తనకు ఈ అవకాశం కల్పించిన జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు రామ్మోహన్‌రావు ధన్యవాదములు తెలిపారు. రామ్మోహన్‌రావు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎంపిక పట్ల ఆముదాలవలస జనసేన మండల నాయకులు వీరగొట్టపు బాలమురళి, పట్టణ పార్టీ అధ్యక్షులు డా. పైడి నరేష్ కుమార్, సరుబుజ్జిలి మండల పార్టీ నాయకులు పైడి మురళీమోహన్‌రావు, బూర్జ నాయకులు అప్పలరాజు, జన సైనికులు హర్షం వ్యక్తం చేశారు.

# గిరిజన యువతి హత్యకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలి

సీతంపేట, జూన్ 15 ప్రభాతవార్త

గిరిజన యువతి ఉషారాణి హత్యకు పాల్పడిన దోషులను కఠినంగా శిక్షించాలని కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ సీతంపేట ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో సోమవారం శాంతియుత నిరసన ర్యాలీ ఐటిడిఏ కార్యాలయం వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న ఆదివాసీ ప్రజలు, మహిళలు, యువత, విద్యార్థులు ఉషారాణి కుటుంబానికి న్యాయం చేయాలని దోషులను కఠినంగా శిక్షించాలి. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డికి ఐటిడిఏలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ బిడ్డిక ఉషారాణి మరణ ఘటనపై సమగ్ర, నిష్పక్షపాత దర్యాప్తు నిర్వహించి బాధ్యులైన దోషులను వెంటనే గుర్తించి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉషారాణి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. రూ.5 కోట్ల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు ఆదివాసి జేఏసీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో ఆదివాసి జేఏసీ అధ్యక్షులు బిడ్డిక శ్రీనివాసరావు, మన్యం జిల్లా జేఏసీ అధ్యక్షులు కొండగొర్రి ధర్మారావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాబ యోగి, న్యాయవాది యూకే రవికుమార్, జేఏసీ కార్యదర్శులు బిడ్డిక ఉమామహేశ్వరరావు, జయన్న, ఆరిక సుందరరావు, బిడ్డిక రామ్మోహన్‌రావు, కొండగొర్రి భాస్కరరావు, నిమ్మక కాంతారావు, పాలక పురుషోత్తం, కొండగొర్రి వినోద్ కుమార్, తోయిక తిరుమలరావు, తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్‌పై ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు విచ్చేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్

## పర్యావరణ పరిరక్షణ, ఫిట్‌నెస్‌పై సరికొత్త సందేశం.. క్యాంప్ కార్యాలయాల నుండి సైకిల్ పైనే ప్రయాణం

శ్రీకాకుళం, జూన్ 15 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ, శారీరక దారుఢ్యంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్‌లు సరికొత్త ఆదర్శాన్ని చాటారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే 'ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక' కార్యక్రమానికి సైకిల్‌పై విచ్చేశారు. వారి క్యాంపు కార్యాలయాల నుండి సైకిళ్లపై నేరుగా జిల్లా పరిషత్ సమావేశ మందిరానికి చేరుకున్నారు. అక్కడ ప్రజా సమస్యల అర్జీలను స్వీకరించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ముగిసిన తర్వాత అధికారులిద్దరూ తిరిగి తమ తమ క్యాంపు కార్యాలయాలకు సైకిల్ పైనే ప్రయాణమయ్యారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు, ఇంధన పొదుపునకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతోనే జిల్లా ఉన్నతాధికారులు ఇలా సైకిల్‌పై ప్రయాణించడం విశేషం.



# వృద్ధులు సమాజానికి భారం కాదు... మన సాంస్కృతిక, అనుభవాల సంపద

కోటబొమ్మాళి, జూన్ 15 ప్రభాతవార్త:




వృద్ధులు సమాజానికి భారం కాదని, వారు మన సాంస్కృతిక, అనుభవాల సంపద యని, వారి హక్కులను కాపాడటం మన భాద్యతయని స్థానిక న్యాయవాధలు సూచించారు. స్థానిక కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎం. రోషిణి అదేశాలు మేరకు స్థానిక కోర్టు ఆవరణంలో వృద్ధులతో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ ప్రతి సీనియర్ సిటిజన్ కూడా వారి యొక్క చట్టాల గూర్చి తెలుసుకోవాలని వారు సూచించారు. పిల్లలు లేదా వరసులు తమ తల్లిదండ్రులను, వృద్ధులను తప్పనిసరిగా పోషించాలని, చివరి దశ జీవితాన్ని ప్రశాంతంగా గడిపేలా చూడాలని, తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అద్యక్షుడు లభినేని శ్రీనివాస్, న్యాయవాధులు బవి డ్మి ధర్మరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ విత్తనాలు వినియోగించుకోవాలి

కోటబొమ్మాళి, జూన్ 15, ప్రభాతవార్త:

రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ వరి విత్తనాలను వినియోగించుకోవాలని టెక్కలి నియోజకవర్గం టిఎన్‌టియు సి అధ్యక్షుడు జి నరసింగ రావు కోరారు. సోమవారం మండలం కరుడు పంచాయతీ రైతు సేవా కేంద్రం వద్ద పలువురు రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడు తూ కూట మి ప్రభుత్వం ముందస్తు చూపులో భాగంగా రైతులకు సరిపడా వరి విత్తనాలు సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. పలువురు రైతులు విత్తనాలు అనుకున్న సమయానికి అందడం వల్ల కూటమి ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

LOST AND FOUND

★ Lost original educational certificates and marks memos belonging to Dr. Sanjana Maradana, D/o K.M. Naidu, including ICSE, Intermediate, BDS, MDS, MBA and other academic/professional certificates. If found, please contact 9885922719.
(Ro.No.10693)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

16-6Pg9th cheli.qxd:16-6Pg9th cheli.qxd 1/1/02 6:52 AM Page 1





గుడ్డు సంపూర్ణ పోషకాహారమనే విషయం తెలిసిందే. ఇందులో ప్రొటీన్లతో పాటు ఇతర పోషకాలూ సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ సంపూర్ణ ఆరోగ్యానికే కాదు.. అందానికీ ఎంతో మేలు చేస్తాయి.



## తెల్లసొన పూతతో మిలమిల !

గుడ్డులోని తెల్లసొనను ముఖంపై పూతలా వేయడం వల్ల వయసు పెరిగే కొద్దీ ముఖంపై వచ్చే ముడతలు, సన్నటి గీతలు రాకుండా ఉంటాయి. ఇలా చేయడం వల్ల చర్మం బిగుతుగా మారుతుంది. వారంలో రెండుసార్లు ఈ పూత వేసుకోవడం వల్ల యవ్వనంగా కనిపిస్తారు. కళ్ల కింద వాపును తగ్గించాలంటే గుడ్డులోని తెల్లసొనతో కంటి కింది భాగాన్ని నెమ్మదిగా మర్దన చేయాలి. అలా కాసేపు ఉంచి చల్లటి నీటితో కడిగేసుకోవాలి. ఆ తర్వాత అక్కడ కొబ్బరినూనె రాయాలి. ఇలా తరచూ చేయడం వల్ల కంటి కింది వాపు క్రమంగా తగ్గుతుంది. గుడ్డులోని తెల్లసొనలో రెండుమూడు చుక్కల టీట్రీ ఆయిల్ వేసి మొటిమలు ఉన్న ప్రాంతంలో నెమ్మదిగా రాయాలి. ఇలా చేయడం వల్ల మొటిమలు, వాటివల్ల వచ్చే మచ్చలు తగ్గిపోతాయి. అంతే కాదు జిడ్డు చర్మం ఉన్న వారు ఇలా చేయడం వల్ల చర్మంపై ఉండే జిడ్డు అదుపులో ఉంటుంది. ముందుగా గోరువెచ్చటి నీటితో ముఖం కడుక్కొని తెల్లసొన రాయాలి. అది పూర్తిగా ఆరిన తర్వాత చల్లటి నీటితో కడిగే సుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల చర్మరంధ్రాలు శుభ్రపడతాయి.

## జలకాలాటకూ ఓ పద్ధతుంది!

అడపా దడపా వర్షాలు పడినా.. ఆ చల్లదనం కొద్దిసేపే కదూ! పగలు వేడి, దానికితోడు ఉక్కబోత, ఈ చిరాకుకి ఎన్నిసార్లు



స్నానం చేసినా తక్కువే అనిపిస్తుంది. అయితే ఈ ఇబ్బంది మనకే కాదు పసివాళ్లకీ ఉంటుంది. అందుకే వాళ్లనీ నీటిలో కాసేపు ఆడుకోనివ్వడం. దీనివల్ల బోలెడు అదనపు ప్రయోజనాలు ఉన్నాయి. చక్కగా నిద్రపడుతుంది. చర్మం మృదువుగా అవుతుందని రోజూ వేడినీటి స్నానాలు, నలుగు పెట్టడం వంటివి చేయొద్దు. అసలే సున్నితమైన చర్మం. ఎరుపెక్కడం, అలర్జీలకు దారితీస్తాయి. నూనె మర్దనా, గోరువెచ్చని నీటితో స్నానం చాలు. అలాగని సబ్బునీ అతిగా వాడొద్దు. ఒకపూట దాంతో చేయించినా.. మరోపూట కేవలం నీటిని పోస్తూ చేత్తో రుద్ది కడిగితే సరిపోతుంది. ఒక టబ్బుని గోరువెచ్చని నీటితో నింపి, అరకప్పు పాలు పోయండి. ఆ నీటిలో చిన్నారులను కూర్చోబెట్టి, ఆడుకోనిస్తే సరి. వాళ్లకీ హాయిగా ఉంటుంది. చర్మానికీ కావాల్సిన తేమ అందుతుంది. తేనె, కస్తా వెనెగర్ కలిపినా మంచిదే. వీటిల్లోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు దద్దుర్ల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. చివర్లో గోరువెచ్చని నీటితో మరోసారి ఒళ్లంతా కడిగితే చాలు. టబ్బులో గోరువెచ్చని నీటిని పోసి, కొన్ని బొమ్మలు వేసి కూర్చో బెట్టండి. నీటిని కొడుతూ, బొమ్మలతో ఆడుతూ ఉంటారు. కదా! దీని వల్ల వారిలో మోటార్ స్కిల్స్ అభివృద్ధి చెందుతాయట. కంటికీ, చేతికీ, మధ్య సమన్వయం కూడా ఏర్పడుతుంది. అంతే కాదు, నీటితో ఆట వాళ్లల్లో విశ్రాంతి భావనని కలిగిస్తుంది. దీన్ని కేవలం ఆటగానే భావించొద్దు. ఇది వారికి ఏకాగ్రతను పెంచే సాధనం కూడా. అందుకే జలకాలాటను చిన్నారి రోజువారీ ప్రక్రియలో తప్పక భాగం చేయాలి. అయితే.. నెలల నుంచి ఆరేళ్ల వయసు వరకు పిల్లల నీటితో ఆడుతోంటే ఎవరో ఒకరు పెద్దవాళ్లు పక్కనే ఉండటం తప్పనిసరి. అలా చేస్తే ప్రమాదాలు మనదరికి రావు. □

### చిట్కా

◷ ఫ్రిజ్‌లో ఆహారపదార్థాలను కూరగాయలను ఏమాత్రం ఖాళీ లేకుండా ఇరికించి పెట్టరాదు. ఫ్రిజ్ లోపలికి గా ప్రవేశించేలా కొంతఖాళీ వుండేలా చూడాలి. ◷ సువాసన వస్తువులను, పూలను ఫ్రిజ్ పెట్టేప్పుడు వాటివాసన బయటకు రాకుండా జాగ్రత్తగా వేసి కవర్‌లో పెట్టాలి. ◷ కూరగాయాలను కడిగిన తర్వాత పూర్తిగా తడి ఆరిపోయిన తర్వాతనే వాటిని ఫ్రిజ్‌లో పెట్టాలి ◷ తొడిమలు తీసిన మిరప కాయలను ఎక్కువరోజులు ఫ్రిజ్‌లో పుంచితే అవి కుళ్ళి పోతాయి. కనుక పచ్చిమిరపకాయలను తొడిమలు తీయకుండా ఫ్రిజ్ పెట్టాలి. □



## 'కో అంటే' కోడింగ్‌లో..కోట్లే!
## అద్భుతం.. అత్యద్భుతం ..!

సాఫ్ట్‌వేర్‌లో కోడింగ్ అంటే ఎంతో మంది విద్యార్థులు వామ్మో! కోడింగ్' అంటుంటారు. కానీ 'కోడింగ్' అంతు చూడాలని ఓ చిన్నారి చిరుప్రాయం నుండే కోడింగ్‌లో తానే దిట్టని నిరూపించుకుంది. అదే ఆమె 'ఏఐ'లో విజేతను చేసింది.

అమెరికాలో భారత సంతతికి చెందిన ఓ యువతి కోడింగ్ నమ్ముకుని అద్భుతాలు సృష్టిస్తోంది. కేవలం 16 ఏళ్ల వయసులో 'డెల్వ్.ఏఐ' పేరుతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్‌ను ప్రారంభించిన ప్రాంజలి అవస్థి నలుగురించేత బేష్ అనిపించుకుంటోంది. ఆమె కంపెనీ దాదాపు రూ. 100 కోట్లకు (12 మిలియన్ డాలర్లు) పై మాటే. ఈ వివరాలతో ఆమె ఘనత పదుగురి నోళ్లనో నానుతోంది. ఒక స్ఫూర్తి దాయక విజయ పరంపర లో ఆమెకు ఆమెయే సాటి. భారత్‌లో జన్మించిన ప్రాంజలి, చిన్న నాడే తన కుటుంబంతో కలిసి ఫ్లోరిడాకు వలస వెళ్లింది. ఆమె తండ్రి ఇంజినీర్ ఆయన స్ఫూర్తితోనే 7 ఏళ్లకే కోడింగ్ పాఠలకు ఒకర్పాణ చేసింది. 13 ఏళ్ల వయసులో మెషిన్ లెర్నింగ్‌పై ఓ రీసెర్చ్ ఇంటర్న్‌షిప్‌లో పాల్గొంది. అక్కడే ఆన్‌లైన్‌లో భారీ సమాచారాన్ని విశ్లేషించడంలో పరిశోధకులు ఎదుర్కొం టున్న ఇబ్బందులను గమనిం చింది. ఈ సమస్యకు పరిష్కారంగా, 2022 జనవరిలో, తన 16వ ఏట డెల్వ్.ఏఐని ప్రారంభించింది. ఆన్‌లైన్ సమాచారం, అకడమిక్ పేపర్లు, పిడిఎఫ్‌ల నుంచి కీలక విషయాలను వేగంగా వెలికితీసి, క్రమపద్ధతి లో అందించడమే ఈ ఏఐ టూల్ ప్రత్యేకత. మయామికి చెందిన ఓ స్టార్టప్ యాక్సిలరేటర్‌లో చేరడంతో ఆమెకు పెట్టుబడిదారులతో సంబంధాలు ఏర్పడ్డాయి. దీని ద్వారా ఆన్ డెక్, విలేజ్ గ్లోబల్ వంటి సంస్థల నుంచి సుమారు 45 లక్షల డాలర్ల(దాదాపు రూ. 3.7 కోట్లు) నిధులను సమీకరించింది. జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కంప్యూటర్ సైన్స్ చదివిన ప్రాంజలి, ప్రస్తుతం ఇతర టెక్ ప్రాజెక్టులతో చురుకుగా అధ్యయనంలో పాల్గొంటుంది. □

## సుగుణాభిరాముడు !

**హనుమ మాతృభక్తి** పరాయణుడు, మనం ఆ సుగుణాన్ని అలవరచుకుంటే వృద్ధాశ్రమాలే ఉండవు. పావని ప్రభుభక్తిపరుడు. ప్రభువంటే రాజు, యజమాని, హనుమకి ప్రభువు సుగ్రీవుడు, సుగ్రీవాజ్ఞకు తిరుగులేదు. సీతజాడ కనిపెట్టమని ఆదేశించగా.. ఆంజనేయుడు సముద్రాన్ని దాటి, సీతమ్మ జాడ కనిపెట్టాడు. అటు రామకార్యాన్ని, ఇటు రాజాజ్ఞను నెరవేర్చాడు. ఆ కార్య దీక్షను, ధైర్యసాహ సాలను అలవరచు కోవాలి. ఆంజనేయ స్వామి- స్వామి భక్తి ప్రపూర్ణుడు. స్వామి అంటే ఎవరు? సాక్షాత్తు శ్రీరాముడు. తన వినయం, విదేయత, భక్తి, సేవలతో స్వామిని అలరించాడు. ఆంజనే యుడిపట్ల అంత నమ్మకం ఉన్నందునే తన అంగుళీకాన్ని ఇచ్చి పంపాడు రాముడు. అతడే కార్యసాధకుడన్న మహావిశ్వాసం రాముడిది. అడుగడుగునా ఎదురైన ఆటంకాలన్నిటినీ అధిగమించాడు. సీతా మహాసాధ్విని కలిసి, ఆనవాలును చూపాడు. ఆ తల్లిని ఓదార్చాడు. తిరిగి రాముని చేరుకుని, ధైర్యం చెప్పి, రావణ సంహారంలో ఎన్నో విధాల సహకరించాడు. సీతారాములను కలిపాడు. అంతేనా వారిని తన హృదయంలో స్థిరపరచుకున్న భక్తాగ్రేసరుడు అంజనీ పుత్రుడు. పరోపకారానికి, లోకశ్రేయస్సు కి మరో రూపం ఆంజనే యుడు. లక్ష్మణుని బతికించడానికి ఏకంగా సంజీవని పర్వతాన్నే పెకలించు కుని వచ్చాడు. దుష్టసంహారం చేసి, జగత్తుకు ఎనలేని మేలు చేకూర్చాడు. నిత్యం రామనామ స్మరణతో భూలోకాన్నే పునీతం చేశాడు. రామభక్త హనుమంతుని ఆరాధనతో ఇన్నీ సద్గుణాలు అలవడతాయి. □

## ఆలివ్ నూనెతో..



కొన్ని పదార్థాల్లో ఆలివ్ నూనెనే ఉపయోగించాలి. కానీ ఇతర నూనెల కంటే ధర ఎక్కువ కనుక కొందరు సంకోచిస్తారు. ఇంతకీ ఈ నూనె ఎందుకు మంచిదో, దీని ప్రత్యేకత ఏమిటో తెలుసుకుందాం.. విటమిన్లు, ఖనిజాలు ఉన్న పోషకాహారమిది. ఇందులో గుండెకు మేలు చేసే కొవ్వు ఉంది. అత్యంత ఆరోగ్య కొవ్వుగా దీన్ని వర్ణిస్తారు. ఈ నూనె ఉపయోగించేవారిలో రక్తపోటు అదుపులో ఉంటుంది. రక్తనాళాల పనితీరు మెరుగవుతుంది. సాధారణ నూనెకు బదులు ఆలివ్ నూనె ఉపయోగించే వారిలో గుండె జబ్బులు చాలా తక్కువని అధ్యయనాల్లో తేలింది. మధుమేహాన్ని నివారిస్తుంది. కీళ్లనొప్పులను తగ్గిస్తుంది. దీనికి చేపనూనె జతచేస్తే సత్వర ప్రయోజనం ఉంటుంది. చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. మచ్చలను, మొటిమలను పోగొడుతుంది. ముడతలు పడకుండా కాపాడుతుంది. కాళ్ల పగుళ్ల తగ్గుతాయి. ఇందులోని ఇ-విటమిన్ రక్తం గడ్డ కట్టకుండా కాపాడుతుంది. కళ్ల కింద వలయాలు ఏర్పడనివ్వదు. యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉన్నందున రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఊబకాయం రాదు. ఇది యాంగ్జయిటీ, డిప్రెషన్లను కూడా తగ్గిస్తుంది. ఆలివ్ నూనెఅల్జీమర్స్, క్యాన్సర్లకు వ్యతిరేకంగా పోరాడుతుందని చెబుతున్న శాస్త్రవేత్తలు ఈ అంశమై మరిన్ని పరిశోధనలు చేస్తున్నారు. □

## అరటిపువ్వు వడ



**కావలసిన పదార్థాలు**

అరటి పువ్వు: ఒక కప్పు, శనగ పప్పు: ఒక కప్పు, పచ్చిమిర్చి: నాలుగు, ఉల్లిగడ్డ: ఒకటి(పెద్దది), వెల్లుల్లి రెబ్బలు: నాలుగు, అల్లం: అంగుళం ముక్క, జీలకర్ర, సోంపు: ఒక టీస్పూన్ చొప్పున, కరివేపాకు: రెండు రెబ్బలు, ఉప్పు: తగినంత, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారీ విధానం :** శనగపప్పును కడిగి నాలుగు గంటలపాటు నానబెట్టాలి. అరటిపువ్వును ఒలిచి అరగంట పాటు ఉప్పునీళ్లలో నానబెట్టి చిన్నగా తరిగి పెట్టుకోవాలి. మిక్సీ జార్‌లో శనగపప్పు, పచ్చిమిర్చి, వెల్లుల్లి రెబ్బలు, అల్లం, జీలకర్ర, సోంపు, ఉప్పు వేసి కాస్త బరకగా గ్రైండ్ చేయాలి. పప్పు మిశ్రమాన్ని గిన్నెలో వేసి చిన్నగా తరిగిన ఉల్లిగడ్డ, అరటిపువ్వు, కరివేపాకు వేసి బాగా కలపాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడయ్యాక పప్పు మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని అరచేతిలో వడల్లా ఒత్తుకుని దోరగా కాల్చుకుంటే అరటిపువ్వు వడలు సిద్ధం. □

# తెర

## 2026 మెగా ద్వయం సంచలనం.. సరికొత్త చరిత్ర సృష్టించిన మెగాస్టార్ చిరంజీవి, రామ్ చరణ్



భారతీయ సినీ పరిశ్రమలో ఎన్నో లెజెం డరీ ఫ్యామిలీస్, సక్సెస్ ఫుల్ జనరేషన్స్, ఒకే ఫ్యామిలీ నుంచి స్టార్ హీరోలు వచ్చారు. అయితే 2026లో మాత్రం భారతీయ సినిమా చరిత్రలోనే అరుదైన ఘట్టం నమోదైంది. తండ్రి, కుమారుడు కలిసి ఈ సంవత్సరంలో అత్యధిక వసూళ్లు సాధించిన రెండు చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద అదరగొట్టారు. మొదట మెగాస్టార్ చిరంజీవి నటించిన ' మన శంకర వర ప్రసాద్‌గారు' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా 300 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, 2026లో అత్యధిక వసూళ్లు రాబట్టిన సౌత్ ఇండియన్ చిత్రంగా నిలిచింది. ఆ తర్వాత మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన లేటెస్ట్ బ్లాక్‌బస్టర్ 'పెద్ది'తో ఆ రికార్డును అధిగమించారు. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన 'పెద్ది', ప్రపంచ వ్యాప్తంగా 'మన శంకర వర ప్రసాద్ గారు' చిత్ర ఫైనల్ కలెక్షన్లను దాటి, 2026లో సౌత్ ఇండియా బాక్సాఫీస్ చాంపియన్‌గా అవతరించింది. ప్రస్తుతం ఈ చిత్రం 400 కోట్ల మార్క్ వైపు దూసుకుపోతోంది. ఈ ఘనత కేవలం కలెక్షన్ల పరంగా మాత్రమే కాదు, భారతీయ సినిమా చరిత్రలో ఒకే ఏడాదిలో అత్యధిక వసూళ్లు సాధించిన టాప్2 చిత్రాల స్థానాలను తండ్రి, కుమారుడు నమోదు చేయడం ఇదే తొలిసారి. ఒకే కుటుంబా నికి చెందిన రెండు జనరేషన్స్ ఒకేసారి బాక్సా ఫీసును ఏలడం అరుదైన రికార్డు. ఇంకా ప్రత్యేకత ఏమిటంటే, ఈ రెండు చిత్రాలు కూడా థియేట్రికల్ బిజినెస్ కి అత్యవసరమైన సమయంలో వచ్చాయి. ముఖ్యంగా 'పెద్ది' డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లకు భారీ ఊరటను ఇచ్చింది. చిరంజీవి, రామ్ చరణ్ కలిసి 2026ను మెగా కుటుంబానికి చారిత్రాత్మక సంవత్సరంగా మార్చారు. బాక్సాఫీస్ చరిత్రలో ఎన్నో సంవత్సరాలు గుర్తుండిపోయే అరుదైన అధ్యాయాన్ని సృష్టించారు.

## 'పెద్ది' అద్భుతమైన చిత్రం



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లేటెస్ట్ సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ 'పెద్ది'. బుచ్చి బాబు సానా దర్శకత్వం లో, మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు అందుకుని రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్లతో సంచలన విజయాన్ని సాధించింది. 2026 సౌత్ ఇండియా నంబర్ వన్ గ్రాసర్‌గా నిలిచింది అన్ని ప్రాంతాల్లో హౌస్‌ఫుల్ కలెక్షన్లతో విజయవంతంగా ప్రదర్శితమౌ తోంది. బుచ్చిబాబు చరణ్‌కి 'పెద్ది' వంటి అద్భుతమైన సినిమా ఇచ్చారు. మీ తదుపరి సినిమా కూడా చరణ్‌తోనే ఉంటుందని వింటున్నాం. సమయం వచ్చినప్పుడు అది బయటకు వస్తుంది. నేను కూడా అది జరగాలని కోరుకుంటున్నాను. అనంత శ్రీరామ్.. పెద్దిలో అన్ని రకాల పాటలు రాశారు. అయితే ఐటెమ్ సాంగ్ పై కొన్ని విమర్శలు వస్తున్నాయి. దానిపై మీ స్పందన? ఐటెమ్ సాంగ్‌ను ఐటెమ్ సాంగ్‌లాగే ఆస్వాదిం చాలి. విమర్శ గానీ, ఆరోపణగానీ నిర్దిష్టంగా ఉండాలి. ప్రత్యేకంగా ఎజెండా పెట్టుకుని మాట్లాడితే దానికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. ఆల్రెడీ ఎడిట్ చేశాం. ఈ బుధ వారం నుంచి యాడ్ అవుతాయి. మొత్తం మూడు సన్నివేశాలు జోడించాం. హీరో యిన్‌కు సంబంధించిన మూడు సీన్లు, అలాగే జగపతిబాబుకి ఒక సీన్ ఉంటుంది. మిస్ అయిన అంశాలన్నీ అందులో ఉంటా యి.95 శాతం మంది ప్రేక్షకులు సిని మాలోని కంటెంట్, కథ గొప్పతనం, రామ్ చరణ్ నటనను ప్రశంసించారు. జాన్వీ పాత్రకు సంబంధించి మరో రెండు సన్నివేశాలు ఉన్నాయి. అవి చూసిన తర్వాత ప్రేక్షకులు ఆ పాత్రకు ఇంకా ఎక్కువగా కనెక్ట్ అవుతారు. బుధవారం నుంచి ఆ సన్నివేశాలు జోడిస్తాం.

## 'ఇసకపట్నం'చిత్ర ట్రైలర్ విడుదల



భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఓటీటీ వేదిక ప్రైమ్ వీడియో తన తాజా తెలుగు ఒరిజినల్ సిరీస్ 'ఇసకపట్నం' ట్రైలర్ను హైదరాబాద్ లో ఘనంగా విడుదల చేసింది. గ్యారీ బీహెచ్ దర్శకత్వం వహించిన ఈ ఏడు ఎపిసోడ్ల క్రైమ్ థ్రిల్లర్ను ప్రశాంత్ రఘుతి రచించగా, తాజుద్దీన్ సయ్యద్ మాటలు అందించారు. తమడా మీడియా ప్రొడక్షన్స్ బ్యానర్పై రాహుల్ తమడా, సైదీప్ రెడ్డి బొర్రా నిర్మించిన ఈ సిరీస్లో ఐశ్వర్య రాజేష్, సముద్రఖని ప్రధాన పాత్రలు పోషించారు. వీరితో పాటు సునీల్, నరేష్ అగస్త్య, మెరిన్ ఫిలిప్, సుధాకర్ కోమకుల, రాజీవ్ కనకాల, మైమ్ గోపీ, రోహిణి, బెనర్జీ, జ్వాల కోటి, రవి వర్మ, రాజా చెంబోలు తదితరులు కీలక పాత్రల్లో నటించారు. జూలై 2 నుంచి ప్రైమ్ వీడియోలో తెలుగు భాషతో పాటు తమిళం, హిందీ డబ్బింగ్ వెర్షన్లు, 15 భాషల సబ్టైటిల్స్ ప్రపంచ వ్యాప్తంగా 240కి పైగా ప్రాంతాలలో ఈ సిరీస్ అందుబాటులోకి రానుంది. నేడు విడుదలైన ట్రైలర్ ఒక కల్పిత పోర్ట్ టౌన్ నేపథ్యంలో సాగే ఉత్కంఠభరిత కథను ఆవిష్కరించింది. నేరాలు, రాజకీయాలు, అధికార పోరాటాలు, వ్యక్తిగత విధేయతలు ఒకదానితో ఒకటి ఢీకొనే ఈ కథలో ఆశ, దురాశ, ప్రతీకారం ప్రధాన అంశాలు నిలుస్తాయి. ఈ సందర్భంగా దర్శకుడు గ్యారీ బీహెచ్ మాట్లాడుతూ ... ఇసాకపట్నం ఒక కల్పిత ప్రపంచంలో సాగే కథ అయినప్పటికీ, ఇందులో పాత్రలు, వారి భావోద్వేగాలు చాలా నిజాయితీగా ఉంటాయి. ఆశ, ప్రేమ, కోల్పోవడం, ప్రతీకారం వంటి అంశాలు ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతాయి. సముద్ర ఖని మాట్లాడుతూ.. ఈ కథలోని బలమైన భావోద్వేగాలు, నా పాత్రలో ఉన్న వైవిధ్యాలు నన్ను ఆకట్టుకున్నాయి. ఆశ, ప్రతీకారం, అధికారం కోసం మనుషులు ఎంత దూరమైనా వెళ్తారనే విషయాన్ని ఈ కథ బలంగా చెబుతుంది. ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ... పవర్, సంఘర్షణ తో నిండిన ప్రపంచంలో తనదైన నిర్ణయాలతో ముందుకు సాగే మహిళా భారతి కనిపిస్తుంది. సునీల్ మాట్లాడుతూ... ఇసకపట్నం ప్రపంచం చాలా వాస్తవంగా ఉంటుంది. ప్రతి పాత్రకు వారి సొంత లక్ష్యాలు, సంఘర్షణలు ఉంటాయి. నరేష్ అగస్త్య మాట్లాడుతూ ... ప్రతి ఎపిసోడ్తో కథ కొత్త మలుపులు తిరుగుతుంది. పాత్రల భావోద్వేగాలు, వారి నిర్ణయాలు కథను మరింత ఆసక్తికరంగా మారుస్తాయి. నరేష్ అగస్త్య మాట్లాడుతూ.. ప్రతి ఎపిసోడ్తో కథ కొత్త మలుపులు తిరుగుతుంది.

## 'ఐ యామ్ గేమ్' ఆగస్టు 20న రిలీజ్



దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'ఐ యామ్ గేమ్' నుంచి తాజాగా విడుదలైన పోస్టర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. కొత్త పోస్టర్‌లో దుల్కర్ సల్మాన్ అత్యంత స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలను మరింత పెంచారు. ఇప్పటికే విడుదల తేదీని ప్రకటించిన మేకర్స్, ఈ చిత్రాన్ని ఆగస్టు 20, 2026న ఓనం కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయ నున్నారు. దుల్కర్ సల్మాన్ సొంత నిర్మాణ సంస్థ వేఫరర్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్, ఆయన కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రంగా రూపొందుతోంది. నహాస్ హిదా యత్ దర్శ కత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ కలిసి నిర్మిస్తు న్నారు. దక్షి ణ భారతదేశంలోని వందకు పైగా లొకేషన్లలో చిత్రీకరించిన 'ఐ యామ్ గేమ్', ప్రస్తుతం మలయాళ సినీ పరిశ్రమ లో అత్యంత ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టు లలో ఒకటిగా నిలిచింది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, సెకండ్ లుక్ పోస్టర్లకు సోషల్ మీడియాలో అద్భుతమైన స్పందన లభించింది. దుల్కర్ సల్మాన్ కెరీర్‌లో 40వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ హైఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్‌లో ఆంటోని వర్గీస్, మిస్కిన్, కాయదు లోహర్, కతిర్, పార్థ్ తివారి, సంయుక్త విశ్వనాథన్ కీలక పాత్రల్లో నటిస్తు న్నారు. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తుండగా, యాక్షన్ సన్నివేశాలను ప్రముఖ స్టంట్ కొరియోగ్రాఫర్స్ అన్‌బరివ్ రూపొంది స్తున్నారు. బ్లాక్‌బస్టర్ 'ఆర్డీఎక్స్' తర్వాత నహాస్ హిదాయత్ దర్శకత్వం వహిస్తున్న తదుపరి చిత్రం కూడా ఇదే. మలయాళం, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానున్న 'ఐ యామ్ గేమ్', ప్రేక్షకులకు భారీ స్థాయి యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించడానికి సిద్ధమవుతోంది.

## ఒక కొత్త పాయింట్‌తో 'దీవాన' మూవీ: హార్షిత్ రెడ్డి



శుభం సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న యంగ్ టాలెంటెడ్ యాక్టర్ హర్షిత్ రెడ్డి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "దీవాన". ఈ చిత్రాన్ని అర్వ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్ పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మిస్తున్నారు. ఈ బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో హీరోయిన్ స్నేహ మణిమేగలై, దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి పరిచయం కానున్నారు. "దీవాన" సినిమా గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ నెల 19న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. .మా నాన్న స్వస్థలం మిర్యాలగూడ. నేను పుట్టి పెరిగింది, చదువు కున్నది అంతా హైదరాబాద్ లోనే. సిటీ కల్చర్, ఇక్కడి లైఫ్ స్టైల్ తెలుసు. ఫస్ట్ యూట్యూబ్, ఇన్‌స్టాలో వీడియోస్ చేస్తుండే వాడిని. ఆ వీడియోస్ చూసి వైజయంతీ సంస్థ నిర్మించిన మెయిల్ సినిమాకు సెలెక్ట్ చేశారు. అది కోవిడ్ టైమ్, ఆన్‌లైన్‌లోనే ఆడిషన్ తీసుకున్నారు. ఆ సినిమాలో బీకామ్ కంప్యూటర్స్ అంటూ నేను చెప్పే డైలాగ్ ఒకటి ఉంది. ఆ డైలాగ్ నచ్చి రాజ్ అండ్ డీకే శుభం సినిమాకు నన్ను ఎంపిక చేశారు. ఇదంతా ఒక డెస్టినీలా జరిగిపోయింది. కల్కి సినిమాలో ఆడిషన్ లేకుండానే నన్ను డైరెక్టర్ నాగ్ అశ్విన్ సెలెక్ట్ చేశారు. శుభం సినిమా కంటే ముందే "దీవాన" ఆఫర్ వచ్చింది. ఆహాలో నేను మెయిల్, తరగతి గది..ఇలాంటి మూవీస్ చేశాను. అలా నాకు వాసు, శ్రీదేవి పరిచయం. ఈ మూవీ స్క్రిప్ట్ విన్నప్పుడు వాళ్ల దగ్గరకు తీసుకెళ్లి డైరెక్టర్‌ను పరిచయం చేశాను. స్క్రిప్ట్ నచ్చి వాళ్లు ప్రొడ్యూస్ చేయడానికి ముందుకొచ్చారు. వీలైనంత బెటర్‌మెంట్స్ చేయాలనే కొంచెం టీమ్ తీసుకుని చేశాం. మేము సినిమా కంప్లీట్ చేస్తున్న దశలో అరవింద్ మా టీమ్ కు సపోర్ట్ చేయడానికి ముందు కొచ్చారు. సినిమా మొత్తం కంప్లీట్ అయ్యాక చూసి గీతా డిస్ట్రిబ్యూషన్ ద్వారా రిలీజ్ చేస్తామని చెప్పారు. "దీవాన" సినిమాకు ప్రతి షెడ్యూల్‌కు అన్నీ రీచెక్ చేసుకుంటూ డైలాగ్స్ బాగుండేలా చూసుకుంటూ షూటింగ్ చేస్తూ వచ్చాం. పక్కాగా వర్క్ షాప్స్ చేశాం. . అందుకే సెట్‌లో ఇంప్రువైజేషన్స్ చేశాం. సినిమా అంతా రియల్ లొకేషన్స్‌లో చేశాం. సీన్స్‌లో కనిపించే క్రౌడ్ అంతా షూటింగ్ చూడటానికి వచ్చిన రియల్ జనమే. 'దీవాన' సినిమాలో నా క్యారెక్టర్ పేరు మున్నా. ఆ క్యారెక్టర్‌లో ఓల్డ్ సిటీ అబ్బాయి అనే వైబ్ కనిపించాలి. మా ఆడిషన్ కు చాలా మంది పక్కా హైదరాబాదీ కుర్రాళ్లు వస్తుండేవాళ్లు. వాళ్లను అబ్జర్వ్ చేశా. నేను మలక్ పేట, కొత్త పేటలో తిరిగిన కుర్రాడినే. మా డైరెక్టర్ సికింద్రాబాద్ వాసి కావడం కూడా కలిసొచ్చింది.

## 'రిస్క్'లో 'దేవుడు వరమందిస్తే'సాంగ్ రిలీజ్



జీకే మిరాకిల్స్ బ్యానర్‌పై ఘంటాడి కృష్ణ దర్శకత్వం లో, సందీప్ అశ్వ హీరోగా తెరకెక్కిన యూత్‌ఫుల్ సస్పెన్స్ థ్రిల్లర్ రిస్క్' ప్రపంచ వ్యాప్తంగా జూన్ 26న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఇటీవల విడుదలైన ట్రైలర్, పోస్టర్స్ ప్రేక్షకు ల్లో మంచి అంచనాలు క్రియేట్ చేయడంతో పాటు ఇండస్ట్రీ వర్గాల్లో హిట్ టాక్‌ను సొంతం చేసుకుంటు న్నాయి. ఈ చిత్రంలోని మెలోడీయస్ సాంగ్ దేవుడు వరమందిస్తే" ను బ్లాక్‌బస్టర్ డైరెక్టర్ త్రినాథ్ రావు నక్కిన లాంచ్ చేశారు. ఇప్పటికే ఈ పాటతో పాటు సినిమాకు సోషల్ మీడియా లో మంచి స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో దర్శకుడు గంతాడి కృష్ణ, హీరో సందీప్ అశ్వ, నిర్మాతలు రవి సురేష్‌రెడ్డి, గుర్రం నర్సిములు, కోప్రొడ్యూసర్ గడ్డంరవి కుమార్, కోడైరెక్టర్ బన్నీ కోయల్ కార్ పాల్గొన్నారు. అలాగే 'దేవుడు వరమందిస్తే' పాటకు సంబంధించిన హుక్ స్టెప్‌తో రీల్స్ లేదా డాన్స్ వీడియోలు చేసి సోషల్ మీడియాలో DevuduVaramandisthe RISKMovie SandeepAshwaహ్యాగ్ చేస్తే బెస్ట్ వీడియోలకు చిత్ర యూనిట్ ప్రత్యేక నగదు బహుమతులు అందజేయనున్నట్లు ప్రకటించింది. ప్రేమ, స్నేహం, యూత్ ఎమోషన్స్, సస్పెన్స్ అంశాలతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకులను ఖచ్చితంగా అలరిస్తుందని చిత్ర యూనిట్ విశ్వాసం వ్యక్తం చేసింది.

# పశు సంవర్ధక పాలిటెక్నిక్ ప్రవేశ దరఖాస్తులకు 20 వరకు గడువు పొడిగింపు

గరివిడి, జూన్ 14, ప్రభాత వార్త



తిరుపతి శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని గుర్తింపు పొందిన యూనివర్సిటీ, ప్రైవేటు యాజమాన్య కళాశాలలో రెండేళ్ళ కాలవ్యవది గల పశు సంవర్ధక పాలిటెక్నిక్ డిప్లొమా కోర్స్ లో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునేందుకు ఈ నెల20 వరకు గడువు పొడిగించినట్లు తిరుపతి పశు వైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 15 వరకు ఉండే దరఖాస్తుల గడువును 20 వరకు పొడిగించి నట్లు రిజిస్ట్రార్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పదవ తరగతి మార్కుల ప్రాతిపదికన సీట్లు పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ ను పరిశీలించాలని రిజిస్ట్రార్ తన ఉత్తర్వుల్లో తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్‌లో ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం 2 సం విజయవంతమైన పాలన

విజయనగరం : జూన్ 15 ప్రభాతవార్త:



ఎన్ డి ఏ పాలన రెండు సంవత్సరాలు అనేక మార్పులు తెచ్చాయని విజయ నగరం ఎమ్మెల్యే అతిథి విజయలక్ష్మి అన్నారు. సోమవారం విజయనగరం పెరేడ్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన ఎన్డీఏ రెండు సంవత్సరాల పాలన కార్యక్రమం ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత. జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు. కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి. ఎస్పీ ఆధ్వర్యంలో గంజాయి రైతు ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేసుకున్నామని అన్నారు. కేంద్రంలో చీణూ ప్రభుత్వం 12 సంవత్సరాల ప్రగతి ప్రయాణాన్ని పూర్తి చేసిన శుభ తరుణంలో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "సిటిజెన్ ఔట్ రీచ్ & గవర్నెన్స్ రివ్యూ ప్రోగ్రామ్" (ప్రజా చైతన్య మరియు పాలన సమీక్షా ఉత్సవాలు) ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా విజయనగరం పట్టణం పోలీస్ పరేడ్ గ్రౌండ్ (పోలీస్ బ్యారెక్స్ )లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మరియు సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొన్నారు.

# ఆర్టీసీని ప్రైవేటుపరం చేయడానికి కూటమి ప్రభుత్వం కుట్ర

## వైసిపి ట్రేడ్ యూనియన్ నేత లక్ష్మణరావు విమర్శ

నెల్లిమర్ల, జూన్ 15, ప్రభాతవార్త



ఏపీలో ఆర్టీసీని ప్రైవేట్ పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నదని వైస్సార్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ధవళ లక్ష్మణరావు ఆరోపించారు. ఆయన సోమవారం నెల్లిమర్లలో విలేకరులతో మాట్లాడారు. గత జగన్ ప్రభుత్వంలో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగులను ఆదుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పేదవాడి వాహనమైన ఆర్టీసీ బస్సులను ప్రైవేట్ వ్యక్తులకు దారాదత్తం చేసేందుకు యోచిస్తునదని ఇది దుర్మార్గమని అన్నారు. ఆర్టీసీలో ఉద్యోగుల రిక్రూట్‌మెంట్ నిలిపి వేశారని విమర్శించారు. 2015-16లో 59,300 మంది ఉద్యోగులు ఉంటే, ప్రస్తుతం ఆ సంఖ్య 43,000కు తగ్గిందన్నారు. గతంలో 12,500 బస్సులు నడిస్తే, ప్రస్తుతం కేవలం 10,700 బస్సులు మాత్రమే తిరుగుతున్నాయని వివరించారు. 2027 నాటికి ఆర్టీసీ బస్సుల సంఖ్య 8,100కు పడిపోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జగన్ హయాంలో రూ. 700 కోట్లతో 1,100 బస్సుల కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తే ఇప్పుడు ఆ క్రెడిట్ అంతా తమదేనని కూటమి ప్రభుత్వం చెప్పు కోవడం సిగ్గుచేటు అన్నారు. రూ. 500 కోట్లు ఉంటే ఈవీ బస్సులను ప్రభుత్వమే నిర్వహించవచ్చని, కానీ లాభాలొచ్చే విద్యాధరపురం డిపోను ప్రైవేట్ పరంచేస్తున్నారని తెలిపారు. ఈవీ స్టేషన్ల ఏర్పాటుకు కేంద్రం రూ. 80 కోట్లు ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా రూ. 9 కోట్లు పెట్టలేక ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తోందని విమర్శించారు శ్రీశక్తి పథకం ద్వారా మహిళల ప్రయాణాలు 92% నుండి 98% కి పెరిగాయన్నారు మహిళల ఉచిత ప్రయాణాలకు సంబంధించి ప్రభుత్వం ఆర్టీసీకి ప్రతి నెలా రూ. 250 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ. 150 నుండి రూ. 160 కోట్లు మాత్రమే ఇస్తూ రూ. 100 కోట్ల బకాయిలు పెడుతోందని లక్ష్మణరావు విమర్శించారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసేందుకే ఉద్యోగుల తొలగింపు, బస్సుల తగ్గింపు చర్యలు చేపడుతోందని ఆయన ఎద్దేవా చేశారు. ఆర్టీసీ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉధృతమైన ఉద్యమం చేస్తా మనీ ఆయన హెచ్చరించారు. ఆర్టీసీ అనేది పేదవాడి జీవన చక్రం అని దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ చేయకూడదని ఆయన సూచించారు. గత ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి 50 వేల మందికి పైగా ఉన్న ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసిన పద్ధతిలోనే ప్రస్తుత ప్రభుత్వం కూడా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ప్రజల సౌకర్యార్థం 3,000 కొత్త బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. 99 ఏళ్ల లీజు ప్రతిపాదనలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని లక్ష్మణరావు డిమాండ్ చేశారు.

# పాఠశాలలకు పాఠ్యపుస్తకాల పంపిణీ

దత్తిరాజేరు జూన్ 16 ప్రభాతవార్త



మండల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫామ్ బూట్లు అందజేయడం జరుగుతుందని ఎంఈఓ 2 సుధాకర్ అన్నారు సోమవారం దత్తిరాజేరు మండల విద్యా కార్యాలయం నుండి వెహికల్ ద్వారా పంపించడం జరిగిందన్నారు మరదాళీ కే కృష్ణాపురం కే కొత్తవలస గురుకుల పాఠశాల మానాపురం హై స్కూల్‌తో పాటు అన్నివిలిమెంటరీ స్కూల్లు పాఠ్యపుస్తకాలను పాఠశాలలకు అందజేశామన్నారు మిగతా ఉన్న స్కూలకి నేడు అందజేయడం జరుగుతుందని ఎంఈఓ 2 తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులుసిబ్బంది పాల్గొన్నారు.

# రెండేళ్ల నమ్మకం- అభివృద్ధి, సంక్షేమంతో రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్..

గరుగుబిల్లి జూన్ 15 ప్రభాతవార్త



?? పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గ కేంద్రంలో సోమవారం నాడు నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" బహిరంగ సభలో ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా గాంధీనగర్‌లోని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం గాంధీనగర్ జంక్షన్ నుంచి ధూళికేశ్వరాలయం వరకు కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అక్కడి నుంచి సభా ప్రాంగణానికి చేరుకుని, పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు, కూటమి శ్రేణులను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటై విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకుందని తెలిపారు. గత ఎన్నికల్లో ప్రజాస్వామ్య పరిరక్షణ, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజలు కూటమికి ఘన విజయం అందించారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఎన్టీఆర్ భరోసా కింద అర్హులకు రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు పెన్షన్లు అందిస్తున్నామని, తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. స్త్రీ శక్తి, దీపం-2, ఆటో డ్రైవర్ల సేవలో, ఉచిత విద్యుత్, అన్నదాత సుఖీభవ వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులు విక్రయించిన ధాన్యానికి 24 గంటల్లోనే చెల్లింపులు చేస్తున్నామని, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ ప్యానెళ్లు, బీసీలకు రాయితీపై సోలార్ విద్యుత్ సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. అలాగే మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టులు, 5,757 పోలీస్ కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. అట్టడుగు వర్గాల సంక్షేమమే లక్ష్యంగా, ప్రజావాణికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని ఎమ్మెల్యే గారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. అన్ని వర్గాలకు లబ్ధి చేకూరేలా పారదర్శక పాలన, వినూత్న సంక్షేమ కార్యక్రమాలతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి కొత్త అధ్యాయాన్ని సృష్టిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు మదారపు వెంకటేష్, ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డొంకాడ రామకృష్ణ, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దత్తి లక్ష్మణరావు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదన్ రావు, రాష్ట్ర నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబు, పాల్గొన్నారు

# అన్న క్యాంటిన్ కాదు ... అయ్యో క్యాంటీన్

## పేదవాడి కంటిచూపు అన్నక్యాంటీన్ వైపు

సాలూరు జూన్ 15 ప్రభాతవార్త




సాలూరు నియోజకవర్గ ప్రజలు ఎప్పుడా అని ఎదురుచూస్తున్న ఎన్.టీ.ఆర్ అన్నక్యాంటీన్ ఇంత త్వరగా శుభం కార్డుపడే సూచనలు కనడడం లేదని సమాచారం చక్కర్లు కొడుతుంది. ఎందుకంటే అన్నక్యాంటీన్ భవననిర్మాణ పనులు పూర్తయినా ఇంతవరకు ప్రారంభోత్సవాని నోచుకోలేక పోవడంతో ఎంతో ఆశగా ఉన్న పేదల కడుపుకొట్టి నట్టెయింది. అలాగే మంత్రి సంధ్యారాణి ప్రాతినిధ్యం వహిస్తున్న కాన్సెన్సీ లో అన్నక్యాంటీన్ భవణం నిర్మించి రంగులేసి వదిలేయడం పలు విమర్శలకు తావిస్తుంది. అంతే కాకండా క్యాంటీన్ ఓపినింగ్ చేయకపోవడానికి అనేక కారణాలు ఉండోచ్చుకాని ఇవి తెలియని పేదవారు రోజు అటువైపు చూస్తూ మా ఆకలి ఎప్పుడు తీరుసస్తారని ఆశగా చూస్తున్నారు. రెండేళ్లు క్రితం అట్టహసంగా తాహిసీల్దార్ కార్యలయం ఆవరణలో సూమారు 60 లక్షల వ్యయంతో అన్న క్యాంటీన్ కు మంత్రి చేతులు మీదుగా శంకుస్థాపన చేసారు. కాంట్రాక్టర్ మొదట జట్ స్పీడ్ లో అన్నక్యాంటీన్ భవణనిర్మాణ పనులు జరిపినా మధ్యలో బిల్లులు పడక ఆగిపోయింది. తరువాత ఏదోవిధంగా క్యాంటీన్ పూర్తిచేసి భవణానికి రంగులు వేయడంతో త్వరలో ప్రారంభోత్సవం అవుతుందని అందరు అనుకున్నప్పటికి కోర్టు వివాదం కారణమని తెలుస్తుంది. ఈ విషయం తెలియని కొందరు అన్నక్యాంటీన్ ప్రారంభమైత 5 రూపాయలకు భోజనం దొరకుతుందని ఆ భవణంవైపు చూసారు. కానీ ఇప్పుడు అన్నక్యాంటీన్ కాదు అయ్యో క్యాంటీన్ అని భాదపడుతు దీనికి అసలు శుభం కార్డ్ పడుతుందా లేదా అని జనాలమధ్య డౌటు మొదలైంది.

# బాల్య వివాహాలపై ఉన్నత పాఠశాలలో అవగాహన కల్పించిన ఎస్సై అర్జున్

పాచిపెంట జూన్ 15 ప్రభాత వార్త



పాచిపెంట జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు సోమవారము సైబర్ క్రైమ్, మహిళా చట్టాలు, బాల్య వివాహాలు తదితర అంశాలు పై విద్యార్థులకు పాచిపెంట ఎస్సై ఎల్ అర్జున్ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛందంగాబాల్యవివాహాలను వ్యతిరేకించాలని తెలియజేశాము బాల్య వివాహాల వల్ల కలిగే అనారోగ్య సమస్యల అనర్థాలపై క్షుణ్ణంగా వివరించారు. అలాగే లిమాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలు పై మైనర విద్యార్థులు వాహనాలనుడ్రైవింగ్ చేయవద్దని సూచించారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు గ్రామంలో బాల్య వివాహాలపై అవగాహన కల్పించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమ సాధ్యం. . ప్రభుత్వ విప్ జగదీశ్వరి

కురుపాం, జూన్ 15 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమశీ రెండు కళ్ళుని దానితోనే ప్రభుత్వము ప్రజలకు సుపరిపాలన అందిస్తూ రెండుఏళ్లుగా అభివృద్ధి పథంలో నడుస్తుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. కురుపాం లో ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా విజయోత్సవ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు . మొదటగా కురుపాంలో గాంధీనగర్ జంక్షన్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీ గా గ్రామ చివర్లో గల పెట్రోల్ బంక్ వద్ద వరకు వెళ్లి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వము ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం దిశగా పయనిస్తుందని ఆమె అన్నారు. రెండేళ్లగా విద్య , వైద్యం ,వ్యవసాయము, మహిళా సంక్షేమము, యువత ఉపాధి అవకాశాల కల్పన వంటి అనేక రంగాలలో ప్రభుత్వము విశేష ప్రకృతిని సాధించింది అన్నారు . గ్రామీణ అభివృద్ధి ని ప్రత్యేక చెర్రీలను చేపట్ట రహదారులు, త్రాగునీరు, విద్యుత్ ఎన్నో సదుపాయాలు కల్పిస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుందని అని ఆమె అన్నారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర న్నీ ఆర్థికంగా ,అభివృద్ధి పథంలో వెనుకబడిపోయిందని ఆమె విమర్శించారు. అవినీతి అరాచక పాలన ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యంతో ప్రభుత్వం నడిచిందని ఆమె అన్నారు .మరిన్ని అభివృద్ధి పథకాలు సంక్షేమము దిశగా నడుస్తూ దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు ఎం వెంకటేశ్, ఉమ్మడి జిల్లా గ్రంధాలయ చైర్మన్ డొంకాడ రామకృష్ణ పార్టీ కార్యదర్శి దత్తి లక్ష్మణరావు ,ఏఎంసీ చైర్మన్ కడ్రక కళావతి, రాష్ట్ర చైర్మన్ పువ్వుల లావణ్య, మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, పిఏసిఎస్ చైర్మన్ డొల్లు కిషోర్ కుమార్ నియోజకవర్గ ఐదు మండలాల పార్టీ కన్వీనర్లు, వివిధ హోదాలలో గల నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# పవర్ లిఫ్టింగ్‌లో వర్షితకు స్వర్ణం ..

చీపురుపల్లి జూన్ 15 ప్రభాతవార్త



విశాఖపట్నంలో నిర్వహించిన 65వ విశాఖ జిల్లా జూనియర్స్, సీనియర్స్ (ఓపెన్) పురుషులు మహిళలు పవర్ లిఫ్టింగ్ మరియు బెంచ్ ప్రెస్ ఛాంపియన్‌షిప్ .. 2026 పోటీలలో చీపురుపల్లి కి చెందిన తలచింతల వర్షిత సౌమ్య స్వర్ణ పథకం కైవసం చేసుకుంది. చీపురుపల్లి కి చెందిన రెపెక్స్ ట్రిమ్ నుండి కోచ్ వై.వి. ప్రసాద్ సారథ్యంలో విశాఖపట్నంలో జరిగిన పోటీలలో పాల్గొన్నారు విశాఖ జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సహకారంతో శ్రీ విజయానంద వ్యాయామ మండలి పోటీలను నిర్వహించగా పలువురు క్రీడాకారులు పాల్గొన్నట్లు కోచ్ వివరించారు. జూనియర్స్ కు సంబంధించి 69 కేజీల కేటగిరిలో పవర్ లిఫ్టింగ్ ,బెంచ్ ప్రెస్, విభాగాలలో చీపురుపల్లి కి చెందిన తలచింతల వర్షిత సౌమ్య 210 కేజీల బరువును ఎత్తి స్వర్ణ పథకాన్ని కైవస చేసుకున్నారని ఆయన సోమవారం విలేకరులకు తెలిపారు. ఉత్సాహవంతులైన యువతి యువకులు ,బహిరంగ పోటీలలో పాల్గొని శారీరక దృఢత్వాన్ని మెరుగుపరుచుకోవాలని.. వారికి అవసరమైన సహకారాన్ని తమ జిమ్ ద్వారా అందజేస్తామని ఈ సందర్భంగా విజేతలైన పలువురు ప్రశంసించారు. విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమానికి తాను శిక్షణ ఇచ్చిన పలువురు క్రీడాకారులు మెడల్స్ సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

# ఎం.వి.జి.ఆర్ లో అధ్యాపక సామర్థ్య పెంపు కార్యక్రమం ప్రారంభం

విజయనగరం, జూన్ 15, ప్రభాతవార్త



ఎం.వి.జి.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల లోని సెంటర్ ఫర్ సాఫ్ట్వేర్ సిస్టమ్స్ డెవలప్మెంట్, స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్, సంస్థ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐ.ఐ.సి) గురుజాడ ఐటి సొల్యూషన్స్ సహకారంతో, 'టీచింగ్ ఇన్ ది ఏజ్ ఆఫ్ ఏ.ఐ' అనే శీర్షికతో సోమవారం నుంచి 5 రోజుల 'హైబ్రిడ్ ఫ్యాకల్టీ ఎనేబుల్మెంట్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తున్నాయి. ఈ ప్రారంభోత్సవానికి గురుజాడ ఐటి సొల్యూషన్స్ వ్యవస్థాపకురాలు, సీఈవో ఉషా రమణి వేమూరు, సహ వ్యవస్థాపకుడు కృష్ణ మోహన్ చివుకుల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమం, ఏఐని కేవలం విద్యా సమగ్రతకు ముప్పుగా పరిగణించకుండా, తరగతి గదులలోకి వేగంగా ప్రవేశిస్తున్న జెనరేటివ్ ఏఐ సమస్యను పరిష్కరించడానికి ఉద్దేశించబడిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం, వివిధ విభాగాల అధ్యాపకులకు 'నేర్చుకోవడం, సాధన చేయడం, మదింపు చేయడం' అనే మూడు ప్రధాన సూత్రాల ఆధారంగా ఏఐని సమర్థవంతంగా స్వీకరించేలా మార్గనిర్దేశం చేస్తుందన్నారు. డిజిటల్ బోధనా పద్ధతులను తెలివిగా ఎలా నిర్వహించాలి, విద్యార్థిలో ఉత్పాదక పోరాట స్ఫూర్తిని ఎలా నిలుపుకోవాలి, ఏఐ యుగంలో అధ్యాపకులు తక్కువ వనరులతో ఎక్కువ ఎలా సాధించగలరు అనే విషయాలను కూడా ఈ కార్యక్రమం వివరిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా, ఉపాధ్యాయులు విద్యార్థుల పనితీరులోని అంతరాలు సవాళ్లపై లోతైన అవగాహన పొందగలరని, తద్వారా విద్యార్థికి ఎక్కడ సహాయం అవసరమో తెలుసుకుని, వ్యూహాత్మకంగా జోక్యం చేసుకోగలరని వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కృష్ణ మోహన్ చివుకుల మాట్లాడుతూ బోధనా-అభ్యసన ప్రక్రియలో కృత్రిమ మేధస్సు (ఏ.ఐ)ని వినియోగించుకోవడం ద్వారా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధ్యాపకులకు సూచించారు. అలాగే, భావి తరాల ఇంజనీర్లను తీర్చిదిద్దే క్రమంలో ఉపాధ్యాయులు ఏ.ఐ రంగంలో అవసరమైన మార్పులను అందిపుచ్చుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం.వి.జి.ఆర్ ప్రిన్సిపాల్ డా. వై.ఎం.సి. శేఖర్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా కె.శోభా రాణి, 80 మంది అధ్యాపకులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త 25

# ప్రధమ శ్రేణి విద్యార్థికి నగదు పురస్కారం..

శృంగవరపుకోట,జూన్,ప్రభాతవార్త



మండలంలోని వెంకటరమణపేట గ్రామానికి చెందిన డి.శ్యామ్ పదో తరగతి పరీక్షలలో ప్రధమ శ్రేణి సాధించినందుకు నగదు పురస్కారం అందుకున్నాడు. ఎస్.కోట స్నేహ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా సంస్థ అధ్యక్షులు ఎఎస్.వెంకటరావు శ్యామ్ కు శాలువాతో సత్కరించి 2116 వేల రూపాయల నగదు పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమంలో పెద్దలు కనిశెట్టి ఈశ్వరరావు,మల్లా రామకృష్ణ, సుబ్బారావు,రాము, అప్పయ్యమ్మ,నూకరత్నం ఇతర సభ్యులు విద్యార్థి తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం..

## సిపిఎం తమ్మినేని ఆరోపణలు

శృంగవరపుకోట, జూన్15, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా అభివృద్ధి శూన్యమని ఎన్నికల ముందు ఎస్.కోట నియోజక వర్గానికి ఇచ్చిన హామీలు నెరవేర్చ కుండ మహానాడులు నిర్వహించి అభివృద్ధి చేశామంటూ ఊకదం పుడు ప్రసంగాలు చేశారని సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ఆరోపించారు. ఎస్.కోట సిపిఎం కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తమ్మినేని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అప్పటి నియోజకవర్గ ఎమ్మెల్యే కడుబండి నియోజకవర్గంలో భూఅక్రమాలకు పాల్పడ్డారని ఆక్రమణ భూములలో పెద్ద పెద్ద ప్యాలస్ లు నిర్మించారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెంటనే చర్యలు తీసుకుంటామని రెండేళ్లు కావస్తున్న ఆప్రస్తావనే లేదని ఇవన్నీ ఎన్నికల స్టంట్ లో భాగమేనని తెలిపారు. నియోజకవర్గంలో కూటమి నాయకుల అండతో ప్రభుత్వ భూములు,చెరువులు ఆక్రమణలకు గురవుతున్నాయని జామిలో వేలాది ఎకరాల అగ్రహారం భూములను అధికారంలోకి వచ్చిన వెంటనే సాగులో ఉన్న వారందరికీ ఆభూములపై హక్కులు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కోళ్ల నేడు మరిచారని తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి 100 పడగలగా స్థాయిని పెంచారు గాని అందులో ఎటువంటి సౌకర్యాలు కల్పించక పోవడంతో ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు.

# వేపాడ తహసిల్దార్ కార్యాలయం ముట్టడి

## సాగు భూమికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్

వేపాడ,జూన్ 15 ప్రభాతవార్త



దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ కొండగంగుపూడి పంచాయతీలోని గిరిజన రైతులంతా సోమవారం వేపాడ తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుచల్లా జగన్ ఆధ్వర్యంలో కొండగంగుపూడి లో ఉన్న అన్ని గ్రామాల నుంచి గిరిజన వెనకబడిన తరగతులకు చెందిన రైతాంగమంతా పోలీస్ స్టేషన్ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయంలోనే బైటాఇంచారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ తాత తండ్రుల నుండి సాగులో ఉన్న భూములకు పట్టాలు లేనందువలన రైతాంగానికి ప్రభుత్వం నుంచి రావలసిన ఎటువంటి సౌకర్యాలు పథకాలు అందడం లేదని భూములు సాగు చేసుకున్న వారంతా గిరిజనలేనని మరి కొంతమంది నిరుపేద వెనకబడిన తరగతుల వారు ఉన్నారని తెలిపారు . రీ సర్వేలో కూడా పట్టా ఉన్న వారికే చేస్తున్నారని 30 ఏళ్లుగా సాగులో ఉన్న భూములకు రీ సర్వే చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే పేదలకు పట్టాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. బంగారయ్యపేట, పాతూరు, సంఘంవలస సారవానిపాలెం గ్రామాల్లో ఎప్పటినుంచో గిరిజనులు సాగులో ఉన్నా భూములకు పట్టాలు ఇవ్వలేదని డిప్యూటీ తాసిల్దార్ ఎం రామకృష్ణకు తెలియజేస్తూ గిరిజనులంతా వినతి పత్రాలను అందజేశారు . ఆ మేరకు విజయనగరం కలెక్టర్ ఆఫీస్ లో ఉన్న తాసిల్దార్ జె రాములమ్మతో చర్చించిన అనంతరం డిప్యూటీ తాసిల్దార్ ఆందోళనకారులతో మాట్లాడుతూ గిరిజనులు సాగు చేసుకుంటున్న భూములకు తొందరలోనే సర్వే చేపడతామని, మూడు నెలల్లో రిపోర్టు తయారు చేసి కలెక్టర్కు నివేదిస్తామని తెలియజేయడంతో ఆందోళన కారులు సమ్మతించారు. మూడు నెలల్లో సర్వే రిపోర్ట్ లు పూర్తి కాకపోతే మూడు నెలల తర్వాత గ్రామం మొత్తంలో ఉన్న గిరిజనులందరినీ ఎమ్మార్వో కార్యాలయం వద్ద వంటావార్పు చేసుకుని ఇక్కడే ఉంటామని జగన్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకుడు చలమూరి శ్యామ్, సుకురు గంగులు, తామర్ల సుబ్బారావు, గూనపాటి అర్జున చేపల నాగరాజు పాతబోయిన శ్రీను ,జన్ని అప్పలకొండ పాతబోయిన అర్జున, గోనపాటి సంతోష్ ఈశ్వరరావు, సార లావణ్య, సారా సింహాద్రప్పడు తదితరులు పాల్గొన్నారు.

# బూర్జువలస పోలీస్ స్టేషన్ పరిశీలించిన డి.ఎస్.పి గోవిందరావు

దత్తిరాజేరు జూన్ 16 ప్రభాతవార్త



మండలంలోని ఎస్ బూర్జువలస పోలీస్ స్టేషన్. ను బొబ్బిలి డిఎస్పి గోవిందరావు సి.ఐ సన్యాసి నాయుడుతో కలిసి సోమవారం స్టేషన్ అకస్మకంగా తనిఖీ చేశారు ముందుగా స్టేషన్లో అన్ని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు అనంతరం అన్ని రూములు మరియుచుట్టూ ఉన్న పరిసర ప్రాంతాల కాళీ స్థలాలను పరిశీలించారు స్టేషన్ పరిశుభ్రంగా ఉండడంతో సంతృప్తి చెందారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల కర్తవ్యం మన ఎజెండాని సిబ్బందికి సూచించారు స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారులతో సామరస్యంగా మెలగాలన్నారు అందరితో కలిసిమెలిసి ఉండాలన్నారు గ్రామాలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు ఎటువంటి సమస్యకైనా పరిష్కారం చేయడానికి కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రయోగమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ పరికరాల ధ్వంసం చేసిన గజరాజులు

మక్కువ జూన్ 15 ప్రభాత వార్త:



మండలంలో సిబిల్లి పెద్దవలస పంచాయతీ కొత్త కాముడు వలస సమీపంలో గిరడ పోలినాయుడు అనే రైతు నాలుగు ఎకరాల ఆయిల్ పామ్ తోటలో అమర్చుకున్న మైక్రో ఇరిగేషన్ పరికరాలను గజరాజులు పూర్తిగా ధ్వంసం చేశాయి. సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లందని రైతు తెలిపారు. గజరాజులను దారి మళ్లించి ఎటువంటి ప్రాణ ఆస్తి నష్టం లేకుండా చూడాలని ఫారెస్ట్ అధికారులకు ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

16-06pg10.qxd:16-06pg10.qxd 1/1/02 6:55 AM Page 1



# సూపర్ ఓవర్లో భారత్-ఏ బోల్తా

## ముక్కోణపు టి20 సిరీస్‌లో మరో ఓటమి * ఆఫ్ఘాన్‌పై గెలిస్తేనే ఫైనల్



**దంబుల్లా, జూన్ 15:** ముక్కోణపు సిరీస్‌లో భాగంగా దంబుల్లాలో భారత్, శ్రీలంక ఏ జట్ల మధ్య జరిగిన ఉత్కంఠ పోరు టైగా ముగిసింది. సూపర్ ఓవర్‌లో శ్రీలంక ఆరు పరుగులతో విజయం సాధించింది. సూపర్ ఓవర్‌లో మొదట శ్రీలంక-ఏ 16 రన్స్ చేయగా.. భారత్-ఏ పది పరుగులకు పరిమితమైంది. మొదటి మూడు బంతుల్లో సూర్యాంశ్ షెడ్గే మూడు పరుగులే చేయగలిగాడు. నాలుగు బంతికి వైభవ్ రెండు రన్స్, అయిదో బంతికి ఫోర్ సాధించాడు. చివరి బంతికి సింగిల్ తీయడంతో భారత్‌కు ఓటమి ఎదురైంది. మూడు మ్యాచ్‌ల్లో భారత్-ఏ ఏకైక విజయంతో రెండో స్థానంలో ఉంది. అఫ్గనిస్థాన్-ఏతో చివరి మ్యాచ్‌లో నెగ్గితేనే ఫైనల్ చేరుతుంది.

**చివరి ఓవర్ ఉత్కంఠ:** శ్రీలంక విజయం సాధించాలంటే 5 పరుగులు కావాలి. చేతిలో మూడు వికెట్లు ఉన్నాయి. చివరి ఓవర్ వేసిన అర్షద్ ఖాన్ తొలి బంతిని డాట్‌గా వేశాడు. రెండోబంతికి సమరవిక్రమ(113 బంతుల్లో 93)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. తర్వాతి మూడు బంతుల్లో మూడు సింగిల్స్ వచ్చాయి. చివరి బంతికి రెండు పరుగులు చేస్తే శ్రీలంకకు విజయం ఖాయం. ఈ బంతికి డిరెక్ట్ రనౌట్‌లో ఒక పరుగు వచ్చింది. రెండో పరుగు చేసే ప్రయత్నంలో గుణశేఖర్ రనౌటయ్యాడు. దీంతో స్కోర్లు సమం కావడంతో మ్యాచ్ సూపర్ ఓవర్‌కు దారి తీసింది.

**సూర్యాంశ్ షెడ్గే మెరుపులు:** మొదట బ్యాటింగ్ చేసిన భారత్ ఆరంభంలో తడబడింది. ఓపెనర్లు వైభవ్(21), ప్రభ్‌సిమ్రాన్(11)మరోసారి నిరాశపరిచారు. వైభవ్ 3 ఫోర్లు, ఓ సిక్స్‌తో టచ్‌లో వచ్చినట్లు కనిపించినా.. కంటిన్యూ చేయలేకపోయాడు. రుతురాజ్ గైక్వాడ్(37), కెప్టెన్ తిలక్‌వర్మ(23), ఆయుష్ బదోని(15) ఎక్కువ సేపు క్రీజ్‌లో నిలవకపోవడంతో భారత్-ఏ 125 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో సూర్యాంశ్ షెడ్గే(66 బంతుల్లో 72; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు), లోయర్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ విప్రజ్ నిగమ్(49 బంతుల్లో 51; 6 ఫోర్లు)తో కలిసి మెరుపులు మెరిపించాడు. టాపార్డర్, మిడిల్ఆర్డర్ విఫలమైన చోట లోయర్ ఆర్డర్‌లో సూర్యాంశ్, విప్రజ్ నిగమ్‌లు బాధ్యతాయుతంగా ఆడారు. 8వ వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యాన్ని అందించి భారత్-ఏ స్కోరు 250దాటించారు. చివరి బ్యాట్స్‌మెన్‌గా షెడ్గే అవుటవడంతో భారత్ 49.2 ఓవర్లలో 265 పరుగులకు ఆలౌటైంది.

**స్కోర్లు సమం:** 266 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ దిగిన శ్రీలంక-ఏకు ఆదిలో ఆరంభం లభించింది. తొలి వికెట్‌కు డికెవెల్లా(37), అవిష్క(22) 56 పరుగులు అందించారు. ఈ దశలో భారత్ బౌలర్లు సింధూ, నిగమ్, బదోనీ వికెట్లు తీయగా.. మరోఎండ్‌లో నదిర సమరవిక్రమ(113 బంతుల్లో 93) ధాటిగా ఆడాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా వనుజా సహన్‌తో ఆరో వికెట్‌కు 51 రన్స్ విలువైన భాగస్వామ్యంతో కలిసి ఏడో వికెట్‌కు 35 రన్స్, చమిక గుణశేఖరతో కలిసి ఎనిమిదో వికెట్‌కు 33 రన్స్ జోడించి శ్రీలంకను విజయానికి చేరువ చేశాడు. చివర్లో సమరవిక్రమ అవుటవడంతో మ్యాచ్ టర్న్ తీసుకుంది. నిర్ణీత50 ఓవర్లలో 9 వికెట్లకు 265 పరుగులు చేయడంతో స్కోర్లు సమం అయ్యాయి.

### భారత్-ఏకు పది రన్స్ పెనాల్టీ

ఈ మ్యాచ్‌లో శ్రీలంక-ఏ ఒక్క బంతి ఆడకుండానే స్కోర్ బోర్డుపై పది పరుగులు చూసి అంతా ఆశ్చర్యపోయారు. కారణం తెలిసి షాక్ అయ్యారు. పిచ్ మధ్యలో బ్యాట్స్‌మెన్ పరిగెత్తినందుకు గాను భారత్-ఏకు పది పెనాల్టీ పరుగులు పడ్డాయి. దీంతో శ్రీలంక ఇన్నింగ్స్ స్కోరుబోర్డు 10/0తో ప్రారంభమైంది. భారత్-ఏ జట్టు బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. 35వ ఓవర్లో విప్రజ్ సింగిల్ తీసే క్రమంలో పొరపాటున పిచ్ మధ్యలో నుంచి పరిగెత్తాడు. దీంతో అంపైర్ అతనికి తొలి వార్నింగ్ ఇచ్చాడు. 37వ ఓవర్లోనూ విప్రజ్ మరోసారి పొరపాటున పిచ్ మధ్యలో నుంచే పరుగు తీశాడు. దీంతో రెండుసార్లు నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను అంపైర్... 5 పరుగుల చొప్పున మొత్తం పది రన్స్ పెనాల్టీ విధించాడు.






# ప్రపంచకప్‌లో గోల్స్ వర్షం : గ్రాండ్‌గా జర్మనీ, స్వీడన్ ఎంట్రీ

## నెదర్లాండ్స్‌ను నిలువరించిన జపాన్ * ఈక్వెడార్‌పై చివరి నిమిషం గోల్‌తో ఐవరీకోస్ట్ గెలుపు

**హ్యూస్టన్:** అమెరికా, కెనడా, మెక్సికో సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ప్రపంచకప్ సాకర్ టోర్నీలో మాజీ ఛాంపియన్ జర్మనీ, హాట్ ఫేవరెట్ స్వీడన్ బోణీ కొట్టగా... ఐవరీ కోస్ట్ ఏకైక గోల్‌తో ఈక్వెడార్‌ను ఓడించింది. ఇక మరో అగ్రశ్రేణి టీమ్ నెదర్లాండ్స్‌ను జపాన్ నిలువరించింది. డ్రాతో ముగించింది.

హూస్టన్‌లో జరిగిన గ్రూప్-ఈ తొలి మ్యాచ్‌లో మాజీ ఛాంపియన్ జర్మనీ గోల్స్ వర్షం కురిపించింది. తొలిసారి ప్రపంచకప్ ఆడుతున్న కురసావ్ జట్టును 7-1తేడాతో చిత్తు చేసింది. జర్మనీ స్టార్ ఫార్వర్డ్ కై హవర్ట్జ్ రెండు గోల్స్ సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. చిన్న దేశం కురసావ్ సైతం ఫుట్‌బాల్ అభిమానుల హృదయాలను గెలుచుకుంది.

### 21వ నిమిషంలో మ్యాజిక్

మ్యాచ్ ప్రారంభమైన నిమిషం నుంచే జర్మనీ దూకుడుగా ఆడింది. ఫార్వర్డ్‌లు కురసావ్ గోల్ పోస్ట్‌పై పదేపదే దాడులు చేశారు. 6వ నిమిషంలో జర్మనీ మిడ్‌ఫీల్డర్ ఫెలిక్స్ పెనాల్టీ బాక్స్ వెలుపల నుంచి కొట్టిన లోషాట్... నేరుగా నెట్‌లోకి దూసుకెళ్లింది. దీంతో జర్మనీ మొదటి గోల్ సాధించింది.జర్మనీ ఆధిక్యానికి 21వ నిమిషంలో కురసావ్ తెరదించింది. ఆ జట్టు తరఫున లివానో కొమెనెసియా అద్భుతమైన గోల్ సాధించాడు. జర్మనీ డిఫెండర్లను తప్పిస్తూ ఎడమకాలితో కొట్టిన క్లాసిక్ షాట్ గోల్‌గా మారింది. ఈగోల్‌తో స్కోరు 1-1తో సమమైంది. ప్రపంచకప్‌లో కురసావ్‌కు మొట్టమొదటి గోల్.

### ఆ తర్వాతంతా జర్మనీదే

కురసావ్ కొట్టిన గోల్ జర్మనీకి హెచ్చరికలా పనిచేసింది. జర్మనీ మరింత దూకుడు పెంచు తూ వరుసగా ఆరు గోల్స్ సాధించింది. నభాని యల్ అందించిన కార్నర్ కిక్‌ను జర్మనీ డిఫెండర్ నికో స్కోట్లబెర్గ్ బుల్లెట్‌లాంటి హెడర్ ద్వారా గోల్‌గా మలిచాడు. దీంతో జర్మనీ2-1 ఆధిక్యాన్ని సాధించింది.తొలి అర్ధభాగం ముగిసే సమయానికి 3-1తో ఆధిక్యంలో నిలిచింది. రెండో అర్ధ భాగంలో మరో నాలుగు గోల్స్ నమోదుచేసింది. జమాల్ ముసియాల 47వ, నాథానియల్ 68వ, డెనిజ్ ఉండవ్ 78వ, కై హవర్ట్జ్ 88వ నిమిషంలో గోల్స్ అందించారు.

### గ్రాండ్‌గా ఆరంభించిన స్వీడన్

గ్రూప్-ఎఫ్‌లో ట్యునీషియాపై 5-1 గోల్స్ తేడాతో స్వీడన్ ఘన విజయం సాధించింది. 22 ఏళ్ల యాసిన్ అయారీ రెండు గోల్స్‌తో స్వీడన్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆట ప్రారంభమైన ఏడు నిమిషాలకే యాసిన్ అయారీ స్వీడన్‌కు గోల్స్ ఖాతా తెరిచాడు. ఆ తర్వాత అలెక్సాండర్ ఐసాక్ (30వ) గోల్‌తో స్వీడన్ 2-0 లీడ్ సాధించింది. అయితే, ట్యునీషియా ఆటగాడు ఒమర్ రెకిక్ 43వ నిమిషంలో గోల్‌తో స్వీడన్ ఆధిక్యం 2-1కి తగ్గింది. కానీ, పదేపదే ట్యునీషియా గోల్ పోస్టుపై ఎటాక్ చేసిన స్వీడన్ ఫలితాన్ని సాధించింది. విక్టోర్ (59వ), మాట్టియస్ (84వ) గోల్స్‌తో స్వీడన్ విజయం ఖరారు అయింది. ఆట మరికాసేపట్లో ముగుస్తుందనగా యాసిన్ అయారీ మరో గోల్ సాధించి స్వీడన్‌కు తిరుగులేని 5-1 ఆధిక్యం అందించాడు. యాసిన్ పుట్టింది స్వీడన్‌లోనే అయినా మూలాలు ట్యునీషియావి. దీంతో గోల్స్ కొట్టిన రెండు సార్లు కూడా యాసిన్ సంబరాలకు దూరంగా ఉన్నాడు.

### చివరి నిమిషం గోల్‌తో ఐవరీ కోస్ట్

మరోవైపు గ్రూప్ ఈలో ఈక్వెడార్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐవరీ కోస్ట్ విజయం సాధించింది. 90వ నిమిషం వరకు ఇరుజట్లు గోల్స్ చేయడంలో విఫలమయ్యాయి. అయితే చివరి నిమిషంలో అమాద్ డియల్లో సాధించిన గోల్‌తో ఐవరీ కోస్ట్ ఈక్వెడార్‌పై 1-0 తేడాతో గట్టెక్కింది. గత 12 ఏళ్లలో ఫిఫా ప్రపంచ కప్‌లో ఐవరీ కోస్ట్‌కు ఇదే మొదటి విజయం.

### నెదర్లాండ్స్ ఆశలకు జపాన్ బ్రేక్

డాలస్ వేదికగా జరిగిన నెదర్లాండ్స్, జపాన్ గ్రూప్-ఎఫ్ మ్యాచ్ ఆద్యంతం ఉత్కంఠ రేపింది. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌చివరకు 2-2తో డ్రాగా ముగిసింది. ఈమ్యాచ్‌లో నెదర్లాండ్స్ కాస్త ఆధిపత్యం కనబరిచినా... చివర్లో కోకి ఒగావా గోల్‌తో జపాన్ ఊపిరిపీల్చుకుంది. నెదర్లాండ్స్ గెలుపు ఆశలపై నీళ్లు చల్లింది.

తొలి అర్ధభాగం గోల్ లెస్‌గా ముగిసింది. రెండో భాగంలోనే ఇరుజట్లు కలిసి ఏకంగా నాలుగు గోల్స్ నమోదుచేశాయి. తొలి 14 నిమిషాల్లోనే మూడు గోల్స్ వచ్చాయి. తొలుత నెదర్లాండ్స్ ఆటగాడు వాన్ వాన్ డైక్ 50వ నిమిషంలో తొలి గోల్ అందించాడు. 57వ నిమిషంలో జపాన్ ప్లేయర్ నకముర కూడా గోల్ సాధించి స్కోర్లను 1-1తో సమం చేశాడు. మరో ఏడు నిమిషాల్లోనే సమ్మర్‌విల్లే గోల్ చేయడంతో నెదర్లాండ్స్ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. కోకి ఒగావా హెడర్‌తో అద్భుత గోల్ అందించాడు. దీంతో 2-2తో డ్రా అవడంతో జపాన్ సంబరాలతో హోరెత్తించింది.

# 21 నుంచి తెలంగాణ టి20 క్రికెట్ లీగ్




**హైదరాబాద్, జూన్ 14(వార్త క్రీడా ప్రతినిధి)**

హెచ్‌సీఏ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న టీజీ20 లీగ్ ప్రారంభానికి రంగం సిద్ధమైంది. జూన్ 21 నుంచి మొదలుకానున్న ఈటోర్నీ షెడ్యూల్‌ను విడుదల చేశారు. లీగ్‌లో 8 జట్లు పోటీపడుతుండగా.. ప్రతి జట్టు మిగతా అన్ని టీమ్‌లతో ఒక్కో మ్యాచ్ ఆడతుంది. తొలి మ్యాచ్‌లో పాలమూరు స్ట్రైకర్స్, అన్విత ఖమ్మం ఏసెస్ తలపడనున్నాయి. ఆ తర్వాత ప్రతి రోజు రెండు మ్యాచ్‌లు నిర్వహిస్తారు. జులై 7న లీగ్ దశ ముగుస్తుంది. పాయింట్ల పట్టికలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు ప్లే ఆఫ్‌కు చేరుకుంటాయి. జులై9న ఎలిమినేటర్, క్వాలిఫయర్-1 మ్యాచ్‌లు.. జులై10న క్వాలిఫయర్-2 మ్యాచ్‌లు జరుగుతాయి. 12న ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తారు. మ్యాచ్‌లన్నీ ఉప్పల్ స్టేడియంలో జరుగుతాయని నిర్వాహకులు ప్రకటించారు.

**టీజీ20 లీగ్ జట్లు:** పాలమూరు స్ట్రైకర్, అన్విత ఖమ్మం ఏసెస్, రంగారెడ్డి రైజర్స్, నల్గొండ నైట్స్, వరంగల్ వారియర్స్, మెదక్ ఫాల్కన్స్, హైదరాబాద్ ఈ ఛాంపియన్స్, కరీంనగర్ డైమండ్స్

# నితిన్, లికిత జోడీకి మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్

**పుణే:** ఆల్ ఇండియా సీనియర్ ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నీలో హైదరాబాద్ ప్లేయర్లు సత్తా చాటారు. సుచిత్రా బ్యాడ్మింటన్ అకాడమీకి చెందిన నితిన్ కుమార్, లికితా శ్రీవాస్తవ జోడీ మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణ సాధించింది. టోర్నీలో పాల్గొన్న టాప్ జోడీ షట్లర్లను ఓడించి టైటిల్ కైవసం చేసుకుంది. కాగా నితిన్, లికితా జోడికి ఇది వరుసగా రెండో మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్. ఇటీవలే మరో జాతీయ టోర్నీలోనూ ఈ జోడీ టైటిల్ నెగ్గారు. మహిళల డబుల్స్ విభాగంలో శ్రేయ బాలా జీతో కలిసి లికితా శ్రీవాస్తవ రన్నరప్‌గా నిలిచింది. ఓవరాల్‌గా హైదరాబాద్‌లోని సుచిత్రా బ్యాడ్మింటన్ అకాడమీ ఆటగాళ్లను ప్రోత్సహిస్తూ జాతీయ స్థాయిలో పతకాలు కొల్లగొట్టేలా చేయడంలో విజయవంతమయ్యింది.







# అమెరికా- ఇరాన్ శాంతి ఒప్పందం

## సెన్సెక్స్ 736, నిఫ్టీ 231 పాయింట్లు వృద్ధి

# దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్

**ముంబై, జూన్ 15:** అమెరికా, ఇరాన్‌లు శాంతి ఒప్పందాన్ని ప్రకటించడంతో, భౌగోళిక రాజకీయ ఆందోళనలు తగ్గి, ప్రపంచ మార్కెట్లలో రిస్క్ అపెటైట్ పెరగడంతో ఇన్వెస్టర్ సెంటిమెంట్ మెరుగుపడింది. దీంతో భారత ఈక్విటీ బెంచ్ మార్క్ సూచీలు సోమవారం భారీగా లాభాలతో ముగిశాయి. బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 736.38 పాయింట్లు (0.97 శాతం) పెరిగి 76,264.33 వద్ద ముగియగా, నిఫ్టీ 231 పాయింట్లు (0.98 శాతం) లాభపడి 23,853.90 వద్ద స్థిర పడింది. నిఫ్టీ టెక్నికల్ అవుట్‌లుక్‌పై వ్యాఖ్యానిస్తూ, 24,000 మార్క్ ఒక ముఖ్యమైన తక్షణ నిరోధక ప్రాంతంగా మిగిలి ఉందని నిపుణులు తెలిపారు. "దిగువ వైపున, 23,800 జోన్ తక్షణ మద్దతు ప్రాంతంగా ఉంది. ప్రస్తుత సానుకూల నిర్మాణాన్ని కొనసాగించడానికి ఈ శ్రేణికి పైన నిలబడటం కీలకం," అని ఒక విశ్లేషకుడు పేర్కొన్నారు. నిఫ్టీలోని భాగమైన ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూ రెన్స్, సెషన్ సమయంలో పెట్టుబడిదారుల నుండి బలమైన ఆసక్తిని పొంది, అగ్రగామిగా నిలిచాయి. ఈ ర్యాలీ విస్తృత మార్కెట్లలో కూడా కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 1.29 శాతం పురోగమించగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 1.11 శాతం పెరిగింది. రంగాల వారీగా చూస్తే, రియల్ ఎస్టేట్ స్టాక్స్ లాభాలకు నాయకత్వం వహించాయి. నిఫ్టీ రియల్టీ సూచీ రోజులో 4 శాతానికి పైగా పెరిగింది. పెట్టుబడిదారులు దేశీయ వినియోగ ఆధారిత రంగాలలో తమ పెట్టుబడులను పెంచడంతో, నిఫ్టీ కన్స్యూమర్ డ్యూరబుల్స్, నిఫ్టీ ఆటో సూచీలు కూడా విస్తృత మార్కెట్ కంటే మెరుగైన పనితీరును కనబరిచాయి. అయితే, ఫార్మాస్యూటికల్ స్టాక్స్ విస్తృత మార్కెట్ ర్యాలీలో వెనుకబడ్డాయి, సెషన్ సమయంలో నిఫ్టీ ఫార్మా సూచీ అత్యంత బలహీనమైన రంగాల సూచీగా నిలిచింది.

పశ్చిమ ఆసియాలో నాలుగు నెలలుగా కొనసాగుతున్న సంఘర్షణను ముగించే లక్ష్యంతో అమెరికా, ఇరాన్‌లు శాంతి ఒప్పందానికి అంగీకరించాయన్న వార్తలను మార్కెట్ వర్గాలు స్వాగతించాయి. నివేదికల ప్రకారం, రెండు దేశాలు అన్నిరంగాలలో సైనిక కార్యకలాపాలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. దీనితో ఈ ప్రాంతంలో స్థిరత్వం మెరుగుపడుతుందనే ఆశలు చిగురించడంతో పాటు, ప్రపంచ ఇంధన సరఫరాకు అంతరాయం కలుగుతుందనే ఆందోళనలు తగ్గాయి. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గడంతో అన్ని రంగాలలోనూ విస్తృతంగా కొనుగోళ్లు జరిగాయి. ఫలితంగా, ప్రధాన, ఇతర మార్కెట్ సూచీలు లాభాలతో ముగిశాయి. వాషింగ్టన్, టెహ్రాన్‌ల మధ్య శాంతి ఒప్పందం ప్రకటన పశ్చిమ ఆసియాలోని సంఘర్షణకు సంబంధించిన ఆందోళనలను తగ్గించడంలో సహాయపడిందని, పెట్టుబడిదారులు రిస్క్ ఆస్తుల వైపు మళ్లడానికి ఇది ప్రోత్సహించిందని విశ్లేషకులు తెలిపారు.

గత నాలుగు నెలలుగా కొనసాగుతున్న అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు సద్దుమణిగే సూచనలు కనిపిస్తుండటంతో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు ఒక్కసారిగా తగ్గుముఖం పట్టాయి. ఈ పరిణామం ముడి చమురు ధరలలో మరింత స్థిరత్వంపై అంచనాలను కూడా పెంచింది. దీనిని సాధారణంగా భారత ఆర్థిక వ్యవస్థకు, కార్పొరేట్ ఆదాయాలకు సానుకూలంగా పరిగణిస్తారు.

ఇంధన దిగుమతులపై అధికంగా ఆధారపడే భారత్ వంటి దేశాలకు ఈ పరిణామం పెద్ద ఊరటనిచ్చే అంశం. చమురు ధరలు తగ్గుదల వల్ల ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చి, తద్వారా దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



# డాలర్‌పై బలపడిన రూపాయి

**ముంబై, జూన్ 15:** అంతర్జాతీయంగా చోటు చేసుకున్న కీలక పరిణామాలతో నేడు ఫారెక్స్ మార్కెట్లో అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ భారీగా బలపడింది. అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందన్న వార్తల నేపథ్యంలో ముడి చమురు ధరలు పతనం కావడంతో రూపాయి ఏకంగా 58 పైసలు లాభపడింది. ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్లో 94.70 వద్ద ట్రేడింగ్ ప్రారంభించిన రూపాయి, ఆ తర్వాత మరింత పుంజుకుని 94.60వద్ద స్థిరపడింది. గత సెషన్‌లో రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 95.18 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే.అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధానికి ముగింపు పలుకుతూ శాంతి ఒప్పందం కుదిరిందని, దీనిలో భాగంగా వ్యూహాత్మక హార్మూజ్ జలసంధిని తిరిగి తెరుస్తారని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం సానుకూల పరిణామాలకు ప్రధాన కారణమైంది.

### పతనమైన ముడిచమురు ధరలు

గ్లోబల్ మార్కెట్‌లో ముడి చమురు ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. గ్లోబల్ ఆయిల్ బెంచ్‌మార్క్ బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర దాదాపు 5శాతం పడిపోయి 83డాలర్లకు చేరగా, యుఎస్ డబ్ల్యుటిఐ కూడా 5శాతానికి పైగా తగ్గి 80 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. ముడి చమురు ధరలు తగ్గడం భారత్‌కు పెద్ద ఊరటనిచ్చే అంశమని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద చమురు దిగుమతిదారులలో ఒకటైన భారతదేశానికి, ధరలు తగ్గడం వల్ల దిగుమతి బిల్లు గణనీయంగా తగ్గుతుంది. ఇది దేశ కరెంట్ అకౌంట్ లోటు (సిఎడి)పై ఒత్తిడిని తగ్గించి, ఆర్థిక వ్యవస్థకు మేలు చేస్తుంది.



# ద్రవ్యోల్బణం 5.6శాతం ఉండే ఛాన్స్

**న్యూఢిల్లీ, జూన్ 15:** 2027 ఆర్థిక సంవత్సరంలో భారతదేశపు ప్రధాన ద్రవ్యోల్బణం సగటున 5.6 శాతంగా ఉండే అవకాశం ఉందని, 50 బేసిస్ పాయింట్ల కంటే ఎక్కువ వడ్డీ రేట్ల పెంపును ఆశించలేమని సోమవారం ఒక నివేదిక తెలిపింది. ఇంధన, ఎల్ నినో షాక్‌లు ఆహార, ఇంధన ధరలను పెంచుతున్నందున, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 2026 మూడవ, నాల్గవ త్రైమాసికాలలో రెండుసార్లు వడ్డీ రేట్లను పెంచి, రెపో రేటును 5.75శాతానికి తీసుకువెళ్లే ఒక స్వల్ప వడ్డీ రేట్ల పెంపు ప్రక్రియను మాత్రమే చేపట్టవచ్చుని హెచ్‌ఎస్‌బిసి గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ రీసెర్చ్ నివేదిక పేర్కొంది. "ప్రస్తుతానికి మేము 50 బేసిస్ పాయింట్ల కంటే ఎక్కువ వడ్డీ రేట్ల పెంపును అంచనా వేయడం లేదు, ఎందుకంటే ద్రవ్యోల్బణంలో కొంత పెరుగుదలను ఆర్‌బిఐ తాత్కాలికమైనదిగా పరిగణిస్తుందని నమ్ముతున్నాము" అని ఆ నివేదిక తెలిపింది.



# భారత్ ఇన్నోవేట్స్‌లో 30కు పైగా ఒప్పందాలు


**న్యూఢిల్లీ, జూన్ 15:** ఫ్రాన్స్‌లోని నైస్‌లో నిర్వహిస్తున్న 'భారత్ ఇన్నోవేట్స్'లో ఉమ్మడి పరిశోధన, విద్యార్థుల మార్పిడి కోసం అంతర్జాతీయ మార్గాలను బలోపేతం చేయడానికి 30కి పైగా అవగాహన ఒప్పందాలు, ఉమ్మడి ప్రకటనలపై సంతకాలు జరిగాయి. దీంతో భారత్ ఇన్నోవేట్స్ 2026 ప్రారంభ రోజు ఆవిష్కరణ ఒప్పందాలు, డీప్‌టెక్ భాగస్వామ్యాలు, వ్యూహాత్మక చర్చలతో నిండిపోయిందని సోమవారం కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. భారతీయ, ప్రపంచ ఆవిష్కరణ పర్యావరణ వ్యవస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఆవిష్కరణ కేంద్రీకృత అవగాహన ఒప్పందాలు, ఉమ్మడి ప్రకటనలు కుదిరాయి. వీటిలో ఆవిష్కరణ, వ్యవస్థాపకత, పరిశోధన సహకారం, స్టార్టప్ మద్దతును ప్రోత్సహించడానికి భారతీయ ఉన్నత విద్యా సంస్థలు లేదా ఇంక్యుబేటర్లు, ఫ్రెంచ్ లేదా గ్లోబల్ ఇంక్యుబేటర్ల మధ్య 12 ఒప్పందాలు జరిగాయి. భారతీయ ఆవిష్కర్తలకు సాంకేతిక అభివృద్ధి, వాణిజ్యీకరణ, మార్కెట్ ప్రాప్యతను సులభతరం చేయడానికి ప్రముఖ గ్లోబల్ కార్పొరేషన్లతో 16 ఒప్పందాలు ఉన్నాయి.ఇంకా, విద్యార్థుల మార్పిడి, ఉమ్మడి పరిశోధన, ఆవిష్కరణలకు మద్దతు, విద్యా సహకారం, ప్రతిభ అభివృద్ధిలో సహకారాన్ని పెంపొందించడానికి 13 ఫ్రెంచ్ విశ్వవిద్యాలయాలు, 11 ఐఐటీలు, ఐఐఎస్‌సిలతో భాగస్వామ్య ఒప్పందాలపై సంతకాలు చేశాయి. అటల్ ఇన్నోవేషన్ మిషన్, నీతి ఆయోగ్, ఇండియా-ఫ్రాన్స్ ఎటిఎల్ బ్రిడ్జ్, ఫ్రాన్స్‌లో మొట్టమొదటి స్కూల్ ఇన్నోవేషన్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా రెండు దేశాల యువ ఆవిష్కర్తల మధ్య సహకారాన్ని సులభతరం చేయడం ద్వారా భారతదేశపు అటల్ టింకరింగ్ ల్యాబ్ ఫ్రేమ్‌వర్క్‌ను ఫ్రాన్స్‌కు విస్తరిస్తుంది.

## బెస్ట్ బ్యూటిఫుల్ ఎయిర్‌పోర్టులుగా

# నవీ ముంబై, గువాహతి విమానాశ్రయాలు

**ముంబై, జూన్ 15:** ప్రతిష్టాత్మకమైన ప్రిక్స్ వెర్సైల్స్ ఆర్కిటెక్చర్, డిజైన్ అవార్డుల ద్వారా తమకు చెందిన రెండు విమానాశ్రయ ప్రాజెక్టులు నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం, గువాహటిలోని లోకప్రియ గోపీనాథ్ బోర్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయం కొత్త టెర్మినల్ 2 ప్రపంచంలోని 'అత్యంత అందమైన విమానాశ్రయాలు 2026' జాబితాలో చోటు దక్కించుకున్నాయి. ఈ గుర్తింపుతో, వాస్తుశిల్ప నైపుణ్యం, సుస్థిరత, ప్రయాణీకుల కేంద్రీకృత డిజైన్‌కు గాను ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన ఏడు విమానయాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ఈ రెండు భారతీయ విమానాశ్రయాలు స్థానం సంపాదించాయి.పారిస్‌లోని యునెస్కో ప్రధాన కార్యాలయంలో ఏటా ప్రదానం చేసే ప్రిక్స్ వెర్సైల్స్ అవార్డులు, నూతనత్వం, సాంస్కృతిక గుర్తింపు, పర్యావరణ బాధ్యతలను మిళితం చేసే సమకాలీన వాస్తుశిల్ప విజయాలను ప్రశంసిస్తాయి. నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ 1, దాని విశిష్టమైన తామర పువ్వు ప్రేరేపిత వాస్తుశిల్పం, భవిష్యత్ డిజైన్‌కు గాను గుర్తింపు పొందింది. ఈ టెర్మినల్, సాంకేతికత, కళ, కార్యాచరణలను సమన్వయం చేసి, ప్రపంచ స్థాయి ప్రయాణ అనుభవాన్ని అందిస్తూనే, ఆధునిక ప్రపంచ ఆర్థిక శక్తిగా ఎదగాలనే భారతదేశ ఆకాంక్షలను ప్రతిబింబిస్తుంది. ఇదిలా ఉండగా, గువాహటిలోని లోకప్రియ గోపీనాథ్ బోర్డోలోయ్ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ 2, ఆ ప్రాంతపు పర్యావరణ, సాంస్కృతిక వారసత్వం నుండి ప్రేరణ పొందిన తన డిజైన్‌కు ప్రశంసలు అందుకుంది.ఈశాన్య భారతదేశానికి ఒక కీలక ప్రవేశ ద్వారంగా నిలిచిన ఈ టెర్మినల్, వెదురు ఆర్కిడ్ నుండి నిర్మాణ స్ఫూర్తిని పొందింది. ఇది ఆ ప్రాంతపు గొప్ప జీవవైవిధ్యాన్ని చాటిచెప్పే బయోఫిలిక్ డిజైన్ సూత్రాలను పాటిస్తూనే, సుస్థిరత, కార్యాచరణ సామర్థ్యాన్ని కూడా నిర్ధారిస్తుంది.





## ఏప్రిల్‌లో కరెంట్ ఖాతా మిగులు

# 4.7 బిలియన్ డాలర్లు



**ముంబై, జూన్ 15:** స్టాక్ మార్కెట్ల నుండి నికర విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడుల (ఎఫ్‌పిఐ) ప్రవాహం పెరిగినప్పటికీ, గత ఏడాది ఇదే నెలలో 4.8 బిలియన్ డాలర్ల లోటుతో పోలిస్తే, ఈ ఏడాది ఏప్రిల్‌లో భారత్ 4.7 బిలియన్ డాలర్ల కరెంట్ ఖాతా మిగులును నమోదు చేసిందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) సోమవారం విడుదల చేసిన ప్రాథమిక గణాంకాలు వెల్లడించాయి. ఈ నెలలో సేవల ఎగుమతులు పెరగడం, విదేశాలలో పనిచేస్తున్న భారతీయుల నుండి రెమిటెన్సులు అధికంగా రావడం వల్ల ఈ మిగులు సాధ్యమైంది. నికరసేవల ఎగుమతులు ఈ నెలలో 18.6 బిలియన్ డాలర్లకు బలపడ్డాయి, గత ఏడాది ఏప్రిల్‌లో ఇది 15.9 బిలియన్ డాలర్లుగా ఉంది. గణాంకాల ప్రకారం, సేవల ఎగుమతులు 37 బిలియన్ డాలర్లుగా ఉండగా, దిగుమతులు 18.4 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ప్రధానంగా రెమిటెన్సులతో కూడిన నికర బదిలీలు, గత ఏడాది ఇదే నెలలో 9.4 బిలియన్ డాలర్లుగా ఉండగా, ఏప్రిల్‌లో 16 బిలియన్ డాలర్లకు గణనీయంగా పెరిగాయి. నికర ఆదాయ లోటు 3 బిలియన్ డాలర్ల నుంచి 1.9 బిలియన్ డాలర్లకు తగ్గింది. మూలధన ఖాతా విషయానికొస్తే, నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) గత ఏడాది ఇదే నెలలోని 1.6 బిలియన్ డాలర్ల నుంచి 2026 ఏప్రిల్ నాటికి 7.4బిలియన్ డాలర్లకు పెరిగాయి. అదే సమయంలో, దేశంలోకి స్థూల ఎఫ్‌డీఐ ప్రవాహాలు 5 బిలియన్ డాలర్ల నుంచి 11.4బిలియన్ డాలర్లకు రెట్టింపు కంటే ఎక్కువగా పెరిగాయి.అయితే, నికర విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు (ఎఫ్‌పిఐ) ఈ నెలలో 8.7 బిలియన్ డాలర్ల మేర బయటకు వెళ్లాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.